ॐ

ఓం శ్రీ సాయిరామ్

# శ్రీ సాయి సుధా మాధురి

పదిహేడవ భాగము

( 558 గేయములు )

రచన
**ఎ.వి.యస్. రాజు**
ఛైర్మన్
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్

**భక్తిపూర్వక సౌజన్యము**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# SRI SAI SUDHA MADHURI

**17th PART ( 558 poems )**

An anthology of devotional poems in Telugu
by

A.V.S.Raju, Chairman,
**N**agarjuna **C**onstruction **C**ompany **L**imited,
**N**agarjuna **H**ills, **H**yderabad - 500 082
**Andhra Pradesh, India.**
(o) 91 - 040 - 23351753 (R) 23548055

Dedicated at the lotus feet of

**BHAGAWAN SRI SRI SRI SATHYA SAI BABA VARU**

on the occasion of his 79th Birthday Celebration November 23rd, 2004

© Author

**First Edition: 23rd November, 2004.**

కాపీలు : **2000**


కాపీలు లభించు స్థలము :
**శ్రీ సత్యసాయి బుక్స్ అండ్ పబ్లికేషన్స్ ట్రస్ట్**
ప్రశాంతినిలయం - **515134**

**ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్,
నాగార్జున హిల్స్, హైదరాబాద్ - 500 082
ఆంధ్రప్రదేశ్
(0): 91 - 040 23350340 (R) 23548055

**భక్తిపూర్వక సమర్పణ**
నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
నాగార్జున హిల్స్, హైదరాబాద్.

# భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి

# సువర్ణాక్షర అక్షతలు



భగవాన్
శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి
దివ్య చరణారవిందాలకు
భక్తితో అర్పితము

ప్రతులకొరకు:
® సర్వహక్కులు రచయితవి
శ్రీ సత్యసాయి బుక్స్ & పబ్లికేషన్స్ట్రస్ట్, ప్రశాంతినిలయం - 515134.
ఎ.వి.యస్. రాజు, ఛైర్మన్, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నాగార్జునహిల్స్
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082 .   ఫోన్ : 23350340





## అంకితం...

శ్రీ సాయిసుధా మాధురిలోని ప్రతి అక్షరం
ప్రత్యక్ష అక్షరమై ప్రత్యక్షంగా స్వామి సాక్షాత్కారంతో
అక్షర అక్షరాన అక్షయంగా అక్షోహిణీల అక్షరాలతో
అక్షింతలు చల్లించుకొంటున్న అక్షరాల మాల
సాయి శుభప్రద నాకు ప్రాణప్రద పాదములకు ప్రణవ ప్రణామం ఆచరిస్తూ
అదే ఆకారం సాకార రూపంగా చిత్రవిచిత్రంగా ప్రతిక్షణం
సూక్ష్మరూపంగా నా కనులకు గోచరిస్తూన్న
తత్ ముముక్షు అక్షరాల అద్భుత బుద్బుదం కాని భావమాలిక
సాయి వక్షస్థలంలో గళహారంగా వ్రేలాడదీయనున్న
సాక్షాత్ పదమాల ఈ సుధామధుర మాధురీ హేల
ఇది ప్రహసనాలెరుగని విశిష్ట, వశిష్ఠ గోత్రుని, వినీల, విపుల, విమల
వింజామరల విభ్రమ విప్ర ప్రవాహ ప్రవచనాల ప్రహ్లాదంగా ఆవాహనం ఔతున్నప్రహేల!
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్యచరణారవిందాలకు
ఈ సాయిసుధా మాధురిని ఆప్యాయంగా భక్తితో అంకితం చేస్తున్న

భక్తపరమాణువు
అల్లూరి వెంకట సత్యనారాయణ రాజు
స్వర్గీయ అల్లూరి నారాయణ రాజు గారి
కుమారుడు, వశిష్ఠ గోత్రం
అంతర్వేదిపాలెం, తూర్పుగోదావరి జిల్లా,
వశిష్ఠానదీ తీరం (గోదావరి పాయ).

కార్యాలయం:
**ఎ.వి.యస్. రాజు,** ఛైర్మన్
నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, నాగార్జున హిల్స్,
పంజగుట్ట, హైదరాబాద్ - 500 082

ప్రస్తుత నివాసం:
**168 - A, రోడ్డు నెం. 10**
**జూబ్లీహిల్స్**
**హైదరాబాద్ -** 500 034
Ph: Direct: 040-23548463, 23548055

# శ్రీ సాయి సుధా మాధురి

## పదిహేడవ భాగము

## రచయిత నుంచి నాలుగు మాటలు

నేను అంతగా సాహిత్య పరిచయం ఉన్నవాణ్ణి కాను, పాండిత్యం అసలే తెలియని వాణ్ణి. స్వామికి నాపై అపారమైన ప్రేమతో నాచే వ్రాయించిన అర్ధవేయినూట పదహార్లు **(558)** కవితలతో ఒక కవితా సంపుటిని " శ్రీ సాయిసుధా మాధురి'' పేర ప్రథమ భాగాన్ని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి **72**వ జన్మదినోత్సవ సందర్భంలో స్వామి పాదాలచెంత భక్తి పూజాపుష్పంగా సమర్పించుకొన్నాను. తరువాత స్వామి వారి **75**వ జన్మదినాన స్వామి స్వహస్తాలతో ద్వితీయ, తృతీయ, చతుర్థ మరియు పంచమ భాగాలను ఆవిష్కరించి నన్ను దీవించి ధన్యుణ్ణి చేశారు. స్వామి **76**వ పుట్టినరోజు పండుగనాడు నాచే వ్రాయించుకొన్న "శ్రీ సాయిసుధా మాధురి'' ఆరవభాగాన్ని కూడా తమ పసిడి హస్తములతో ఆవిష్కరించి మరోసారి నన్ను ఆశీర్వదించారు. సుమారు అయిదు సంవత్సరాల కాలంలో వ్రాయబడిన ఈ గేయాల్లో ఆరు సంపుటాలను స్వామి చేతులమీదుగ విడుదల చేయబడ్డాయి. మరో ఆరు సంపుటాలు అనగా ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, పదకొండవ, పన్నెండవ భాగాలను భగవాన్ శ్రీ స్వామి **77**వ జన్మదినోత్సవమైన నవంబరు **23, 2002** నాడు కరుణతో ఆవిష్కరించి నా జన్మకు ధన్యతను కలిగించారు. ఒక్కొక్క సంపుటిలో **558** కవితలు చొప్పున **6696** గేయాలు మస్తకం నుండి పుస్తకంలోకి మారిపోయాయి. స్వామి దివ్యానుగ్రహంతో అలా కవితాస్రవంతి నిరంతరం, నిర్విరామంగా సాగి నాచే సంకల్పింపచేసిన **18** భాగాలు పూర్తియై **19,20,21,22,23**వ భాగాలు (అనగా **12834** గేయాలు) కూడ పూర్తిగావించటం, **24**వ భాగం ప్రారంభంచేయటం కూడ జరిగింది. సాయి **78**వ జన్మదిన పండుగ రోజైన నవంబరు **23, 2003** న పదమూడవ, పదునాల్గవ భాగములను కూడ ఆవిష్కరింపచేసి స్వామి **79**వ జన్మదినమైన నవంబరు **23, 2004** న ఈ పదిహేను, పదహారు, పదిహేడు మరియు పద్దెనిమిదవ భాగములను కూడ





విడుదలచేయుటకు అనుమతినిచ్చి నన్నానందింపచేశారు. సాయి సహస్ర చంద్రోదయ ఉత్సవంనాటికి (అనగా సుమారు స్వామి **81** సంవత్సరాల వయస్సు నాటికి) మిగిలిన **19** నుండి **24** భాగాలు కూడ పుస్తక ముద్రణకు ముస్తాబు కాగలవని నా ఆశ! నాచే వ్రాయించిన ఈ గేయాలలో చాలా వరకు ఆది, మధ్య, మరియు అంత్యప్రాసల ప్రాముఖ్యాన్ని గమనించవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి. నక్షత్రపు గుర్తున్న గేయాలన్నీ ప్రాస ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. అలాగే నేను వ్రాసిన **1800** పైచిలుకు సూక్తులలో సూమారు **1400** సూక్తులు రెండవ భాగమునుండి తొమ్మిదవ భాగం వరకు ప్రతి పుట అడుగుభాగమున ముద్రించటం జరిగినది. ఈ సూక్తుల ప్రాముఖ్యమేమంటే, రెండు లేక మూడు పంక్తులు కలిగి, ప్రతి పంక్తిలోను సమాన అక్షరాలు వ్రాయబడి, తొలి అక్షరాలు చివరి అక్షరాలు ఒకేలా ఉండటం గమనార్హం.

ఈ రచన సంకల్పించినప్పటి నుండి అనుక్షణం నా హృదయ పరివేష్టితులై నా చేత ధారావాహికంగా వ్రాయించుకొంటున్నారు భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారు. నేను రచయితను, కవిని, పండితుణ్ణి కాను కాని ఒక పారిశ్రామికవేత్తను. బాధ్యతల నిర్వహణలో నిమగ్నమై ఉన్నప్పటికీ శ్రీ స్వామి నన్నుపకరణంగా ఎంచుకోవటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఒకే విషయం మీద సుమారు ఎనిమిది సంవత్సరాల్లో సుమారు **13000** గేయాలు లిఖించటం అనగా సంవత్సరానికి **1600** పైగా వ్రాయటం తలచుకుంటే ఆశ్చర్యంవేయగా అందున సాయిలీల గోచరించింది. మరొక్క విషయం ఏమిటంటే ఒక్క సంవత్సరంలో ఆరు భాగాలకు సరిపడ అనగా **3400** పైచిలుకు గేయాలు వ్రాయడం జరిగినది. ఈ కవితలన్నింటిని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి పాదపద్మాలకు సమర్పిస్తూ అన్యధా శరణం నాస్తి అని భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబావారి దివ్య పాదపద్మాలకు శరణు వేడుకొంటూ ఈ పుస్తకపుష్పాలు పరిపూర్ణంగా వికసింప చేయటంలో నాకు అనుక్షణం తన

ఆప్యాయత అనురాగాలను అందించి సహకరించిన నా సహధర్మచారిణి చిరంజీవి లక్ష్మీసౌభాగ్యవతి వేంకట సత్యనారాయణమ్మకు, చిరంజీవులు నా పది మంది సంతానానికి మరియు హితులు, స్నేహితులు, పురోహితులకు అభినందనలు తెలుపుకుంటున్నాను.

**23.11.2004** ఎ.వి.యస్. రాజు.

( నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో )

NCC





# కావ్య శిల్పి వంశక్రమం

1

నా రాశి వృషభరాశి, నక్షత్రం మృగశిర, పేరు వేంకటసత్యనారాయణ రాజు, మమ
నామమే మహాఇల్లాలు మత్ ధర్మపత్ని నామధేయంకూడ

కాకతాళీయం కావచ్చు కనకపుతాళీయం, కవనపుతాళీయం, కుంతలతాళీయం ఏదేని
కావచ్చు అది బలీయం

సాయి నామమున్నా సత్యనారాయణరాజు, వంశం రత్నాకరం, అది కాకపోవచ్చు
అంశం అయినా ఆయన ఆధ్యాత్మిక అంకుశం

నాది సూర్యవంశం, కులం క్షత్రియం, కలం సాయిశ్రోత్రియం, హలం, పొలం, నారికేళం
అదే నా బలం

నా గోత్రం వశిష్ఠ గోత్రం, నా గృహనామం అల్లూరి, నా తల్లిదండ్రులు వెంకమ్మ,
నారాయణరాజులు

శ్రీ సుబ్బరాజు, అక్కిరాజులు నా తాతముత్తాతలు, నా గ్రామం అంతర్వేదిపాలెంలోని
ఉపపాలెం పెదపాలెం

మాది జంబూద్వీపం భరతఖండం ఉభయ కృష్ణాగోదావరీ మధ్యప్రాంతం మూడు
దిశలు గోదావరి, నాలుగవ దెస జలనిధి అంబోధి ఇదో ద్వీపంలాంటిది

గోదావరి సప్త ఉపనదుల్లో సుషుప్తంగా, గుప్తంగా సప్తఋషుల పేర పారుచున్నవాటిలో
విశిష్టమైన

వశిష్ఠుని పేర పారేపాయ సముద్రంలో కలసే పవిత్ర స్థలం అంతర్వేది పుణ్యస్థలం,
తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రదేశం

సఖినేటిపల్లి మండలం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు సుమారు
రెండు ఆమడల దూరం

కోనసీమగా ప్రసిద్ధిపొందిన పసిడి పవిత్ర భూభాగం భౌగోళికంగా ఇదీ నా జన్మస్థల
విహార విరిహార వివరం

ఈ వసుదైక కుటుంబంలో మాది వ్యావసాయిక కుటుంబం; తండ్రిగారు మాత్రం
గృహ, రహదారులు, నీటికాలువలు ఆదిగాగల
నిర్మాణంలో ఉత్తమ గుత్తవ్యాపారం కూడా చేసేవారు వ్యవసాయంతో పాటు నేనున్నా
అదే సాగించి చేస్తున్నా
నా సంతానం కూడా అదే సాగిస్తున్నది, వారి సంతానం కూడా అదే బాటకావచ్చు;
నాకు పదిమంది పిల్లలు ఏడుగురు కుమారులు, ముప్వురు కుమార్తెలు.
ప్రస్తుతం ఆంధ్రుల రాజధాని నగరం హైదరాబాదు అని పిలువబడే భాగ్యనగరం
నివాసం, అది నా ఆవాసం, ఇదీ ఈ జన్మవృత్తాంతం
మరి గతజన్మసంబంధం అనగా ఏ జన్మసంబంధమో తెలీదు భగవాన్ సత్యసాయితో
అనుబంధం
ఆ భవబంధం బధిరబంధం కాదు తెగనిబంధం, తగినబంధం మా సంబంధం అది
తరుగని బంధం
తరులతల బంధం ఈ బంధమే నాచే శ్రీసత్యసాయి ఇప్పటికి పన్నెండువేల పైచిలుకు
గేయాలు లిఖింపచేశారు ( నేటికి సుమారు ఎనిమిది సంవత్సరాల్లో )
ఇరువదిమూడు భాగములు పూర్తియై ఒక్కొక్క భాగములో ఐదువందల
ఏబదిఎనిమిది గేయములతో అలరారుతూ
పరిపూర్తి ఆర్తితో ఇరువదినాల్గవ భాగాన అడుగిడుగ అదియు అడ్డులేక సాగుతోంది.
ఇరువదినాలుగు భాగాలు భగవాన్ శ్రీ సత్యసాయి సహస్రచంద్రోదయ ఉత్సవంనాటికి
పూర్తిచేయ సంకల్పంతో ఉన్నాను.
మరిన్ని భాగములు వ్రాయగలనో లేదో నాకే తేలని తెలీని తెలివైన విలువైన నిలువైన
ప్రశ్న ఇది, కాదిది చిక్కుప్రశ్న
అయినా అందుకు సమాధానం అక్కరలేదు అది సందర్భానుసారం సాగే శ్రీ సాయి
సుధామాధురి మధురిమతో
పాటలకు మాటలకు పల్లవులు అనుపల్లవులు సాయియే సమకూర్చుతారు,
సరిదిద్దుతారు ముద్దు ముద్దుగా ముద్దమందారంగా





తక్కిన ఒక్క భాగము అనగా వెరశి ఇరువదినాలుగు భాగములు మొత్తం గేయముల
సంఖ్య సుమారు పదునాల్గు వేలు
నే కూర్చి, పేర్చి పేలవంకాని పేశల, ఆశల అవధూతకావ్యం గోప్యంగా గాక దేదీప్యంగా
లిఖించి
సత్యసాయి పాదాలచెంత నుంచి నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కృషితో నాస్తి
దుర్భిక్షం సాక్షిగా శపథం చేస్తున్నా........

2

సప్త ఋషుల్లాంటి సప్తపుత్రులు నాకు, సప్తాశ్వారూఢునిలా వెలుగులు విరజిమ్ముతూ
వెలలేనివారిగా ఉంటున్నారు
సప్తవర్ణముల ఇంద్రధనుస్సులా మెరిసిపోతూ మంచిని పెంచి పోషిస్తున్నారు; దాన్నే
ఎంచి ఎంతో ఎదుగుతున్నారు
సప్తసముద్రముల ఆవలికి సైతం వెళ్ళి వ్యాపారం అపారంగా చేయగల ధీమంతులు,
నీతిమంతులు, నీతి కోవిదులు
సప్తకొండల దైవం వేంకటేశుని దయకు, అఖండమైన సత్యసాయి దయకు
పాత్రులైనవారు నా పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు.

3

మరినాకు ఉన్నారు ముచ్చటగా ముప్వురు పుత్రికలు, రామాయణ భారత భాగవత
పత్రికల్లా శ్రీదేవి, కౌసల్య, వాణి
శ్రీదేవి సిరులదేవీ నామధేయం నా అభిమాన రామునికి భార్య భావంగా, కౌశల్య
కౌశలంగా, కుశలంగా ఉన్నయామె రాముని తల్లియై రవికి కిరణం ఆయనకు
ఆశాకిరణంగా
ఇక వాణి నేను నమ్మిన సరస్వతి, శారద వీణాపాణి వాణి అలివేణి, గీర్వాణికి పారాణిగా
కనకపు రంగనికి రాణి అక్షరవాణి, అక్షయవాణి, అంతర్వాణి, ఆధ్యాత్మికశ్రేణి

మరి నాకు అష్టాదశ *మనువులు అలరారుతున్నారు అద్వితీయంగా అభ్యుదయంగా
ఆ సభ్య చిన్నారులు శుభప్రదంగా
ఇక వెరశి మా కుటుంబం నాలుగుపదుల సంఖ్యాబలంతో పుంజుకొంటోంది దినదినం
ధనధనంతో దగదగద్దాయమానంగా
ఇక పున్నామనరకం నుండి తరింపజేసే పుత్రుల పేర్లు, వారు నాకు మిత్రులు,
సౌమిత్రులై సాహసపుత్రులుగా
అందు జ్యేష్ఠునిది జ్యేష్ఠానక్షత్రంతో ఇంద్ర, ఇందిర ఆవాహంగా ప్రతిష్ఠ గల అనంతమైన
ఆరాధనా భావంతో
శ్రీ వేంకటేశుని, రంగనాథుని మేళవింపులతో అనంత వేంకటరంగరాజు నామధేయం
అదే ధ్యేయంగా దివ్యంగా
ద్వితీయపుత్రుడే గాని అద్వితీయపుత్రునిగా, అమృతయశస్సుగా శ్రీమాన్
శ్రీమన్నారాయణరాజు రాజుగా రారాజుగా
తృతీయపుత్రుడు గోపాలకృష్ణుడు గొప్ప కృష్ణుడుకాని, గోపబాల కృష్ణుడు కాడు,
గోవులా సాధు, గోమేధికం సాటి
చతుర్థపుత్రుడు వేంకటనరసింహరాజు, సంకటములు సహించని రాజు సంచలనాల
సముంచితంగా సంతసింపజేసే రాజు
పంచమపుత్రుడు నారాయణరాజు తాతగారి నామధేయం నమోనారాయణః గా అదే
పారాయణగా సాగుతున్నవాడు
షష్ఠమ పుత్రుడు శ్రీరామనవమి పవిత్రదినాన జన్మించిన శ్రీనివాసరామరాజు సిరుల
శ్రీ విరుల రాజుగా, సరాజుగా, మారాజుగా, మా మంచి మహారాజుగా
కనిష్ఠపుత్రుడు కోదండ హరినాధ శ్రీరామరాజు కోటివిధాల ఉత్కృష్టునిగా,
లబ్ధప్రతిష్ఠునిగా, శిష్టునిగా, శ్రేష్ఠునిగా
శ్రీరాముడు జన్మించిన పునర్వసు నక్షత్రములో తత్‌నామమే తనదిగా జేసుకొని
జన్మించినవాడు తన జన్మకు చరితార్థంగా





ఇక కోడళ్లు, అల్లుళ్లు, మనుమల పేర్లువ్రాసి విసిగించదలచనూలేదు, ఇది
పాడిగించదలచనూ లేదు పాడిపాడిగా, వడివడిగా నడయాడే కావ్యంగా.........

*<u>మనువులు</u> అనగా మనుమలు మరియు మనుమరాండ్రు అని అర్థం.

**4**

నాకు ఐదుగురు సోదరీమణులు అందరూ అక్కలే, అన్న అగ్రజులు ఒక్కరు,
మరొక్కరు పసితనంలోనే గతించారు నేను మా తలిదండ్రులకు అష్టమ మరియు
కనిష్ఠ సంతానం
నా బాల్యమున పసిబాలునిగ నుండగ పాము పడగనీడ నాపైపడి సాయికి జరిగిన
చందముగా అందుకు సాపత్యంగా జరిగెనని వినికిడి
మరి మేనల్లుళ్లు, మేనకోడళ్లు వారి వారి సంతానం మరియు అన్నగారి సంతు అందరం
కలిస్తే శతాధికంగా ఉన్నాం
పెత్తండ్రులు, పినతండ్రులు, మేనత్తలు, మేనమామలు, వారి వారి పుత్రులు, పౌత్రులు,
దౌహిత్రులు కలిస్తే చతుశ్శతాధికంగా ఉంటాం.

శుభం

# శ్రీ సత్యసాయి గేయ మాలికా మూలిక

1. ఆ సత్యసాయిని దర్శించిన క్షణం నాలో భక్తిభావాలు వెల్లివిరిశాయి
2. ఆయన అశేష విశేష శేష శయన శాయి
3. ఆయన ఆర్ద్రపు కనులతో కనుగొనే శివసాయి
4. ఆయన హృదయం కాదు ఎన్నటికి కఠినపు రాయి
5. ఆయన భక్తులకు కాదు ఏనాటికి ముమ్మాటికి పరాయి
6. ఆయనను నమ్మకుంటే ఎవరైనా ఔతారు కిరాయి
7. ఆయనను చూడని నేత్రాలకు మిగిలేదిక రేయి
8. ఆయన మనసు మనిషి ఆరోగ్యాన్ని పెంచే గోక్షీరపు నేయి
9. ఆయన హృదయం నవనీతంటాంటి మృదు మధుర మిఠాయి
10. ఆయనను విశ్వసించనివారు ఔతారు నిజంగా ఆకతాయి
11. ఆయన నమ్మకానికి పాత్రుడవు కాకుంటే నీకు తీరదెన్నటి కా బకాయి
12. ఆయనను నీవు మనఃపూర్తిగా నమ్మితే కాగలవు నీవు కలికితురాయి
13. ఆయన విశ్వాసం పొందకుంటే ఉండదు నీ కెన్నటికీ ఏ విధమైన హాయి
14. ఆయన దర్శనభాగ్యం వేయివేలకోట్ల రూప్యములకు సమానమోయి
15. ఆయన వాత్సల్యం అనుభవిస్తే భక్తితో చమరిస్తుంది నీ కనుదోయి
16. ఆయన అనుగ్రహం లేకుంటే ఔతావు నీవు నీచపు మొక్క గంజాయి
17. ఆయన అనుగ్రహం పొందితే లభిస్తుంది నీకుత్తమ స్థాయి
18. ఆయన ఏదేమైనా తన భక్తులను కాపాడుకొనగలిగే దైవ దళవాయి
19. ఆయన పవనంలో సృష్టించే వాటికుంటుంది చిరస్థాయి
20. ఆయన వితరణలో విరగబూసిన విరిజాజికాయిలాటి కర్ణుడోయి
21. ఆయన గడసరులకైనా కాదు గడుగ్గాయి
22. ఆయన అందరి ఆంతర్యాల నెరిగిన గోసాయి





23. ఆయన సాంగత్యం మన మలినాలన్నీ వదల్చగల షీకాయి
24. ఆయన సర్వం త్యజించిన సర్వసంగ పరిత్యాగ కాషాయి
25. ఆయన అందరికి అన్నీ అందించి తనకొరకు మాత్రం ముట్టడు ఒక్క రూపాయి
26. ఆయన అన్యుల ఎడ అన్నెం పున్నెం ఎరుగని చిరుపాపాయి
27. ఆయన అకృత్యాలను ధర్మవిరుద్ధాలను చెండాడే సిపాయి
28. ఆయన సర్వ విబూది సృష్టికర్తల స్రష్ట శ్రీసత్యసాయి
29. ఆయనది ఎవలేని ఎవరికీ లేని మంచితనం అదే ఆయన ఆనవాయి
30. ఆయన కిరాతకులకూ కితాబు నీయగల కిరణ్మయి
31. ఆయన ఆర్తులకు పవిత్రమూర్తులకు కూడ అనురాగమయి
32. ఆయన పామరులకు అమరులకు సోమరులకు కూడా ప్రేమమయి
33. ఆయనవి విశ్వామిత్ర సృష్టి కాదు అవి విశ్వానికి మిత్రపు సృష్టి అనిపిస్తాయి
34. ఆయన అవతరించిన పూర్వావతారం షిర్డిసాయి
35. ఆయన ఉత్తరావతారం ఉత్తమ దేవదూత ప్రేమసాయి
36. ఆయన సన్నిధిలో ముముక్షువుల మనసులు తన్మయత్వంతో తరిస్తాయి
37. ఆయన మాంత్రికుడు తాంత్రికుడు అనే రోజులు మారాయి
38. ఆయన ఈ అవనిలో దశవర్ష ప్రాయం వరకూ సర్వసామాన్య అబ్బాయి
39. ఆయన అనంతపురవాసుల కిపుడు దాహార్తి తీర్చిన బాబాయి
40. ఆయన పుట్టిన పుట్టపర్తికే నిలిచాడు పెద్దదిక్కయి
41. ఆయన అన్ని ఆకాంక్షలు పుట్టపర్తికే కాక అనంత విశ్వానికే అంకితమయ్యాయి
42. ఆయనతో పెనవేసుకొని హైందవ భావాలకు ఆలవాలమై ఆ ప్రాంతాలు నిలిచాయి
43. ఆయనను ఆ ప్రాంతవాసుల ఆత్మలు ఆరాధనతో కొలుస్తాయి
44. ఆయనను ఎందరో ఎంతగానో కీర్తించే కీర్తిచంద్రికలు దేశ ఎల్లలు దాటాయి

45. ఆయనను తిలకించిన ఆ క్షణం భక్తితో నా హృదయతంత్రులు మీటాయి
46. ఆయన ఆ ఆరామం నుండి బయల్వెడలే ఆ సన్నివేశం చూశాం అందరం ఆశీనులయి
47. ఆయన రాకకు ఎదురుచూసే మనందరు తారకలుకాగా ఆయన చంద్రుడోయి
48. ఆయన ఆ క్షణంలో అరుదెంచి చూపే ఆ దరహాసాలు మనలను తరిపంజేస్తాయి
49. ఆయన కార్యాలను సాధించే కర్మవీరుడు కాని కార్తికేయి
50. ఆయన ఆర్తులకు అన్నమిడే అన్నదాతగా పేరొందిన అజేయి
51. ఆయన స్థానం ప్రస్థానం అది అందరి ఎదలలో నిలచిన ఆయన నివాసమోయి
52. ఆయన నవరసభరిత గాత్రం అందరికది వీనుల విందోయి
53. ఆయన సప్తపదుల పదును జీవితం ఆయన జీవితంలో అదో మైలురాయి
54. ఆయనను కనులవిందుగ వీక్షించటం అది నయనానందకరమోయి
55. ఆయనను ఉపేక్షించిన వారికందరికి నరకప్రాయమోయి
56. ఆయన అమరప్రేమకు పాత్రుడవు కావోయి
57. ఆయన పలుకులలోని యతిప్రాసల ప్రాపకోపమానాలు అద్వితీయాలోయి
58. ఆయన సందర్శనం క్షణమే అయినా అది పరమపూజ్యమోయి
59. ఆయన నిరంతర సత్యాన్వేషణలో మునిగి తేలునోయి
60. ఆయన మౌనం మనకు మాన్యం ధన్యం అది పరమ పూజ్యమోయి
61. ఆయన ఆర్తులకు అర్థమిడుటలో ఆర్థికస్తోమత గల అపర కుబేరుడోయి
62. ఆయనను కీర్తించని కీర్తనలకు కీర్తి లేదోయి రాదోయి
63. ఆయనలోని దానగుణం వితరణ పదానికే వింజామర కదటోయి
64. ఆయన సౌశీల్యం సమానత్వాల గుణగణాలకు ఆలవాలమోయి
65. ఆయన జీవితం సంగ్రహాల, సాంఘికాల సారూప్య దేదీప్యమోయి
66. ఆయన నా రాముడంతటివాడు, ఆయన తల్లి కౌసల్యయే కాని కాదు కైకేయి





67. ఆయన యెడ జానకిరామయ్య బాధ్యతలు భ్రాత భరతునికి సమానమోయి
68. ఆయన నుండి అంగుళీయకాన్నందుకొన్న క్షణం అయ్యింది నా హృది తుళ్ళింతల తువ్వాయి
69. ఆయనను ఆశ్రయించిన వారికి ఆయన కారుణ్యమయి
70. ఆయన ఆదరపు ఆంతర్య సౌందర్యం అనిపించింది పక్వానికి వచ్చిన బొప్పాయి
71. ఆయన అన్యాయాలను అరికట్టి ఆనందజ్యోతిని వెలిగించి అంటించే చెకుముకి రాయి
72. ఆయన అన్యాయాలనైనా న్యాయబద్ధంగా సాగించగల నిర్మల కొక్కిరాయి
73. ఆయన అనుమతి లేనిదే పుట్టపర్తిలోని వ్యక్తులెవరూ గడపకూడ దాటలేరోయి
74. ఆయన పుట్టపర్తి విడిచిన దినం ఆ ప్రజకు పుట్టె మునుగునోయి
75. ఆయన ఆధ్యాత్మికం అందరికీ అది అమృతసౌరభ విభవమోయి
76. ఆయన దివ్యదృష్టి సృష్టికి సమిష్టి పరాకాష్ఠ ప్రక్రియేనోయి
77. ఆయన ఊహలు ఊహాతీత, మతాతీత మౌక్తికాలోయి
78. ఆయన అందరి తప్పుల తుప్పును వదిల్చే ఆకురాయి
79. ఆయన అందరికి ఆప్తమిత్రునిగ మెలగునోయి
80. ఆయన విద్య వివేకం వేదాంతం అది సర్వమానవ సమానత్వంగా నిలిచాయి
81. ఆయన కార్యక్రమాలు అక్రమాలెరుగని విక్రమాలై వెలిశాయి
82. ఆయన అనిత్య అవిశ్రాంతి విక్రాంతి అనుపమమోయి
83. ఆయన ఆ చేష్టల చేష్టితాలు నమ్మని వారికి కడకు ముష్టిఘాతాలే సంభవమోయి
84. ఆయన ఆపాదమస్తక కాషాయ వస్త్రధారణ ఆప్యాయతకు అది సంకేతమోయి
85. ఆయనలో మౌని, మునిత్వాలు మునిగియుండి పెనుగులాటలు ఆడుతుంటాయి
86. ఆయన మంది మార్బలం అక్కరలేని ఏకఛత్రాధిపతి ఆయనే నోయి
87. ఆయన మహిమలు తాయత్తులు అక్కరలేని మహత్తులు చూపగలుగుతాయి
88. ఆయనలో లేనిది కోపం, తాపం, పాపం ఇక ఉన్నది ప్రేమతత్వమేనోయి

89. ఆయన ఆరంభశూరత్వమున్న ఆంధ్రుడు కాదు, పాంథుడు కాదు కార్యదీక్షగల పరమ యోగీశ్వరుడోయి
90. ఆయనలో ధ్యాన నిష్ఠా గరిష్ఠ పరిపుష్టతలు పురివిప్పాయి
91. ఆయన ఆపాదమస్తకం సూక్తుల పుస్తకంగా మారినవాడోయి
92. ఆయన నమ్మినవారి అవసరాలకి ఆదుకొనే ఆప్తమిత్రుడోయి
93. ఆయన జీవితమే మాన్యమైన నిత్య నూతనత్వాన్ని చాటునోయి
94. ఆయనను చేరిన వారికి చేటు లేక చోటు చూపగల చేతనుడోయి
95. ఆయన సాంఘిక దురాచారాలెదిరించిన సాధువోయి
96. ఆయన హైందవ తత్వం పూర్తిగా జీర్ణించుకొన్న వైతాళికుడోయి
97. ఆయన శిష్యప్రశిష్యులు లేని పారమార్థిక ప్రయోక్తోయి
98. ఆయనను ఒక్కసారి దర్శించితేనే పాపాలు పటాపంచలై పోతాయి
99. ఆయన భారతానికి భాష్యం చెప్పగల భాష్యకారుడోయి
100. ఆయన గూర్చి నే లిఖించిన పంక్తులు ఇంతటితో నూరవుతాయి
101. ఆయనకు మరి ముప్పదేండ్లకు నూరేళ్ళు నిండుతాయి
102. ఆయన భావాలు భవిష్యత్తులో భారతావని భావాలై స్పందిస్తాయి
103. ఆయన మమతానురాగాలవి ఈ ఇల తిరిగే తారలై తిరుగుతాయి
104. ఆయన భక్తి భాష్యాలు స్వేచ్ఛానువాదాలై మనల నలరిస్తాయి
105. ఆయన దర్శనంతో అనర్థపు ఆలోచనలు మన నుండి దౌడుతీస్తాయి
106. ఆయనకు వందనం అభివందనం చేయని చేతలతో, చేతులతో పరుండకోయి
107. ఆయన కీర్తిచంద్రికలు చందనపు బొమ్మలై అలరారుతున్నాయి
108. ఆయన ఆ అవతారం సుతారమై ధ్రువతారగా అవతరించిందోయి
109. ఆయన నెలకొల్పిన ఆరోగ్యకేంద్రం సర్వమానవాళికి అది కరుణతో ఒసగిన వరమోయి





110. ఆయన ఆధ్యాత్మిక అధ్యాపకునిగా అవతరించెనోయి
111. ఆయన అవధులులేని ఆత్మీయత అది అనుపమ అపురూపమోయి
112. ఆయన సత్యంగూర్చి బోధించిన సంగతులు దివంగతుల సైతం తరింపజేస్తాయి
113. ఆయన బోధనలు ముమ్మాటికి ముముక్షువులకు మోక్షాన్నిస్తాయి
114. ఆయన తలపులు మన చెడు తలపుల తలుపులు మూస్తాయి
115. ఆయన అన్ని పనులు పాటలు, మాటలు, మధుర భక్తిభావాన్ని బోధిస్తాయి
116. ఆయన మనలను భక్తిజ్ఞాన పల్లకిలో అధిరోహింపజేసి ఆ బరువుకి బాబోయి అనక మోస్తున్న బోయి.

పుట్టపర్తిలో **1996** అక్టోబరులో మా పర్యవేక్షణలో నిర్మించిన "శాంతి భవనం" ప్రారంభోత్సవం ప్రశాంతినియంలో జరిగింది. ఆనాడు బాబావారి దివ్యసన్నిధానం మరొకసారి లభించింది. అప్పటిలో నేను ఆశువుగా రచించిన **116** పంక్తుల పై కవిత "శ్రీసత్యసాయి గేయమాలికా మూలిక"ను స్వామికి సవినయంగా సమర్పించుకొన్నాను. ఆ మూలికలో ప్రతి పంక్తి **"ఆయన"** అనే పదంతో మొదలై సాయిలోని **"యి"** అనే అక్షరం అంత్యమున ఉంది కాబట్టి ప్రతి చరణానికి **"యి"** అనే వర్ణం అంత్యవర్ణంగా నిలుస్తుంది. ఇది సహజసిద్ధంగా సమకూరిన చరణవిన్యాసము. అంతా స్వామివారి దయ. ఈ కవిత "శ్రీ సాయిసుధా మాధురి" ప్రథమ భాగమునందు ప్రచురించబడినది.

# మహాశివరాత్రి పవిత్ర జాగరణం

1. సత్యసాయి హైందవ ఆధ్యాత్మికానికి అద్వితీయ అమర సమర క్షేమకరమైన ఆశాకిరణం
2. ఎవరికెరుక మమతలే కాని మతములక్కరలేని ఆ అభిమాన అవతార కారణం
3. ప్రేమాభిమానాలు ప్రేమతో అందరికి అందించుటే ఆయన సాగించే వితరణం
4. అదే ఆయన అమలు జేస్తున్న సత్యం, శివం, సుందరంల అభ్యాస అవతరణం
5. తత్క్రియే సత్క్రియగా భారతీయులకు ఆయన ఒసగుతున్న దివ్యలోక సంభరణం
6. పవిత్ర పుట్టపర్తిలో ప్రతి అడుగు కొట్టవచ్చినట్టు కాన్పిస్తుంది వివిధ జాతుల పర్యావరణం
7. ద్యోతకమౌతూంటుంది అట అదో అనూహ్య అర్థ, అంగ బలములక్కరలేని వాతావరణం
8. కింకర్తవ్యం తెలియని వారికి ఆయన కర్తవ్యాన్ని చూపుతున్న పుత్తడి ఆభరణం
9. మార్తాండునికైనా మచ్చకలదేమోగాని చేస్తున్నారాయన మచ్చలు లేని వైదిక వేదికా రణం
10. పంచుతున్నారు పుట్టపర్తిలో ఆధ్యాత్మిక ఆర్తులకు ప్రతినిత్యం పౌరోహితునిగా పసిడి చూరణం
11. ఆయన అవనిని అటూ ఇటూ, ఇటూ అటూ ఎటూ ఆధ్యాత్మిక కొలతలు కొలుస్తున్న కరణం
12. వేదాంతాన్ని మయూర వారసత్వంలా నృత్యం చేయిస్తున్నారు అది ఆగితే ఆపితే ఆధ్యాత్మికానికి తథ్యం మరణం
13. ఎందరో భక్తులకు చిరు మహిమలు జూపి కలిగిస్తున్నారు సత్యసాయి వారికి ఆధ్యాత్మిక ప్రేరణం





14. అయ్యిందది ప్రపంచానికి పల్లె కాని పల్లె రేపల్లెగా పుట్టపర్తిని తీర్చిదిద్ది అది ఆయన ఒసగుతున్న వరం ఆ ఆవరణం
15. తను ప్రతి ఉపన్యాసానికి ప్రథమంగా ఆలపించే పాటే గీటురాయిగా సాగే పల్లవి కానక్కరలేదదే రాగం శంకరాభరణం
16. తెలిసీతెలియక కొందరు ఆయన భక్తిని, శక్తిని, యుక్తిని, రక్తిని, అనురక్తిని చేసుకొంటారు అవహేళనలతో మారణం
17. స్వామి ఎంతటి క్లిష్ట, కష్ట కార్యాన్నైనా సాధించి, శోధించి జేస్తారు సర్వవేళలా సర్వేశ్వరునిలా సర్వసమీకరణం
18. ఔతాయి కోకొల్లలుగా స్వామికార్యాలు నిత్యం సత్యంగా జేసే ఓ సూత్ర, గాత్ర పవిత్ర ప్రకరణం
19. స్వామి చేసే ప్రతి మహిమ మహిలో కాదెన్నటికి ఈ ఆర్యావర్తాన అది అకారణం
20. ఆయన పుట్టపర్తిని పట్టుమని ఆ చిన్ని పల్లెను చేస్తున్నారు నిత్యకల్యాణం పచ్చతోరణం
21. స్వామి ఏది చెప్పినా ఏది చేసినా మనకా నిముషం తెలియకున్నా ఔతుందది సత్య సకారణం
22. సత్యసాయి ఎంతటి ఆధ్యాత్మిక వేదాంత సమస్యనైనా అప్పటికప్పుడు ఆశువుగా చెప్పి చేస్తారు పూరణం
23. ఎంతటి జటిల సమస్యకైనా వేదాంత రహస్యానికైనా సాయి తృటిలో ఇస్తారు వివరణం
24. వేస్తారు వేషాలెందరో సాయిలా గుండురాయిలాటివారు కాని కాలేరలా, అయితి మనుకున్న అది అగు ధ్వన్యనుకరణం
25. అందరికి ఆత్మీయునిగా ఆత్మావలోకనంతో ఆప్తబంధువుగా అందిస్తాడు తన అంతఃకరణం
26. నచ్చిన మెచ్చిన భక్తుల మదిలో సదా సదుద్దేశంతో మ్రోగిస్తాడా మ్రోత మన మ్రోల ఈ రణం

27. సత్యసాయి సహజకవి, సహజపండితుడు, సహజ సకలవిద్యల సంజాతుడు
లేదు ఆయనకు తెలియని వ్యాకరణం
28. లేరాయనకెన్నటికి ఎందునా, ఎక్కడా సాటి రాగలవారు ఆయనకంటి లేదు ఏ
అనుకరణం ఉన్నదభివ్యక్తీకరణం
29. అధికారాలు అక్కరలేని సర్వాధికారి ఆయన, ఆయనే ఒక నిత్యనూతన అపురూప
అధికరణం
30. చేస్తున్నారు సత్యసాయి సర్వమత సమ్మిళిత, సంఘర్షణ రహిత, రసరమ్య
సంస్కరణం
31. సాయిని ఆయన స్థాయిని, కీర్తిని ఆ మూర్తిని ఎవరూ, ఎన్నడు, ఎక్కడ
చేయలేరు అపహరణం
32. ప్రతి పని తనకు కరతలామలకం అయినా ఎవరైనా తప్పుజేసినా వారికీయడు
మరెన్నడు ఎట్టి వాద ప్రహరణం
33. స్వామి శిష్యులకు వినిపించే రాగాలన్నీ దివ్య, భవ్య పుష్యరాగాలే అదే మనకు
ఆయన అందించే అరణం
34. నాస్తికత్వాన్ని నామ్‌కేవాస్తేగ లేకుండా సలుపుతున్నారా సంఘర్షణల, సంప్రోక్షణల
సంహరణం
35. దాతృత్వం ఆయన సహజ వృత్తి దానికుండదు నివృత్తి అదే ఆయన ప్రవృత్తి
ఈ ధరణికి అదే సాయి చేసే భక్తిధారణం
36. చేస్తున్నారు స్వామి నాస్తికత్వముపై ఆస్తికత్వపు తత్వ అపార కృపాపారావార
విజృంభణంతో అందిస్తున్నారు అమృత లబ్ధీకరణం
37. ఏ క్రియ అయినా మనసా! వాచా! కర్మణా! స్వామి చేస్తారు ఆయన ఎక్కడ
ఏమిజేసినా అది త్రికరణం
38. సర్వజగతికి జాగృతి కల్పించి ఆకృతినీయగలవాడు ఒక్క సత్యసాయి ఆయనే
మానవాళికంతటికి శరణం





39. అఖిల అవనిని ఆంధ్రదేశాన్ని అనంతపురాన్ని, పుట్టపర్తిని స్వామి చేశారు,
చేస్తున్నారు ఆధ్యాత్మికా పారిశ్రామికీకరణం
40. చేయరెన్నటికి శ్రీ సత్యసాయి తన స్థాయి మరచి మతాల మతలబుల మానవత
లేని వర్గీకరణం
41. నైనం చిన్దన్తి శస్త్రాణిగా మరేక్రియ సలుపని క్రియాశీల కార్యకర్తగా చేస్తారు
పరిసరాల నైసర్గీకరణం
42. గతాలు స్వగతాలు అక్కరలేని అక్కరకురాని ఆ వివరణాల జోలికిపోయి
చేయరు చర్వితచరణం
43. మమతలు, ఆదరణలు, వితరణలు అవే అట జరుగుతున్న మహోన్నత
మంత్రోశ్చారణం
44. వాయునందన హనుమకు రాముని కార్యంలా, స్వామికి నేనేదేని ఓ కార్యంజేస్తే
అదే నాకు గర్వకారణం
45. సర్వులకు ఆయన దర్శనం, వీక్షణం, కారుణ్యం అవే అందరికీ ఒనగూడే సర్వరోగ
నివారణం
46. కనబోము, వినబోము ఏ స్వాముల్లోను ఆయనిది అంతటి అపూర్వ నిజ నైజ
ఆదరణం
47. పునరపి జననం, పునరపి మరణం అన్నదే స్వామి చేసే పురాకృత, సుకృత,
ఆకృతిగా కృతకంగాని పునః పునః ఉపదేశ పునశ్చరణం
48. చేస్తున్నారు సాయి వర్తమాన ప్రవక్తగా ఓ మహత్తర ఆధ్యాత్మిక
ధనుర్విద్యాధారణా ప్రచురణం
49. స్వామి జీవితమే మనకు సోదాహరణ, ఉజ్జ్వల, ఉపమాన ఉపమేయాల
ఉదాసీనత కాని, అది లేని ఉదాహరణం
50. నిమ్నపు వారైనా, ఉత్తమ సంజాతులైనా నిను నమ్మకంగా నమ్మిన వారికి నీవే
భవహరణం

51. కావలె సత్యసాయి సర్వకార్యక్రమాలే మనకు నిత్య, కృత్య, సత్య, ఆవశ్య, ఆధిపత్య ఆచరణం

52. సాయి పంచాక్షరీ, విష్ణు సహస్రనామ, గాయత్రీమంత్ర ఆదిగాగల అధ్యాపక, అధిదేవ, ప్రభావ పరికరణం

53. సత్యసాయి అయ్యారు ఉన్నత భావాల ఉజ్జ్వల భవిష్యత్ భారతావనికి కలిగించగల మానవరూప ఉపకరణం

54. వైదికం, భారతం అంటే యువతరానికి కరతలామలకం చేసి చేస్తున్నారు దానికి ఓ చక్కని నామకరణం

55. రాముడు, సత్యసాయిరాముడు చేసేది త్రికరణశుద్ధి, బుద్ధి గల సత్య, నిత్య, ధీరోదాత్త ధర్మాచరణం

56. సాయి హైందవాన్ని సైతం సైంధవునిలా అడ్డుకొనే వారిని క్రోడీకరించి చేస్తున్నారు నిజ సూత్రీకరణం

57. ఏలాటి గ్రహపాటువారినైనా ఆగ్రహపాటు చూపక వారికి చేస్తారు కారుణ్యానంద కరణం

58. ఎన్నో దేశాలవారు, మతాలవారు అవసరమైనవేళ వారందరితో చేయించగలరు స్వామి సత్కార్యాచరణం

59. సాయి మత, మహామహా మౌఢ్యాలకు మతాతీతంగా వివరణ ఇచ్చి చేస్తున్నారు సవరణం

60. సత్యసాయి చేస్తున్నారు ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్దలైనా, యువకునిలా క్రమబద్ధీకరణం

61. ఎందరో ఎరిగీ ఎరుగని వారిని కూడా తన సైద్ధాంతిక, రాద్ధాంతరహిత మహిమల, ప్రేమ ప్రేరణలతో చేస్తున్నారు వశీకరణం






62. స్వామియెడ రోషమున్నవారికైనా రోహిణీకార్తికైనా ఆయన చల్లని చూపు సోకగానే అవుతుందది శీతలీకరణం

63. ఝుమ్మనే తుమ్మెదలా సాయి నెమ్మదిగా నాస్తికులపై వ్రాలి చేస్తారు వారిలో ఆస్తిక ఫలధీకరణం

64. భగవాన్ సత్యసాయి ప్రతి మహాశివరాత్రికి చేయిస్తున్నారు మనతో సంచలనం కలిగించే పవిత్ర జాగరణం

<u>**గమనిక**</u> :- 64 పంక్తులున్న పై గేయమందు ప్రతి పంక్తిలోను చివరి పదాలు వేరైనా చివరి రెండక్షరాలు ఒకే అక్షరాలు కావడం ప్రత్యేకం. ఈ అరువదినాలుగు పంక్తుల అక్షరాల మాలలో నా ప్రాసల ప్రాపకాల, ప్రాప్తకాల ప్రమేయాన్ని నిశిత నిశ్చల దృష్టితో పరిశీలించగలరని ప్రార్థన. పై గేయాన్ని శ్రీ సాయిసుధా మాధురి ద్వితీయ భాగమునందు ప్రచురింపబడినది, మరియు ఇదే గేయాన్ని 21-02-2001 మహాశివరాత్రి పవిత్రదినాన ప్రశాంతినిలయంలో స్వామి తన సమక్షంలో వేలాది భక్తుల ఎదుట చదువమని ఆజ్ఞాపించగ చదివి వినిపించడం జరిగినది. ఈ గేయాన్ని ప్రియ పాఠకుల సూచనమేరకు సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశ మరియు ద్వాదశ భాగములందు కూడ ముద్రించడమైనది.



# అక్షర స్తుతి

అరచేత అగ్నిని దాచగలమేమోగాని సాయి మహిమలు దాగనివి
ఆధ్యాత్మిక ఆర్తితో పూర్తిగా అంతరమంతా జంతరమంతరగా ఆర్చింది
ఇనునిలోని కాంతిలా అది ఎంత మూసినా దాగని దేదీప్యం సందీప్తం
ఈశ్వరునిలోని నటన, మహేశ్వరునిలోని మహిమలా అది మహనీయం
ఉత్తమ సత్తముడైన సత్యసాయిలోని సవ్యసాచిత్వం సత్వ సంధ్వతం
ఊర్మిళా భావభవ వ్యక్తీకరణల ఊర్మిళ నిద్రలోని నిర్నిద్ర భావంలా
ఋషిలోని ఋషిత్వంలా కృషిత్వంలా సంకుచిత్వంలేని సచ్చరిత్రంలా
ఋూష్యమూక పర్వత సానువుల్లోని ఈ స్వామి శిష్యపరమాణువు
ఎన్ని జన్మలెత్తినా మీకు శిరస్సువంచి మీ పాదాభివందనం చేస్తూంటాను
ఏడుకొండలవానికన్న, ఏకలవ్యునికన్న, ఏకపత్నీ వ్రతమంతంగా
ఐరావతంకన్న, కామధేనువుకన్న ఏదికావలిస్తే అది సమకూర్చే సాయి
ఒకింత ఈ మానవులకు ఆధ్యాత్మికాన్ని ఆ ఆధ్యాత్మిక ఆనందాన్ని
ఓ వరంగా అందించాలని అది ఆత్మీయంగా చిందించాలని ఆశయం
అంతఃకరణ శుద్ధిగా ప్రసిద్ధిగా ప్రజకు పంచుతున్న పరమాత్మ సత్యసాయి
అః అహం అందుకొనక అలా అనేవారికి మానవరూప భగవానుడాయన
కలడు కలండనెడివాడు కలడో లేడో అనుకుంటారు అనుమానస్తులు
ఖచ్చితంగా పుట్టపర్తిలో కలడో లేడో అన్నవాడు ఉన్నాడు అది నిజం
గత జన్మలనుండి జరుగుతున్న, జరుపుతున్న జగన్నాటక సూత్రధారి
ఘన చరిత్రతో పుట్టపర్తిలో వేంచేసియున్నారని అందరు చూస్తున్నారు
జ్ఞప్తిలో సుషిప్తిలో ఆ దీప్తితో మణిదీపంగా వెలుగు ప్రశాంతినిలయంలో
చరిత్రకెక్కిన ఆ మహానుభావుడు మానవరూప దేవుడు పరంధాముడు
ఛత్రచామరములు, వింజామరలులేని దేవుడై, సాయిరాముడై
జరుగుతున్న చరిత్రకు సాక్షిగా, నడిచే చిత్తరువుగా కల్పతరువుగా
ఝుంకారంలేని ఓంకారంలా నిజ దర్శనం ఒసగుతున్న నిజదేవుడై
ఞ గూర్చి ఇంగితజ్ఞానంలేని అమాయకుణ్ణి అక్షరజ్ఞానం లేనివాణ్ణి
టముకులు లేని టక్కరికాని చక్కనివాడు సత్యవ్రతుడు సాయి
ఠంచనుగా దర్శనం, భజనలు, ద్విసంధ్యలు జేస్తున్న ధన్యుడాయన





డబ్బులు, సబ్బులు, మబ్బులు ఆ అబ్బురాలు అక్కరకొనని అద్వితీయుడు
ఢంకాకొట్టి డంబాలు పలకటం చేతకాని చేతలే చేసే చేతనుడాయన
ణ కార, అకార, సాకార, నిర్వికార ప్రాకారంలోని పవిత్ర ఆకారంగా
తపశ్శక్తితో ఉపకారమే ఊపిరిగా మసలుతున్న మహామనీషిగా
థధిగిణతోం తథాగతునిలా గతులు తప్పని రీతిగా నీతిగా గీతిగా
దశరథ తనయ రామునిలా సాయిరామునిలా సకల గుణాభిరామునిగా
ధనంజయునిగా, పాశుపతాస్త్రం సంధించ అక్కరలేని అవక్ర చక్రిగా
నవ్య, దివ్య పంథాలో పరిమళ పరిభాషా సంధానంలో ప్రేమ ప్రస్థానంలో
పగలు రేయి పరమాత్మకు ఆత్మగా, ఆత్మీయునిగా, కృతార్థునిగా
ఫలాల నాశించని ఫలోన్ముఖునిగా, సఫలోన్ముఖునిగా సంతుష్టునిగా
బహుజనులకు భజన బహుమతులందజేస్తున్న భగవాన్ శ్రీసాయి
భరించలేని బాధలవారిని సేదదీర్చే వైదిక వైద్యునిలా సమర్థునిగా
మహిమలున్నను మనిషిగానే కాన్పించే అపూర్వ మహనీయునిగా
యతివై సుమతివై శ్రీపతివై స్మృతుల సుతులుగా వెలిగే వేదాత్మునిగా
రవళింపజేస్తున్న రమ్యరాగ, విరాగాలలో, విరాజిల్లెడి మోముతో
ఱణరణగొణ ధ్వనులు ధ్వనింపజేయని ధన్య అవతారమూర్తులుగా
లక్ష్మీదేవి సహిత క్షీరసాగర శయనునిలాగా కనిపించే కల్యాణమూర్తి
ళములై దళితులకు, దాహార్తులకు, జ్ఞానార్తులకు, విద్యా వైద్యార్తులకు
వటవృక్షమై చక్కని నీడను ఒసగి వారి పీడను పారద్రోలు ద్రోణియై
శపింపబడిన వారికీ సేదదీర్చే సేద్యం చేస్తూ ఆదుకొంటున్న బాబా
షకు ఆధ్యాత్మిక ఘోషకు ఆలంబనంగా ఆర్య కార్యాలను సాధించే
సహనం పరమత సహనాల సహవాసంతో సహ నివాసం ఉంటున్న
హవిస్సులు, ఉషస్సులు వారికి అందిస్తున్న అద్వితీయ ఆచార్యునిగా
క్షమించటానికి మించిన ధర్మం లేదని బోధించే బోధిసత్వునిగా
    ఓంకారమూర్తులు అనన్య అన్యోన్య స్థాయికి చేరిన సాయికి సాష్టాంగం.

గమనికః "అక్షరస్తుతి" పేర ఇదివరలో ప్రచురింపబడిన ద్వితీయ, తృతీయ, చతుర్థ, పంచమ మరియు షష్ఠమ భాగములలో ముద్రించడమైనది. భక్తుల కోరికమేర ఈ భాగమునందుకూడ ముద్రించడం జరిగినది. పాఠకులు గమనించగలరు. ఇందున విశేషమేమిటంటే "అ" నుంచి "క్ష" వరకు గల అచ్చులు, హల్లులను తొలి అక్షరాలుగా ఉపయోగించి వ్రాసిన గేయము.

**క్రమ సంఖ్య : 1 ధారావాహిక సంఖ్య : 8929**

పర్తినాధుడన్న నాకెనలేని ప్రియం, కాదు కాబోదెన్నటికాయన రూపం,
భాషణం అప్రియం
సత్యసాయి దర్శనం, కాదు ఎవరికి ప్రియం ఆయన దర్శనం కారుచౌక
సాయి ప్రియంవదనుడు పిపీలకాది పర్యంతం ఆయన రూపం, ఆ స్వరూపం
మారదుగాక మారదు
నేరదు నాదు జిహ్వ ఎన్నటికి అసత్యములు పలుకదు, చిలుకదు ఇది యథార్థం.

**క్రమ సంఖ్య : 2 ధారావాహిక సంఖ్య : 8930**

*కాదేదీ కవితకనర్హం అన్నారు అది కావేరీ కావచ్చు దేవేరీ కావచ్చు
కాదేదీ కమనీయ మమతలు, మహిమల కనర్హం అది సాయి కావచ్చు
కాదేదీ కనకం సృష్టించే సాయి కనర్హం, సాయి సాయములందుకు అర్హంకావచ్చు
కాదేదీ కథల కథనాల కనర్హం అది సాయి విద్య, వైద్య. జల దానాలపై కవితలజల్లు
కావచ్చు.

**క్రమ సంఖ్య : 3 ధారావాహిక సంఖ్య : 8931**

*గాయత్రికి గాయమైనా, గాయత్రి మంత్రం తంత్రమైనా ఆ తంత్రము,
గాయము ఆయువుకు ఆయువుపట్టుగా మారరాదు
గాయత్రిమంత్రం ఇరువదినాలుగు అక్షరాల అక్షయం అశోకచక్రంకు
అన్నే ఆకులు, మేకులు
గాయత్రిమంత్ర అక్షరాల సంఖ్యకు మూడురెట్లు మరో రెట్టులో
నాలుగోవంతు సాయి వయస్సు
గాయత్రిమంత్ర మంత పవిత్రం సాయిమంత్రం అది మరింత పవిత్రం
గాయత్రిమంత్రం గానుగెద్దు తిరిగినట్టుగా పఠించటం కాదు అలానే
సాయిమంత్రం దాని అర్థం తెలిసి మరీ చదవాల్సి ఉంటుంది.





**క్రమ సంఖ్య : 4 ధారావాహిక సంఖ్య : 8932**

వస్తు వైరుధ్యంకన్న మనస్తత్వ వైరుధ్యం మిక్కుటమేగాని మెక్కటంకు రాదది
మ్రొక్కినా వరమీయని వేలుపు అది స్రుక్కినా నక్కినా ఎక్కువ తపించదు తరింపదు
మరణంతోగాని మారదు బుద్ధి దానికి శుద్ధిలేదు ఓవేళ మారితినన్న నటనే ఔతుందది
సాయి కూడ తను ఇక ఎనుబదేడులు వస్తున్నా సాయములు, మహిమలు, మమతలు
ప్రదర్శించక ఉండలేరు
అది వారి నైజం మన నైజాలు మరోవిధం ఆ విధం ఏవిధమైనా అదిన్ని మారదుగాక
మారదు
మంచైనా చెడ్డైనా అది మార్చుట మాధవుని తరమైనా కాదు మనుషులమైన
మనమెంత?

**క్రమ సంఖ్య : 5 ధారావాహిక సంఖ్య : 8933**

దెయ్యాలతో కయ్యాలు కలసిరావు కయ్యాలైనా దేవతలను దేహిఅన్న పర్వాలేదు
ఎందరో బడుగు బాబాల బడాయిలకన్న వారితో లడాయిలేనయం
సత్యసాయి బాబా దర్శనం సంభాషణలు ప్రత్యేక సంభాషణ సంభవింపకున్నా
తక్కిన బాబాలు తుక్కు, తక్కువ కార్యాలు అక్కునజేర్చుకొనే నటనకన్నా అసలు
సాయియే మిన్న కాదా?

**క్రమ సంఖ్య : 6 ధారావాహిక సంఖ్య : 8934**

నాబుర్ర బర్రె బుర్రకాదు, గొర్రె బుర్రకాదు, గుర్రుపెట్టి నిద్దురపోయే బుర్రకాదు
సతతం సాయి, సాయిపదమే తారకమంత్రంగా పాడుకొనే బుర్ర
నా బుర్ర బూరాలు ఊదదు బార్లా తెరిచిన పుస్తకం నా మస్తకం సమస్తం
నా బుర్ర బుర్రకోబుద్ధి జిహ్వకో రుచిలాటిదే కాని
సత్యసాయి మనసు మాత్రం నా బుర్రలా బుసలు కొట్టదు
మహిమలే మసలును అట మమతలే మకాంవేసి ఉంటాయి.

క్రమ సంఖ్య : 7 ధారావాహిక సంఖ్య : 8935

*స్పందించే హృదయం నాది రుధిరం చిందించే హృదయం కాదు
స్పందించే ప్రతి హృదయం నినదిస్తుంది ఆహాకారాలు జేస్తుంది అంతర్గతంగా
స్పందించేది నా హృదయం అన్యులకు ఏ చిరు కష్టమొచ్చినా
స్పందిచే నా హృదయం ఏ చిరు సంఘటన జూచినా, పావనపదం విన్నా అది
సాయికి అన్వయించుకొని అల్లుతుంది కవితలు.

క్రమ సంఖ్య : 8 ధారావాహిక సంఖ్య : 8936

*భూలోకం, యమలోకం, స్వర్గలోకం
భూలోకంలోనివారే యమలోకంలో ఉండేది
భూలోకంలోనివారే కొందరుండేది స్వర్గలోకం
భూలోకం, యమలోకం, స్వర్గలోకములుగాక
ఏది సాయియుండే లోకం?

క్రమ సంఖ్య : 9 ధారావాహిక సంఖ్య : 8937

*పొగబండి పగబండి కారాదు, ప్రమాదాల బండి కారాదు
పొగలేనిదే నిప్పుండదు, నిప్పులేనిదే పొగుండదు, ఉప్పులేని పప్పు
రుచుండదు
పొగపెట్టవద్దు పగవారికైనా పట్టెడన్నం పెట్టు
పొగచూరిన పంచపాళికాదు పర్తినాధుని ఋజువర్తన ప్రవర్తనే.

క్రమ సంఖ్య : 10 ధారావాహిక సంఖ్య : 8938

ప్రయాణాలకు ప్రమాణాలుమించి సౌకర్యాలు వచ్చిన ఈరోజుల్లో
స్వర్గపురి ప్రయాణంకు మాత్రం పరికరాల ప్రమాణం పెరగలేదు
ప్రయాణం ఆ ప్రయాణంలో ప్రయాసలేదు అది చిటికలో గమ్యం చేరుతుంది
ప్రయాణానికి తావులేదు, లావులేదు పర్తినాధుని ఏ ప్రయాణమైనా నాడు నేడు
ఒకేరకంగా సాగుతోంది.





క్రమ సంఖ్య : 11 ధారావాహిక సంఖ్య : 8939

*ఉద్దేశపూర్వకంకాదు, ఉద్దీప్తపూర్వకమూ కాదు, ఉత్ప్రేరకమూ కాదు
ఉపమానాలంకృతమూ కాదు, ఉత్తిష్టంతు భూతపిచాచకమూ కాదు
ఉదరపోషణార్ధమూ కాదు, ఉడుతల కాపరినికాను, ఉత్తమాశ్వ అధిరోహకుణ్ణి కాను
ఉగ్ర సమగ్రాల సత్యసాయి సాహిత్యఉపాసకుణ్ణి ఉచిత ఆ సాయిసాహిత్య పోషకుణ్ణి.

క్రమ సంఖ్య : 12 ధారావాహిక సంఖ్య : 8940

రోలు రోకలి కలిస్తే తీరేది ఆకలి
రుబ్బురోలుతో రుబ్బగవచ్చేది పిండి
సాయి నేను కలవంగ ఉద్భవించేది సాయిసాహిత్యం
భార్యభర్తలు కలువంగ వచ్చేది పాపాయిలు
నేను సాయిని తలువంగ విచ్చేది సాయిసాహిత్య పుష్పాలు
సాయిభావాలు సాయములకు అనుపానాలు అవే నాకు అభిమానాలు.

క్రమ సంఖ్య : 13 ధారావాహిక సంఖ్య : 8941

*వివాహ ఆవాహదృశ్యం అదృశ్యంకానిది ఆజన్మాంతం
వినోద దృశ్యం కాదది ఆ బంధం పవిత్రతకు చిహ్నం జాహ్నవి బంధం
వితర్కంలేదు, విపర్కమూ కాదు ఆ సంపర్కం అది సత్సంగ సతీపతి బంధం.
వినూత్నం కాదు వైవాహిక బంధం ఆర్యులకు అనుబంధ బంధం
విశాల ప్రాతిపదికగా సాగాలి ఆ బంధం, సర్వవిధాల ఉత్తమం సాయి ఆకాంక్షించే
బంధం ఆ బంధం
విప్రులను గౌరవించి ఆ మంత్రార్థం అర్థంజేసుకొని సాగించాలనేది సాయి ఆకాంక్ష.

క్రమ సంఖ్య : 14 ధారావాహిక సంఖ్య : 8942

*అభ్యుదయ భావాలకు అభ్యంగనం జేయించి
అభ్యుదయమే ధ్యేయంగా కుల, మతరహిత, మమతసహిత
అభ్యుదయాన్ని కాంక్షించే సాయికి అభ్యంతరం తెలుపక
అభ్యుదయమే అబ్బురపరచేలా ఆధ్యాత్మికాన్ని దానికి జోడించిన సాయికి దణ్ణం.

క్రమ సంఖ్య : 15 ధారావాహిక సంఖ్య : 8943

*ఉపన్యాసాలు చెప్పలేను అవి ఈయనులేను
ఉపయుక్తంగా కార్యాలు చేయుటే నా అలవాటు
ఉపమానాలు ఉచితంగాను, ఉచితానుచితంగాను చెప్పగలను
ఉపప్రయోక్తగా గాక సర్వులకుపయోగపడే సాయిలా చేయ
యత్నించగోర్తాను.

క్రమ సంఖ్య : 16 ధారావాహిక సంఖ్య : 8944

*నిర్లక్ష్యం లేదు, నిర్వీర్యమూ లేదు
నిర్లజ్జ లేదు నిర్నిమిత్తంగా అందునిమిత్తమే
నిర్జనమూ కాదు, దుర్జనమూ కాదు, పర్జన్యమేకాని
నిరర్థకం కాదు, నిబిడీకృతమూ కాదు
నిచ్చక్రసాయి శరణార్థమునే, చరణార్థము నే కోరేది
నిగర్వమునే ప్రదర్శిస్తాను పదివేలు లిఖించినా!

క్రమ సంఖ్య : 17 ధారావాహిక సంఖ్య : 8945

పడతుల ఫాలపుబొట్టు, తాళిబొట్టు కన్నీటిబొట్టు కారాదు
తరుణుల తాళిబొట్టు తప్తలోహముపై పడిన నీరపుబొట్టు కారాదు
తరుణి తలపాపిటబొట్టు తామరాకుపైపడిన నీటిబొట్టులా రట్టు కారాదు
ముదిత ముఖపుబొట్టు కారాదు విధవతిట్టు, అదికావాలి ముత్యపుచిప్పలోని
నీటిబొట్టు
పర్తినాథుని నమ్మనివారి ఆటకట్టు వారు తీసికట్టు అందుకే
అందమైన అతివ ముఖానికున్నబొట్టు సాయి దయదలస్తే ఔతుందాకొప్పు ఓ
పూలకొట్టు
అపుడు అది నీకు నచ్చకుంటే, మెచ్చకుంటే కాదనకుండా చీ కొట్టు
అది అనుభవేద్యమై లాభపడితే ఎవరైనా ఎన్నడైనా అపుడు జేకొట్టు.





క్రమ సంఖ్య : 18 ధారావాహిక సంఖ్య : 8946

జపమాల తపమాలలతో తపించేనాకు సాయికవితలల్లే కలమే
జప తపమాలలు తతిమా మాలలన్ని కృపలేని మాలలే నాకు
ఆపగలేని, ఓపగలేని అక్షరాలే పూమాలలుగ గ్రుచ్చగలను
ధూపదీప నైవేద్యాలు అక్కరలేదు అక్షరాలే అన్నిగ భావించి భాసించి
బాబాకు తప జప మాలలుగ మార్చిమార్చి కూర్చికూర్చి పేర్చిపేర్చి
చూపరులకు సైతం అక్షరాలే తక్షణం సూది దారమై, సుతారమైన
మాలలుగ మలచివేస్తాను.

కమ సంఖ్య : 19 ధారావాహిక సంఖ్య : 8947

బాబా బాబాయి పేరుకే బాబా బాబాయి బంధువుకాదు నాకు, కాని
అపార కృపాబంధువు, కరుణారస సింధువు, “ద్వి” ఫలముల ప్రధాత సాయి
నేటి ప్రాతఃకాల స్వప్నమున “రెండు మధుర మామిడిఫలములను నే నడచివస్తున్నవేళ
సరిగా ఆ దారిలో అపుడే ఆ క్షణానే ఓ మామిడి ఫలవృక్షమునుండి సరిగా నా ముందు
పడులాగున ఒక పెద్ద పక్వమునకు వచ్చిన పండు రాలినది
అది నేగ్రహించి తీయబోవువేళ మరో చిన్న పక్వదశలోనున్న పండునూ రాలినది
నాతో వచ్చువారికి గాక సరిగ అవి నాకు లభించువిధంగా రాలటం
ఆపై నాతోవచ్చు నాతడు తనకొకటీయమని కనులతో సైగజేసి ఇమ్మని అర్థిస్తుండగ
నేను కాదని తలత్రిప్పువేళ మెలుకువరావటం” అది సాయి నా కొసగిన “ద్వి”
ఫల ప్రసాదంగా భావిస్తాను.

క్రమ సంఖ్య : 20 ధారావాహిక సంఖ్య : 8948

*ఎండమావులునిండిన జీవితాలకు ప్రతీకలు పాండవుల బ్రతుకులు
ఎండమావులు ఎండిన మావులు, కాని కావవి పండినఫలాలు
ఎండమావులకు మండుటెండలే మరీచిక అదో పాచిక
ఎండమావినైనా పండినమావి చేయగలవారొక్క సత్యసాయియే.

**క్రమ సంఖ్య : 21 ధారావాహిక సంఖ్య : 8949**

నాగ, తీగ, తెగ, తూనీగ, పగ, మగ, మూగ, రోగ, రాగ, అనురాగ, వేగ
ఈ పదములనున్న అంత్యాక్షరం 'గ'; ఈ 'గ' లన్ని తిరగతోడదలచుకోలేదు,
'గ'ల గడబిడ చేయదలచలేదు
సాయి నుండి అందుకోవలసినది ఈ 'గ' ల గడబిడలుకావు ఆధ్యాత్మిక అవకాశం
ఆవేశం లేదు అదే నవకోశం ఆదర్శం సాయిలా సాగించు అపుడు నీవు
క్రియాత్మక పరమాత్మవౌతావు.

**క్రమ సంఖ్య : 22 ధారావాహిక సంఖ్య : 8950**

*సాయిసంస్థలకు అధిపతి, ఖగపతి సాయియే
సాయిసంస్థల స్థాపకపతి స్థపతి సాయియే
సాయిసంస్థల రూపశిల్పి ఆ భూపతి సాయియే
సాయిసంస్థల సంస్థాగత పతి సమీకృత ఆకృతి సాయియే.

**క్రమ సంఖ్య : 23 ధారావాహిక సంఖ్య : 8951**

ముక్కంటి మూడోకన్ను మాడిపోతే ఓడిపోతాడు సాంబశివుడు
రాముని కోదండం కాడిగడితే వాడిపోతాడు, నీరుగారిపోతాడు ఆ
నీరజ నేత్రుడు
విష్ణుచక్రము చిరిగిపోతే, విరిగిపోతే, కరిగిపోతాడు ఆ శ్రీమహావిష్ణువు
బ్రహ్మ వేదములు లేక వేదనకు గురైతే, సరస్వతి స్వగతం మరిస్తే స్వచ్ఛంద
మరణమే శరణమౌతుంది
సాయి సాయములు, మమతలు, మహిమలు మరిస్తే మహికి మూడినట్టే
సత్యసాయిపై సాహిత్యం నే లిఖించకున్న, నా కలము కదలనన్న అది నా
మరణానంతరమే సంభవం.

**క్రమ సంఖ్య : 24 ధారావాహిక సంఖ్య : 8952**

*పతిత పావనుడు, పడతుల పావనుడు, పసిబాలుర బాలికల పావనుడు
పురుష పావనుడు, పౌరుషహీన పావనుడు, పదముల పావనుడు
సాహిత్య సంగీతాలకు పావనుడు, పరమ పదములకు పావనుడు,
పర మతములవారికి పావనుడు పర్తినాధుడు, పావనములకే పావనుడు.





**క్రమ సంఖ్య : 25 ధారావాహిక సంఖ్య : 8953**

*ఉదయభానుడు ఊళ్లోకిరాగానే ఉదరపోషణార్థం ఉరుకులు పరుగులతో పరవసిస్తూ
ఉదరమే అన్ని అనర్థాలకు మూలమని గ్రహించక
ఉప్పుకప్పురము ఒకటికానట్టు మంచిచెడుల బేరీజు వేసుకోకుండా ఊరివారితోనే
కాలంగడిపే కన్న
ఉదయమే పర్తిలోనున్న పర్తినాధుని దర్శనంజేసుకొని ఉర్విలోనే స్వర్గం చూడమంటున్నా.

**క్రమ సంఖ్య : 26 ధారావాహిక సంఖ్య : 8954**

మౌనం మైనంముద్దగా, బుద్ధిగా శబ్దరహితం
వాగాడంబరం డబ్బామోతగా మ్రోతమోగడమే దాని స్వభావం
సత్యసాయి మౌనంగానే, సైగలతోనే, మెల్లని సంభాషణములతోనే
ఎన్నో ఎన్నదగిన కార్యాలుజేస్తూ వన్నెకెక్కుట లేదా?

**క్రమ సంఖ్య : 27 ధారావాహిక సంఖ్య : 8955**

*ఆర్జిత సేవలు ఆర్జించేవికావు మనసున అవి మననం జేసుకోవలసినవవి
ఆర్జితం ఆర్థికం, పారమార్థికం రెండూ రెండు నేత్రాలుగా
ఆర్జితం ఆధ్యాత్మికంగా, అభ్యుదయంగా, అధునాతనంగా
ఆర్జితం స్వార్జితంగానే గాని స్వాప్నికంగా గాక
ఆర్జితం సత్యసేవాభాగ్య ఆర్జితంగా ఆ ఆకర్షణగా
ఆర్జితం ఆ ప్రకర్ష ఆర్ష సంప్రదాయార్జితంగా సాగాలని నిను అర్థిస్తున్నా సాయీశా!

**క్రమ సంఖ్య : 28 ధారావాహిక సంఖ్య : 8956**

*విద్యుద్ఘాతం తగిలినా తగువులేదు ఆ తెగువ అక్కరలేదు
విద్వత్ ఉన్నవారు వినయం ప్రదర్శిస్తారు, ఉద్యమించరు విద్యలకోసం
విద్యార్థియైనా, విద్యార్థినియైనా మిథ్య విద్యయని భావించి
విద్య అది నిజమైన విద్య ఆధ్యాత్మిక విద్యయని అభిమానిస్తారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 29 ధారావాహిక సంఖ్య : 8957

*ఆకర్షణీయ ఆదేశమా? ప్రకర్షణీయ ప్రదేశమా?
ఆకర్షక వ్యవసాయమా? శీర్షక శ్రీకార ప్రకారమా? ప్రాకారమా?
ఆ ఆర్ష సంప్రదాయమా? ఆదర్శ ఆధ్యాత్మికమా?
ఆర్థిక వనరులా? ఆప్యాయతల స్వరూపమా? ఏ రూపము సాయిది?
ఆర్జిత సేవలా? అర్థవంతపు సాయములా సత్యసాయివి
ఆద్యంతము హృద్యంగమంగా సాగే సాయి మహిమలా? మానవతావాదమా?

క్రమ సంఖ్య : 30 ధారావాహిక సంఖ్య : 8958

క్షీరసాగర శయనుడవా? క్షారసాగరమును పానము జేసినవాడవా?
వీరవసంతభోగరాయుడవా? అనంత అవధూతల అధినాయకుడవా?
ఉష, శిరీష, గోష, భాష, శోష ప్రత్యూషలకు ప్రత్యామ్నాయం జేసినవాడవా?
నవరస నాయకుడవా? ఆధ్యాత్మికానికి నవనాయకత్వ నావికుడవా? ఎవరు
సాయి నీవు?
ఎందుకీ అవనికి ఎవనికి బదులు వచ్చావు? ఇదేమి సమాధానం పలుకవదేమి?
ఓహో గతయుగములలో మిగిలిన ధర్మసంస్థాపన కార్యం ముగింపు పలుక
అరుదెంచితివా?

క్రమ సంఖ్య : 31 ధారావాహిక సంఖ్య : 8959

*ప్రకాశంకు ప్రకాశం కల్పించినవాడు సర్వప్రకాశాలకు ప్రక్షాళన ప్రసాధించినవాడు
ఎవరు?
ప్రకాశంకు ప్రవేశం పావనం ప్రత్యేకంగా కలిగించేవాడు సాయి కావున
అట్టి సత్యసాయికి
ప్రకాశంకు ప్రశాంతినిలయ ద్వారం ప్రవేశద్వారం, పర్తి పరిసరాలు ప్రకాశంకు ప్రవేశమై
ప్రకాశంకు పరిపరివిధాల ప్రకాశం ప్రకాశవంతంగా ప్రచ్ఛన్నంగా ఇచ్చానుసారం
ఇచ్చేవాడు సత్యసాయి.





క్రమ సంఖ్య : 32 ధారావాహిక సంఖ్య : 8960

సాయిసుడిగుండంలో చిక్కుకున్న అయినా చక్కగానే ఉన్నా
ఆ సుడిగుండంనుండి చేయిచ్చి కాపాడినది సాయియే
అది సుడిగుండమనుకోను నాకు సుడి ఉండటంవల్లే
ఆ సుడిగుండంలో చిక్కుకున్నాననుకొంటున్నా అది సుమధుర
గుండంగానే కాని సుందరగుండంగా సుమధుర గంధంగా
సాయిసుధా మాధురి గ్రంథంకు ఆలంబనగా ఆతిథ్యంగా భావిస్తా బాబా!

క్రమ సంఖ్య : 33 ధారావాహిక సంఖ్య : 8961

*పద్యాల పాఠశాలకాదు నా "సాయిసుధా మాధురి" కావ్యం
పర్తినాధుని పంథాకు పూలబాట అదే నాకు రాచబాట
పరమపవిత్రం నా ప్రబంధం ఎందువలన అయ్యింది అది
సాయి సంగతులకది దర్పణం కాబట్టి
పదేపదే పదపదమని పదములు పర్తిప్రభువు పంపుచుండంగ
పరిఢవిల్లిన ప్రబంధమిది.

క్రమ సంఖ్య : 34 ధారావాహిక సంఖ్య : 8962

నడయాడే సాయిపాదములు పాదరసంగా మారి
నా నవనాడుల జాడలని అవి ప్రభావితం జేసేస్తుంటాయి
నవ వేదాలుగా ఆ పాదాలే నా వేదనలను పారద్రోలుతూ
నవరసాలను మిళితంజేసిన ఆ సమ్మిళితం సాయిసాహిత్యంగా సాగుతుంటూంది.

క్రమ సంఖ్య : 35 ధారావాహిక సంఖ్య : 8963

సుఖదుఃఖాలు చెరిసగ సంఖ్యలో సహజమే
కాని అవి సుఖాలశాతం ఎక్కువ దుఃఖాలశాతం తక్కువ
అవే మక్కువకారాదు ఎక్కువకారాదు అది చిక్కేదికాదు దక్కేదికాదు
కాని భగవాన్ సత్యసాయిని ఆశ్రయిస్తే ఆ ఆశ్రమంలో అండదొరికితే
దుఃఖాలు దరిచేరవు సుఖాలు పుంఖాను పుంఖాలుగా ప్రక్కకువచ్చి వ్రాలతాయి
అందుకే పర్తిలోని ప్రశాంతినిలయంలో నీ శేషజీవితం పూర్తికావించమంటున్నా.

క్రమ సంఖ్య : 36 ధారావాహిక సంఖ్య : 8964

నరజాతి వరజాతిగా వర్ధిల్లాలిగాని
"ద్వి" జాతిగా విడిపోరాదు "త్రి" మతాలుగా మాడిపోరాదు
ద్వైతాద్వైత విశిష్టాద్వైతాలుగాను మరో విధానాలుగా గాక
అది సాయి బోధించే ప్రేమ ప్రేమ ప్రేమతోనే పరిఢవిల్లాలి, విలసిల్లాలి.

క్రమ సంఖ్య : 37 ధారావాహిక సంఖ్య : 8965

*సాయి మతము మతాతీతము మమతల సహితము
సాయి మతమూలము ప్రేమ, ప్రేమ సమూలము, సర్వము ప్రేమ
సాయి మతము మహిమల మానవత్వమిళాయింపుల ఇంపు ఆ కుదింపు
సాయి మతము సాక్షాత్‌సాకారానికి ప్రేమప్రాకారము ఆ ఆకారము.

క్రమ సంఖ్య : 38 ధారావాహిక సంఖ్య : 8966

*అతులిత తేజస్సు, యశస్సు, శ్రేయస్సు, వయస్సు, ఆయుస్సు
అన్నీ తుస్సుమనేవే బుస్సులెక్కువ తుస్సుమనేవాటికి అదే వాటివాటికి వాకిట
అలాగాక సాయిలాటివారి తేజస్సు, యశస్సు, శ్రేయస్సు, వయస్సు, ఆయుస్సు
అవి అజరామరం, అనంతం, అద్భుతం, ఆధ్యాత్మికం, అవి అమృత సమానం
అవనతం లేదు నవనీతమే కాని సాయికీర్తికి ఏకార్తిలోను అన్యంలేదు అనన్యంగా,
అన్యోన్యంగా, అవ్యాజానురాగంగా విరాగం విరామములేక సాగిస్తున్న సాయి ధన్యులు.

క్రమ సంఖ్య : 39 ధారావాహిక సంఖ్య : 8967

*విద్యార్థిని సాయివిద్యార్థిని సాయి ఆధ్యాత్మికవిద్యల అభ్యర్థిని
విద్యార్థిని వినోదవిద్యల అభ్యర్థినికాను విద్వత్‌విద్యల అభ్యర్థిని కాను
విద్యార్థిని వినయం, వివేకం మిళితంగానేర్చే విద్యార్థిని
విద్యార్థిని సాయి మమతలు, మహిమలు, ప్రేమలు ఎరిగిన విద్యార్థిని.





క్రమ సంఖ్య : 40 ధారావాహిక సంఖ్య : 8968

*ఉదయ సంధ్యలు ఉదయిస్తున్నాయి, అస్తమిస్తున్నాయి అయినా అవి
ఉదయాస్తమయాల సయ్యాటసలుపు సమయాల్లో సరియైనదేవాటికి కావచ్చు
ఉదయంలో వెలుగు, అస్తమయంలో చీకటి అది వాటికి స్వాభావికం కావచ్చు
ఉదయసంధ్యల్లాగాక సాయి సతతం ఆధ్యాత్మిక వెలుగులే విరజిమ్ముతుంటారు.

క్రమ సంఖ్య : 41 ధారావాహిక సంఖ్య : 8969

నేడు యుద్ధతంత్ర నిపుణులకు క్షిపణులే ప్రాణం
యథార్థాలుచెప్పే సత్యసాయికి సాయములే ప్రణవం
అత్యద్భుత శుభప్రద శబ్దాలే సాయికి శబ్దతరంగాలుగా పరుగులుతీస్తాయి
మధ్యేమార్గం అన్నది మంచితనానికి, మంచిపనులకుండదన్నది సాయి ప్రగాఢ విశ్వాసం
సత్యసాయివి సతతం ప్రథమమార్గం, ప్రయాణమార్గం, ప్రత్యక్షమార్గం
బాబాది ఉత్తమ మార్గమేగాని మధ్యేమార్గంగా ఆయన పయనించరు.

క్రమ సంఖ్య : 42 ధారావాహిక సంఖ్య : 8970

*సాయి ప్రేమకు షరతులు లేవు, వేసవిలో షర్బత్తులా చల్లనిది మెల్లనిదది
సాయి ప్రేమకు ప్రేరణ సాయి నరనరాన నడయాడే రుధిరంలో ప్రేమ
నిండియుండటమే
సాయి ప్రేమకు ఎల్లలు ఎల్లకాలం ఎరుగనిదది పెరుగులా చిక్కనిది చక్కనిది
సాయి ప్రేమకు ప్రేమే ప్రేరణ, పేశలము అది దానికి లేనిది కౌశలము
అది కుశలమే అది అన్నివేళల.

క్రమ సంఖ్య : 43 ధారావాహిక సంఖ్య : 8971

*ఇరాకుకు కాదిది పరాకు కాదా ఇది మంకుతనపు మారాకు తొడిగారంటం?
ఇరాకు ఇరుకునపడింది ఇపుడు పరాకుగా చిరాకుగా యున్నది
ఇరుకునపడిన ఇరాకు మారాకు మాడిపోకుండా యుండాలంటే
ఇలలోని దేవుడైన సత్యసాయిలా మతరాహిత్యం, మమతలు పాటిస్తే
ఇరాకు చిరాకులన్నీ ఎగిరిపోతాయి.

**క్రమ సంఖ్య : 44 ధారావాహిక సంఖ్య : 8972**

ఐకమత్యంకుమించిన ముత్యంలేదు ఏ ఆణిముత్యంకాదు దానికి సమం ఇది సత్యం
ఐకమత్యంకు సమైక్యం సఖ్యం కాదది లౌక్యం అది సమీకృత సమాఖ్యం
విశ్వవిఖ్యాత సత్యసాయి విశ్వంలో విశ్వసించదగ్గ వినూత్న పసిడిమేఖల
రాజ రాజ రాజేంద్రుడు రారాజు కాని రేరాజు మాత్రము కాదన్నది సాయి రవిరాజన్నది నా సూత్రము.

**క్రమ సంఖ్య : 45 ధారావాహిక సంఖ్య : 8973**

*ఏ అర్ధరాత్రి వ్యర్థరాత్రి కానీయడు సాయి సాయము జేస్తాడు పల్లవులు పంపి
ఏ అర్ధరాత్రి నిరర్థకరాత్రి కానీయక నిర్దుష్టరాత్రిగా విరుద్ధభావాలు గాక శుద్ధమైన శబ్దాలతో
ఏ ప్రతి అర్ధరాత్రి అర్థించకనే సమర్థించి సముపార్జనజేస్తారు సాయి చిరస్థాయిగా
ఏ అర్ధరాత్రి అనర్థరాత్రి కానీక అర్థముల రాత్రితో సర్దుబాటుజేసే సాయి స్వల్ప ఎడబాటు సైతం ఎట్లు నే సహింతును?

**క్రమ సంఖ్య : 46 ధారావాహిక సంఖ్య : 8974**

*విధానసభ వివిధ విషయాలపై వివరంగా చర్చలు జేస్తుంది వీరంగము ఆడుతుంది
విపక్షాలు స్వపక్షంపై, స్వపక్షం విపక్షంపై విసుర్లు విషాలు విరజిమ్ముకుంటాయి
విద్రోహుల్లా విషాహారాలు జేస్తాయి అందుకు పరిహారాల మాటెట్టున్నా ప్రహారాలు సైతం పరిపాటి కొండొకచో
విశ్వవిఖ్యాత సత్యసాయి ఆధ్యాత్మిక విధానసభయైన ప్రశాంతినిలయంలో ప్రతిపక్షం ఉండదు అంతా సాయిపక్షమే!

**క్రమ సంఖ్య : 47 ధారావాహిక సంఖ్య : 8975**

*నా సాహిత్యానికి మహారాజ పోషకులు, ఉపాసకులు సత్యసాయియే
నా సాహిత్యానికి సేవలందించేది నేనే దానికి దూషకులు, విదూషకులు కొందరున్నారు
నా సాహిత్యంగూర్చి నా పరోక్షంలో దోషకులు, సమక్షంలో విదూషకులుకూడ ఉన్నారు
నా సాహిత్యసుమం వాడకుండా నిత్యకల్యాణం పచ్చతోరణంగా జేస్తారు ఒక్క సత్యసాయియే.





**క్రమ సంఖ్య : 48 ధారావాహిక సంఖ్య : 8976**

*కోనసీమ కుర్రోణ్ణి కోకిలగానానికి కోటిరాగాల సరాగాల సాహసకుణ్ణి
సత్యశ్రీ సాయిసాహిత్యానికి సహవారసుణ్ణి అందుకు సహకారమందిస్తున్నవాణ్ణి
భగవాన్ శ్రీసత్యసాయి బాబా భాషకు ఆయన గుండె ఘోషకు రూపకం, రూపు ఇస్తున్నవాణ్ణి
పర్తిప్రభు ప్రభావ వీచికలు మరీచికలు కావవి మంచితనానికి సూచికలని భావిస్తున్నవాణ్ణి.

**క్రమ సంఖ్య : 49 ధారావాహిక సంఖ్య : 8977**

*రాముని, సాయిరాముని తలవటమే నాకు తరింపు
కారాదది ఎవరకి తలవంపు అది నా ఇంపు స్వగత స్వాగతం కాదెవరికి కవ్వింపు
దానికిలేదు కుదింపు, మదింపు, సాధింపు అది సాదృశ్యంలేని సొంపు
అది నా రక్తంలో రిక్తం గాకుండా సంయుక్తంగా సమ్మిళితమైపోయిన అసాధారణ అదిలింపు.

**క్రమ సంఖ్య : 50 ధారావాహిక సంఖ్య : 8978**

*సాయిది సింధూత్వమా? హిందూత్వమా?
సాయిది గౌతమీ తత్వమా? గోదావరీ గోత్రమా?
సాయిది కావేరీ కవిత్వమా? గంగా మహత్యమా?
సాయిది నా సాహిత్యానికి సహకారమందించే ప్రేమతత్వం.

**క్రమ సంఖ్య : 51 ధారావాహిక సంఖ్య : 8979**

రాముని రామాయణం, సాయిరాముని సాయములరామాయణం
నాకు మహత్తరమైనవి అవి బలవత్తరంగా, రసవత్తరంగా
నా గుండెలో గూడుకట్టుకొని ఉన్న ఊహలకు ఉపమానాలవి
అవి నా రక్తనాళాల్లో, ధమనుల్లో ప్రవహించే పంచాక్షరీమంత్రాలు మంతనాలు
ఎక్కుబెట్టిన ధనుస్సునుండి వచ్చే బాణాల్లా భావాలు రాగా అవి
మాటలరూపంగా రూపాంతరం చెందించి ఆ అక్షరాలను అక్షయంగా అందిస్తాను.

క్రమ సంఖ్య : 52 ధారావాహిక సంఖ్య : 8980

*మంచి పల్లకిలో పయనించవచ్చు శయనించవచ్చు
మంచు పల్లకిలో పయనించ లేవు శయనించ లేవు
మంచు పల్లకిలో పయనించటమంటే వెల్లకిలా పడుటే
మంచు సూర్యనారాయణుని ఆగమనంతో కరిగిపోతుంది విరిగిపోతుంది
మంచి పనులు జేసేటి సాయి సాయములు నిలుస్తాయి కలకాలం
మంచి పనులుకానివి మంచుపల్లకి పయనంలా కరిగిపోతాయి విరిగిపోతాయి
మంచి మంచే మంచు మంచుయే మంచికి మించినది లేదు మరి రాదు
మంచి మంచులా కరిగిపోదు రాయిలా రామ సాయిరామలా స్థిరమైనది.

క్రమ సంఖ్య : 53 ధారావాహిక సంఖ్య : 8981

వాడినపూలు, వాడినమనసు వేడినా వాడుట మానవు
కాని సాయి దయదలిస్తే పూలు, మనసు ఆఖరికి మనిషి
అందరు అన్నీ వికసిస్తాయి వికటించవని ప్రకటిస్తున్నా న్నేను
వినోదం కాదు ఇది వివేకమే కాని అవివేకం కాదిది యథార్థం.

క్రమ సంఖ్య : 54 ధారావాహిక సంఖ్య : 8982

*వివేకం కన్న వినయం నయం, విచక్షణం కన్న విలక్షణం ఓ క్షణం ఔతుంది రక్షణం
విస్తృత ప్రచారం కన్న అపచారం చేయకున్న అదే మిన్న అదే అసలు ప్రచారం
విగతజీవియై నా గతజీవితంలో విద్రోహం చేయకున్న ఔతాడు ఆ విగతజీవి మిన్న
విశాల ప్రాతిపదికగా సాగే సాయి సాయములే అన్నిటి కన్న మిన్న అది మిన్ను కన్న
అధికం.

క్రమ సంఖ్య : 55 ధారావాహిక సంఖ్య : 8983

*చిలకపచ్చ చిలుక వర్ణం కన్న చిత్రావతీ నదీ తీరవాసుడు పర్తీశుని పచ్చదనం మిన్న
చిత్రమైన మహిమలు విచిత్రమైన సాయములు చిత్రాన్నములు కాదు సాయి
కోరుకొనేది
చిరుత చిరుతిండి కన్న పులి వేగం కన్న సాయి సాలోచనలు, సాయములు మిన్న
చిద్రం కానిది సాయిబాబా ఏ కార్యం తలపోసినా అది అనంతం అద్భుతం.





క్రమ సంఖ్య : 56 ధారావాహిక సంఖ్య : 8984

*బాబా బంగారు అండములు అందించే బాతు కాదు
బాబాను సాయములు, ఆర్థిక వనరులు అడిగేవారు సైతం
బాబాకు తగినంత వ్యవధి ఆయన పరిధిని బట్టి అర్థించాలిగాని
బాబా బంగారు బాతని భావించి బంగారు గుడ్ల కథను పునరావృత్తం
చేయవద్దంటున్నా అది కారాదు అదే ఇతివృత్తం.

క్రమ సంఖ్య : 57 ధారావాహిక సంఖ్య : 8985

అందించేది అవనిలో ఎవనికిలేని ప్రేమ అది సాయిప్రేమ
మతమంటలు ఆర్పగవలెనంటే మమతల నీరు చల్లాలి గాని
వాటిని చల్లే వరుణుడు సత్యసాయియే వాటికి కరుణ కురిపించేవాడు సాయి
అట్టి సాయి సాయము తీసుకొని మతఛాందస్సాన్ని మట్టికరిపించమంటున్నా!

క్రమ సంఖ్య : 58 ధారావాహిక సంఖ్య : 8986

*గ్రుడ్డివాడు కన్ను తెరిస్తే ఎంత? మూస్తే ఎంత?
గడ్డితినేవాళ్లు సాయిని విమర్శిస్తే ఏమిటి? పొగిడితే ఏమిటి?
నడ్డివిరిగినవాడు సాయిని నడవలేకున్నాడనటం ఏమిటి?
తెడ్డి విరువలేనివాడు ఇనుపకడ్డీ విరుస్తానన్నట్టులేదా?

క్రమ సంఖ్య : 59 ధారావాహిక సంఖ్య : 8987

సాయిపై నా భక్తి భుక్తికొరకు కాదు ముక్తి, మౌక్తిక మిళితంలతో
శక్తికాని రక్తికి కాదు అనురక్తికేకాని అన్నది ఆయనకే ఎరుక
భక్తిశ్రద్ధలతో కాని భక్తి బ్రతికి బట్టకట్టదు ఉచితంగా రానిది భక్తి
ఆపై సాయిశక్తి సంయుక్తంగా సాధించాలి కాని సాగిలపడి, సోలి పోరాదు.

క్రమ సంఖ్య : 60 ధారావాహిక సంఖ్య : 8988

* బ్రహ్మ అనగా బహుగొప్పవాడు, బహుపెద్దవాడు అందరిని సృష్టించేవాడన్నది అర్థం.
బ్రహ్మభావం పరబ్రహ్మయన్న అంతకన్న మిక్కిలిఎక్కువ అని అర్థమున్నది
బ్రహ్మకన్న బాబా సత్యసాయిబాబాకూడ తక్కువకాదు వారున్ను సృష్టిస్తున్నవారు
బ్రహ్మ బాబాకాడు, బాబా బ్రహ్మకాడు బ్రహ్మ బ్రహ్మయే బాబా బాబాయే
బ్రహ్మ, బాబాలకు కలదొక్కపోలిక అది సృష్టించటమే సృష్టించేవాడే స్రష్టకదా
బ్రహ్మ బహుపురాతన ఆది అధిదేవుడు, బాబా నేటి ఈనాటి మనకళ్లెదుటఉన్న
దేవుడు అదే ఉన్న వ్యత్యాసం
బ్రహ్మాండంగ ఉందంటాం చాలా అందమైనది, అరుదైనది, బిరుదైనది,
పెను పెద్దదైనది
బ్రహ్మ బ్రహ్మాండానికి భర్త కర్త, మన బాబా ప్రేమ, మమత, మహిమ, సాయములు,
వస్తు సృష్టికి కర్త భర్త.

క్రమ సంఖ్య : 61 ధారావాహిక సంఖ్య : 8989

రాసులు రాసులుగా రత్నాలు అక్షర రత్నాలు ఏ యత్నాలు లేకుండా
ప్రయాస పడకుండా ప్రయత్నాలు చేయకుండా
ప్రతిభాగంలోను అప్రతిహతంగా ఏ పుట ఏపూట వెదికినా
అక్షర రత్నాలు, వజ్రాలు, గోమేధికాలు, పచ్చలు పచ్చపచ్చగా ఎటజూచినా
అవి తారసపడి తారకల్లా మెరుస్తూ బాబా భావాలుకురుస్తూ కలివిడిగాను
విడివిడిగాను వడివడిగాను కదలుతూ కదంత్రొక్కుతూ కదలాడుతుంటాయి.

క్రమ సంఖ్య : 62 ధారావాహిక సంఖ్య : 8990

* ప్రేమయన్నది ఒక వస్తువు కాదు అదో వ్యవస్థ కాదు అవస్థ అంతకన్నా కాదు
ప్రేమ కంటికి కనిపించదు, ఒంటికి పంటికి వినిపించదు
ప్రేమ మదికి హృదికి సంబంధించిన స్వచ్ఛమైన పాలనురగలాటిది ప్రేమ
ప్రేమ ప్రేమకు ప్రేమించినవారికి మాత్రం కనిపించేది వినిపించేది
ప్రేమ సాయిప్రేమ మాత్రం సాయములరూపములో కాన్పించే కాల్పనిక
ప్రేమ చూపేదేకాని చెప్పేది మాపేది కాదు రూపేది దానికి?
ప్రేమకు రూపం, రంగు, రుచి, శుచి ఉండవు దానికున్నది అభిరుచే
ప్రేమ రామపైన, సాయిరామపైన నాకున్న ఈ ప్రేమయే ప్రేమకు అసలురూపం.





క్రమ సంఖ్య : 63 ధారావాహిక సంఖ్య : 8991

సాయికి నా రుణం కాదది దారుణం, కాదిది కారే రుణం
ఆ రుణం రణం కాదు, అరణం కాదు అదికాదు మరణం సంహరణం అంతకన్నాకాదు
మా రుణం మారణం కాదు, అదికాదు ఊదితే ఎగిరిపోయే చూరణం
మాది రుణప్రేరణం కాదు, మా రుణం మరణంఎరుగని మద్విరాట్ రుణం.

క్రమ సంఖ్య : 64 ధారావాహిక సంఖ్య : 8992

* ముత్యాలతలంబ్రాలు రామకల్యాణదినాన భద్రాచలాన ప్రభుత్వపరంగా అందించటం
ఆనవాయితి
ఆణిముత్యాలులాటి అక్షరాలు, పదాలు పర్తినాథుడైన సాయిరామునికి అందించటం
నా ఆనవాయితి
ఆదర్శాలు వల్లించకుండా సాయములకు సాయములుచేసేటి సాయికి చెల్లించుటే
ఆనవాయితి
ప్రదర్శనలుగాక పరమ దర్శనములీయుట, ప్రేమపలకరింపులు, ప్రేమచిలకరింపులే
సాయికి ఆనవాయితి.

క్రమ సంఖ్య : 65 ధారావాహిక సంఖ్య : 8993

ఆస్ట్రేలియాపై ఆర్యులైన ఆటగాళ్లు ఆటవిడుపుగా ఆడారనలేం
కప్పు రాకున్నా కప్పువరకు రావటమూ గొప్పతనమే అని అనాలి అది వినాలి
ఉప్పుకప్పురంబు ఒక్కపోలికనుండు అన్నవిధంగా
కప్పు కప్పదాటువేసింది అయినా చప్పబడకుండా
ఉప్పు ఉన్న లేకున్న ఉప్పందించటం చుప్పనాతులపని
ఆలాగాక మన సాయి పుట్టపర్తిలో పెద్దపెద్ద కప్పులు విజేతల కందించి
విశ్వవిజేత అయ్యారు.

క్రమ సంఖ్య : 66 ధారావాహిక సంఖ్య : 8994

నా అరచేతిలో ఉన్నది అదృష్టరేఖా? అక్షరాలరేఖా?
అదృష్టరేఖ అక్షరాలరేఖ మధ్య ఏ అక్షాంశరేఖ ఉన్నది?
అదృష్టాక్షరాలరేఖ ఉన్నది అది సాయిసాహిత్యానికి రక్షరేఖ
అది లక్ష్మణరేఖ కాదు నాకు సర్వస్వతంత్రం సాయి ఇడగ సాగిస్తున్న సాహిత్యరేఖ.

క్రమ సంఖ్య : 67 ధారావాహిక సంఖ్య : 8995

*ఉరిమేది మేఘం, మెరిసేది మేఘం, కురిసేది మేఘం అరిసేది ఆవు, చేపేది ఆవు క్షీరములు కురిసేది ఆవు

నారికి, ఏరికి ఏదైనా ఉచితంగా ఇచ్చేది సాయి, ప్రేమపంచేది సాయి, పరువు పెంచేది సాయి

ఊరికి నీరిచ్చేది సాయి, పిల్లకాయలకు చదువిచ్చేది చనువిచ్చేది సాయి, మమతలిచ్చేది సాయి

మరి మరీ ఎన్నో ఎన్నెన్నో ఎన్నతగిన ఉచిత వైద్యం చేసేది సాయి, మహిమలు చూపేది సాయి

గిరిగీసిన సాయములు కావు సాయివి, మమతకు మానవత్వంకు ప్రతిరూపం సాయి

కరికన్నా బలిష్టమైనవి ఎత్తైనవి జేసేటివాడు సాయి, సంద్రంకన్న లోతైనవి విశాలమైనవి సాయి సాయములు.

క్రమ సంఖ్య : 68 ధారావాహిక సంఖ్య : 8996

*ప్రాతఃకాలము పాతకపుకాలము, శూలము కారాదు

ప్రాతఃకాలమే పాత్రోచితకాలమై కావ్యానికి కవ్వమై చిలుకువేళ

ప్రాతఃకాలము ప్రమిదను ప్రమద ప్రమాదాలకు అతీతంగా

ప్రాతఃకాలమే పర్తినాధుని దశశతసహస్ర శతక రచనకు

అనుకూల కాలము ప్రాతఃకాలమే.

క్రమ సంఖ్య : 69 ధారావాహిక సంఖ్య : 8997

నాకు సాయిపైఉన్న ప్రేమ, అభిమానం, ఆప్యాయతల కన్న

సాయికి నాపైఉన్న ప్రేమ, అభిమానం, ఆప్యాయతలు మిన్న

సాయినిగూర్చి తలంపు తలపునకురాగానే నాలో అనాలోచిత అక్రమవ్యాపార

ఆలోచనలేవైనా ఉన్న అవి ఆవిరై ఆ ఆవిరి గురిజూసి నా గుండెకు తాకుతాయి

దానితో నామనసు ప్రక్షాళనమై ప్రత్యేక ప్రతిపత్తిని సంతరించుకొని

సంతసంగా సతతం సంచరిస్తూ సెంచరీలుకొడుతుంది సంచలనాత్మకంగా.





క్రమ సంఖ్య : 70 ధారావాహిక సంఖ్య : 8998

*నెర్రెలు తీసిన పొలంలో గొర్రెలు ఏంమేస్తాయి? బర్రెలు ఏంపులుముకుంటాయి?

తొర్రెలు అధికంగా ఉన్న వృక్షంలో ఫలాలు అల్పం స్వల్పం ఉన్నవి అంతంతమాత్రం

పుర్రెలులేని స్మశానం, కాలిన కట్టెలులేని కాడు అది వల్లకాడు

బర్రెలులేని పొలం, పొలంలేని హలం, జలంలేని నది నిరుపయోగాలు

మొర్రెవాడైనా మాటతడబడినా మాబాగే మనసు తడబడరాదు వయసుపైబడరాదు

మర్రెమ్రానుకన్నా మర్రిఊడకే బలమెక్కువ, ఉపయోగమెక్కువ సాయి భుజబలము కన్న భజన బలం ఎక్కువ

వెర్రివాడైనా, గొల్లవాడైనా గోప్యం లేకపోతే రూప్యములు రూపాంతరం చెందిపోతాయి

కర్రిఆవు పాలైన, తెల్లఆవు పాలైనా వర్ణము తెలుపే భక్తుడు ఏదేశస్థుడైనా భక్తి ఒక్కటే.

క్రమ సంఖ్య : 71 ధారావాహిక సంఖ్య : 8999

మరి ఒక్కటి లిఖిస్తే తొమ్మిదివేల పట్టీతో పట్టా పొందుతాను

ఆ మరొక్కటి లిఖిస్తే తొమ్మిదివేలు తొలగి పదివేలు ప్రారంభం ప్రాతిపదికకు చేరుకుంటాను

మెరికలాంటిదొక్కటి లిఖిస్తే పదివేల ప్రస్థానంలో ప్రస్థావించటానికి సంఖ్య దొరికినట్టవుతుంది

మరో వేయి లిఖిస్తే పదివేలు పూర్తిజేసిన ప్రాభవం దక్కుతుంది సాయిబాబా బాకీ తీరుతుంది.

క్రమ సంఖ్య : 72 ధారావాహిక సంఖ్య : 9000

నాకు భగవాన్ సత్యసాయి బాబాగూర్చి వ్రాయటం అది ఎనలేని ఇష్టం

అందులో నాకు ఏ విధమైన కష్టం కనిపించదు, వినిపించదు

అది రైతు చెరకు సాగుజేసి అది ఎదిగిన తరువాత

ఆ చెరకు నమలి ఆ రసం ఆస్వాదించినటుల

ఆ మధురం మనసారా మననంజేసుకొని ఆనందించే రీతి నీతిగా

నేనున్నూ సాయిసాహిత్య చెరుకు నమలి ఆ రసమే ఆరగిస్తాగాని

తక్కిన ఎవరిగురించి లిఖించాలన్నా మనసురాక మారాంజేస్తుంది

చెరకుగడ నమలినంతగా వెదురుగెడ నమిలితే వస్తుందా ఆ ఆనందం

రాకపోగా పళ్లూడతాయి కూడ.

**క్రమ సంఖ్య : 73 ధారావాహిక సంఖ్య : 9001**

నా సాయిసాహిత్యం విరిసిన గులాబి అది కురుస్తుంది సువాసనల వాన
ఆ గులాబి గుబాళింపుకు గుబులులేదు దాన్ని ఎవరైనా కాజేయజూస్తే కాటేస్తాయి
దాని చుట్టూ ఉన్న ముళ్లు దానికి ముష్కరులైన ముళ్లజవానులు కాపలా
కాని ప్రేమతో అర్థిస్తే నా సాయిసాహిత్య గులాబికుసుమం కుసుమించి వారి
వశమౌతుంది.

**క్రమ సంఖ్య : 74 ధారావాహిక సంఖ్య : 9002**

రాత్రి, పగలు, ఉదయం, సాయంత్రం, ప్రాతఃకాలం అనే భేదం లేక
అందున ఏ విధ విభేదం లేక సర్వవిధ సన్నద్ధంగా సాయిసాహిత్యం సాగిస్తున్నా
అందుకు చీటికిమాటికి చీకటినిచీల్చి చెండాడియైనా చిటికెలో చిన్నచిన్న
గేయాలతోపాటు
పెద్దపెద్ద పదాలు భావాలు ముభావాలుగా గాక సంభవాలుగా సంభవిస్తూనే ఉంటాయి.

**క్రమ సంఖ్య : 75 ధారావాహిక సంఖ్య : 9003**

కొడుకు దుడుకుపనులకు వెనుకడుగు వేయకున్న అది ఔతుంది వెటకారము
ఒడిదుడుకులకు ఓంకారము, కష్టములకు నష్టములకు శ్రీకారము
బడికి గుడికి వెళ్లుటకు అక్కరలేదు ఏ గుణకారము, భాగహారములు
సాయిబడిలో చేర్పించిన అదే గుడియై ఆ నుడికారమే పూలహారమై గుబాళిస్తుంది.

**క్రమ సంఖ్య : 76 ధారావాహిక సంఖ్య : 9004**

ముంచుతున్నారు సాయి నను ప్రవాహంలో ఏ ప్రవాహంలో?
పదప్రవాహంలో ముంచుతున్నారు పదనిసలు పంచుతున్నారు
ఆపై ఆ పదములు ఏకమై ఏకకావ్యపు శ్లోకమై అనేకానేక అర్థాల ప్రబంధమై
బంధములు వేస్తుంది కాళ్లకు, కళ్ళకు, కరములకు కదలనీకుండా.





**క్రమ సంఖ్య : 77 ధారావాహిక సంఖ్య : 9005**

*విఘ్నములు బాపురే బాపేటివాడు ప్రథమ మ్రొక్కులవాడు విఘ్నేశ్వరుడు
లఘ్నములు లేకుండానే లంకెలు పెట్టగలవాడు లంకేశ్వరుడు
విఘ్నములు నిమ్మకు నీరెత్తినటులు అమ్మకైనా తెలీకుండా కష్టాలపాలుజేసేవాడు
శనీశ్వరుడు
భఘ్నములు ఎన్నివచ్చినా విరుచుకపడక వాటిని సావధానముగా తొలగించి సాయము
లందించేవాడు సాయీశ్వరుడు.

**క్రమ సంఖ్య : 78 ధారావాహిక సంఖ్య : 9006**

విద్యుత్ లేకున్నా సాయిసాహిత్య విద్యుత్ లేకున్నా అందున విధిగా
విద్యుక్తధర్మం నెరవేరుస్తున్నానని తృప్తిగా తప్తముకాని విధంగా
ఆత్మసంతృప్తి తృప్తిగా నాకు మిగుల మిగులుతోంది
అదే ఆత్మలో వెలుగుతోంది నరనరాన నలుగుతోంది అదే రుధిరంగా ప్రవహిస్తోంది.

**క్రమ సంఖ్య : 79 ధారావాహిక సంఖ్య : 9007**

గృహ కార్యస్థానంలో భార్యే కార్యదర్శి కర్తవ్యదర్శిని పిల్లల కార్ఖానాకాదు
గృహం మమతల మాతల సమతలం ప్రేమల ప్రేమధామం
గృహం అతిధి అభ్యాగతులకు గతులు సమకూర్చే ధామం
గృహమూలేదు గృహలక్ష్మిలేదు సాయికి అయినా వారికి పిల్లలు వేనవేలు
వారికి ప్రేమలు మమతలు మహిమలు క్రీడలు అన్నపానీయాలు సమకూర్చే బాబా
యంత్రము కాదు కాని యంత్రముకన్న ఎక్కువ కష్టపడి వారి బాగోగులుజూస్తారు.

**క్రమ సంఖ్య : 80 ధారావాహిక సంఖ్య : 9008**

సాయిరాముడు కావచ్చు వృద్ధుడు అయినా కడుసమర్థుడు సమర్ధతా సముపార్జనుడు
సాయిరాముడు కావచ్చు సాక్షాత్ మాధవుడు అయినా అన్నీ మానవునిలానే జేస్తారు
అయోధ్యారామునిలా రాముడు కావచ్చు కార్యశీలి
సాయి సాదృశ్యంలేని పనులుజేస్తున్న తను అంతగొప్ప ఇంతగొప్ప పనులుజేస్తున్నట్టు
ప్రకటించుకోరు
సాయిరాముడు కావచ్చు భగవదంశతో పరిభ్రమించినవాడు అయినాఆపరిభ్రమణను
మనకు భ్రమగాను సంభ్రముగానే చూపుతారు సాయి.

క్రమ సంఖ్య : 81 ధారావాహిక సంఖ్య : 9009

మధ్యాహ్నం మిధ్యకాదు మధ్యేమార్గము కాదు సుగమమార్గము కాదు
సుమధుర మార్గము
ప్రాతఃకాలం పావనకాలం, తపోవనకాలం, పాత్రోచితకాలం
ఉదయం ఉదయించిన నా భావాలు భావాతీతాలు కావు భావోద్రేకాలు కావు
సాయిసాహిత్యంకు సాయంకాలమని మరోకాలమని నియమాలు లేవు
నాకు నియమబద్ధత, నిబద్ధత కలదు కాని స్తబ్దతలేదు అందున ఎందున
శబ్దతరంగాలు నను తాకినవేళ ఆ తాకిడికి నామనసు స్పందించి సాయి
రచన కుపక్రమిస్తుంది.

క్రమ సంఖ్య : 82 ధారావాహిక సంఖ్య : 9010

*నియంతనే కాని నీయంత నియంతనుకాను నియమిత నియంతను
నియంత నిర్ణీత విషయాలకు నియంత ఒకింత నయమేకాని
నియంతృత్వం అన్నిట అన్నివేళల పనికిరాదు కలిసీరాదు
నియంతగా మారాలనుకున్నా మారలేరు కొందరు, కొందరు అనుకోకుండా ఔతారు
నియంత
నియంతయన్నది నియమితవింత సరికానిసంత సరితూగాలంటే సాయికి
నియంతృత్వం వదలి మమతత్వం, మహిమాన్వితత్వం కలబోసిపెంచుకో ప్రేమతత్వం.

క్రమ సంఖ్య : 83 ధారావాహిక సంఖ్య : 9011

*విందులు వినోదాలతో విసుగుచెందుతున్నా
వాటికి ముసుగువేయాలని ముచ్చటపడుతున్నా
ప్రశాంతినిలయంలో ఆధ్యాత్మికవిందు నే అభిలషిస్తున్నా
ప్రస్తుతం గతమంతా అప్రస్తుతమని భావించి బాబా తరహాకు తరలిపోగోరుతున్నా.

క్రమ సంఖ్య : 84 ధారావాహిక సంఖ్య : 9012

సాయిని నా మనసు మననం జేస్తూనే యుంటుంది
సాయిని నేను, నను సాయి గుర్తిస్తూనే ఉంటాం
సాయిని సతతం సాక్షాత్కరించుకొని సాగిపోతూనే ఉంటాను
సాయిసాహిత్యమే నాకు సత్యభాషణం, భూషణం, అభిభాషణం, అమృతం.





క్రమ సంఖ్య : 85 ధారావాహిక సంఖ్య : 9013

యుద్ధనీతికి పద్ధతియుండదు మద్దతుయుండదు
రథ, పదాతి, అశ్వ, గజ బలాలు ఆ బలగాలు భుజబలం ప్రదర్శించినా
వాయుసేన విమానాలపై, జలసేన నౌకలపై విరుచుకుపడినా
సరసకు రావటానికి సంకోశమేల సంకేతం సొంతంగా సొంతంగా అందితేగాని
శాంతిసందేశం సాయివద్ద నుండి వస్తే సంకోశరహితులౌతారు ప్రజ
అందుకే సాయి సాయం అర్థించి యుద్ధాన్ని నివారించమంటున్నా
అది ఇరాకు కావచ్చు ఆధ్యాత్మికపరాకు కావచ్చు ఏదైనా ఎక్కడైనా
సాయిసందేశం మతరహిత మమకారసహిత ప్రేమసందేశం ఆచరిస్తే
ఆగిపోతుంది యుద్ధం.

క్రమ సంఖ్య : 86 ధారావాహిక సంఖ్య : 9014

అవనిలో అధములే ప్రథములుగా, మాన్యులు సామాన్యులు అన్యులుగా
పరిగణింపబడుతున్నారు
ధన్యులు వాటివాటిని పట్టించుకోకపోయినా వదాన్యులు వట్టికేకలు వేయరు
సత్యసాయిలాటివారు రేయింపగళ్ళు పరిశ్రమించి విశ్రమించకుండా విశ్వ
శ్రేయస్సు కోసం
ఎన్నో కార్యక్రమాలు బాహ్యానికి తెలిసేవికొన్ని తెలియనివెన్నోజేస్తూ అవనిని
అదుకొంటుంటారు.

క్రమ సంఖ్య : 87 ధారావాహిక సంఖ్య : 9015

పాలుగారే పసిబుగ్గలవి వారు పసిడిమొగ్గలు
పరువాలు నిలబెట్టవలసిన ఆ పసిబాలురు బాలికలు
పసివాడని వయస్సులో వయస్సుకుమించిన బరువులు మోసేవారిని
సాయి కరుణించి చక్కటి గృహాలను, వస్త్రాలను, ఆహారాన్ని అందించి
వాటితోపాటు విలువల ప్రాతిపదికగా విద్యను గరపుతూ ఆ విద్య అవిద్యనుండి
వారిని కాపాడుతూ భవిష్యత్తుకు బంగారుబాటలు వేసే బాబాకు వారేమిస్తే
రుణం తీరుతుంది.

క్రమ సంఖ్య : 88 ధారావాహిక సంఖ్య : 9016

నవ్వు నాలుగు విధాల చేటందురు నవ్వకున్న నవ్వతేముండును
నరుని నవ్వు నవరత్నాలైతే నారి నవ్వు ముఖమంతా పులుమును పువ్వులా
మరి సాయినవ్వు నువ్వు నేను ఫలానానవ్వని పోల్చలేని, ఉపమానాలు చెప్పలేని నవ్వు
అది అంతర్గత ఆనందం అర్ణవంజేసే అతులిత ఆత్మానందపు దరహాసం.

క్రమ సంఖ్య : 89 ధారావాహిక సంఖ్య : 9017

సాయి ప్రేమకు పగ్గాలు లేవు పగ్గాలు వేయరు ప్రేమ పంచుటకు లగ్నాలు లేవు
ఆధ్యాత్మిక మగ్గాలపై ప్రేమపంచెలు, అంచుల చీరలు నేస్తారు సాయి
ప్రేమ పేరుకు ప్రతీక సాయి, ప్రేమే వారి జీవితధ్యేయం, ఆయనదదే అధ్యాయం
చిత్రావతినది నీటిపై రాత కాదది గీతముగీసే నా ఖ్యాతికది ప్రతీక.

క్రమ సంఖ్య : 90 ధారావాహిక సంఖ్య : 9018

కోకిల కల కంఠనాదం నా గంటంలోనికి నడచివచ్చి కోకిల కిలకిలారావంగా
ఆ భావంగా బాబా భావాలు బారులుతీరి సాయంసంధ్యలో గూటికి చేరాలంటే
గోదారి దాటి
తమ నెలవుకు పోగోరే కొంగలబారుల్లా, బాలల్లా తమ చిరుకోటల్లోచేరి
విశ్రమిస్తాయిగాని
నా కలం రాత్రి పగలు లేక పరిశ్రమిస్తూ పదాలతో పల్లవులు అల్లుతూ సాయితో
అల్లుకుపోతాను నేను.

క్రమ సంఖ్య : 91 ధారావాహిక సంఖ్య : 9019

జనము చేత జేజేలు నటనలో పలికించిన నటి శ్రీమతి జమున
నేడు సాయిసైతం ఆమెను అభిమానిస్తున్నారు పాటలరాణి సుశీలను
అలనాటి అందాలనటి అంజలి, నటుడు మరళీమోహన్, కాంతారావు
ఆదిగా గల ఆంధ్రుల అందాలతారలు సైతం ఎందరో క్రికెట్ వీరులు, ధీరులు
సాంకేతిక నిపుణులు, రాజకీయవేత్తలు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు
ఈలా ఒకరేమిటి నాలాటి సాయిరచయితలు అశేష ఆంధ్ర ఇతర రాష్ట్ర
మరియు దేశ మతములువారు వారివారి అభిమతములు వేరైనా
అందరు ఏకగ్రీవంగా సాయిని, సాయిప్రేమను, మమతను కోరుకొంటున్నవారే!



శ్రీసాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 92 ధారావాహిక సంఖ్య : 9020

ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండు అని వేదాంతమంతటిని
భాగవతకర్త బమ్మెర పోతన 'పో 'తన నుండి తను 'పో 'అని తనలోని తనను
తరిమివేసుకొని అయ్యాడు పోతన
ఆపై సర్వసహిత ప్రజాహిత ప్రబంధాన్ని అన్ని బంధాలను త్రెంచుకొని త్రుంచుకొని
సాయి సాగిస్తున్నట్టు ఆధ్యాత్మికాన్ని ఒలచిన అరటిపండులా
వడ్డించిన విస్తరిలా మన ముందుంచారు ముందు తరాలైన మనకు అర్థమయ్యేరీతిలో.

క్రమ సంఖ్య : 93 ధారావాహిక సంఖ్య : 9021

*ఊహలు ఊహాలోకాల్లో రావు ఊహలపల్లకియైన పరుపుపై పరున్నవేళ వస్తాయి నాకు
ఊసులై అవి అక్షరాలుగా రూపాంతరంచెంది తక్షణం పుస్తకంమీదకెక్కి
ఊళ్లో ఎవరు విన్నా లేకున్నా సాయి ఒళ్లో వ్రాలి ఆయన అభిమానాన్ని చూరగొంటాయి
ఊరేగి ఊరేగి ఎదురేగి ఎదలో జొరబడి ఏ ఒరవడికి అవి రూపాంతరాలు గాక వాటి
స్థానం తనకై తను పొందుతాయి.

క్రమ సంఖ్య : 94 ధారావాహిక సంఖ్య : 9022

ఆ నాపర్తినాధునిపై లిఖించే పదాలను పంజరాలేవి పట్టి బంధించలేవు
అవి కుంజరాలు ఏ తాళ్లు వాటిని కట్టలేవు కట్టడిచేయలేవు
ఆ పదము ముముక్ష ముట్టడికి ఎవరైనా లొంగిపోవలసినదే ఒంగిఒంగి
దండాలు పెట్టవలసినదే
వాటి బలం ఎదురుబడ్డవారి బలంవచ్చి వాలిలా వీటిలో వాలిపోవలసినదే
చేరిపోవలసినదే చెరిసగం.

క్రమ సంఖ్య : 95 ధారావాహిక సంఖ్య : 9023

*వైభవం వైభవంగా వైభవోపేతంగా నయనం పయనంజేస్తుంది
వైభవం తిలకిస్తోంది సాయివైభవం పరికిస్తోంది నా కన్ను
వైభవం భవభయాలనన్నిటిని పారద్రోలే ఆ వైభవం
వైభవాలకే వైభవం సాయి విభవ వైభవం అది మమతల వైభవం.

క్రమ సంఖ్య : 96 ధారావాహిక సంఖ్య : 9024

సాయిసుధా మాధురిని ఇంతవరకు నెట్టుకొనివచ్చాను
సాయిసుధా మాధురి పద్దెనిమిది భాగాల్లోను పదహారున్నర భాగాలను పూర్తిచేసినవారు
మిగిలిన ఒకటిన్నర భాగం మీకు లెక్కకాదన్నారు మిత్రులు కొందరు
కాని మనిషి ఇరువదేడుల వరకే ఎదుగుతాడు ఆపై లావుకావచ్చు అందరెరిగినదే
ఇక ఎదగడన్న రీతిగాను మనిషి వందపౌనులు అతి కష్టంమీద బరువు మోయగలవాడు
మరిఒక్క పౌను బరువు ఎక్కువైనా కూలబడ్డం ఖాయం అందుకే నేను ఇన్నివేలు,
ఇన్ని భాగాలు వ్రాసినవాణ్ణి అయినా
మరి ఏడెనిమిది వందలు వ్రాయాలంటే అంత తేలికకాదు కాని
ఒక్క విషయం నిజం ఇన్ని లిఖించినది నేనుకాదు అది సాయి సాయము, ఆశీర్వాదమే
అది కొనసాగితే సాధించటమూ జరుగవచ్చు.

క్రమ సంఖ్య : 97 ధారావాహిక సంఖ్య : 9025

గగుర్పొడుస్తుంది మేను సాయి మనసున జొరబడినవేళ అది పొరబడదు
రోమాంచలమై అచంచలమై అక్షరాలు అక్షయమై వెల్లువగా వల్లెగా తల్లిగా
తెల్లవారులు నిదురలేకుండా కుదురులేకుండా కూడబలుక్కొని మేడలో
జాడ లేకపోయినా
ఎటనున్న నన్ను వెతుక్కుంటూ వచ్చి అతుక్కుపోతాయి కాదన్న
గతుక్కుమంటాయి అందుకే వాటిని చేరదీసి వాటి చెర విడిపిస్తాను.

క్రమ సంఖ్య : 98 ధారావాహిక సంఖ్య : 9026

నాది నకిలీ నవ్వుకాదు, వెకిలినవ్వు కాదు, మకిలి మనసుకాదు
నాది నాణ్యమైన నవ్వు, అది సువాసనల పువ్వు, వెలలేని నవ్వు, మాన్యమైన మనసు
వెనుతిరగలేని వయస్సు యశస్సు, తిరుగులేని తరుగుకాని సాయిసాహిత్యం కనుక
నా కవితలు వెతలుపాలుగాక సాయి సర్వక్రియలకు ఎనలేని ప్రచారం నా ప్రబంధం
ద్వారా లభిస్తోంది సాయికి.





క్రమ సంఖ్య : 99 ధారావాహిక సంఖ్య : 9027

రాజకీయ వ్యవస్థకు రాచపుండు బయలుదేరింది దానికి ఊచకోత మినహా మరో
మార్గం లేదు
నేడు దేశంలో ఉన్న అన్ని పార్టీలు అతివాద, మితవాద, మతవాద అన్ని భ్రష్టుపట్టినవే
ఏ ఒక్కటికి మినహాయింపు లేదు మహాఇంపు రాదు మన్నింపు లేదు
అందుకే నియంత అవుసరం అనిపిస్తుంది లేక నీయంతగా నీవు పాలింపబడాలి
ఆధ్యాత్మిక అవుసరంతో సత్యసాయిలాటివారి పాలన అవుసరం
పర్తిప్రభువుకు పగ్గాలు అప్పగిస్తే పట్టపగ్గాలు లేకుండా
ఈ నేల నేలగలుగుతారు అన్యథా శరణంనాస్తి; అన్యోన్యంగా
అనన్యంగా అన్యంగా సాగించే సాయియే శరణం అందుకిదే తరుణం.

క్రమ సంఖ్య : 100 ధారావాహిక సంఖ్య : 9028

* సాకేతరామ సాయిరామవే నను సాకే తాకే రాములు తాకీదులీయగల రాముళ్ల
సాకేతపురము, పర్తిపురముల పురస్కారం ఆ ఆస్కారాలతో
సాధ్యమౌతోంది నాకు ఆ ఇర్వురి రాముల మంత్రమే
సాధనల తారకమంత్రంగా అదే ఉభయతారక మంత్రంగా
సాధువునైన నేను అది రణమంత్రమనుకోను తోరణమంత్రంగా భావిస్తాను
సాక్షాత్ సాయియే నేడు నాకు తారకమంత్రము కాదది తీరిక మంత్రము.

క్రమ సంఖ్య : 101 ధారావాహిక సంఖ్య : 9029

* విధి విధానాలు వైధవ్య విధానాలు కారాదు
విధి నెదిర్చే విధానాలు కారాదు వాటిజోలికి పోరాదు
విధి విధిగా నెరవేర్చాలిగాని వీధిపోరాటంగా మారరాదు
విధి ఎట్లున్న సాయిని నమ్మిన విధికి ఏ లోపంరాదు
విధి వీధిబడి కారాదు అది విశాల కళాశాల ఆవరణకావాలి
విధిని నిధి నది ఏమీ చేయజాలవు సాయి ప్రేమనిధి ఆ ప్రేమనది
ఔతుంది పెన్నిధి సాయిసన్నిధి.

క్రమ సంఖ్య : 102 ధారావాహిక సంఖ్య : 9030

*మతమార్పిడి వరినూర్పిడిలా ఏర్పడినది కాదు
మమత మారినా సమత సరితూగునా వరిపండిన చేనులా
మహిమ, మమత, సమత సమపాళ్లలో సాయి సమక్షంలో పడినవేళ
మన మతమార్పిడి వరినూర్పిడి కాదు అది తరతరాల చేర్పిడికి సజీవ సాక్ష్యం.

క్రమ సంఖ్య : 103 ధారావాహిక సంఖ్య : 9031

ఏడాదికోసారి సాగే ఏరువాకకు ఊరు ఎడారి అయినది తడారిపోయి
అయినా నాకు కలమే హలము అదే నాకు కుతూహలము పొలమే కాగితము
సిరాయే జలము అదే నాకున్న బలము పొలముకు అక్షరాలే విత్తులు
పదాలే పరిషత్తులు షరబత్తులు వాక్యాలే వానజల్లులు హరివిల్లులు
పల్లవులే పల్లకీలు భావాలే బోయీలు బాబా బాబాయే నా దుక్కుకు దిక్కు
దిక్కున దక్కు
సాలు సాలుకు మధ్య సాయిసాహిత్యమే ఎరువుగా సాయి సాంగత్యమే ఈ
స్వభాను ఉగాదికి నాకు అత్యవసరం.

క్రమ సంఖ్య : 104 ధారావాహిక సంఖ్య : 9032

సనాతన సారధికి ఆ నీరధికి సాయియే వారధి వారిది పార్థసారధిగా ఎంచి
ఎంచక్కని చిక్కని అంతుచిక్కని విధంగా గాక
ఒలిచిన అరటిపండుగా మలచి మాస మాసమునకు
మూసపోసిన విధంగా గాక ముముక్షం మన సమక్షంకు బంపి
ముప్పేట త్రాడులా తెగని విధంగా తగిన విధంగా దాన్ని క్రోడీకరించి
క్రోసుల క్రోసుల దూరాన నున్న భక్తుల సౌకర్యార్థం బంపటం ముదావహం.

క్రమ సంఖ్య : 105 ధారావాహిక సంఖ్య : 9033

*సాయి త్యాగధనులు, నావి పరిత్యాగ ధమనులు
సాయి ధన్యులు వదాన్యులు, నేను వరిధాన్యము వాడను గిరిధ్యానము వాడను
సాయి మమతకు మహిమకు ప్రతిరూపం, నా తలంపు సాయి రూపమునకు
భావమునకు అది కావలె బానిస
సాయి సర్వసంగ పరిత్యాగులు నేను సర్వసంగతులకు పరిష్కారం తెలియనివాణ్ణి.





క్రమ సంఖ్య : 106 ధారావాహిక సంఖ్య : 9034

*ఉరికురికి వస్తోంది ఉగాది ఉదయానికి ఉదయిస్తుంది స్వభాను ఉగాది
ఉగ్రవాదానికి ఉరివేసి నరికివేసి పోగులుపెట్టి పొగపెట్టాలి
ఉగాది స్వభానుకు ఉజ్వలం కలిగించాలని ఉద్దీప్తి పెంచాలని
ఉచితమైన విధంగా ఈ ఉర్వికి స్వభాను సుభాను గావలెనని అందుకు
ఉత్తముడైన సాయిలాటివారు స్వభానుకు స్వాగతంచెప్పి తనకు మప్పాలిమంచితనాన్ని
ఉద్దేశపూర్వకం కాకున్న స్వభాను సర్వులకు మరి సాయిభక్తులకు కష్టాలను నష్టాలను
పారద్రోలి
ఉర్వికి స్వభాను స్వచ్ఛమైన నిచ్చలమైన తేజస్సునిడుతూ ఉగ్గుపాలనాడే
ఉగ్గడించవలె స్వభాను స్వప్రయోజనాలను యోజనాలకు తరిమి పర ప్రయోజనాలను
ప్రక్కకు చేర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నా!

క్రమ సంఖ్య : 107 ధారావాహిక సంఖ్య : 9035

నా గోత్రం, గాత్రం అది గణతంత్రం కావాలదే నా సూత్రం
ఆ మాత్రం పాత్రం సాయీ క్షేత్రంలో ఆ క్షాత్రంలో దివ్యనేత్రంగా భవ్యస్తోత్రంగా
భవితవ్యానికి పద్యపత్రంగా మిధిలాపతి జామాతకు మిత్రంగా భామలకు భ్రాత్రంగా
ఆదిత్యునికి ఆత్రంగా సాయి సర్వసంపదల సంప్రదాయంగానే కాని తంత్రంగా గాక
స్వభాను చైత్రం సుభానువుగా చర్విత చరణం కావాలని కోరుకొంటున్నా!

క్రమ సంఖ్య : 108 ధారావాహిక సంఖ్య : 9036

ఆ సాయిని వీక్షించినవేళ కలుగు దివ్యానుభూతి
ఆ అనుభూతి విబూది సృష్టించి ఇచ్చినవేళ అది అందుకొన్నక్షణం
అవధులులేని అనుభూతికి లోనౌతాను వీలైతే మరీమరీ
అదే అనుభూతి అన్నివేళల అందుకోవాలని ఆరాటపడుతుంటాను.

క్రమ సంఖ్య : 109 ధారావాహిక సంఖ్య : 9037

*చేయదు నాగుండె అప్పుడప్పుడు చప్పుడు ఎప్పుడు చప్పుడు చేయకుండానే చప్పుడు ఔతుంది
చేయించేది సాయిసాహిత్య చప్పుడు అది చెప్పుడు చప్పుడుకాదు, తప్పుడు చప్పుడు కాదు అది స్వయంభవం
చేయ్యెత్తి మ్రొక్కుతా సాయికి మిక్కిలిగా చెలి చెక్కిలికన్నా ప్రేమగా
చేదు తీపి వగరు పులుపుల పులగంగా గాక నిత్య మధురంగా సాయిసాహిత్యం సాగిస్తున్నా!

క్రమ సంఖ్య : 110 ధారావాహిక సంఖ్య : 9038

ఒక్కడు ఏ ఒక్కడూ ఎక్కడా చిక్కడు సాయి, ఒక్కడే ఇక్కడ చిక్కేను
ఆధ్యాత్మికం, ఆప్యాయత, ఆదరణ అన్నీ ఉన్న విశిష్టమైనవాడు
ఆ ఒక్కడు ఎవరు? ఆతడే సాయిరాముడు సాయముల రాముడు, శ్రేయముల రాముడు
సాక్షాత్ రాముడులా పాదము తాకగానే రాయి రమణి కాకున్నా
మహిమ మమతలతో రత్నాలసీమ రాయలసీమలోని రాళ్ళన్నీ నీళ్లుజేసి దాహార్తుల కందించిన
విద్యావైద్యాలను అన్నివిధాల అందరికి అందించి అయ్యాడు సాయిరాముడు అయోధ్యారాముడు.

క్రమ సంఖ్య : 111 ధారావాహిక సంఖ్య : 9039

పాత సంవత్సరం ఈ రోజుతో వెళ్ళి క్రొత్త స్వభాను వత్సరం ఈ దినం అడుగుపెట్టింది
నేటికి తొంబదిఒక్కశాతం పైచిలుకు చిలుకరించి సాయి అనుగ్రహంతో పూర్తిచేసిన నేను
మరి తొమ్మిది శాతం శాంతంగా సుతారంగా సాయి సహకార ఆశీర్వాదాలతో
మరి ఒకటి రెండేండ్లలో అనగా నిర్ధారించుకొన్న గడువుకన్న ముందుగా పూర్తిచేయగలనని పూర్తివిశ్వాసంతో ఉన్నా.





క్రమ సంఖ్య : 112 ధారావాహిక సంఖ్య : 9040

వంగపూవు రంగు, సంపెంగపూవు వాసన, గులాబిపూవు అందంలా
సాయి సాగించే సాయముల సమరం అది అమరం అద్భుతం అద్వితీయం
సాయి సాధించిన సర్వ సహాయములకు శ్రీకారం సహకారం సాయి అందించే
ఆర్య కార్యాలకు కార్యక్రమాలు క్రమపద్ధతిలో పద్ధతిగా జరిగిపోతున్నాయి.

క్రమ సంఖ్య : 113 ధారావాహిక సంఖ్య : 9041

సాయికి ఆధ్యాత్మిక అధికారంతోపాటు మమకారం ఉపకారం కలవు
నాకు అలవాటు అధిక కారం, అధిక ఆహారం సూరేకారంలా మండిపాటు
సాయిది అత్యుత్తమ ఆకారం పర్తి ప్రాకారంలో ప్రాపక శ్రీకారం
నాది ముదుసలి ఆకారం ముదితలన్న మాతృభావాకారం
సాయికి సంగీతసాహిత్యాల్లో ఎంతో ప్రవేశమున్న ఏకోశాన లేనిది అహంకారం
నాది పర్తినాధుని పదప్రవేశ కోశాగారం పరమపద ప్రవేశద్వారం అందుకు అర్థిస్తున్నా సాయి సహకారం.

క్రమ సంఖ్య : 114 ధారావాహిక సంఖ్య : 9042

భగవాన్ సత్యసాయికి నాపై అపార అభిమానం
నాకున్ను వారిపై అంతకు పదింతలు అభిమానం
మేమిద్దరం వేరువేరైనా అభిమానం ఒక్కటే అది చిక్కనిది చక్కనిది
మా మా ఆలోచనలు, ఆధ్యాత్మిక పంథాలు పందెములుగా గాక అవన్నీ ఒక్కటే.

క్రమ సంఖ్య : 115 ధారావాహిక సంఖ్య : 9043

*ప్రపంచపటములో పుట్టపర్తి ఆధ్యాత్మిక ఆర్తి ప్రస్ఫుటం ప్రస్తుతికి ప్రతిరూపం
ప్రపంచాన మరే స్వామికి, బాబాలకు లేనంత కీర్తి నేడు సత్యసాయికి కలదు
ప్రచ్ఛన్నంగాను పరోక్షంగాను ప్రత్యేక ప్రతిపత్తితో పుట్టపర్తి అలరారుతోంది
ప్రముఖులు, రాజకీయనాయకులకు, వ్యాపారం అపారంగా జేసినవారు, శాస్త్రవేత్తలుకు, ఏ ఆధ్యాత్మిక వేత్తలకు లేని అఖండఖ్యాతి నేడు సత్యసాయికి కలదు.

క్రమ సంఖ్య : 116 ధారావాహిక సంఖ్య : 9044

ప్రేమ మమ మమతలు మల్లెల మహాలయంగా మహిమలే ఆ ఆలయానికి గోపురంగా
సాయి సాయములే ధ్వజస్తంభంగా విద్యార్థులకు విశిష్టవిద్య నెరపటమే వింజామరగా
శతవిధాల అవనిఅంతకు ఆధ్యాత్మికం అందించుటే శఠగోపపు ఆశీర్వాదంగా
ఉదయసంధ్యల భజనలే తీర్థప్రసాదాలుగా జనులకు జలమందించటమే
జగన్నాథునికి బలముగా సాయి ఆలయం అలరారుతోంది
వైవిద్య వైద్యము ఉచితంగా అందించటము అది జేగంటల ఘంటారావముగా
విద్యార్థులైన బాలబాలికలకు ఆహారం, విస్తృతంగా వస్త్రములందించటం
భావభారతికి హారతిగా బాబా ఆలయమే శరణుగా విలసిల్లుతోంది.

క్రమ సంఖ్య : 117 ధారావాహిక సంఖ్య : 9045

*బంగరు రంగు రంగరించి వారి మేనుపై లంగరు వేసినట్టుంటుంది సాయి రంగు
ఆయన ఆధ్యాత్మిక సరంగు, అనైతికానికి ఫిరంగు, ఆయన కేశముఉలేదు క్రాపింగు
సాయి సాధనముల పనులు సమకూడుకొనుటలో భళిరాభళి భజరంగు అందున
పేరెన్నికగన్న మేలిమి మాలిమి రంగు సాయి అసలు రంగు
సాయి సాయములు వెలిసిపోని వెలలేని రంగు వెలిగే జ్వాలామణిదీపపు రంగు.

క్రమ సంఖ్య : 118 ధారావాహిక సంఖ్య : 9046

*కృప లేనివాడు కాడు, కృపాణమువంటివాడు కాడు సాయి
కృపకే అసలైన అర్థము అందుకు అద్దమువంటివాడు అబద్దము అంటనివాడు సాయి
కృపకు నృపుడువంటివాడు, కృపకు కొండంటివాడు, కృపాసంద్రమువాడు సాయి
కృపలో కృతయుగము నుండి మునిగి ఈ కలియుగమున తేలినవాడు సాయి.

క్రమ సంఖ్య : 119 ధారావాహిక సంఖ్య : 9047

తేజము లేనివాణ్ణి కాను తాజా తేజముతో బీజాక్షరాలలాటి కావ్యంకు
శ్రీకారంచుట్టి బాబా బాబాయిని బాబోయి అనక
ఆనక, ఇపుడు, ఎపుడైనా బోయిగామారి సాయి ప్రేమకు పాత్రుడనౌతాను
మేము ప్రేమపక్షులం కాదు పక్షపాతంలేని ప్రేమతో ప్రేమికులమయ్యాము
మాది ప్రేమకులము, ప్రేమహలము, ప్రేమజలము.





క్రమ సంఖ్య : 120 ధారావాహిక సంఖ్య : 9048

బంధించిన పంజరానిది కాదు పాపం పంజరంలో బంధించినవానిది పాపం
పాపం చిలుకకేమితెలుసు పాపి వేటగాడు కాదని వేషమువేసి మోసము జేసినవానిదా
పాపం అని
బంధిఖానాదా? బందూకులదా? హంతుకులదా? పాపం లేక పాపందే పాపమా?
ఎందరెన్ని చెప్పినా ఎందరు విమర్శించినా
అవి విమర్శలే అని భావించి బాబా తన పంథాలో దూసుకుపోతున్నారు.

క్రమ సంఖ్య : 121 ధారావాహిక సంఖ్య : 9049

నా ఎదకు ఎదురులేదు ఎందరెన్ని చెప్పినా వినదది
అది సాయి సొదలనే సోదిగాచెప్పి సూది దారంగా మారి
ఆ సొదలను మాలగా గుచ్చి పూమాలగా మార్చి పేర్చిపేర్చి
పదాల పల్లవులనుజేసి ఉల్లముతో ఊగిపోవటమే నా ధ్యేయం.

క్రమ సంఖ్య : 122 ధారావాహిక సంఖ్య : 9050

*తమలమైన విమలమైన నెమలిఈకతో ఈ కావ్యం లిఖించిన తరుణంలో
తక్కినవన్ని వదలుకొని వదులుగా గాక బిగువుగా బిగించి తెగించి
తమ సాయిసుధా మాధురికి మధురమైన మాటలను పాటలను వ్రాసి వ్రాసి
తగుదునమ్మా అనికాదు తగినవాణ్ణిగానే సాయిప్రబంధాన్ని పరుగులు తీయిస్తున్నా.

క్రమ సంఖ్య : 123 ధారావాహిక సంఖ్య : 9051

*నా గుండె ఉష్ణగుండము కాదు, శీతలగుండమూ కాదు అది సాయి గుండము
గడచిన విడచిన గుండము అది ప్రచండము
సాయి పదములతో పండిన గుండము పరమ పల్లవుల గుండము
ఆ గుండెనిండా ఉన్నవి సాయిసుధా మాధురి పదివేల పద్యములకు సరిసడ
భావముల గుండము కలది నా గుండె గుండము.

క్రమ సంఖ్య : 124 ధారావాహిక సంఖ్య : 9052

*పర్తిపతివద్ద పరపతి, తిరుపతివద్ద పరపతి
పశుపతివద్ద పరపతి, పదపతి సరస్వతివద్ద పరపతి
పదముల పదోన్నతి ప్రసాదించమని పదముల రాణిని అర్థించగ
పదపదమని వాణి వాక్ల పరపతి నాకిచ్చి పర్తిపతిపై నా పరపతి
పెంచి నను పెంచి పోషిస్తోంది.

క్రమ సంఖ్య : 125 ధారావాహిక సంఖ్య : 9053

*లోకాన లోపాలు లేనివాడు, ఏ పాపాలు తాపాలకు లోనుకాని వాడు
లోకంలో సత్యసాయి ఒక్కడే ఉన్నాడు పర్తిప్రశాంతినిలయ ఆలయంలో పరివర్తనం
ప్రవర్తనలో సాయికి మించినవాడు కలడా?
లోపభూయిష్టం ఎందునలేక ఉత్తిష్టంతుగా కాని ఏ తంతు లేక నిస్సంతుగా ఈ
లోకంలో నిలచినవాడు ఏకైక మానవరూప మాధవుడు బాబాయే.

క్రమ సంఖ్య : 126 ధారావాహిక సంఖ్య : 9054

లయవా? విలయవా? నిలయవా? శ్రీనిలయవా? కలయ సఖుడవా?
లక్ష్మినిలయవా? లక్షణ గుణ నిలయవా? లక్ష్యమే ఆదర్శంగా ఆదరించే నిలయవా?
ఆధ్యాత్మిక అనిలమువాడవా? లలనలను, పురుషులను, బాలబాలికలను
సమంగా ప్రేమించే ప్రేమధామముడవే నీవు సాయీ!

క్రమ సంఖ్య : 127 ధారావాహిక సంఖ్య : 9055

చిత్రరంజని చిత్రమైన రంజని అది శ్రీరంజని శివరంజని మనోరంజని
మన రంజని తన రంజని తనివితీర తిలకించదగ్గ రంజని
రంజనములకే రంజని, నీరంజని నారంజని అది పరిమిత రంజని కాదు
పర్తిపతి రంజనం నిరంజనం పరపతి రంజనం అది పవిత్ర ప్రభంజనం.



శ్రీసాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 128 ధారావాహిక సంఖ్య : 9056

*నవ్వే బంగారం, నువ్వే సింగారం, నీ నవ్వే బంగారపు సింగారం
మనిషికి మమతే బంగారం సాయికి మహిమే సింగారం
మమత మహిమ బంగారం అదే మాధవుడైన ఆయనకు సింగారం
సాయికి సాయములే బంగారం, సాయి పలుకే బంగారం, సాయియే బంగారం.

క్రమ సంఖ్య : 129 ధారావాహిక సంఖ్య : 9057

బంగారం భస్మమైనా దాని సింగారం ఆ బంగారమే తగదు శృంగారం
తృణం భస్మమైతే, బుట్ట తగులబడితే మిగిలేది బూడిద
అదే రీతి నీతి ప్రజోపయోగి మరణించినా జీవించియున్నట్టే బంగారంలా
అట్టివారు జీవితంలోజేసిన సత్కార్యాలే అందుకు సజీవసాక్ష్యాలుగా ఉంటాయి
కాబట్టి నిరుపయోగులు జీవించియున్నా నిరర్థకమే వారిజీవితం వ్యర్థమే
ఎండిన మ్రోడు ఫలాలనీయదు అది ఫలప్రదమూ కాదు
కాని సాయిలాటి వారెటనున్న ధన్యులే పసిడి పసిడే
సాయిలాటివారు మరణించిన వారి కరుణ మరణించదు భస్మమైనా బ్రతికే ఉంటుంది.

క్రమ సంఖ్య : 130 ధారావాహిక సంఖ్య : 9058

*కార్యార్థమైనా కార్యస్థానంకు వెళ్ళటం కాలక్షేపానికి కాదు అయినా
కాలహరణం చేయను భవహరణంగా బాబా బాధ్యతలకు కావ్యరూపం ఇచ్చి
కారణాంతరమే కావచ్చు ఆ కావ్యశిల్పానికి శిల్పినే కాని అది ఉలితో కాదు
కారణజన్ముడైన సత్యసాయీ శిల్పానికి కలమే ఉలిగా జేసి
కారణమేదైనా ఆ రుణమేదైనా ఆ శిల్పాన్ని చెక్కగోరుతున్నా
కాత్యాయనీ నిరతురాలైన నా చెలి చెక్కిలికిమించి మిక్కిలిగా చక్కగా చిలకముక్కుగా.

క్రమ సంఖ్య : 131 ధారావాహిక సంఖ్య : 9059

*మలినాన్ని మలినంతో శుభ్రం చేయలేనిరీతి
మగ మగ కలిస్తే సంతు ఉద్భవించదు మగువ జోడులేకుండా జరుగదది
మంచితనం చెరిపివేస్తుంది చెడ్డతనాన్ని, చేదును పులుపు విరిచేస్తుంది
మరి ప్రేమతోనే సత్యసాయి లొంగిపోతారు.

క్రమ సంఖ్య : 132 ధారావాహిక సంఖ్య : 9060

*ఆద్యంతం అత్యంత అనంతుడు అత్యుత్తమ ఆధ్యాత్మిక అద్భుత అవతార అవనికకు ఆద్యుడైన సత్యసాయి
ఆర్యునిగా, కార్యశూరునిగా కర్మపరిపక్వ పరిపాలకునిగా పరిస్థితులకు తలవంచని వానిగా
ఆగ్రహము సున్నగా, అనుగ్రహం అన్నగా, దుఃఖం దున్నగా, మమతలే మన్ననలుగా
ఆశ నిరాశలులేని నిరాడంబరునిగా నిర్వికారునిగా నింగికన్న విశాలమైన నవనీత మనసుగల మాధవుడు సాయి.

క్రమ సంఖ్య : 133 ధారావాహిక సంఖ్య : 9061

నీరే నీకు నిధి కావాలంటే సాయి సన్నిధికి చేరు అందరికి అగు అపుడది పెన్నిధి
అదే నీ విధిగా వివిధవిధ విధిగా విరివిగా విరివాసనల సమసుమంగా
సాయి క్షేమమే మా క్షేమంగా, మమతే మన క్షేమంగా పెంచిపోషించే సత్యసాయి
సాక్షాత్ సాయములకు సాక్షీభూతునిగా, లక్షణంగా లక్ష్యమే సాక్ష్యంగా సాగుతున్నారు.

క్రమ సంఖ్య : 134 ధారావాహిక సంఖ్య : 9062

భూకంపం వచ్చినా భయకంపితుణ్ణి కాను ఎందుకొరకు
బాబా దయ నన్నాదుకొంటుంది గాన అది
దయ, ప్రేమ, మమత ఏదైనా అను
అనుభవంతో భవభయాలు బయటకు బంపి
బాబా భావనలు, సంభావనలు సంభవింప జేసిన వేళ
సంభవంగా సర్వభయాలు బ్రద్దలు కావలసినదే.

క్రమ సంఖ్య : 135 ధారావాహిక సంఖ్య : 9063

*ఆప్యాయతకు ఆధ్యాత్మికతకు అద్దం వంటివాడు సాయి
ఆప్యాయత అద్దెకు దొరికేది కాదు, సర్దుకు పోయేది కాదు
ఆప్యాయత అప్పుతెచ్చుకొంటె వచ్చేదికాదు అప్పటికప్పుడు పుట్టుకొచ్చేది కాదు
ఆప్యాయత నరనరాన జీర్ణంచుకోవాలి సత్యసాయిలా అదే అసలు సత్యమైన ఆప్యాయత.





క్రమ సంఖ్య : 136 ధారావాహిక సంఖ్య : 9064

*కన్నులున్నవాణ్ణి, కలమున్నవాణ్ణి, కమ్మని కవితలల్లగలవాణ్ణి
కవితలకు కలమునే కవ్వముగజేసి చిలకగలవాడను సాయివాడను
కమలములాటి, కాంచనంలాటి కాంతల కరముల వేళ్ళుకన్న కమనీయ
కవితలు సత్యసాయినిగూర్చి నేటికి తొమ్మిదివేలు వచ్చే ఏటికి పదివేలు
ఏటికి ఎదురీదైనా పూర్తికావించాలనుకొంటున్నా.

క్రమ సంఖ్య : 137 ధారావాహిక సంఖ్య : 9065

*నా కవితానాదం నాదస్వరమై నా స్వరం సాయిస్వరమై
అదే నాకు వరమై సాయి కవితలు వ్రాసే కరమై
శ్రీకరమై, శుభకరమై, బాబా భరమై నా కవితలకది శరమై
శరవేగంగా సాయి కోసం సాగి సాగి సాగుతుంది సాగరమై
సాయి కావ్య స్రవంతిగా నా కవితలు బాబా భజనలకు పూలహారమై
పూబంతిగా, చామంతిగా కదలాడుతూనే ఉంటాయి నా గుండెలో లయమై.

క్రమ సంఖ్య : 138 ధారావాహిక సంఖ్య : 9066

*సాయి దరహాసం నా దరినే ఉంటుంది ఇది పరిహాసంకాదు పరమ హాసమే
సాయి దరహాసం అది ఆ దరహాసం సాదరహాసం, స్వాగత దరహాసం
సాయి దరహాసం అది దొరలే హాసమే కాని దొరల హాసం కాదు, దొంతరల హాసం
సాయి దరహాసం సుందరహాసం, అది చిరుదరహాసం చిగురించే దరహాసం.

క్రమ సంఖ్య : 139 ధారావాహిక సంఖ్య : 9067

*సాయి శిరము, ఉరము, కరము, అంతరము ఆ ఆసాంతం నా సొంతం అవన్నీ నావే
సాయి సర్వావయవములపై అన్నిటికన్న పాదములపైబడు అధికారము
సాయి నాకు దఖలుపరచారు దర్శనంతోసహా ఆ సుదర్శనం నా పాలిట పరమదర్శనం
సాయి సర్వలీలలు, సర్వభావములు, సర్వసాయమల సాక్షిగా నేనవి అంది పూజించుకొంటున్నా.

క్రమ సంఖ్య : 140 ధారావాహిక సంఖ్య : 9068

సాయిసాహిత్య ప్రేరణేకాని దాని విశ్లేషణ నేను చేయను
విశిష్ట విషయాలపై విశ్లేషణ వివేకం కాదు ఔతుందది
మిడిమిక్కిలి అవివేకం వినూత్న వ్యవహారం కాదది
ఇది పరిమళాలువిరజిమ్మే పూజించవలసిన పూలహార వ్యవహారం
భగవంతునికి పరీక్షలా? ఇదేమి విడ్డూరం? ఈ విడ్డూరం ఎవరూ
వివరణాత్మకం చేయలేక చేతులెత్తి మ్రొక్కుటే చేయగోరుతా!

క్రమ సంఖ్య : 141 ధారావాహిక సంఖ్య : 9069

కష్టాలు కడలిలో కలిపేసి, నష్టాలు నడిరోడ్డులో విసిరేసి
తన ధ్యేయాన్ని పూర్తికావించటమే గొప్పవారి లక్షణం
సాయిసుధా మాధురిని పదివేల పాటలతో పారించటం
అది నేను ఎన్నో శ్రమలు, అపవాదులు భరించి బాబా
భాగ్యంగా భావిస్తూ పూర్తికావిస్తున్నా!

క్రమ సంఖ్య : 142 ధారావాహిక సంఖ్య : 9070

సాయినిగూర్చిన నా కవితలు పుష్పకవిమానం అని అనలేను కాని
వాటికి సాయి ఆదరణ ఆశీర్వాదాలు ఉన్నంతకాలం అభ్యంతరం ఉండదనుకొంటున్నా
"మనందరికి తెలుసు పుష్పకవిమానంలో ఎందరు అధిరోహించినా
మరొక్కరికి చోటుండునని" అదే రీతిగా నేనెన్ని వేలగేయాలు లిఖించినా నా హృదిలో
వాటికి మరింత చోటు కలదన్నది నా భావన పోనీ పుష్పకవిమానం గాకున్నా
పుష్పించిన విరి పద వరాలుగా భావిస్తా బాబా అనుగ్రహంతో
ప్రతిసారి మరో గేయానికి అంకురార్పణ ఏమున్నదని అనుకొంటుంటాను
కాని వెంటనే సాయి వచ్చి నను మెచ్చి
పదాలను, పల్లవులను అందించి అంతర్ధాన మౌతుంటారు
దానితో సరి అనుకొంటుంటాను కాని సాయి మరలా మరలా మరలివచ్చి
తరించే వరించే పదాలనందించి నను దీవిస్తుంటారు
అందుకే అంటున్నా ఇది పదాల పుష్పకవిమానమని.





క్రమ సంఖ్య : 143 ధారావాహిక సంఖ్య : 9071

* నన్నాదరిస్తున్న, అభిమానిస్తున్న దేవత అక్షయంగా అక్షరాలు అందిస్తున్న దేవత
ఆర్థికంగాను, సౌహార్థికంగాను చేయూతనిస్తున్న దేవత నా మనసెరిగిన దేవత
ఊసరక్షేత్రంకాని బాసరక్షేత్రంలో ఊహలే ఊసులుగా వెలసిన స్వరాలతోసరస్వతీదేవత
ఆమే నాఅనుంగు దేవత, అపురూపదేవత సాయిసాహిత్యానికి సాయపడుతున్న దేవత
అక్షర వరాలనందిస్తున్న వాణి దేవత వనరైన దేవత వరుసగా పనసగా పఠింపగల
పదాలనందించే దేవత
నా మనసున నిలచి తన మనసున పాదాల పదాల అభిషేకంకు అనుమతించిన దేవత
దేదీప్యంగా నా స్తుతి స్మృతిలో నిలచిన దేవత మాత సరస్వతి దేవత
దేవుళ్ళకు వారి గుళ్ళకు ఆ పూజారులకు మంత్రాలనందించిన దేవత
నిత్యం పూజలందుకొంటు, విధాతకు రాణియైన ఆ గీర్వాణి దేవత
తనకు మాత్రం ఆలయం అక్కరలేదను కొంటున్న దేవత.

క్రమ సంఖ్య : 144 ధారావాహిక సంఖ్య : 9072

పర్తినాధుని పదములలో లేదు ఏ ఘర్షణ, ఉన్నది ప్రకర్షణే
అదే వాటికి ఆకర్షణ ఆ శీర్షిక అంతటి పవిత్రమైనది, మిత్రమైనది
కాదు చిత్రమైనది కాని చరిత్ర సృష్టించే సంఖ్య
పదాలు, భావాలు అందున కోకొల్లలు లేవు వాటికి ఏ ఎల్లలు.

క్రమ సంఖ్య : 145 ధారావాహిక సంఖ్య : 9073

*సాయిసాహిత్యాన్ని వేరు సాహిత్యాలతో అన్వయించలేము
సాయిసాహిత్య సమన్వయం సమపాళ్ళలో సాటివారలకు అనుగుణంగా
అన్వయించగలను
సాయిసాహిత్య సమరం సాగిస్తున్న నేనే దాన్ని సమన్వయం చేయగలను
అన్యులకన్న అధికంగా
సాయిసాహిత్య సుమం అందరూ ఆఘ్రాణించవచ్చు అది ఏ ఒక్కరి సొత్తూ కాదు.

క్రమ సంఖ్య : 146 ధారావాహిక సంఖ్య : 9074

తీరికగా తారకలను, చంద్రికలను తిలకించవచ్చు
తేరిపార చూడలేము సూర్యుని తేజాన్ని
ఆయన తాజాగాకాని మాజీగాని రోజాగాకాని
ఏ రోజు రాజుకోలేనిది కాదు సాయిసాహిత్యం
తిరుగుబాటు, ఎగురుపాటు లేనిది అది రానిది
ఎన్నటికి ఏనుగుబలం గలది సాయిసాహిత్యం.

క్రమ సంఖ్య : 147 ధారావాహిక సంఖ్య : 9075

*వృక్షపతిని నేను, పక్షపాతములేని బిక్షపతి సాయి
లక్షణముగా, తక్షణముగా సాయి పశుపతినిగూర్చి లిఖించిన గేయాలసంఖ్య
రక్షణగా సంఖ్యామానంలోగాక సఖ్య సమాఖ్యలో ముఖ్యమైనది
తక్షణ సాహిత్యంగా గాక వినువీధి వీక్షణ సాహిత్యంగా సాగిస్తున్నా సాయిసాహిత్యం.

క్రమ సంఖ్య : 148 ధారావాహిక సంఖ్య : 9076

పంచాగ్రశ్రవణం పంచాంగాలకు ఉత్సాహం ఉత్తేజం కలిగించింది
ఆ శ్రవణం శ్రావణ భాద్రపద కార్తుల్లోని వర్షంలా హర్షం రేకెత్తించింది
కాని సాయిసాహిత్య శ్రవణం శ్రవణానందమే కాదు అది ఆధ్యాత్మిక
మానసికానందాలతోపాటు ఆత్మానందం, పరమాత్మానందంగా పరిఢవిల్లుతోంది.

క్రమ సంఖ్య : 149 ధారావాహిక సంఖ్య : 9077

విద్యుత్ మండలి, విద్వత్ మండలి విద్యుత్మండలి బాహ్యావెలుగు, విద్వత్ మండలి
అంతరవెలుగు నిస్తాయి
బాబా బాహ్య, అంతర వెలుగులతోపాటు అంతిమంగా
ఆధ్యాత్మిక వెలుగు, ఆత్మవెలుగులను అందిస్తారు
వెలుగు అన్న ఒట్టి దీపమనే కాదు వెలలేని, వేళకానివేళ సైతం, సర్వవేళలా
విలువల ప్రాతిపదికగా పంచే వెలుగు అదే అసలు వెలుగు
ఆప్తమైన ఆత్మీయతా వెలుగు అది ఆరని కారని మణిదీపపు వెలుగు.



శ్రీసాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 150 ధారావాహిక సంఖ్య : 9078

విరూపాక్షుని రూపం తన రూపంలోచూపిన తపస్వి సాయి
ఫాలాక్షుని తన అక్షిలో తిలకించిన సాక్షి సాయి
ఆ రూపాక్షుని సాక్షాత్కరింపజేసుకొన్న పుణ్యమూర్తి సాయి
బ్రహ్మ, విష్ణువులను తనలో చూపగల సత్తా ఉన్నవాడు మాత్రం ఒక్క సాయి.

క్రమ సంఖ్య : 151 ధారావాహిక సంఖ్య : 9079

అంపకం, పంపకం, పెంపకం, చంపకం ఇవన్ని వేర్వేరు విషయాలు
ఆ పద సంపదను సంప్రాప్తి జేసినవారు సాయి, సరస్వతులు
ఆపదలులేని ఆ పదములు సరిగమపదనిసలుగా సాకారగీతం సంగీతంగా
సాక్షాత్కరింప జేసినవారు సాయి ఆ సాయియే మన సాయి మనసాయెను,
నాకు మనువాయెను, తనువాయెను.

క్రమ సంఖ్య : 152 ధారావాహిక సంఖ్య : 9080

భామల బాహ్యరూపంకన్న బాబా బాహ్య అంతర్గతరూపాలే నాకు మిన్న
ప్రవాహాన్ని మానవుడు ఆపవచ్చు కాని ప్రళయాన్ని మాధవుడే ఆపగలడు
నా ప్రబంధం సాయిసుధా మాధురికి నాకున్న బంధాన్ని ఆ సౌగంధాన్ని,
సాయి గ్రంధాన్ని
ప్రళయంలోను పద ప్రవాహంలోను పర్తిప్రభువుల అనుగ్రహంతో
ఆ ప్రబంధం సాగుగాక.

క్రమ సంఖ్య : 153 ధారావాహిక సంఖ్య : 9081

వాయిద్యాల్లో తబల అబల కాదు, వేణువు వీణలు నాదస్వరాలు
నారీ కలకంఠాలుగా నవ్యదేవళ ఘంటారావాలుగా మృదంగవాద్యం
మృదు మధుర సుధామాధురికి అంతర్గతనాదంగా అంతర్నినాదంగా
భేరీపటహశంకళకాహళధ్వనులై నా కలానికి ధమనులై వెలుగుగాక!

క్రమ సంఖ్య : 154 ధారావాహిక సంఖ్య : 9082

*కొందరిది సురగణం, మరి కొందరిది అసురగణం, ఇంకొందరిది అభయగణం
కాని నాది సాయిగణం, సాయిసాహిత్యగణం అదే నా గుణం నాకది సుగుణం
పర్తిలోని ప్రశాంతినిలయమే నా ప్రాంగణం నాకదే ప్రాణం
దానవ గణాలైనా, దేవ గణాలైనా, దేదీప్య గణాలైనా సాయిగణాలముందు
తీసికట్టే అవే సాయికున్న ఆభరణం.

క్రమ సంఖ్య : 155 ధారావాహిక సంఖ్య : 9083

నే నెంతటి ఏమరపాటున నున్నా రెప్పపాటుకాలం సాయి తరలివచ్చి
తరుణం మించకుండా అది పెంచకుండా పదాలు పంచి పర్తికి వేంచేస్తారు
వేకువ అనిలేదు, అర్ధరాత్రి, అపరాత్రి అనిలేదు, పగలు రాత్రి అనిలేక
పవిత్రపదాలు బంపి ప్రబంధబంధాన్ని పూర్తిచేయిస్తుంటారు సాయి.

క్రమ సంఖ్య : 156 ధారావాహిక సంఖ్య : 9084

ద్రవ్య వినియోగానికన్నా ధాన్యవినియోగం మిన్నగాయుండాలి
ధ్యాన వినియోగం అంతకన్నా అధికంగా యుండటం అత్యంత అవుసరం
సాయిధ్యానం మరింత మిక్కుటంగా యుండుట ఆవశ్యం సాయిని నేను ధ్యానిస్తున్నా
సతతం సంతసంగా సంఖ్యాపరం కాదది అది సఖ్యపరం ప్రేమపరం.

క్రమ సంఖ్య : 157 ధారావాహిక సంఖ్య : 9085

కలహంస కలయ తిరుగుతుంది మానససరోవరాన
సాయికలహంస కలయ తిరుగుతుంది నా మానససరోవరాన
ఆ కలహంస క్షీరనీరములు విడదీయగల శక్తికలది
దానికి పాలు నీరు బంధం విడదీయరానిది
సాయికలహంస పదాలను పరిచ్ఛేదం జేసేశక్తి నాకొసగి
ధన్యుణ్ణి చేశారు నను భగవాన్ సత్యసాయి.





క్రమ సంఖ్య : 158 ధారావాహిక సంఖ్య : 9086

గంగ ఆకాశమునుండి శివుని శిరమున అటనుండి భువికి ఆపై సంద్రములోకి
చివరగా పాతాళమునకు అన్నట్టు విన్నట్టు వినికిడి కాని సాయిపదములు
నా శిరములోనికి ఆపై నరములోనికి ప్రవహించి ఆపై నన్నావహించి
మస్తకంనుండి పుస్తకం అనే భూమిమీదకు, పుస్తకంనుండి సాయి భక్తసంద్రంలోనికి
ఆ సంద్రం నుండి అంతర్గతమనే పాతాళంలోనికి ప్రవేశించి పరవశించిపోతాయి
ఆపై అవి ఎవరికివారిని ఆనందింపజేసి అవనిలో కలకాలం కాపురముండిపోతాయి.

క్రమ సంఖ్య : 159 ధారావాహిక సంఖ్య : 9087

సృష్ట్యాదిలో విత్తులు వియత్తలంనుండి వచ్చెనా? లేక విత్తుముందా? చెట్టుముందా?
అన్న ప్రశ్నకు జవాబు చెప్పలేనివిధంగా నాకు సాయిసాహిత్యం ముందువచ్చెనా
లేక సాయిపై భక్తి, ప్రేమ ముందు వచ్చెనా యన్నది తేలని ప్రశ్నకాదు కాని
రెంటికి ఏకదినముననే అంకురార్పణ జరిగినది అంకితంగా.

క్రమ సంఖ్య : 160 ధారావాహిక సంఖ్య : 9088

వాద్యములు వానప్రస్థం చేరిపోయాయి
నైవేద్యములు ఖాద్యతైలములతో కలసిపోయాయి
దారిద్ర్యం దరిదాపులకైనారాక దళము తులసీదళముగా
దివ్య, భవ్య, నవ్య, సవ్య, సేవ్య, కావ్యకారణంగా కలం పనిజేస్తూనే ఉంటుంది.

క్రమ సంఖ్య : 161 ధారావాహిక సంఖ్య : 9089

కలసిరాని సభలు, సభ్యులు అవన్ని మభ్యములే కొండొకచో దుర్భేద్యములు
సభ్య ప్రపంచానికి పనులుచేయటం ప్రధానంగాని ప్రసంగాలు ప్రధానం కాదు
సత్యసాయి అందుకే ప్రతికార్యాన్ని కూలంకషంగా ఆలోచించి తగినవారితో చర్చించి
అది అమలుజరిగేలా ప్రజకుపయోగపడేలా విద్య, వైద్య, జలములందించుటలో
దిట్టగా పేరు పొందారు సాయి.

క్రమ సంఖ్య : 162 ధారావాహిక సంఖ్య : 9090

*జపమాల జనులకోసం, తపమాలతో తపించటం
జపతపాదులు జలతారుగా జలముల ధారగా
జపములే జనులకు ఊరట కలిగించినయెడల జపము తప్పులేదు జపము కన్న
జనులకు ఆహారపానీయాలు, విద్య, వైద్యం ముఖ్యం అదే సాయి సాగిస్తున్నది.

క్రమ సంఖ్య : 163 ధారావాహిక సంఖ్య : 9091

*వార్తలకు కార్తులకు లోటులేదు వార్తలు వాతలుపెడుతున్నాయి కార్తులు కాటేస్తున్నాయి
వార్తలు వాస్తవాలను వక్రీకరించి తన వక్రతను చాటుకొంటున్నాయి
కార్తులు అనావృష్టి, అతివృష్టిలతో అతిగా వ్యవహరిస్తున్నాయి కాని పర్తిలోని వార్తలు,
కార్తులు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తున్నాయి అందుకు ప్రధాన కారకులు
పర్తి ప్రభువులే ఆయన ప్రేమే అందుకు అసలు కారణం.

క్రమ సంఖ్య : 164 ధారావాహిక సంఖ్య : 9092

జీవితంలో స్వర్గనరకాలు స్వీయ భావనలే వాటిని నీవు
అన్వయించుకోవటంలో ఉంటుంది ఆలాగాక నీవనుకొనే నరకాన్ని స్వర్గం చేయవచ్చు
స్వర్గం నరకంగాను భావించవచ్చు అందుకే సాయి సమక్షంకు చేరిపో
స్వర్గనరకాలట ఉండవు అటనుండేదంతా ప్రేమ ప్రేమ ప్రేమే.

క్రమ సంఖ్య : 165 ధారావాహిక సంఖ్య : 9093

ఓ దినం నేను నా కార్యాలయంలో పనిజేసుకొంటుండగా మిత్రులొకరు వచ్చి
ఆమాట ఈమాట చెప్పి నన్ను ప్రశ్నించారు మీరు ఏ వర్గం అని
నాకర్థం గాక వర్గం అంటే రాజకీయపార్టీల్లో ఏ పార్టీ, ఏ వర్గం అని వెంటనే నేనంటి
నేనే వర్గమూ కాదు నేను నా నియోజకవర్గం వర్గమని అదే నాకు స్వర్గమని
నా మార్గం అదే అని అదే నాకు ముక్తిమార్గమని సాయిలా సాయములు జేయుటే
నా మార్గమని కాని వట్టి మాటలమార్గం నాది కాదని చెప్పా.





క్రమ సంఖ్య : 166 ధారావాహిక సంఖ్య : 9094

ఒరే ఒరే అన్నా, సర్ సర్ అన్నా సామరస్యం సున్న సమరమే మిన్న
అన్నా అన్న అన్నము ఈయరు సరికదా ఈసడించుకొంటారు
సాహిత్యం సాహిత్యమన్నా సాధుత్వం సామాన్యత్వమే సాగుతొంది
సాయి సాయి అన్న సర్వము తానై తానే జూచుకొంటారు సాయి.

క్రమ సంఖ్య : 167 ధారావాహిక సంఖ్య : 9095

*నాకు తల్లిఒడి నా నేలతల్లి ఒడి, అదేనాకు బడి, గుడి ఆ గుడిలోనే కలదు
నాకు శాంతి
నా నేలతల్లి జడిలేకున్న అలజడితో తల్లడిల్లిపోయే మడి అది ఒక్కుమ్మడి
నా నేలతల్లి నెర్రెలుతీసి బర్రెలకు, పశువులకు పనికిరాకుండా పోతుంది అందుకే
నాకు సంపదులెన్నున్నా నా నేలతల్లిఒడి నాకు సర్వసంపదలకన్నా మిన్న
నా సాయిబడి నాకు ఆధ్యాత్మిక బడి గుడి, ఆ గుడిగంటలే నాకు ఘంటారావం
నాకు పర్తిలోని ప్రశాంతినిలయమే ప్రణవం, ప్రణయం, తుది ప్రయాణం కావాలని
ఆశిస్తున్నా.

క్రమ సంఖ్య : 168 ధారావాహిక సంఖ్య : 9096

*ఆరోపణలు అత్యంత తేలిక, అధిరోహణలే అత్యంత కష్టం
అవరోహణ సైతం సులభం సమారోహణకు చుట్టు శ్రీకారం
అధికారం ఉన్నవారికి అధిరోహణ అంత కష్టం కాదు
అధికారం లేనివారికి అవరోహణకూడ కష్టమే
అధికారాలేవీ లేని సత్యసాయి ఆరోహణ అవరోహణలు వారికి సమానం
అధికారం, సమధికారం సమరోత్సాహంగా సాగుతుండే గాని సాయి ఆలా
సాగనీయక సాధిస్తున్నారు ఆధ్యాత్మికంతో సర్వాధికారాలు.

క్రమ సంఖ్య : 169 ధారావాహిక సంఖ్య : 9097

*నవమి నడచివస్తోంది శ్రీరామనవమి సిరుల నవమిగా
నవ వనరులకు కలిమిగా, భార్యాభర్తలకు బలిమిగా చెలిమిగా
నవనవోన్మేషంగా ఈషన్మాత్రంగా కూడ ఈసులేక ఈశ్వర ప్రసాదంగా
నవమి శ్రీరామనవమి సాయినవంబరంలోని అంబరంగా సాగుగాక!

క్రమ సంఖ్య : 170 ధారావాహిక సంఖ్య : 9098

*వాయిద్యాల శబ్ద ఇంపుల కన్న వంపుసొంపుల ఇంపే అధికమని ఆరాధించే వారున్నారు
వాద్యకారులన్న, సేద్యకారులన్న, సాహిత్య సేద్యకారులన్న ఇష్టం
వాస్తవంగా ఆధ్యాత్మిక సేద్యకారుడైనా సాయి, సాయిసాహిత్యమన్న మరింత ఇష్టం
వానప్రస్థానికి చేరువైన నేను సమూలంగా సాయిసుధా మాధురికే నా సర్వం అర్పించ
గోరుతున్నా!

క్రమ సంఖ్య : 171 ధారావాహిక సంఖ్య : 9099

*యాదృచ్ఛికం కాదు నాది సాయి సంబంధం
అది సాదృశ్యంలేని దృశ్యమాలికలకు అందని సంబంధం
అది జన్మజన్మల సంబంధం సాయి, సత్యనారాయణుని సంబంధం
అది సత్యమైన, నిత్యమైన, నిజమైన, నిబిడీకృత నిర్దుష్ట సంబంధం.

క్రమ సంఖ్య : 172 ధారావాహిక సంఖ్య : 9100

*నాది సాయిది పడికట్టు ప్రేమకాదు అది పసిడికట్టుప్రేమ
పరమ పవిత్రప్రేమ, పావన ప్రేమ, పారిజాత సుమగంధ ప్రేమ
అది ఆధ్యాత్మిక ఆర్యకార్య కార్యవర్గ ప్రేమ ఆ ప్రేమకు లేదు ప్రత్యామ్నాయ ప్రేమ
అది ధర్మార్థకామమోక్ష ప్రధాత ప్రేమ, మాంధాత ప్రేమ, మరువరాని మరువపు ప్రేమ.

క్రమ సంఖ్య : 173 ధారావాహిక సంఖ్య : 9101

*పరాయివారితో పరాచికాలాడరాదు పడతులదగ్గర పరపురుషుల ప్రాభవాన్ని
వర్ణించరాదు
పరాయి స్వాములగూర్చి పర్తిస్వామి దగ్గర ప్రసంగించరాదు
పరాయి కిరాయి సాధుల కిరాయి తత్వం, కసాయత్వంలు సాధువైన సాయి
దగ్గర ముచ్చటించరాదు
పరాయి దేవుళ్లకు పరాయి కాడు సాయి నాకు సత్యమైన నిత్యమైన దేవుడు
సత్యసాయి.





క్రమ సంఖ్య : 174 ధారావాహిక సంఖ్య : 9102

*వెన్నెల సిరివెన్నెల సరి వెన్నెలగా సాహిత్య వెన్నెలగా
వెల్లువగా వల్లెగా ముముక్షపు మల్లెగా మనసుకునచ్చే మురిపెంగా
వెన్నలాటి మనసుతో పెన్నలాటి కలంతో కన్నవారికన్న కట్టుకొన్న కాంతకన్న మిన్నగా
వెసులుబాటు ఉన్నా లేకున్నా, వెన్నెముక విరిగినా కరిగినా లెక్కచేయక సాగిస్తున్నా
సాయిసాహిత్యాన్ని!

క్రమ సంఖ్య : 175 ధారావాహిక సంఖ్య : 9103

*అన్నయ్య అన్నమయ్య హృదయం వెన్నమయం రామన్న
అన్న సత్యసాయిఅన్న ప్రేమ, మమతలు అన్ని కన్నవారికే అది కరతలామలకం
అన్న అయోధ్యారామన్న అన్నిట అందరి ఆమోదయోగ్యునిగానే
అన్న సత్యసాయి రామన్న కూడ సర్వులకు పర్వకారణం.

క్రమ సంఖ్య : 176 ధారావాహిక సంఖ్య : 9104

వేంకటేశ్వరుడు వెంటనుండగ, సాయి సరసన నుండగ
వాణి ఆ యమ నా మదిలో, హృదిలో కాపురముండ
సాయిసాహిత్యం సాగుకుండుటకు కతంబెయ్యది
అది సాగిసాగి సాయిసాహిత్యంగా రూపాంతరం చెంది
చిన్మయంగా చిందేస్తుంది చిద్విలాసంగా.

క్రమ సంఖ్య : 177 ధారావాహిక సంఖ్య : 9105

*పుస్తకాలు ఎన్ని మారినా అవి ఏంకోరినా మస్తకం ఒక్కటే
ఆ మస్తకంలోని భావాలు, భాష ఎంత మారినా సాయి అక్షరాలు ఒక్కటే
బాబాగూర్చి లిఖించే ధ్యేయం అది ఎన్నటికి ఒక్కటే
ఆ అధ్యాయము ఒక్కటే ఎన్ని వేలు వ్రాసినా అన్నిటిది లక్ష్యం ఒక్కటే
పశువుల వర్ణములు వేరువేరైనా పాలరంగు ఒక్కటే
పర్తినాధుని పదములు, పల్లవులు వేరైనా నా ఉల్లము ఒక్కటే.

క్రమ సంఖ్య : 178 ధారావాహిక సంఖ్య : 9106

*సాయి పదములు మిక్కుటంగా మెక్కుతాను, సాయి పాదములకు మ్రొక్కుతాను
సాయిసాహిత్యాన్ని సానబడతాను, సేనగా సేవిస్తాను నడిపిస్తాను
సాయి భావములు, భాష భూషణంగా భేషరతుగా బాబాకే అర్పిస్తాను.
సాయి సాయములకు సాయము నా వంతు నే జేస్తాను.

క్రమ సంఖ్య : 179 ధారావాహిక సంఖ్య : 9107

*అభిమతాలు, అభిమానాలు మానాభిమానాల కన్న కాదు మిన్న
అభిప్రాయాలు ప్రాయాలకన్న ప్రాయశ్చిత్తాలు మిన్న
అభివృద్ధి కన్న ఆధ్యాత్మికం, ఆప్యాయత, ప్రేమలు మిన్న
అభిప్రాయ వేదికల కన్న సదభిప్రాయాలు మిన్న.

క్రమ సంఖ్య : 180 ధారావాహిక సంఖ్య : 9108

తొమ్మిదివేల నూటఎనిమిది అనగ తొమ్మిది తొమ్మిది పద్దెనిమిది కలిపినా తొమ్మిది
ఇది ఈ విశిష్ట గోత్రునికి విశిష్ట సంఖ్య ఈ సంఖ్య సంఖ్యామానం ప్రకారం
సఖ్యమైనది ముఖ్యమైనది ఇందుతో సాయి ఇందీవరాక్షునికి వరమాల ఈవరకే
ఈ వరమాల సాయి గళమున అలంకారప్రాయంగా గాక అలంకారంగానే
అలంకరింపబడి పలకరింపబడి పులకరింపబడియే యున్నది.

క్రమ సంఖ్య : 181 ధారావాహిక సంఖ్య : 9109

*పాపల ముఖాలు ముముక్షానికి చేరువ పావన పారిజాతాలకు ఆ జాతకాలు ద్యోతకం
పాపుల ముఖాలు ముప్పేట ముప్పులకు, అప్పులకు ఆలవాలాలు
పాపల దరహాసాలు దొరలహాసాలుగా దొరలుతాయి
పాపులే అయినా, పాపలు అయినా పర్తినాధులకు సమమే ఆ సుమాలు.

క్రమ సంఖ్య : 182 ధారావాహిక సంఖ్య : 9110

సాయి కటాక్షవీక్షణం నన్ను వెన్నంటి ఉండని క్షణం ఉండదు
అవి అక్షయ క్షణాలు, లక్షణ క్షణాలు, ఆధ్యాత్మిక లక్ష్మీక్షణాలు
అవి లక్షల క్షణాలుకావు వాటికి సంఖ్యలేదు అవి విలక్షణ క్షణాలు
వాటి లక్ష్యం నన్నాదుకోవటమే ఆ క్షణాలకు అంత్యం లేదు ఆరంభమే ఇది.





క్రమ సంఖ్య : 183 ధారావాహిక సంఖ్య : 9111

*ఉరుకుతోంది రామ ఉల్లము నుండి, ఉదరము నుండి
ఉరుకురుకుతోంది సాయిరామ ఉల్లము ఉదరములతో పాటు
ఉన్న సర్వావయవముల నుండి ఊహలు ఊసులతో ఊరేగుతోంది
ఉండని జాగా లేక సాయిరామం ఊళ్లన్నీ ఉల్లములో ఊయలు ఊగుతూనే ఉంది.

క్రమ సంఖ్య : 184 ధారావాహిక సంఖ్య : 9112

సాయియెడ నాకున్న ప్రేమ పగలు రేయి ప్రవహించే ప్రేమ అది పగలబడిపోనిది
ఆ ప్రేమ నగలుగా, నగదుగా సాయి పాదముల ఉంచుతా
ఆ సెగలు నన్నుక్కిరిబిక్కిరి జేస్తుంటాయి సాయి భగవానుని వీక్షించనివేళ
వేళ కాని వేళ, కాలం కాని కాలమని ఉండదు ఆ ప్రేమకు, అది ప్రేమలకు రాణి
ఆ ప్రేమే నా గీర్వాణి.

క్రమ సంఖ్య : 185 ధారావాహిక సంఖ్య : 9113

గుణవంతుడు, బుద్ధిమంతుడు, బలవంతుడు, ధైర్యవంతుడు
హనుమంతుడు జలనిధి అంబోధి లంఘించి లంక కెట్లు చేరుకోగలిగాడు
అది ఒట్టి భుజబలశక్తి మాత్రం కాదు అది రామునిపై ఉన్న అపార ప్రేమయే ఆ
పారావారాన్ని దాటించిన విధంగా
సాయి వేలాదిమంది సమక్షంలో తన ఉపన్యాసాన్నిస్తూ మన రాజు అనగ నేను
ఇన్ని వేల పాటలు ఏలా వ్రాయగలుగుతున్నాడని తనకు తనే ప్రశ్నించుకొని
సమాధానం కూడ ఆయనే చెప్పారు అది ఏమని తనపై రాజుకున్నది ప్రేమ
ఆ ప్రేమే అవి వ్రాయించింది, "లక్ష్యం మంచిదైతే లక్షలు వ్రాయవచ్చు" అని అన్నారు
అది నిజంగా అందరి సమక్షంలో సాయిపై నాకుగల ప్రేమకు ఉపమానంగా చెప్పటం
నా అదృష్టం.

క్రమ సంఖ్య : 186 ధారావాహిక సంఖ్య : 9114

మాసం ఏప్రియల్ లో ఏ పూరిల్లు కాదు హరివిల్లు
కాని సాయిఇల్లు ఏ మాసమైనా కావచ్చు హరివిల్లు, విరివిల్లు
సాయి సమక్షంలో ఎండలవేడి ఎండిపోతుంది మండిపోయే ఎండలైనా
స్వామి సమక్షమే అని లేదు పరోక్షమైనా సాయి తలంపు చందనమే ఔతుంది.

క్రమ సంఖ్య : 187 ధారావాహిక సంఖ్య : 9115

*రేపు నవమి శ్రీరామనవమి సీతారాముల కల్యాణ కలిమి
అదే మనందరకు అనగ ప్రతి భారతీయునకు బలిమి
మానవరూపాన వెలసి వెలలేని వానిగ, పితృవాక్య పరిపాలన జేసిన మాననీయ మాలిమి
అదే ఆర్యులందరికి ఆనందహేల మనతోపాటు సాయిరామునికి అది చెలిమి.

క్రమ సంఖ్య : 188 ధారావాహిక సంఖ్య : 9116

సాయిది పుట్టపర్తి గ్రామం నాది సాయిసాహిత్య సంగ్రామం
ఏ పర్వకార్యాలకైనా ముహూర్తకాలం, ముముక్ష కాలం ముత్తైదువులకు మంచికాలం
సాయికాలం అకాలం కాదు అది సకాలంలో పడే వర్షాకాలం హర్షకాలం
ఏ కాలమైనా అది దుకూల కాలంగా, ఏక కాలంగా, ఏకలవ్య కాలంగా సాయిసాహిత్యాన్ని సాగిస్తున్నా.

క్రమ సంఖ్య : 189 ధారావాహిక సంఖ్య : 9117

*ఉత్తమాశ్వం ఉరికురికి పరుగులు తీయాలంటే పరువంతో పాటు
ఉలవలే భుజించనక్కరలేదు దానికి సెలవులు అక్కరలేదు
ఉగ్రవాదం సమగ్రవాదం శరవేగంగా సాయిసాహిత్యం సాగించే నాకు
ఉచితంగా సాయి సహకరించిన చిత్ర అక్షరాల అల్లికతో మల్లిక చేయగోరుతున్నా.

క్రమ సంఖ్య : 190 ధారావాహిక సంఖ్య : 9118

*పర్తిప్రభు ప్రభాతము నాకు ప్రతిదినం సుప్రభాతం
పర్తిప్రభుమూర్తి అది కీర్తికే ఆర్తి, పూర్తి, పరిపూర్తి సుప్రభాతం
పర్తి ప్రాభవం పరాభవాలనన్నిటిని పారద్రోలు సుప్రభాతం
పర్తి కార్తికార్తికి కీర్తి, స్ఫూర్తి అందించి ఆనందింపజేసే సుప్రభాతం.





క్రమ సంఖ్య : 191 ధారావాహిక సంఖ్య : 9119

*సాయి ప్రాంగణంలో ప్రేక్షకుడను వీక్షకుడను నేనే, పర్యవేక్షకుడను నేనే
సాయి ప్రాంగణంలో సాహిత్యరాయబారిని నేనే అది హంసరాయబారము
ఆ పరమహంస రాయబారిని నేనే
సాయి ప్రాంగణంలో భక్తశిఖామణిని నేనే, సాయిసాహిత్య శక్తిస్వరూపుణ్ణి నేనే
సాయీయే నాకు ప్రాణప్రదం సాయి ప్రాంగణంకు ప్రాణం, ప్రణవం, పదశ్రవణం అన్నీ నేనే.

క్రమ సంఖ్య : 192 ధారావాహిక సంఖ్య : 9120

తావు ఆ తావు తావికి తాఖీదు అది పర్తి తావు
తారసపడు తాదాప్యం పొందుట తామెల్లరు
తాడో పేడో, నేడో రేపో తేల్చుకొని అది పోల్చుకొని
సాయిసాహిత్య ముముక్షంతో ముప్పిరిగొని దాన్ని ముప్పేట చేయగోరుతున్నా!

క్రమ సంఖ్య : 193 ధారావాహిక సంఖ్య : 9121

*దౌర్భాగ్యం లేదు, దౌర్భాగ్యం రాదు, దుర్భరస్థితి లేదు, దుర్భరస్థితి రాదు
దౌష్ట్యం లేదు, దౌష్ట్యం రాదు, దుష్టత్వం లేదు, దుష్టత్వం రాదు
దౌడుతీయను, దౌడుప్రాయను, దురితములు లేవు, దురితములు రావు
దౌలతాబాదు కాదు, దౌలతాబాదు రాదు, పుట్టపర్తి పట్టుతప్పుట కది దౌలతాబాదు కాదు.

క్రమ సంఖ్య : 194 ధారావాహిక సంఖ్య : 9122

అవకాశం లేనిది ఆకాశమంటారు నేనంటా
సావకాశం ఈయనిది, లేనిది నా సాయిసాహిత్యం అంటాను
ఆధ్యాత్మిక నవకోశం ఆ అవకాశం సాయిది, నాది పరమపద ప్రకాశ కోశం
సాయిది సాధు ప్రవేశం, నాది పదముల ప్రవేశం అదే పర్తిగృహప్రవేశం.

క్రమ సంఖ్య : 195 ధారావాహిక సంఖ్య : 9123

*ఉపన్యాసములు చెప్పలేనివాణ్ణి అందున సన్యాసము పుచ్చుకొన్నవాణ్ణి
ఉపమాన ఉపమేయాలు అమేయంగా అందీయగలవాణ్ణి
ఉపకారాలు చేయుటలో వెనుదీయనివాణ్ణి అపకారికి ఉపకారము చేయుట తెలిసినవాణ్ణి
ఉపగ్రహంగా సాయిగ్రహాన్ని గ్రహించినవాణ్ణి ఈ ఉర్వీగ్రహంలో నే ఒక్కణ్ణి.

క్రమ సంఖ్య : 196 ధారావాహిక సంఖ్య : 9124

కృష్ణం కలయసఖి సుందరం కష్టం కన్నీళ్లు నాకెన్నివచ్చిన సాహిత్యాన్ని చేస్తున్నాను సాయిమందిరం
సాయి మమతలు చంద్రుని చల్లదనానికి చందనం అందుకే ఆయనకు నిత్యం చేస్తాను వందనం
సాయి అభిమానమే నాకు అభ్యంగనంగా, అద్భుతంగా, అనూహ్యంగా, ఆధ్యాత్మికంగా సాయి సమకూరుస్తుంటారు సతతం
దివ్యలోకాల నుండి నృపతులుండే ఉర్వీలోకం ఆధ్యాత్మిక నృపతిగా దాన్ని చేశారు దివ్యధామం.

క్రమ సంఖ్య : 197 ధారావాహిక సంఖ్య : 9125

*అందం ఉండి, అధికారం ఉండి, అద్భుత ఆర్థికస్తోమతు కలిగి
అత్యుత్తమ ఆధ్యాత్మిక వేత్తయైయుండి, అతిశయం లేకపోవటం
అదే అసలైన అందం, అదే వ్యక్తి వ్యక్తిత్వానికి ప్రతీక, పతాకం
అది ఆత్మసౌందర్యానికి హిమాలయశిఖర శశిచందం.

క్రమ సంఖ్య : 198 ధారావాహిక సంఖ్య : 9126

*అయ్యో అయ్యో అయోధ్యారామునితో నా ప్రారంభం
భూయో భూయో భువిలోనే ఉన్న సాయిరాముని సంరంభం
శ్రేయో శ్రేయో శ్రేయోదాయక సాయిసాహిత్యం అంత్యం కాదు ఆరంభం
స్రూయో స్రూయో సర్వశ్రేయోదాయక శుభారంభం.





క్రమ సంఖ్య : 199 ధారావాహిక సంఖ్య : 9127

* సాయిది సవ్య దృష్టి, సేవ్య దృష్టి, సవ్యసాచిత్వ దృష్టి
సాయిది దివ్య దృష్టి, దివ్యలోకాలు చూడగల దృష్టి దైవత్వ దృష్టి,
సాయిది వింజామర దృష్టి, విరాజమాన దృష్టి, విశ్వమానవ కల్యాణ దృష్టి
సాయిది నవ్య దృష్టి, కావ్యదృష్టి కార్యోన్ముఖ దృష్టి
సాయిది క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ దృష్టి, కాంచన దృష్టి, కమనీయ దృష్టి
సాయిది వైశంపాయన దృష్టి, వైరుద్య దృష్టి, వైభవ దృష్టి.

క్రమ సంఖ్య : 200 ధారావాహిక సంఖ్య : 9128

మీటితే పలుకు సప్తస్వరాలుగా వీణ
ఈటెతో మీటితే సప్త నరాలు చిందిస్తాయి రుధిరం
మాటలు మీటి సాయి చిందిస్తారు ప్రేమ, మమత
చల్లని చూపులు మీటి చందనం చిందిస్తారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 201 ధారావాహిక సంఖ్య : 9129

రమ్యమైన గమ్యం జీవితానికి రామాయణం సంక్షిప్తంగా చెప్పాలంటే
గ్రామీణ భాషలో కట్టె, కొట్టె, తెచ్చె అని చెపుతారు
అందలి నీతి పితృవాక్య పరిపాలన, నమ్మిన బంటు హనుమలా మనటం
భారమైనది, భవ్యమైనది భారతం అందుగల రెండు ఘట్టాలు ముఖ్యమైనవి
ఒకటి భగవాన్ కృష్ణుని గీతోపదేశం, రెండవది భగవత్ భక్తుడైన భీష్ముని విష్ణుసహస్రనామం మనందరం తరించ వచించినది
మరి సాయిరామాయణంలో ముఖ్యమైనది భగవాన్ సాయి ప్రేమతత్వం అందున అదే అమరత్వం.

క్రమ సంఖ్య : 202 ధారావాహిక సంఖ్య : 9130

వడగళ్లు వర్షిస్తే కడగండ్లు బ్రతుకుల కడకంటే గండ్లు తప్పవు
పూరిండ్లవారి బాధలు వర్ణనాతీతం అది వర్షాధార భూతం కాదది అభూతం
పర్తి గ్రామం పరివర్తనంకు అది సంగ్రామం
సాయిసాహిత్యానికి అది సాలిగ్రామం సోలిపోని గ్రామం ఆ సంగ్రామం.

క్రమ సంఖ్య : 203 ధారావాహిక సంఖ్య : 9131
తొమ్మిదిమాసాలు నిండంగా మూసపోసినటుల ప్రతిరూపం పృథ్విపై ప్రత్యక్షం కావచ్చు
కాని పదేళ్లైనా, అరువదేడులైనా మరో పదియుగాలైనా సాయి రూపం, ప్రేమ, మమత, మహిమ రాదు
అభిమానం, ఆత్మీయత, ఆధ్యాత్మికం అవి నేర్చుకొన్నారావు, మార్చుకొంటే వచ్చేవికావు
అందుకే పులిని జూచి నక్క వాత పెట్టుకొంటే ఆ వాతలు కోతలుగానే మిగిలిపోతాయి.

క్రమ సంఖ్య : 204 ధారావాహిక సంఖ్య : 9132
బాబా బాధలుతీర్చే బాంధవ్యాన్ని బధిరతగా భావించకు
బాబా బదులు పలుకక పోవటమే నా భాషకు నాలోని ఘోషకు అదే బదులు కావాలి
బాబా భాషాపుణ్యం నైపుణ్యం అది సాయి ప్రసాదమే
బాబా భావాలకు అక్షరరూపం ఇచ్చి, ఇచ్చిపుచ్చుకొనే రీతి నే నెన్నుకున్నా.

క్రమ సంఖ్య : 205 ధారావాహిక సంఖ్య : 9133
పర్తి ప్రభువుకు పంచుతాను నా పంచప్రాణాలు ప్రణవనాదంగా
వినగోరే వేదంగా, కనగోరే కావ్యంగా భావ్యంగా
బాబా భాషకు ఆ గోషకు గోమాత క్షీరంగా అదే అమృతంగా మృతంకాని మృత్తికగా
అదే వృత్తిగాకున్న వృత్తంగా ఆవృత్తంగా ఆవిష్కరిస్తాను.

క్రమ సంఖ్య : 206 ధారావాహిక సంఖ్య : 9134
సమరశక్తికి, సంప్రదాయక శక్తికి మించిన శక్తి శ్రమశక్తి
మిశ్రమ శక్తిగా యువశక్తిగా, నవశక్తిగా విశ్రమశక్తికి ధీటుగా
పరిశ్రమ పరిశ్రమకే మకుటం కావాలి అది రావాలి అందరిలో
ఆ శ్రమశక్తికి ఆలంబన నా సాయిశక్తి అన్ని శక్తులను పారద్రోలగలదు.

క్రమ సంఖ్య : 207 ధారావాహిక సంఖ్య : 9135
*ఉత్త తేజంగా గాక ఉత్తేజంగా ఉత్తమ తేజంగా
ఉత్తమ సాహిత్యానికి సానబట్టి సోనజల్లులు కురిపించే కురుక్షేత్ర సంగ్రామంకు
ఉత్తరాధికారిగా ఆ మత్తులోనే సాయిసాహిత్య విత్తులు జల్లి
ఉత్త గాయకునిగాక ఉద్రేకం ఉరకలువేసి ఉరుములు కురిపించే సాహిత్యం నాది.





క్రమ సంఖ్య : 208 ధారావాహిక సంఖ్య : 9136
నా సాయిరచనలు రాయువేళ రాయిలా గట్టిగా గుట్టుగా గాక
రాహుకాలమని యమగండమని గండాలేవీ పనిచేయవు
ఆ ఆ ఆలోచనలు ప్రచండ వాయువేగ మనోవేగాలకుమించి కుసుమిస్తాయి
ఆ పరిమళం పరిపరి విధాల పరిచయవాక్యాలు పర్తినాధునిగూర్చి ప్రవచిస్తాయి.

క్రమ సంఖ్య : 209 ధారావాహిక సంఖ్య : 9137
వ్రాసేది సాయికావ్యం, వేసేది సాయిచిత్రం
రాసేది రతనాల బాబా భాష, భావాలు బాబా భాషకు ప్రతిరూపాలు
దిక్కులన్నీ సాయివి నాకు దిక్కు సాయి నామ్రొక్కులన్నీ సాయికే
పదములు సాయి పాదములచెంత ఇడువగా చింతలన్నీ మటుమాయం
సాయి సుస్వరాలు అవి నాకు సురస్వరాలు, విరుల వరాలు
సత్ సాయి వామనుడు కావచ్చు, నే బలిని కాదు కాని ఇచ్చినమాట తప్పని బలియైనా
పదివేలపాటలు లిఖించగల బలిచక్రవర్తిని అందుకు అనువర్తిని
మూడడుగుల నేల ఏమిటి? ముచ్చటైన పదాలు అందించగల ఆధ్యాత్మిక అధిపతిని.

క్రమ సంఖ్య : 210 ధారావాహిక సంఖ్య : 9138
క్రోసులు క్రోసులు నడక సాగించిన రాశులు రాశులుగా
రతనాలు దర్శనమిచ్చే అలనాడు రాయలసీమ
కోనేరులు దేవేరులు ఉన్న సీమ కోనసీమ
పట్టుబడే పెట్టుబడిగా ఫలాలు పండించే సీమ
పుట్టపర్తి ప్రేమధామంకు సంధానమైన ప్రేమసీమ అలనాటి రాముడు
ఆరణ్యావాసంలో పర్ణశాల నిర్మించుకొని రాక్షసుల దునుమాడిన సీమ భద్రాద్రిసీమ.

క్రమ సంఖ్య : 211 ధారావాహిక సంఖ్య : 9139
నెమలికన్ను రంగు ఆ రంగు సరంగు రంగుల్లో అది ఫిరంగు
ఆ రంగు ఆకారం ఆకాశంలోని ఇంద్రధనుస్సు రంగుకన్న
ముంగిట ముచ్చటగా దిద్దిన ముగ్గుల రంగులకన్న
మురిపించే రంగు మయూర నటనలవేళ విరజిమ్ము రంగు మిన్న
పర్తినాధుని మహిమలు, మమతలు, ప్రేమలు
తీసికట్టు, కనికట్టు కాదది కమనీయం ఇది ఒట్టు.

క్రమ సంఖ్య : 212 ధారావాహిక సంఖ్య : 9140

నే పెంచి పంచే ఆధ్యాత్మిక ఫలాలనిచ్చే తరువు
అది సాయి చిత్తరువుతోనే ఏర్పడుతున్నది అది సాయి ఉత్తరువు
అది ఉత్తి తరువు కాదు పూర్తి ఫలపుష్పాదులు పూయిస్తున్న తోటమాలిని నేను
అవి సువాసనలు విరజిమ్మే అత్తరువుల మత్తరువులు
అవి మేరు పర్వతాలుగా, మేలు పర్వతాలుగా రూపుదిద్దుకొంటూ
ఆధ్యాత్మిక అవధూత సత్యసాయికి ఇదే నా సాహిత్యాభివందనం.

క్రమ సంఖ్య : 213 ధారావాహిక సంఖ్య : 9141

ఎవరికైనా స్వస్థలమే స్వాస్థ్యం చేకూరుస్తుంది, సమకూరుస్తుంది
అది సాయికైనా, రాయికైనా, పరాయికైనా, కిరాయికైనా
సాయి పర్తి విడచి ఎంతదూరం నడిచివెళ్లినా
అది ఎంతగొప్ప ఆశ్రయమిచ్చే ఆశ్రమమైనా
పెనురాయి స్థానభ్రంశం పొందితే ముక్కలు కావలసినదే
దేవుని విగ్రహం చేసే మంచి పనికైనా చెక్కలుగా చీల్చాసిందే
అది అంతగా అక్కరకు వచ్చినా అక్కరలేదు దానికి పరాయి ప్రదేశం
పరాయికైనా కిరాయికైనా స్వస్థల అనుకూలత తల్లిలాటిది, తల్లడిల్లనీయదెన్నడు.

క్రమ సంఖ్య : 214 ధారావాహిక సంఖ్య : 9142

*వేదం వేదాధ్యయనాదం అది ఆర్యులకు ఆనందం పరమానందం పంచే పెన్నిధి
వేదమన్న సాయికైనా లేదు ఏ సంవాదం అందుకే ఆయనకు నా అభివాదం
వేదనాదం వేగ నినాదం కావలె, వేరు నినాదాలన్నీ వేరుపురుగులే వేదమే నిదానం
ప్రధానం అదికాదు పరిమిత ప్రవాహం
వేదం ఉవ్వెత్తున ఉరికే ఉత్తుంగ తరంగం కావాలన్నదే సాయి అంతరంగం.

క్రమ సంఖ్య : 215 ధారావాహిక సంఖ్య : 9143

*వ్యాఘ్రానికి వ్యాయామం అక్కరలేదు వేగం దానికి పుట్టుకతో వచ్చిన వరం
వ్యాసులవారికి రచించుటకు ఏ విద్యాభ్యాసము అక్కరలేదు
వ్యాసాలకు కావలసినది తత్ సంబంధ పరిజ్ఞానం సాయిసాహిత్యం అన్న అధిక
వ్యామోహం నాకు కాన అది సమ్మోహనంగా సాగించగలుగుతున్నా సాయి దయతో
ప్రతి ఉదయం.





క్రమ సంఖ్య : 216 ధారావాహిక సంఖ్య : 9144

విద్యలకన్న, విద్వంసకుని కన్న, విద్వాంసుడు గొప్పవాడు
కాషాయంకట్టే వానికన్న, కసాయివానికన్న మమతలు జూపే సాయి మిన్న
తనమహిమలతో మహిని, మహేశ్వరుని మెప్పించే ఒప్పించే సాయికి సాటిలేరు రారు
సర్వమత సమానత్వం సర్వదేవుళ్లకు నైవేద్యం వైవిధ్యంగ ఇడినంత సంతసం.

క్రమ సంఖ్య : 217 ధారావాహిక సంఖ్య : 9145

*ఎదలో ఎవరో ఎందుకో ఎన్నాళ్లనుండియో వేశారు తిష్ఠ
ఎదకు ఎదురులేదు అదే నాకున్న నిర్మాణాత్మకపు నిష్ఠ
ఎదను సొదలతోగాక సాయి సాదర ప్రేమతో నింపితే అదే నాకున్న ప్రతిష్ఠ
ఎద అది వదలితే నా ఎదనుండి అది కదిలితే నే ఔతాను భ్రష్ఠ
ఎదలో ఉన్న సర్వ పద సంపదకు సాయియే స్రష్ట
ఎదకు ఎదురు నిలచే సాయిసాహిత్యాన్ని మించినది లేదు
అది ఏదేని కావచ్చు అయినా సాయిసాహిత్యమే శ్రేష్ఠ
ఎద వీడితే అది కోల్పోతుంది తన ప్రథమశ్రేణి సర్వోత్కృష్ట
ఎద అది ఏడడుగుల బంధపు నిజ నిర్మమతల నిర్దుష్ట .

క్రమ సంఖ్య : 218 ధారావాహిక సంఖ్య : 9146

సాయిని నేను నన్ను సాయిని ఆధ్యాత్మికమే ఆయుధంగా ఆయువుగా బంధింపబడ్డాం
మరో ఆకర్షణ అదే పదివేలు పాటలు ఆ పాఠవపు ప్రాభవం
తక్కినవన్ని తక్కినవారికి ఉన్నవి తరుణంలో తరించిన నేను సత్యసాయికే నా ఓటు
నా సర్వసంపదలు, సంతానం అందరిది ఒకేమాట ఒకేబాట అదే బాబా బాట.

క్రమ సంఖ్య : 219 ధారావాహిక సంఖ్య : 9147

*అండము బ్రహ్మాండమగునా? బాల బాబాలు అసలు బాబాలగుదురా?
కాండము దహనకాండమగునా? దమనకాండము చేయునా?
తాండవకృష్ణుడువు కాగలననుకొంటే నికృష్టుడవే ఔతావు
బండ కాగలదా! భస్మం బాల బాబాలు గోలచేయగలరేమో కాని
మహిమ, మమత, ప్రేమ చూపడం వారి వశమా?

క్రమ సంఖ్య : 220 ధారావాహిక సంఖ్య : 9148

*రామునిది రసరమ్య రాజ్యకాంక్షలేని రాచబాట, రాక్షస వేట
సాయిరామునిది సాదృశ్యంలేని, అదృశ్యంకాని పూజనీయ పూలబాట
రామునిది పితృవాక్య పరిపాలనా పాలక పావన బాట
సత్యసాయిరామునిది మాతృవాక్య మానవాతీత మనుగడకు ఇచ్చిన మనీషి మాట.

క్రమ సంఖ్య : 221 ధారావాహిక సంఖ్య : 9149

నా సాయి రచనలకున్నది తాజా తేజమే కాని
దానికి లేదు రాదు ఎన్నటికి నిస్తేజము అది నిజతేజము
ఉన్నది ఉత్తేజమే కాని ఉత్త తేజము కాదు ఉన్మత్త తేజము కాదు
ఉత్తమ తేజముతో ఉర్విలో గర్వకారణంగా
గగనమంతా అల్లిన అల్లన ఉన్న తేజమది అదే నాకు బీజము.

క్రమ సంఖ్య : 222 ధారావాహిక సంఖ్య : 9150

నారికి నడుమనున్న నడుము నాగుబాము, మోము నగుమోము
నడక నడవడిక తడబడక తరుణి తరించాలంటే తరుణోపాయం
సాయి సమక్షం సంపదల గవాక్షం గగన సీమల వీక్షణం
తక్షణం ప్రతీక్షణం ప్రతీక్షించక ప్రత్యక్షంగా పరోక్షంగానైనా పర్తినాధుని చేరిపో నారి.

క్రమ సంఖ్య : 223 ధారావాహిక సంఖ్య : 9151

సాయియన్న నాకెందుకంత ఇష్టం
అది కాబోలు సాహిత్యవిందు ఆధ్యాత్మిక పసందు పంచుతున్నందుకు
ఆధ్యాత్మికాలతో అవనిని ఆదుకొంటున్నందుకు
అది పృథ్విలో పాదుకొల్పుతున్నందుకు వారికి నా ప్రణవ పాద ప్రణామం.

క్రమ సంఖ్య : 224 ధారావాహిక సంఖ్య : 9152

అకటా ఆకటికి కటకట లేకుండా కిటికీలు తెరచి ఆ చీకటి పారద్రోలినవాడు సాయి
ఆధ్యాత్మిక కటకట ప్రకటనలకే కాకుండా చేసిచూపే వాడు సాయి
ఆరోగ్యం, విద్య, వైద్యం, జలం, గృహం ఈలా ఇలా ఎన్నెన్నో కటకటలను కటకటాల్లో బంధించారు సాయి
అవనికి మేలుచేసి వేలుపెట్టి చూపేవారు లేకుండా చేస్తున్నవాడు మన సత్యసాయి.





క్రమ సంఖ్య : 225 ధారావాహిక సంఖ్య : 9153

*రాగం రాయంచ, అనురాగం అభినవ అమ్మరాగం
బాబా బొమ్మకాదు బాబాది బామ్మ సరాగం, భాస్కర రాగం
బాబా బాబాయి బాబోయి అనని బోయి అది బాసర రాగం
కష్టాలకు కరుగని రాయి భక్తులకు కాదు పరాయి ఆయనది అంతర్గత రాగం.

క్రమ సంఖ్య : 226 ధారావాహిక సంఖ్య : 9154

ఎరుపు, కురుపు, పరుపు, తురుపు, మరుపు, అరుపు, తూరుపు
ఈ సప్త పదాల్లో మధ్యన నున్నది మరువలేనిది 'రు'కార ఆకారం
సప్తాశ్వారూఢరుక్మము అనగ పసిడి పడికట్టు పదాలతో
ఆ పసిడి పదాల పదలాలిత్యం పసి సౌరభంగా సాయి సాగించే
బంగారు పిలుపుకు శింగారమై శివనాదంకు ఆధారంగా
అవనికి ఆధారభూతంగా సాయిసాహిత్యానికి ముముక్షమై వెలుగొందుతోంది.

క్రమ సంఖ్య : 227 ధారావాహిక సంఖ్య : 9155

*అలలే ముద్ర సముద్రమునకు క్షారజలమే దానికి నిద్ర
అ ఆ లే అక్షరాల ఆరంభ అక్షరాలు అదే అక్షరాల ముద్ర
సాయికి మమతలు, మహిమలే ముముక్ష ముద్ర
సాయికి సంగీతసాహిత్యాలే గానము గౌరవ ముద్ర.

క్రమ సంఖ్య : 228 ధారావాహిక సంఖ్య : 9156

సాయి చిన్న చిన్న ఉపమానాలతో ఎంతో విలువైన మాటలు మన మనస్సుల్లో
వారుజేసేది మోదుట కాదు, నమోదు శాశ్వతంగా జేయుట వారి ప్రత్యేకత
పర్తి పుట్టపర్తి వారివశం అది నాకు పరవశం పరులకది కాకపోవచ్చు పావనం
పనులు జేయువారికిది కమిలిన కుమిలిన పరాకాష్టకాని ప్రక్రియ.

క్రమ సంఖ్య : 229 ధారావాహిక సంఖ్య : 9157

మగువ మోముకు ముసుగు ధరిస్తే అది ఔతుంది అవగుంఠనం ఆ అవగుంఠనం
తొలగిస్తే పోవునా పవిత్రత
ఉన్న పతిత బిరుదు తొలగునా? పవిత్రత పడతికి పరువం గౌరవం గడపదాటితే
గంగలో కలిసినట్టు
కాషాయం కడితే రాదు సన్యాసితత్వం కషాయంగా విషాహారంగా ఉన్న
మనసు మంచిదైతే అది సాయిలా సాయపడే గుణమే దానికి ప్రధానం కావాలి.

క్రమ సంఖ్య : 230 ధారావాహిక సంఖ్య : 9158

రామాయణంలో మాయ ఉన్నది, రామునిలో ముని ఉన్నాడు
సాయిరామునిలో సాయముల ముని ఉన్నాడు అందుకు సాక్ష్యం సాయిచేయు క్రియలే
రామపదం, సాయిరామపదం రమ్యపదమై జీవితగమ్యంకు ప్రాణమై, ప్రణవమై,
పరిణయమై, ప్రమాణాలకు మించి ప్రయాణంసాగిస్తున్నవాడే సాయిరాముడు.

క్రమ సంఖ్య : 231 ధారావాహిక సంఖ్య : 9159

దురద వరదలా రెచ్చిపోవటమంటే మనిషి శరీరానికి బురద అంటినట్టు
అది నీటితో కడిగేసుకొనే బురదకాదు ఆ బురదను బురిడీకొట్టించేవారెవరూ
సాయిలా వేషంవేసినా కసాయి కాగలరేకాని సాయి కాలేరు కాకున్న రాయి
పరాయిగా మారవచ్చు
శారదలా, నీరదలా, నారదలా ఉండాలి కాని బురద దురద కారాదెవ్వరైనా.

క్రమ సంఖ్య : 232 ధారావాహిక సంఖ్య : 9160

మంటకు ఆజ్యంపోస్తే అది అడుగంటదు సరికదా అవనినే అంటిస్తుంది
మంటపై మట్టికొడితే అది మట్టికొట్టుకుపోతుంది
మంచుగడ్డపై నిప్పులెన్ని చల్లినా నిప్పులు చల్లారిపోతాయి గాని
మంచుగడ్డ వేడెక్కదు అదపుడు గడ్డు సమస్యగా మారుతుంది
గుడ్డు పొదిగితేనే అయ్యేది పిల్లకాదని ఎవరన్న అనినా పిల్లకాకికేంతెలుసు
ఉండేలుదెబ్బ అనవచ్చు, ఆలానే
సత్యసాయికి మహిమలు లేవన్నవారి వాదనలకు విలువలేదు, ఆ వాదనలు నిలువలేవు.



శ్రీసాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 233 ధారావాహిక సంఖ్య : 9161

సత్యసాయి సహస్ర సహస్రాక్షుడు సత్యమిది
లేకున్న భూగోళమంతా తన భక్తులు ఎవరెక్కడ ఏమిజేస్తున్నది
ఎవరే ఇబ్బందులలోనున్నది తాను చూడకనే చెప్పగలుగుతున్నారు
వారివారిని ఆ ప్రమాదాల నుండి తప్పించ గలుగుతున్నారు?

క్రమ సంఖ్య : 234 ధారావాహిక సంఖ్య : 9162

భారత్, పాకిస్తాన్ భయదేశాలుగా, ఉభయదేశాలు భవిష్యత్తును బలితీసుకొంటూ
భయవిహ్వలంగా విశ్వంలో విశృంఖలంగా విలవిలలాడుతూన్నవేళ
భగవాన్ సాయి ఒక్కరే ఉభయులకు నమ్మకం కలిగించి
కలిమి, బలిమి, చెలిమి కలగలిపి ఏకోదరులుగా తిరిగి చేయగలవారు సాయి ఒక్కరే.

క్రమ సంఖ్య : 235 ధారావాహిక సంఖ్య : 9163

న్యాయం, నాయవ్యవస్థ కుంటుపడింది పడుతొంది
కుంటుపడిన పర్వాలేదు కనుకుతీస్తేనే ఇబ్బంది
కనుక కినుక వహించక ఆ వ్యవస్థను అవ్యవస్థ అవస్థ నుండి తప్పించి
ఆధ్యాత్మిక న్యాయం న్యాయంగా సమకూర్చగల సమకాలీనుడు సత్యసాయి ఒక్కరే.

క్రమ సంఖ్య : 236 ధారావాహిక సంఖ్య : 9164

వన్నెలెన్నో ఎన్నెన్నో వేనకువేలు వేలేకాని వెన్నెల ఒక్కటే
వేలుపులెందరున్నా వెలలేని విలువైన వేలుపు వేంకటేశుడు ఒక్కడే
గోపికలెందరెందరో గోపాలుడు ఒక్కడే గోవర్ధనగిరి ఒక్కటే
మమతలు, మహిమలు ఎన్నో ఎన్నెన్నో వాటికి నిజరూపు ఇచ్చింది సత్యసాయి ఒక్కడే
సాయములెన్నెన్నో, సాధారణాలు ఎన్నెన్నో కాని
విద్య, వైద్య, జల సాయములు జేసినవాడు సాయి ఒక్కడే.

క్రమ సంఖ్య : 237 ధారావాహిక సంఖ్య : 9165

*హలం అది బలం భూమి దున్ని మనకు అన్నం పెట్టేది హలం
హలం భుజబలం కన్న మిన్న దున్నకు దన్నుచూపు పనిముట్టు
హలం కోలాహలం అది మంచిదే కాని ముంచేది కారాదు
హలం హాలాహలం అయినా అమృత బలంగా మార్చగలవారు బాబా ఒక్కరే.

క్రమ సంఖ్య : 238 ధారావాహిక సంఖ్య : 9166

*వానరమునకు వాలమే కరవాలము
కరికి తొండమే కరవాలము నరునకు కరములా నాకు కలమే కరవాలము
సాయిసాహిత్యానికి సహస్రబాహువులే కరవాలము
సత్యసాయికి మహిమ, మమత, ప్రేమ, సాయములే కరవాలము.

క్రమ సంఖ్య : 239 ధారావాహిక సంఖ్య : 9167

*కారం కారంగా ఉంటేనే అదౌతుంది కారం దానికదే శ్రీకారం
కాకుంటే కాదది అంగీకారం ఉండాలి ఆ ప్రకారం
కానేకాదు, రాదు నాకు సత్యసాయి సహకారం లేకున్న సానబట్టిన సాహిత్య ఆకారం
కాసులు ఊసులు ఊడలు వేసేలా చేస్తాను అందుకు నాకు కావాలి సాయి సహకారం.

క్రమ సంఖ్య : 240 ధారావాహిక సంఖ్య : 9168

*కోవెలలోని దేవుడుకాడు సాయిరాముడు
కొలువుతీరియున్న రాముడు ఆతడే సాయిరాముడు
కలువలు నిండియున్న కాసారసాకార సాయిరాముడు
కమలాల ఫల విమల వినీల కాంతార తారకరాముడు సాయిరాముడు.

క్రమ సంఖ్య : 241 ధారావాహిక సంఖ్య : 9169

వివేకానికి వివేకంతో పాటు వినయం కూడ కలసి మమేకమైతే
సమైక్యానికి సాయి సహకారం తీసుకొంటే ఆ సాహిత్యం మంచి ముత్యంగా మారి
ఆ క్షణం నుంచి అది ఆణిముత్యమై నిత్య సత్యమై సత్యసాయికి బానిసై, బాసటై
బాబాకు బాబాయి బిరుదు దక్కి సౌరభంతో వెలిగిపోతారు సాయి.





క్రమ సంఖ్య : 242 ధారావాహిక సంఖ్య : 9170

ఆశయాలుండవచ్చు ఆశలూ ఉండవచ్చు
అత్యాశలూ అతి ఆశయాలు అతకవు
అవి అతుకుల బొంతలే ఔతాయి కాని సాయిలాటివారికి
ఆశయాలెన్నున్నా అవి నెరవేరే నేర్పు, ఓర్పు, ఆ కూర్పు ఆయన సొత్తు.

క్రమ సంఖ్య : 243 ధారావాహిక సంఖ్య : 9171

*సాగిస్తున్నా రణం సాయితో సాహిత్యరణం దానిక్కారణం
అది ఆధ్యాత్మిక ప్రేరణంతో ఉద్భవించిన సాయి సాధనల కిరణం
అది ఎవరడ్డినా ఆగని సంహరణం సింహభాగం స్వరణం
సాయి సహకారంతో వచ్చిన ప్రేమ, మమ, మమతలకది గర్వకారణం.

క్రమ సంఖ్య : 244 ధారావాహిక సంఖ్య : 9172

నాలో నిద్రాణమైయున్న సాయిసాహిత్యానికి
నిర్నిద్ర ముద్రగా అది ఆరేడేడులనుండి బహిర్గతమై
బాబా బాడుగ్గా గాక బధిరతగా గాక సుమధురంగా సుందరంగా సాయిరామాయణంలో
సుందరకాండగానే కాని, భారతంలోని కాండవదహనంగా సాగటంలేదు.

క్రమ సంఖ్య : 245 ధారావాహిక సంఖ్య : 9173

నేను నారి కాదు పిసినారి కాదు వసివాడని సాయిసాహిత్య నీడను
ఆ నీడన పెరుగుతున్న మర్రిఊడను
సాయిసాహిత్య బాణాలను సంధించే వింటినారిని
కంటిని మంటిని ఏకధారగా, ఏకలవ్యంగా, సవ్యంగా
సాగించగల సాహసనరుణ్ణి కాని నారాయణుని కాను.

క్రమ సంఖ్య : 246 ధారావాహిక సంఖ్య : 9174

విద్య, వైద్యం వైవిద్యంగా జలం గతజలసేతు బంధనంగా గాక
సుజలాం సుఫలాం మలయమారుతంగా
ప్రేమ ప్రేమభాండంగా మహిమ, మమత మహికి మకుటంగా
ఆధ్యాత్మికం అవ్యాజానురాగంగా విరాజమానంగా విలసిల్లుతొంది సాయి సమక్షంలో.

క్రమ సంఖ్య : 247 ధారావాహిక సంఖ్య : 9175

వృత్తి నైపుణ్యం అది గతజన్మ పుణ్యంతోగాని రాదు
అది నృత్యం కావచ్చు కవిత్వం కావచ్చు
సంగీతం కావచ్చు చిత్రలేఖనం, శిల్పం ఏదేని కావచ్చు
కాని సాయిపుణ్యం గంగోత్రిలా మనకు తాను ఆవిర్భవించిన ఆవిరికాని పుణ్యం.

క్రమ సంఖ్య : 248 ధారావాహిక సంఖ్య : 9176

వచ్చదనం చెట్టులో, వెచ్చదనం చెలియలో
చెట్టాపట్టాలేసుకొని కదలువేళ కలికానికైనా
కదలిరాని వేళకూడా సాయి తలపులు తలపున తగులుకొన్నవేళ
తరించ తరలివచ్చేస్తాను మరలిపోను మరచిపోను.

క్రమ సంఖ్య : 249 ధారావాహిక సంఖ్య : 9177

*నాదికాదు రామబాణం రామబాణం రామునికే సొంతం ఆ బాల బాణం
కాని నా బాణం సాహిత్యబాణం అందునా అది సాయిసాహిత్య బాణం
అది సాహిత్య వడ్డాణం ఆ విన్నాణం విరుల పూలబాణం సిరుల కవితల బాణం
రాయినైనా, నాపరాయినైనా చేయగలదు ముక్కలు అదే రామబాణం
నాది సాహిత్యకిరణం కాదు కిరాయికారణం ప్రేరణం అది పేశల ఆశల ప్రేమబాణం
ఆ సాహిత్యం చంద్రకాంతిలా చల్లదనం, సూర్యకాంతిగా వేడి, వాడి గల వాడిపోని
బాణం నా బాబాబాణం.

క్రమ సంఖ్య : 250 ధారావాహిక సంఖ్య : 9178

అమ్మకు అమ్మే సాటి మరే బొమ్మ కాదు అమ్మకు పోటి
సత్యసాయికి సత్యసాయియే సాటి మరే సాయి కాదు పోటి
సాయిలా వేషం పేరు ఎన్నిజేసినా వేసినా అది చాటపెయ్య ఔతుందిగాని
అసలు ఆవుదూడ కాలేదు
సిసలు రూపం ప్రాణం; ప్రాణం పోయినా తిరిగిరాదు.





క్రమ సంఖ్య : 251 ధారావాహిక సంఖ్య : 9179

సాయిమా జనుల జనని, జగాలకు జనని
సాయిరామునికి పవనసుత హనుమలా కావాలని నా తపన
ఆ భావం పావనం పరమపూజ్య భావంతోనే నేను రచిస్తున్నా సాయికావ్యం
సాయిమా నీవు నాకు ఇస్తున్న ప్రేమకు సాటిరాదు నాకు మరే కావ్యం.

క్రమ సంఖ్య : 252 ధారావాహిక సంఖ్య : 9180

*లోకం నాకం కావాలి నరకం కారాదన్న
లోకేశుడు సాయి ఒక్కరే అందుకు సమర్థులు
లోకాలు స్వర్గధామాలు అయిన దినం ఔతుందది సుదినం
లోకాలు నరకాలైన దినం అది ఔతుంది దుర్దినం దుర్మార్గపు దినం.

క్రమ సంఖ్య : 253 ధారావాహిక సంఖ్య : 9181

ఒక పాట ప్రాచుర్యం పొందాలంటే ఆధునికంగా అధునాతనంగా
అద్వితీయంగా అలరారాలంటే ముగ్గురు దానికి ప్రాణం పోస్తారు
ప్రధానపాత్ర పోషిస్తారు వారిలో మొదటివాడు, ప్రథముడు కవి
ఎందుకంటే సృష్టించేవాడు కవి అనగ బ్రహ్మ అనుకో
ఇక దాన్ని చక్కని కంఠంతోపాడి పరవశింపజేసేవారు విష్ణువనుకో
ఇకదానికి ఎంతో ఇంపైన వాద్యాలను పాటకనుగుణంగా వైవిధ్యవాయిద్యాలను జోడించి
పూవుకు తావిలా అదే తావుగా జేసేవాడు సంగీతదర్శకులు దార్శనికులు వారే
మహేశ్వరుడనుకో
ఈ త్రిమూర్తుల త్రయం ఒక్కటైతే ప్రతిపాట పరిమళాలు విరజిమ్ముతుంది
ఆలాగాక సత్యసాయి బ్రహ్మలా సృష్టిస్తారు, విష్ణువులా విహరింపజేస్తారు
సాయి త్రిమూర్తులు తానై మూర్తీభవించిన ముముక్షంగా అక్షయంగా అలరింపజేస్తారు.

క్రమ సంఖ్య : 254 ధారావాహిక సంఖ్య : 9182

నా నడవడి వడివడిగా మార్చుకొని ఆపై అదే ఒరవడితో
తడబడక మరేదానితో కలబడక కలతబడక
కలకాలం కలమే కరవాలం జేసుకొని జేసిన తప్పులను
సరిజేసుకొంటానని చెప్పుతూ శపథం చెప్పకనే నేనే జేసుకొంటున్నా సాయీ.

క్రమ సంఖ్య : 255 ధారావాహిక సంఖ్య : 9183

ప్రస్థానం మహాప్రస్థానంగా ప్రస్థావించటాన్ని ప్రస్తుతం ప్రస్తుతించుటకు
పర్తినాధుని ప్రస్థానం పదివేల పడగల పాడవుగల పాటల ప్రస్థానం
పరిస్థితులకు స్తుతులకు నిలయంగా గాక ఆ వలయం
పరిపాలనా పాఠవంగా ప్రార్థనతో వచ్చిచేరిన మహా ప్రస్థానమిది.

క్రమ సంఖ్య : 256 ధారావాహిక సంఖ్య : 9184

బాతులు బూతులు పలుకవు, కోతులకు నీతులు రీతులు ఉండవు
కుక్కతోక వంకరన్నది నిజం వంకీలు దానికుండవు
కరి బరిలో నిలిస్తే దానికి బరువు ఓ లెక్కకాదు
సాయికి సాయములు చేయుటలో సరిరారెవ్వరూ అది సరిసరి ఆ సిరి రాదెవ్వరకూ.

క్రమ సంఖ్య : 257 ధారావాహిక సంఖ్య : 9185

*రాహుకేతువులు తీతువులుగా అతీతువులుగా
రాహువు బాహువులు సాచి మందిని బంధించాలని
రాహువుకు రాకేందుడైనా, రాజకుమారుడైనా ఒక్కటే
రాహువు రాజైనా దుష్టరాజైనా, కేతువు దుష్ట సచీవుడైన నష్టసచీవుడైనా
రాహుకేతువులు సైతం సాయిని ఏమీ చేయలేక చేతులెత్తేశాయి
రాహువులు రాక్షసులు, ఆధ్యాత్మిక రాజైన సాయిని సాకుటేకాని ఏకుట ఎరుగరు.

క్రమ సంఖ్య : 258 ధారావాహిక సంఖ్య : 9186

అత్రి, పుత్రి, చత్రి, రాత్రి, మైత్రి
గాయత్రి, గంగోత్రి, యమునోత్రి, సావిత్రి, ధరిత్రి
ఈ "త్రి"ల దశకంతో కృతులు అల్లినవి ఉన్నవి
ఆ కృతులకు ఆకృతులు అందించినవారు సాయి
అందుకే అవి కావు ఎన్నటికి మృతులు అవి అమృతులు
సాయి సహకారంతో సాగే ఈ కృతులే జన్మ జన్మల ఆకృతులు కావాలి.





క్రమ సంఖ్య : 259 ధారావాహిక సంఖ్య : 9187

ఆలుమగల అన్యోన్యం అనన్యంగా సాగాలి కాని అది అన్యం కారాదు
అన్యమైన వేళ భార్యాభర్తల బ్రతుకులు శూన్యమే
కట్టిన పుస్తె పుచ్చిపోయినట్టే అది విచ్చిపోయినట్టే
ఆలాగాక గురుశిష్య సంబంధం బెడిసికొడితే వారిరువురకు కాదు క్షేమం
విద్య కది క్షామం
సాయి తక్కిన భక్తబృందం నాతోసహా ఎన్నటికి అది విడిపోని
శాశ్వత విడిది సంబంధంగా తెగని తగిన బంధంగా అది అలరారుతూనే ఉంటుంది.

క్రమ సంఖ్య : 260 ధారావాహిక సంఖ్య : 9188

పావనం ప్రణవం పవనం, పవనం లేకున్న ప్రాణులు
జవసత్వాలు కోల్పోయి జీవశ్చవాలుగామారి ఆపై శవాలైపోతారు
కాని నాకు పవనం, పరువం కన్న పర్తినాధులు ఈ మన్ను పై మిన్న
అందుకే సాయికి సాటి ఈ బ్రతుకున మరొకటి లేదు నాకు.

క్రమ సంఖ్య : 261 ధారావాహిక సంఖ్య : 9189

*పరాచికం పర్వాలేదు అరాచికం అయితేనే అభ్యంతరం
పరాచికం పరులవద్ద పనికిరాదు అరాచికం ఆత్మీయులైన అసహ్యించుకొంటారు
పరాజితులు పరాభవమనుకోక ఇది మనమంచికే అనుకొంటే మంచిది
పరాజితులు ఎత్తులువేసి అందునా పరాజితులైనవేళ అసలు
పరాజితం ఆరంభం అయినట్టు పరాజితులైనా, విజేతలైనా, వివేకులైనా, అవివేకులైనా
సాయికి ఒక్కటే
పరాభవ ప్రాభవం కొందరిదైతే ఆ ప్రాభవం ఏ ప్రాభవం అన్నీ సమం సాయికి.

క్రమ సంఖ్య : 262 ధారావాహిక సంఖ్య : 9190

కట్టు తాకట్టు పడికట్టు పదాలు కావివి ఇవి పసిడికట్టు పదాలు
సాయినిగూర్చి లిఖించేవి చేదుగా, తీపిగా ఉన్నా కాదు తీసికట్టు వేటికి నేటికి
పట్టువదలని విక్రమార్కునిలా విక్రమించే వినీల విశిష్ట పదాల గొలుసుకట్టు
ఆ పదాలజట్టు
చెట్టుకుకాసిన ఫలాలు ఉట్టికి వ్రేలాడే కుండలోని చల్లకు ప్రతిరూపమే కాని
చెల్లని పదాలు కావివి వివిధ విధ వినూత్న యత్నాలివి.

క్రమ సంఖ్య : 263 ధారావాహిక సంఖ్య : 9191

విషాదం నిషాధమై వివేకమై మమేకమై రామాయణ కావ్యావిర్భావానికి
వాల్మీకి వారసుడైనాడు వల్మీకంలో వెలుతురు లేక
కవిత్వాన్నే కనులకు వెలుతురుగా జేసుకొని వెలితిలేని విధంగా
వెలది సీత, వీరుడు రాముని చరితం లిఖించి చరితార్థుడైనాడు
కాని నేను నాకు ఏ విషాధము లేకనే సాయి చరిత్రను ఎందుకు ప్రారంభించానో
అదినాకే తెలియని, తేలని, తెలివైన లేక తెలివిలేని ప్రశ్నా ఇదన్నది సాయినే
తెలుపగోర్తాను.

క్రమ సంఖ్య : 264 ధారావాహిక సంఖ్య : 9192

**వే**చి వేచియున్న వేసారక యుండటం సాయిభక్తుల గొప్ప దీక్షకు గీటురాయి
ఈ సారికైనా, ఏ సారికైనా వారి మనోనిబ్బరము సడలదుగాక సడలదు ఒడలదు
ఒడలు బడలినా వదులైనా
అది సాయిపై భక్తులకున్న అచంచలంగా పెంచుకొన్న విశ్వాసానికి ప్రతిరూపం
దానికి మూలం సమూలంగా సాయియే, నా సాయిసాహిత్యానికి సమూల మూలం
సాయియే.

క్రమ సంఖ్య : 265 ధారావాహిక సంఖ్య : 9193

కట్టకడపటికి కట్టె కట్టెల్లో కాలిపోతే మిగిలేది బూడిద
తగిలేది తరించేది తరుగులేని మనిషి జేసిన మంచి పనులే
మించిజేసిన మంచితనపు మమతలు అవి కావు బూడిద
ఆ బూడిదలోని ప్రతి అణువు అణకువగా మారి
కలకాలం సాయి కీర్తిలా కీర్తికిరీటంకు కలికితురాయిగా
పరాయిలకు సైతం పావురాయిలై సత్య సందేశాలు అందిస్తాయి.

క్రమ సంఖ్య : 266 ధారావాహిక సంఖ్య : 9194

నాకు ప్రాణాధారం ప్రణవాధారం పర్తినాథుల పద కవితలే
వాటితో వెతలన్ని వెలవెలపోతాయి, నిలువ నీడలేకుండా పోతాయి
కలతలన్ని కలికానికి లేకుండా పోతాయి కవనమే ప్రాణపవనమై వీస్తుంది
పరిచయస్తులకవి పరిచయ వాక్యాలై, పావనమై విజృంభిస్తాయి.





క్రమ సంఖ్య : 267 ధారావాహిక సంఖ్య : 9195

*ప్రయాసపడవచ్చు కాని వృధాప్రయాస ప్రయాస
ప్రయాణించవచ్చు ఎంత దవ్వైనా లక్ష్యం మంచిదైతే
ప్రయాగ వెళ్ళినా గయ వెళ్ళినా ఎన్ని తీర్థములు సేవించినా ప్రయాస మిగులును ఆ
ప్రయాస పడకుండా పర్తినాథుని పూజిస్తే అన్ని దురితములు దూరమై పోతాయి.

క్రమ సంఖ్య : 268 ధారావాహిక సంఖ్య : 9196

*మండలం, పర్తిమండలం, కమండలం, కనకపు మండలం
కావ్యమండలం, కాంస్యమండలం కాదిది అది స్వర్ణమండలం
స్వమండలం, స్వాగతమండలం, సాహిత్యమండలం
స్వానుభవమండలం, స్వయంభవ మండలం, స్వాగతమండలం.

క్రమ సంఖ్య : 269 ధారావాహిక సంఖ్య : 9197

*ఘటనలు, సంఘటనలు అనేకం అవి సంగతులతో మమేకం
ఘటనాఘటన సామర్థ్యం గలవారు సత్యసాయి
ఘటంలో జలం ఉంచుకొనుటకు, అవుసరమైతే సుశబ్దాలను
పలికించుటలోను ఉపయోగపడుతుంది
ఘటనలు, సంఘటనలు సంభవించవు సంభవంగా తనంతతాను
అవి సాయి స్వయంభవాలు.

క్రమ సంఖ్య : 270 ధారావాహిక సంఖ్య : 9198

*సాయి నా వశం నేను వారికి కైవశం
నా వశం కైవశం ఇది ఎవరికి ఎవరు ఇచ్చిన అవకాశం
సాయి సావకాశంగా నా కొసగిన అద్వితీయ అద్భుత నవసాహిత్యకోశం
అది పర్తి నుండి ప్రపంచమంతా వెలుగుతున్న ప్రశస్త ప్రకాశం.

క్రమ సంఖ్య : 271 ధారావాహిక సంఖ్య : 9199

*విద్యుత్ కన్న విద్వత్ విశిష్టమైనది
విద్యుత్ మానవసృష్టి విద్వత్ మాధవసృష్టి
విద్వాంసుని కన్న విశ్వంలో విగ్రహారాధకుడే మిన్న
విఫణి వీధికన్న వినువీధి మిన్న ఆ వినువీధి నాయకుడు సాయి అందరికన్న మిన్న.

క్రమ సంఖ్య : 272 ధారావాహిక సంఖ్య : 9200

*అవుసరాలెన్నో అనుభవాలు ఎన్నెన్నో
అభయాలు కొన్ని అవి కొందరే ఈయగలరు
అభ్యంగనాలు ఎందరైనా చేయవచ్చు కాని మనస్సభ్యంగనం కొందరికే సాధ్యం
అట్టి అభయాలు ఆత్మ అభ్యంగనాలు చేయగలవారు సాయి ఒక్కరే.

క్రమ సంఖ్య : 273 ధారావాహిక సంఖ్య : 9201

*వచ్చునిచేను పచ్చునిచెట్టు పచ్చని ప్రకృతి కన్న
పచ్చనోటుకే విలువిస్తున్న ఈ రోజులు పచ్చిగా కనిపించినా పచ్చి నిజమిది
పచ్చునిచేను పచ్చునిచెట్టు పొట్ట నింపుతాయి
పచ్చనోటులెన్నున్న పచ్చడి చేసుకోవాలే తప్ప ఆకలి తీరదు
పచ్చుని మనసున్న సత్యసాయి మెచ్చునివి పచ్చనోటులే
పచ్చపచ్చుని పసుపుపచ్చుని పసిడిని పండించే, సృష్టించే సాయియే అసలు స్రష్ట.

క్రమ సంఖ్య : 274 ధారావాహిక సంఖ్య : 9202

మంచికి మంచు కప్పినా మంటలు వేసినా అది తన సహజ గుణం మార్చుకోదు
కాని కొందరు అవకాశవాదులు ధూర్తులు ధార్తరాష్ట్రుల్లా
చెడు తలపులు, చెడు కావ్యాలతో చెడుగుడు ఆడతారు
కాని ఎన్ని అవాంతరాలు వచ్చినా మంచికార్యాలకు సాయివారు ముందే ఉంటారెన్నడూ.

క్రమ సంఖ్య : 275 ధారావాహిక సంఖ్య : 9203

*రమణ వేంకటరమణుని విరమణ చేయకు తలచుట దర్శనం చేయుట
రమణ సాయిరమణుని సైతం విస్మరిస్తే విగతుడవే ఔతావు
రమణ సాయిరమణుని సాయముతో సాక్ష్యం వివరణ అక్కరలేని విధంగా సాగిపో
రమణ వేంకటరమణ, సాయిరమణులిద్దరు ఆంధ్రుల ఆరాధ్యదైవాలే.





క్రమ సంఖ్య : 276 ధారావాహిక సంఖ్య : 9204

సాయివా? వటపత్రశాయివా? వటవృక్షఛాయను భక్తులకిడే భక్తబాంధవుడవా?
సాయి సాపేక్ష ఆపేక్ష అవి ఆక్షేపణీయ రహితాలు
సాయి స్నేహలత, ప్రేమలత, అభిమానలత అల్లినవేళ అది విడదీయలేని లత
సాయి సహకారం సాగరమంత, ఆకాశమంత అంతులేనిది ఆ వింత.

క్రమ సంఖ్య : 277 ధారావాహిక సంఖ్య : 9205

కేరళ, తమిళ, ఉత్కళ అవి అవిరళ కృషి సలిపినవేళ
కేరళ నారికేళగాను తమిళ తరళగాను, సత్యగాను
ఉత్కళను ఉత్తమోత్తమంగాను ఊర్మిళలాటి ఉవిదగా త్యాగంజేసినగాని దక్కదు
కరాళనృత్యంగా గాక సాయిసత్యంగా సాగిస్తే బాబా బ్రతుకులు బంగారం జేస్తారు.

క్రమ సంఖ్య : 278 ధారావాహిక సంఖ్య : 9206

*అడవికి నిడివి ముఖ్యంకాదు చక్కని చిక్కని వృక్షాలు ముఖ్యం సఖ్యం
వాడికాదు కత్తికి ముఖ్యం, పిడిబలం పిక్కబలం ముఖ్యం అవే ప్రాముఖ్యం
తోడికోడళ్లకు తోరణాలుకాదు ముఖ్యం పువ్వుకు తొడిమలా కలిసుండటం ముఖ్యం
గుడికికాదు ముఖ్యం అందున్న దేవుడు పర్తిగుడిలోని సాయిలా ప్రేమ ముఖ్యం.

క్రమ సంఖ్య : 279 ధారావాహిక సంఖ్య : 9207

నేను తెలుపు, నా మనసు తెలుపు, నా వస్త్రములు తెలుపు
సాయి తెలుపు, సాయి కేశములు నలుపు త్రిప్పెనవే ఆయనను మలుపు
బాలసాయి కలుపుమొక్క మొక్కరాదాయనకెవరు మొక్కిన వరమిాని వేలుపు
వారిమాటలు పులుపు అవి సలుపు అందరికాయన అలుసు సొలుపు బందించే పలుపు
అందుకే నిలుపు సాయిపై దృష్టి అది నీకే పుష్టి తక్కిన సాయిలందరు సలుపువారే
వద్దన్నా వలపు కలగలుపు శ్రీ సత్యసాయితోనే నిత్యనూతనుడాయన.

క్రమ సంఖ్య : 280 ధారావాహిక సంఖ్య : 9208

"వందేమాతరం" అల్లూరి సీతారామరాజు గుళ్లుతగిలి నేలకొరిగినవేళ
పలికిన పరమ పవిత్ర ప్రవచనం అదే ఆయన స్వవచనం
ప్రాణాన్ని తృణప్రాయంకావించి ప్రణవనాదంగా వందేమాతరం
ఉచ్ఛస్వరంతో ఉచ్చరించి ఉర్విమాత ఒడిలో, స్వాతంత్రబడిలో సేదదీరినాడు అల్లూరి
సత్యసాయి సతతం సంతసంగా స్మరించేది వివరించేది భక్తులకు ప్రేమ ప్రవచనం
సాయి నరనరాన నడయాడే తారకమంత్రం ఊరక అనని మంత్రం
అది ప్రేమ ప్రేమ ప్రేమ.

క్రమ సంఖ్య : 281 ధారావాహిక సంఖ్య : 9209

*దేవదేవ సాయిదేవ త్రోవచూపు దేవా! అందుకు అందేవా! నా దేవా!
మ్రొక్కుతున్నా నీకు అందుకో దేవదేవా! దైవమైన దేవా! రావా! రయమున నాదేవా!
స్రుక్కుట లేదు సోలి స్రొక్కుటలేదు మిక్కుటముగా నీ దయునంతకాలం నా దేవా!
అక్కట అక్కునజేర్చుకొని గ్రక్కునరావా! రావాదేవా! దేవదేవా! నా దేవా!

క్రమ సంఖ్య : 282 ధారావాహిక సంఖ్య : 9210

కదలుతున్న కవితల కవళిక అది సాయి కవళిక
సత్యసాయి ముఖ్య ముఖ కవళికలే అందున ప్రత్యేకంగా ప్రత్యక్షమౌతుంటాయి
కవళికలు మెళుకువలతో కదలువేళ సాయియే అందున అంతర్గతంగా అగుపిస్తారు
సగర్వంగా సాయి కవితలల్లే నాకు సాయిమాయే తల్లి కవితల పాలవెల్లి.

క్రమ సంఖ్య : 283 ధారావాహిక సంఖ్య : 9211

*దుడ్డు లేనివాడు గుడ్డ గూడు లేక గడ్డు కాలం వెళ్లదీయాల్సిందే
దుడ్డు లేనివానిని దున్నపోతుకంటే హీనంగా జూస్తారు
దుడ్డు దొడ్డతనం ఈయకున్నా దొడ్డిదారిని వెళ్లేవారు మాత్రం ఉన్నారు
దుడ్డున్న లేకున్న భక్తులందరిని బాబా బాగా జూచుకొంటారు.





క్రమ సంఖ్య : 284 ధారావాహిక సంఖ్య : 9212

వస్తుతః ప్రస్తుతం ప్రశస్తంగా యుండటం కాదు అది అప్రస్తుతం
పుట్టిననాటి నుండి గిట్టే వరకు మంచివానిగ ఉండాలి
కొందరు కొంతకాలం మంచిగాను మరికొంతకాలం ముంచేవారిగా నుంటున్నారు
కాని భగవాన్ సత్యసాయ పుట్టిననాటినుండి నేటివరకు మహాత్మునిగానే ఉంటున్నారు.

క్రమ సంఖ్య : 285 ధారావాహిక సంఖ్య : 9213

ఈ రోజులు మంచివాళ్లకు రోజులుకావు అన్నది వాడుకగా అందరనే పదమది
ఈ రోజుల్లోను ఏ రోజుల్లోను మంచివారికెన్నడు మంచే జరుగుతుంది
అది నిదానంగా జరిగే ప్రక్రియ నిదానమే ప్రధానం సత్యసాయి ఎన్నో మంచి
పనులు జేసిన
రెండు మూడు దశాబ్దాలకు కాని వారికి రాలేదు పేరు ప్రతిష్ఠలు
అవి వచ్చిన తరువాత త్వరగా పోవుకూడ వేడెక్కిన నీరులా
భూమి త్వరగా వేడెక్కుతుంది సత్వరం చల్లారుతుంది నీరు అందుకు విరుద్ధం.

క్రమ సంఖ్య : 286 ధారావాహిక సంఖ్య : 9214

సాయి స్నేహం, సహకారం, ప్రేమ, మమత, మమకారం
అవి ఆయన సమక్షంలో మనకున్న అబ్బును అబ్బురంగా
ఇంగువకట్టిన గుడ్డకు ఇంగువ వాసన వచ్చినట్టు ఇంగితజ్ఞానమున్నవారికిది తెలుస్తుంది
మంచిగంధపు వృక్షంచూట్టూ ఉన్న ఇతర మొక్కలకు ఆ వాసన అంటినట్టు.

క్రమ సంఖ్య : 287 ధారావాహిక సంఖ్య : 9215

*విశ్వం విచ్చిపోదు పుచ్చిపోదు అది పచ్చి నిజం
విశ్వం కాదంటే కాదూకూడదంటె కసాయితనం పెరిగిపోతుంటే
విశ్వం ఓ చిరు హెచ్చరికగా ఓ తుఫానుగానో, భూకంపంగానో
భయకంపితం జేస్తుంది తాత్కాలికంగా
విశ్వపతి సాయిపతి సాయమున్న ఆ భయాలు సైతం
అభయాలుగా మారి అంతర్గతమై పోతాయి.

క్రమ సంఖ్య : 288 ధారావాహిక సంఖ్య : 9216

ఊరేది ఊటబావి ఉరికేది జలపాతం
ఉలుకు పలుకు లేక కెరటాలు లేక ఉండేది సరస్సు
ప్రవహించేది పారేది నది, కదలే కెరటాలుండేది కడలి
ప్రవచించేది ప్రాప్తింపజేసేది పర్తిప్రభువులొక్కరే ఎక్కడైనా.

క్రమ సంఖ్య : 289 ధారావాహిక సంఖ్య : 9217

*కన్నవారు కనికరం చూపకున్న కట్టుకొన్నవాడు కౌరవదుశ్శాసనుడైనా
కనికరించే కథానాయకుడు సాయి యుండగ కన్నవారు, కట్టుకొన్నవాని కలలు
కల్లలుజేస్తూ ఎల్లలుదాటి వచ్చేవారైనా సాయి సాయము పొందవచ్చు ఆనందించవచ్చు
కమనీయ కారణజన్ముడైన సాయి వటపత్రశాయిగా సాయంగల విన్నపాలు ఆలించే
పాలించే పావనుడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 290 ధారావాహిక సంఖ్య : 9218

వేదమాతకు నీతిబోధలే కాని ఈతిబాధలా?
ఆ వేదమాతకు చవతిపోరా? ఇదేమి చోద్యం?
ఔరా ఇది నేతిబీరకాయలోని నీతిగా మారెరా?
పునీతగా పునః పునః వేదమాత కాదా?
ఆర్యావర్తనానికి కార్యస్థానం ధర్మస్థానం
వేదమాత పుట్టుకే కాని గిట్టుట కారాదు.
అట్టి ఆ మాత ఈ భూమాతగా సాయిమాగా
అవతరించి తరించి విరించిపోలేదా?
దేశ కాల పరిస్థితులతో రాజీపడినా ఈనాటికి కాకున్నా
ఏదోనాటికి అఖండ భారతానికి శిఖండిగాయున్న మతమౌఢ్యంకు
ఖడ్గం ఝుళిపించి ఆ జాఢ్యాన్ని, అవిచ్ఛేదం కాని కుడ్యాన్ని
బలాఢ్యంగాయున్న ఆ జాఢ్యాన్ని ఛేదించగలవారు, నిరోదించగలవారు
ఒక్క సాయిమా మామా తలిస్తే, పిలిస్తే వేదమాతవచ్చి వ్రాలి
ఆర్యం ప్రచండమై పరుగులు తీయదా?





క్రమ సంఖ్య : 291 ధారావాహిక సంఖ్య : 9219

వరుస పరాజయాలతో విచ్ఛిన్నమైన అలనాటి అఖండభారతం
తిరిగి తురగమై వేగంగా గంగాప్రవాహంగా పవిత్రంగ ఆత్రంగ
ఎన్నడోకాదు అనతికాలంలోనే నా వినతి మన్నించి
సాయీ నీవే పూనుకొని ఆ రథానికి పగ్గాలుపూన్చి
సప్తాశ్వారూఢుడవై ఆరూఢంగా ఆ పవిత్ర కార్యాన్ని
ముగిస్తావని మనసా! వాచా! వాంఛిస్తున్నా!

క్రమ సంఖ్య : 292 ధారావాహిక సంఖ్య : 9220

*ఆంధ్ర అడవుల్లో చెంచులు చుంచులై ఆ అంచుల్లో జీవితాలు
దుర్భరంగా గడుపుతుంటారు
ఆంధ్ర అవనిలోని పుట్టపర్తిలో బాబా భక్తులు వారి ఉక్తులు వింటూ
యుక్తులు కుయుక్తులు మరచి మసలుతుంటారు
ఆంధ్రలో నడయాడే దేవుడు సత్యసాయి, నడువని తడబడని దేవుడు
వేంకటేశుడు
ఆంధ్రకు కృష్ణా గోదావరి జీవనదుల్లా జీవదేవుళ్లు పర్తిసాయి, తిరుమల
వేంకటేశులు ఇర్వురిర్వురే.

క్రమ సంఖ్య : 293 ధారావాహిక సంఖ్య : 9221

*ద్వంద్వం నిర్ద్వందం తప్పు కాదు, ద్వంద్వనీతి తప్పు
ధ్వంసం తప్పు విధ్వంసం మరీ ఘోరం ద్వంద్వవైఖరి మరింత ఘోరం
ధ్వజం దిగ్విజయంతో ఏర్పరచుకోవచ్చు, ఎగిరించనూ వచ్చు
ద్వయం ఒక్కరికన్న ఎన్నడూ మంచిదే మనలాటివారికి కాని సాయి
ఒక్కరైనా సాధిస్తున్నారెన్నో సత్కార్యాలను.

క్రమ సంఖ్య : 294 ధారావాహిక సంఖ్య : 9222

తిన్నింటి వాసాలు లెక్కపెట్టేవాడు వెన్నంటి ఉంటాడు
మిన్నంటేలా ప్రగల్భాలు పలుకుతుంటాడు పడగొట్టటానికి మనలను
వెన్నుపోటు పొడుస్తాడు సమయం సందర్భం జూచి
సాయి ఎవరిని చేయలేదు మోసం, అది లేదు ఆయన రక్తంలో.

**క్రమ సంఖ్య : 295 ధారావాహిక సంఖ్య : 9223**

ప్రభాకరుని ప్రభావంగా నా భావం వేడికాదు అది ముభావం అంతకన్నా కాదు
ప్రశ్నించరానిదా భావం అది సంభావం సంప్రోక్షం సంప్రాప్తం
సాయిని మెప్పించి ఒప్పించి సాహిత్యాన్ని అదో సంపదగా పంచుతున్నా
సాయిన్ని దాన్ని అంగీకరించి నాకు ఎనలేని గౌరవాన్ని అందరి ఎదుట
కలుగజేస్తున్నందుకు వారికి నా అభివాదం.

**క్రమ సంఖ్య : 296 ధారావాహిక సంఖ్య : 9224**

వ్యవసాయానికి జలం సరిపడా లేనపుడు
బిందుసేద్యమని తుంపర సేద్యమని ప్రత్యామ్నాయం చెపుతారు
ఉద్యోగులు తమకోర్కెలు తీర్చుకొనుటకు చేస్తారు
బందులసేద్యం రాబందులై ప్రజకు ఎన్నో ఇబ్బందులు కలుగజేస్తుంటారు
ఆలాగాక పర్తిలో బందులు విందులు ఎన్నడు ఉండవు
అట అందరు అన్నీ పసందులు గానే భావించి బాబాకు నీరాజనం జేస్తారు.

**క్రమ సంఖ్య : 297 ధారావాహిక సంఖ్య : 9225**

గుటకాలైనా గుడులైనా గుటకాయస్వాః చేసేస్తారు కొందరు
గుడిలో లింగాలను బడిలో బల్లలను మ్రింగి అరిగించుకోగలరు
వారి జీర్ణశక్తి అమోఘం, అద్వితీయం, అద్భుతం, అపురూపం
వారి వారి స్వరూపాలట్టివి అవి గట్టివి గుట్టుగలవి ఏవైనా వారు నెట్టుకు రాగలరు
కాని అట్టివారుసైతం వారి తప్పులు తెలుసుకొని పశ్చాత్తాపపడి
సాయి చెంతకు వచ్చిచేరిన తదుపరి మరి మార్పులేక వారు సాధువులే ఔతున్నారు.

**క్రమ సంఖ్య : 298 ధారావాహిక సంఖ్య : 9226**

కాలమనే కరి కదలుతోంది దాని వేగం మందగమనం
కదిలే కాలంకు నదులు విధులు అవి పదులు అయినా బదులు పలుకదు కాలం
మధ్యమధ్య చిన్నచిన్న ఆటుపోటులెన్నివచ్చినా సాగటం ఆగదు
కదలే కాలమనే కరికి మధ్యమధ్య వచ్చే తుఫానులు, భూకంపాలు
ఆ బ్రహ్మాండమైన గజరాజుకు ఈగలు దోమలు కుట్టినట్టే ఈ సాగే కాలంలో
సాయిలాటివారు వచ్చి
వారి అవతార కార్యక్రమాలను పూర్తిజేస్తున్నారు అది సృష్టిలోని ఓ భాగం.





**క్రమ సంఖ్య : 299 ధారావాహిక సంఖ్య : 9227**

ప్రతి ఉదయానికి ఓ నిర్దుష్టకాలముంది అది పరిమితులతో కూడినది
సాయంకాలానికి రాత్రికి కూడ కాలనిర్ధుష్టత ఉంది
కాని సాయికి ఉదయసంధ్యలని నియమాలు లేవు
మాసానికి ముప్పదిరోజులని వత్సరానికి మూడొందలఅరువది రోజులని ఉన్నాయి
కాని సాయికి అన్ని ఘడియలు జాములు సంవత్సరం పొడవునా సాయము చేయుటకు
వ్యవధి అక్కరలేదు వ్యత్యాసాలు అక్కరలేదు అన్ని క్షణాలు సాయి సాయముల
క్షణాలే.

**క్రమ సంఖ్య : 300 ధారావాహిక సంఖ్య : 9228**

*నా పదములు పడతి వాణికి పాదమంజీరాలుగా
నా పదములమాల పర్తినాధుని గళమున పవిత్రమాలగా
నా పదములు నాకు ప్రణవ నాదానికి ప్రతీకలు కాగా
ఆలా రాగా రాగా రాగాలుగా
నా పదములు సాయి భక్తులకు భజనశక్తులు కాగోరుతున్నా.

**క్రమ సంఖ్య : 301 ధారావాహిక సంఖ్య : 9229**

పర్తినాధుని పదాలు నా ఎదలో తళుక్కున మెరుస్తాయి
ఆ మెరుపు నాలో మైమరపు కలిగించి కలంతీసి కాగితాలపై కదం త్రొక్కిస్తాను
ఆ పదములు కథల కథనం నేను నా సదనంలో ఉన్నా లేకున్నా మరెటనున్నా
మారుమాట లేక సాయిపాటగా రూపాంతరం చెందిపోతుంది.

**క్రమ సంఖ్య : 302 ధారావాహిక సంఖ్య : 9230**

సాయిసాహిత్య సంగీతము సంకేతమై మదిలో ముదలగించుక
ముచ్చటగా ముచ్చటలాడుతూ ఎచ్చటనున్నా ఎదలో దాగుడుమూతలాడుతూ
ఆ పదాలు ఏ ఆపదలు లేక ఆధ్యాత్మికానికి అవనికలై
అవనికి అవగుంఠనాలై ఆచ్ఛాదనాలై అబ్బురపరుస్తుంటాయి.

క్రమ సంఖ్య : 303 ధారావాహిక సంఖ్య : 9231

దేహం దేహంగా, దేశం ఆదేశంగా ఖలు ధర్మసాధనంగా
సావధానంగా అవధానంగా సాధు సాయిసాహిత్య
శతసహస్రావధానంగా నిదానంగా సాగేంచే ఈ సాహిత్యసామ్రాట్ ప్రక్రియకు
సైదోడుగా సాగుతున్న ఏకైక లక్ష్యం దేహ ఖలుధర్మసాధనం.

క్రమ సంఖ్య : 304 ధారావాహిక సంఖ్య : 9232

*నవ నాగరికం, అనాగరికం అనువారు చేస్తారెంతో సద్దు
కాదది సనాతన నాగరికం అనుట ఖద్దు కాదు అది ముద్దు
నాగరికం నాణ్యతకు పుణ్యతకు ముడిపెట్టవద్దు
సనాతన సారధికి సారధి సత్యసాయి సాగిస్తున్నారు నాగరికం ప్రతిపొద్దు.

క్రమ సంఖ్య : 305 ధారావాహిక సంఖ్య : 9233

*సాయిసాహిత్యం నాకు ప్రత్యేక ప్రతిపత్తి గల సంపత్తి
అది సతతం సంతసంగా సంపాదిస్తున్న సంపత్తి
సాయిసాహిత్యం నాకు సర్వోత్కృష్ట అభిరుచిగల సాధన సంపత్తి
సాయిసాహిత్యం నేను ఓ నిర్దుష్ట ఆశయంతో ఆరాధిస్తున్న సుసంపన్న సంపత్తి.

క్రమ సంఖ్య : 306 ధారావాహిక సంఖ్య : 9234

*ఉద్రేకం ఉక్రోశం ఉచ్వాసనిశ్వాసాల్లా ప్రతి మనిషిలోను ఉంటాయి
ఉన్నదల్లా శాతంలో హెచ్చుదగ్గులు మంచి మానవత్వాలు అంతే
ఉన్మత్తం తగుపాళ్లలోఉన్న పర్వాలేదు, దాని శాతం పెరిగితే ఇబ్బంది
ఉత్తముడైన సాయికి ఇవన్నీ లేవు ఉన్నవల్లా ప్రేమ మమతలే.

క్రమ సంఖ్య : 307 ధారావాహిక సంఖ్య : 9235

*నాకు కావలసినది ధ్యానవనము కాని ఉద్యానవనము కాదు
నాకు కావలసినది భజనభవనము కాని స్రృజన జనము కాదు
నాకు కావలసినది సాయి అపార పారావారప్రేమ, ప్రేరణకాని అరణం కాదు
నాకు కావలసినది సాయి సతతం ఇచ్చే పాటల పల్లవులేకాని పల్లకీ కాదు.





క్రమ సంఖ్య : 308 ధారావాహిక సంఖ్య : 9236

*సాయిది నాది బంధం ఆ బంధం కాదు నిర్బంధం
అది కదలనీయని దిగ్బంధం అది సుమధుర సుగంధం
మా బంధం బధిరబంధం కాదు భజనబంధం స్రృజనబంధం
మా ఆ అపురూప బంధం అది ప్రశస్త పవిత్ర ప్రబంధం.

క్రమ సంఖ్య : 309 ధారావాహిక సంఖ్య : 9237

*ఉద్విగ్నం ఉద్యోగానికి, ఉద్వేగం ఉద్వాసనకి ఉపకరిస్తుంది
ఉర్విలో ఉగ్రవాదం ఉన్మత్తవాదంగా మారినా ఉత్తమంగా దాన్ని మలచి
ఉత్ప్రేరకాలు ఉపమానాలుగా ఉపమేయాలుగా ఉపయోగపడక
ఉత్తిష్టంతు భూతపిశాచాలుగా గాక ఉత్తమోత్తమంగా ఉర్వి సాయి ఊహలకు
ప్రతిరూపుగా మారుగాక!

క్రమ సంఖ్య : 310 ధారావాహిక సంఖ్య : 8238

*కలువ నిలువ ఉండదు ఆపై దానికి విలువ ఉండదు
వలువ, చలువరాయి నిలువ ఉంటాయి కాని వాటికి జీవంలేదు రాదు
కాలువ ప్రవహిస్తేనే దానికి విలువ ప్రవక్త సాయి ప్రవచిస్తేనే విలువ
విలువలకు విలువలేకున్న విలువ నిస్తేజమౌతుంది.

క్రమ సంఖ్య : 311 ధారావాహిక సంఖ్య : 9239

మంచితనమెన్నడూ మంచిగంధపు చెక్కలా చక్కగా గుబాళిస్తుంది
వంచెన వంచిన తలనెత్తనీకుండ జేస్తుంది అది దుర్గంధపు పంచనున్నట్టు జేస్తుంది
నిష్టూరమైనా నిర్మొగమాటం అంత్యం కన్న ఆదిలోనే పాదుకొలపాలి రామపాదుకలతో
రాజ్యమేలినటుల
సాయి స్థాయి ఎట్టిదైనా అది ఉట్టిదైనా వట్టిపోదెన్నడూ సూర్యచంద్రుల ప్రకాశంగా
రేయింబవళ్లు.

**క్రమ సంఖ్య : 312 ధారావాహిక సంఖ్య : 9240**

*రామ రామ రామ రామ మరా మరా మరా మరా మరిచానో మరీ మరీ మరీచికగా
రామ రామను రోమ రోమం రోమాంచిత వరంగా భావిస్తాను బాబా
రామకు సాయిరామకు సలాముజేసి గులామునౌతాను గురిపెట్టి రామ నామమునే
అందుకు గురిజేస్తాను
రామగుడిలో బడిలో సాయిరామ బడిలో సవ్వడిలేక ఎవ్వడివని అడుగక
అడుగంటిపోను సాయిరామ.

**క్రమ సంఖ్య : 313 ధారావాహిక సంఖ్య : 9241**

ఆది, సోమ నుండి శనివారం వరకు వారానికి ఏడు రోజులు
అందు గురువారం సాయికి ప్రియమైన వారం
కాని కొందరకు అన్ని వారాలు శనివారాలే
అనగ అన్ని వారాలు వారికి 'శని' తోకూడిన వారాలుగా ఉంటారు.

**క్రమ సంఖ్య : 314 ధారావాహిక సంఖ్య : 9242**

ఆకాశానికి చుక్కలే చక్కదనం చిక్కదనం చిక్కని తనం
సూర్య చంద్రులు నేత్రాలు, మెరుపులు ఉరుములు కాంతులు
ఆ నక్షత్రాలే నవ్వులు, పువ్వులు
ఇంద్రధనుస్సు సప్తవర్ణాల అర్ధ శీర్ణమేఖలగా మేలిమి కలిమి
పర్తికి నక్షత్రాలు, సూర్యచంద్రులు, మెరుపులు, ఇంద్రధనుస్సులు అన్నీ సత్యసాయియే.

**క్రమ సంఖ్య : 315 ధారావాహిక సంఖ్య : 9243**

కడలి కెరటాలకు కారటముండదు కారణముండదు
కడలికెరట కిరీటాలు ఎగసిపడతాయి వెంటనే విరిగిపడతాయి విసుపు చెందవు
కాని పర్తిలోని సాయికెరటం వాటికి పతనం లేదు ఆ పవనం పావనమే
కనుక పర్తికెరట కిరీటాలు రత్నకేయూర మణిమయమకుట హారాలు
కారణజన్మనకు జన్యువు కడలికెరటాల మధనపు అమృతబిందువు
ఆ సింధువు ఆకాశయానాన వెళ్లే విష్ణువుకు ఆతిథ్యమిచ్చి పర్తికిబంపిన నూతన తేజం.





**క్రమ సంఖ్య : 316 ధారావాహిక సంఖ్య : 9244**

సత్యసాయికి ఈ మహిమలు ఎట్లొచ్చె అన్నది జవాబులేని ప్రశ్న ఇది యక్షప్రశ్నగానే
మిగిలిపోతుంది కాని
లక్ష ప్రశ్నలువేసినా ఏ నవాబుకైనా ఈ ప్రశ్నకు జవాబు ప్రశ్నార్థకమే అందుకే
దాని జవాబు ఒక్క సాయికే తెలుసు
ఇది తెలుసుకోవాలంటే ఔతారు అలుసు మరింత ప్రయత్నిస్తే కారా పులుపు?
గాన సృష్టిని, సృష్టికర్తను, ప్రకృతిని, పంచభూతాలగూర్చి చర్చించటం వృథా వృథా!

**క్రమ సంఖ్య : 317 ధారావాహిక సంఖ్య : 9245**

సాయి ఆధ్యాత్మిక అందాలు పొందాలని అవి ఆనందంగా అందుకోవాలని
ఆరాటపడుతుంటా గాని పోరాటం సాగించను పొరపాటునైనా ఆ దిశకు పోను
పర్తి అంతా నాది, పర్తినాధులు నా వారు, వారు నాకు చల్లదనాన్నిచ్చే చంద్రులు
మాటతప్పక పోవటం, నేర్చిన సత్యాన్నే చెప్పే హరిశ్చంద్రులు.

**క్రమ సంఖ్య : 318 ధారావాహిక సంఖ్య : 9246**

ప్రాణులకు ప్రాణాధారం, ప్రణవాధారం వర్షాధారం
సాయికి ప్రాణాధారం ప్రేమాధారం సాయములాధారం
సత్యసాయికి ప్రాణాధారం సత్యధర్మాలు ఆధారాలు
సత్యసాయికి ప్రాణాధారం భావిభారత బాలబాలికలను తీర్చిదిద్దుటే మూలాధారం.

**క్రమ సంఖ్య : 319 ధారావాహిక సంఖ్య : 9247**

జోలపాట బాలపాటగా బాబాబాట వీడని బాటసారిగా
నేను నిద్దుర పోనివేళ, నిద్దుర రానివేళ
బాబా జోలపాటపాడి పదములనే పాలుబట్టి
నను నిదురబుచ్చి పాడియైన పాటలు ప్రవహింపజేస్తారు సాయి.

క్రమ సంఖ్య : 320 ధారావాహిక సంఖ్య : 9248

శునకమును కనకపు సింహాసనమున కూర్చుండబెట్టినా
తన వెనుకటి గుణమేలమాను అన్న శతకకారుని నీతిగా
మంచిజేసేవారు, సాయిలా సాయములు జేయువారు సైతం
వారున్ను పుట్టుకతో వచ్చిన తమ గుణములను మానలేరు
అప్పు తెచ్చియైనా దానముచేయు గుణమున్నవాడు చేసేతీరుతాడు
నది ఎండిపోయిన తరువాత కూడ ఊటనీరిచ్చిన చందముగా ఆ సూక్తిగా
స్ఫూర్తిగా సత్యసాయి గుణంగా.

క్రమ సంఖ్య : 321 ధారావాహిక సంఖ్య : 9249

ప్రతిదినం తిన్నది, విన్నది, కన్నది ఒక్కటే కాని వాటితో నేర్చి కనుగొన్నదేమిటి?
కాలంలో సత్యసాయి అంతర్గతంగా నాలో ఆవహించి ప్రవహింపజేస్తున్నారు పదాలను
కాలచక్రం అక్షర కలిమి చక్రంగా, బలిమి చక్రంగా, మేలిమి చక్రంగా ఆ చక్రబంధంలో
బాబా బాబాయి బాహుబంధంలో బ్రతుకుచక్రం మెతుకుచక్రంగా గాక క్రతువు చక్రంగా
అవక్రపరాక్రమ చక్రంగా చక్రిసాయి తన సహస్రబాహువులు అడ్డుపెట్టి
సాయిసాహిత్య సుధా మాధురిని సుసాధ్యంజేస్తూ ఆ సారథ్యానికి సారథిగా
సాగిపోతున్నారు సాయి.

క్రమ సంఖ్య : 322 ధారావాహిక సంఖ్య : 9250

ఆధ్యాత్మిక అధ్యాపకుడు అద్భుతాల ఆరాధ్యుడు అట్టిసాయిని
సత్కరించాలంటే తస్కరించియైనా సత్కార్యాన్ని చేయుటలో తప్పులేదు
అది ఒప్పుగాకున్నా అలనాడు రామదాసు అనబడే
కంచర్ల గోపన్న భద్రాచలమున ఆలయం నిర్మించలేదా!
అప్పటి ప్రభుత్వ ధనాన్ని ఖజానాకు జమకట్టకుండా
అందుకే సాయికి సత్కారం సత్కార్యంగా ఎంచి ఆలా జేయమంటున్నా.





క్రమ సంఖ్య : 323 ధారావాహిక సంఖ్య : 9251

*నవరత్నాలు, నవగ్రహాలు, నవనాడులు, నవరాత్రులు,
నవ వనరులు, నవకాయ పిండివంటలు
నవనవోన్మేష బేషజరహితాలు నవనవలాడే ఫలపుష్పాదులు
నవసంఖ్య ఏక సంఖ్యల్లో పెద్దది, ఆఖరుది ఆ నవ సంఖ్యకు కలదెంతో
ప్రాముఖ్యం సాయిల్లో, స్వాముల్లో సత్యాసాయిలా!

క్రమ సంఖ్య : 324 ధారావాహిక సంఖ్య : 9252

*బంధువులకు బంధనాలుండరాదు నిబంధనలు నిషిద్ధం
బంధువులు బధిరులు కారు బహుగొప్పవారు భాషలేదు వారి గొప్పదనం చెప్పటానికి
బంధువుల బంధం బ్రహ్మబంధం ఆ బంధం బాబా బంధంముందు తీసికట్టే
బంధువులు భార్యాపుత్రులు పౌత్రులు కాని సాయిబంధుత్వం అది ఆత్మబంధుత్వం.

క్రమ సంఖ్య : 325 ధారావాహిక సంఖ్య : 9253

ఇంతదనుక నడచిన నా జీవితంలో లోగడ ఎన్నడూ ఏ ఇబ్బందిలేక
మీగడలా మెత్తగా తీయగ గడచిపోయింది ఇక జరుగబోవు కాలం
సాయి సమక్షంలో అమృతంగా గడవబోతోంది
అది నిరుపమాన అభిమానానికి ఎల్లలు లేక
ఎల్లకాలం గడచిపోతుందనుటలో నాకు లేదు మరో అభిప్రాయం
అది ఏ ప్రాయమైన వాయసంలా కలకాలం కాకున్న హంసలా చిరుకాలమైన సాగుకాక!

క్రమ సంఖ్య : 326 ధారావాహిక సంఖ్య : 9254

*గగనం కాదు కొందరికి గగనాన్ని అందుకోవటం సైతం అన్నిటికి సై అనుట వారికి అలవాటు
గడపదాటటమే చాతకాదు, మరి కొందరికి గుడిసెను కూడ కట్టలేరు ముట్టలేరు
గతజలసేతుబంధనం కానట్టే వెళ్లిన కాలంకూడ తిరిగిరానట్టే
గతించిన మానవుడు మరలా బ్రతికిరానట్టివి కానట్టివికూడ చేయగలవాడు
ఒక్క సాయియే.

క్రమ సంఖ్య : 327 ధారావాహిక సంఖ్య : 9255

భగవాన్ వ్యాసులవారు వ్యాపకాలన్నీ విడచి జ్ఞానకాల ప్రతిరూపంగా
భారత భాగవతాలను గీర్వాణ భాషలో తను పలుకుతుండగ
విఘ్నేశ్వరుడు లిఖించెనన్నది జనస్మృతి అది హిమాలయాలలోని బదిరిలోని
ఓ గుహలో అని ఆ గుహ నేటికి దర్శించుటకు అనువుగా అటనున్నది
భగవాన్ వ్యాసులవారి అవతార ప్రతీకగా తెనిగించె తెలుగులో
బమ్మెర పోతానామాత్యులు గురువుకు మించిన శిష్యులుగా
సంస్కృత భాగవతంకన్న తెనుగు భాగవతమే దివ్యంగా ఉన్నదన్నది పండితాభిప్రాయం
అట్టి మహనీయుడైన పోతనగూర్చి నే లిఖించాను నలుబదొక్కగేయాలను
భగవాన్ సత్యసాయి అది నానోట విని నన్నాశీర్వదిస్తూ చక్కని అంగుళీయకాన్ని
ఎందరో భక్తుల సమక్షంలో నాకు సృష్టించి బహుకరించారు
అది నా జన్మ సుకృతంగా భావిస్తాను మరి నేనున్నూ ఆ పోతన అవతార అవశేషము
అనను గాని అందు ఓ శతసహస్ర బిందువును నేనని అనవచ్చునా! అన్నది
నాకు తెలీదు అది భగవాన్ సత్యసాయియే తేల్చి చెప్పవలసియున్నది
అది అంతటి ప్రాముఖ్యమున్న ముఖ్య అంశం అని నా నమ్మకం.

క్రమ సంఖ్య : 328 ధారావాహిక సంఖ్య : 9256

*మేం ఎద్దులం కాదు మొద్దులం కాదు ముముక్షాన్ని ముట్టించే ముద్దులం అందుకు బద్దులం
మేం చెప్పేవన్నీ సుద్దులనం నీవే నిర్ణయించుకో మమకారపు దుద్దులం దిద్దులం
మేం పెద్దలం అనం ముందుకాళ్లకు వేయం బంధం మందమతులం కాము
మేం మున్ముందుగ భగవాన్ సాయి సహచర్యంలో తరించేవాళ్ళం.

క్రమ సంఖ్య : 329 ధారావాహిక సంఖ్య : 9257

మండే ఎండలు గతించి రోళ్లు బ్రద్దలుజేసే రోహిణి కార్తెవెళ్లి
మృదువైన మృగశిర రాగానే మదిర మీద గరిక సైతం మొలుస్తుందన్నది నానుడి
శిశిరఋతువుకు బ్రతుకు ఋతువు అక్కరకురాగానే అది అక్కునజేర్చుకొంటుంది
కాని సాయి సమక్షం కార్తులన్నీ ఋతువులన్నీ ఆధ్యాత్మిక క్రతువులే ఔతాయి.





క్రమ సంఖ్య : 330 ధారావాహిక సంఖ్య : 9258

నేను సాయినిగూర్చి ఎంతో శ్రమకోర్చి వేల గేయాలను ఏల వ్రాస్తున్నాను?
అది వారిని ఆకట్టుకొనుటకో తాకట్టు పెట్టుకొనుటకో కాదు
వారి అవ్యాజానురాగం నాకు ఎన్నడో లభ్యమైయుండగ
ఇక వారికి నా పొగడ్తలేల, తెగడ్తలు ఎందుకు వారికివన్నీ సమసుమాలే!

క్రమ సంఖ్య : 331 ధారావాహిక సంఖ్య : 9259

సత్యసాయిబాబా దైవాంశ సంభూతులైతే
బాలసాయిబాబా దెయ్యావాంశ సంభూతులు కావచ్చు
సత్యసాయి సాహిత్యసంగీతాల్లో నిష్ణాతులైతే
బాలసాయిబాబా నిష్ఠూరాలలో నిష్ణాతులు
సత్యసాయిని పేరులో అనుకరించవచ్చు, వేషంలో అనుకరించవచ్చు
మమత మహిమల్లో మహిలో బాలసాయిని మన అసలు సత్యసాయితో పోల్చగలరా?

క్రమ సంఖ్య : 332 ధారావాహిక సంఖ్య : 9260

*ఎవరు వారు? అందంలో ఆధ్యాత్మికంలో అందెవేసిన వాడు సుందరుడు చందురుడు
ఎవరు వారు? సంగీతసాహిత్యాల్లో సంగతులు పరిపూర్ణంగా తెలిసినవాడు
ఎవరు వారు? ఎవరువారు ఇంకెవరు సాయములు జేసేటి సాయముల సామ్రాట్
ఎవరు వారు? మహిమ మమత మహిలో దండిగ గలవారు వారే భగవాన్ సత్యసాయిబాబా!

క్రమ సంఖ్య : 333 ధారావాహిక సంఖ్య : 9261

*సమర్పణ సాయికి, సాయిసాహిత్యాన్ని సాయికే అర్పణ
సమస్యలెన్నున్నా ఎన్నడు ఆ సమస్యలను సమస్యలనుకోక
సమరంగా, అమరంగా, వివరంగా, విరివరంగా ఆ సాహిత్యాన్ని
సమతలంగా సమర్పించుకొంటున్నా సవ్యసాచిగా నవ్యతేజంతో.

క్రమ సంఖ్య : 334 ధారావాహిక సంఖ్య : 9262

దృశ్యమాలిక అదృశ్యపీలిక కారాదు పిపీలికాది పర్యంతం
దృశ్యాదృశ్యాలు అదృశ్యాలుగా ఉన్న ఆ దృగ్గోచరంకాని ఆ దృశ్యాలు
దృష్టికి దిష్టితీసి వ్యష్టివ్యవస్థగా వ్యాపకాల జ్ఞాపకాల జ్ఞాపికలను
ధ్రువతారగా తారకల్లోని చంద్రునిగా సాయి దృశ్యాలు నా కనులముందు
కదలాడుతూనే ఉంటున్నాయి కలకాలం నుండి.

క్రమ సంఖ్య : 335 ధారావాహిక సంఖ్య : 9263

*సత్యసాయి సత్యాన్ని అరగదీస్తూన్న అరుగని, తరుగని, కరుగని రాయి
సత్యసాయి సత్యాన్ని కాపాడ్డంలో కాదు పరాయి
సత్యసాయి సత్యాన్ని రక్షించేది అదికాదు కిరాయి
సత్యసాయి సత్యం వెలుగునిచ్చే చెకుముకిరాయి
సత్యసాయి సత్యాన్ని పరిరక్షించే ప్రక్రియకు రోజులు మారాయి
సత్యసాయి సత్యంను సంరక్షించే క్రియనుండి సత్యాలు నీటిఊటగా కారాయి.

క్రమ సంఖ్య : 336 ధారావాహిక సంఖ్య : 9264

*సాయిసాహిత్యాన్ని సాధనజేస్తున్నా, సాయిని ఆరాదిస్తున్నా
సాయిసాహిత్య సౌరభం అంతిమదశకు చేరుకొన్న ఈ వేళ
సాయిసాహిత్య సాధనను ఆరాధనల సాగర సంగమంగా సాగే ఈ క్రియ
సాయిసాహిత్య సమరంలో నేను తప్పక విజేతనౌతానని ఆశిస్తున్నా.

క్రమ సంఖ్య : 337 ధారావాహిక సంఖ్య : 9265

పరుగుపందెంలో అందరికన్నా ముందున్న క్రీడాకారునికున్నంత ఆనందంగా
ఉన్నది నా స్థితి మరికొన్ని క్షణాల్లో నిర్ణీత అంతిమగీతను అందుకొని
దాన్ని అధిగమించగలిగే ఆక్షణం కొన్నిక్షణాల్లో రాబోతోందని
ఇది సాయి సాహిత్యక్రీడ ఇందులో ఈ క్షణంవరకు తొమ్మిదివేల రెండువందల
అరువదైదు అంగలతో ముందున్న నేను నిర్దేశ లక్ష్యమైన మరి ఏడువందల ఎనుబది
అడుగులు వడివడిగావేసి అంతిమ లక్ష్యం చేరుకోగోరుతున్న సాయి ఆశీర్వాదంతో.





క్రమ సంఖ్య : 338 ధారావాహిక సంఖ్య : 9266

*పర్తిలో ప్రతిదినం ద్వి సంధ్యలు భజన జరుగుతుంది
పరప్రదేశాల్లో జరిగేది విభజన మాత్రమేకాని అన్యముండదు
పరదేశవాసులు సైతం ప్రగల్భాలుమాని పర్తి వాతావరణంలో లీనమైపోతారు
పరవశించి పరవశించి పర్తినాధుని లీలల్లో లీనమైపోతుంటారు.

క్రమ సంఖ్య : 339 ధారావాహిక సంఖ్య : 9267

రామాయణం గ్రామీణులు సూక్ష్మీకరించి చెప్పేది
ముచ్చటగా మూడుముక్కలు అది కట్టె, కొట్టె, తెచ్చె అన్నది
వారధి కట్టె, రావణునికొట్టె, సీతను తేవటం అని చెపుతారు
మరి నే లిఖించిన సాయిరామాయణం పదివేల గేయాలనుకూడ
సూక్ష్మీకరించి చెప్పవచ్చు
మూడుముక్కల్లో గాకుండా నాలుగు మాటల్లో నాలుగు స్తంభాల ఆటగా
అది మహిమ, మమత. ప్రేమ, సాయములనే నాలుగు మాటల్లో చెప్పవచ్చు,

క్రమ సంఖ్య : 340 ధారావాహిక సంఖ్య : 9268

రైతులను ఆకట్టుకోవలెనన్న ఆయకట్టుకంతకూ
జలం అందించుటే రైతుకు బలం ఆ జలమే హలంకు ప్రాణం
అదే పడికట్టు పసిడికట్టుగా కలిసికట్టుగా కాని కనికట్టుగా కాదు
మరి సత్యసాయిని ఆకట్టుకోవలెనన్న ఏమి చేయవలె? ఆ విధి విధానమేమి?
సాయి కోరుకొనేది భక్తులు మనసా! వాచా! ప్రేమను పంచిన చాలని
దానితోపాటు నేను అపార ప్రేమ, భక్తి, భజనలను అందిస్తూ
కమనీయ కాంచన కావ్యం లాంచనంగా గాక నా ఆత్మను అందు రంగరించి కరిగించి
సప్తవత్స వత్సరములు తపస్సుగా దాన్నిజేసి ఆ యజ్ఞం పూర్తిజేయగోరుతున్నా
అనతికాలంలోనే అట్టి నేను నాకై నేను సాయికి తాకట్టుగా మారిపోయా!
లిఖించటం ఆపై ముద్రణకు కావలసిన అన్ని ఏర్పాట్లుజేయటం
మస్తకం నుండి వెలువడిన ఆ పంక్తులు మరో పుస్తకంలోనికి ఎక్కించటం అచ్చులో
అక్షరతప్పులు లేకుండా సరిజేసుకోవటం
మంచి నాణ్యమైన కాగితాన్ని ఎన్నుకోవటం అర్థికవనరులు ఏర్పాటుజేసుకోవటం వగైరా
వగైరా!

క్రమ సంఖ్య : 341 ధారావాహిక సంఖ్య : 9269

*నిత్యం సత్యంను సత్యంగా పిలుచుట కొలుచుట నా దినచర్య
నిత్యనూతనంగా పదాల అల్లికతో పాటలరూపంగా ఆరాధిస్తాను
నిత్యయవ్వనుడు సాయి నిత్య సేవాతత్పరతేగాని అన్యం ఉండదు
నిత్యనైమిత్తికంగా నైనంచిన్దంతి ప్రేరణగా పారాయణ జేస్తుంటా సత్యసాయిని.

క్రమ సంఖ్య : 342 ధారావాహిక సంఖ్య : 9270

పూజలు చేసేటివేళ పూజలు చేయించే ద్విజులు
మధ్యమధ్య పానీయం సమర్పయామి అంటూ మనతో ఉదకం పోయిస్తుంటారు
సాయి కావ్యరచనా యజ్ఞంలో మధ్యమధ్య మాటలు సమర్పయామిగా
ఆ పాటల్లో మాటలే మూటలై బాటలై బాబాకు బావుటాలై ఎగురుతుంటాయి
బాబా గురుతులుగా.

క్రమ సంఖ్య : 343 ధారావాహిక సంఖ్య : 9271

సాయి నాకు కావలసిన పదాలు, పల్లవులు ఈయుటలో ఎన్నడూ తక్కువ చేయలేదు
కాగలకార్యం గంధర్వులే జేసినటుల కాగల కావ్యాన్ని సాయియే పూరిస్తుంటారు
అందున ఏ ఆటంకములేక టంకము వేసినట్టు అవి అతికిపోతుంటాయి చితికివెళ్లినా
చితికిపోవు, కాలిపోవు, కూలిపోవు అవి అమర అక్షరాలై అలరారుతూనే ఉంటాయి.

క్రమ సంఖ్య : 344 ధారావాహిక సంఖ్య : 9272

నేను మృత్యుంజయుడను కాను కాని నా "శ్రీ సాయిసుధా మాధురి" మృత్యుంజయ
మనుజులు కాలేరు అమరులు కావ్యాలు కాగలవు అమరులు అమరత్వం వాటిసొత్తు
నాకు వాటితో కలదు పొత్తు ఆ పొత్తు సత్‌చిత్‌లుగా చిదానందంగా సాగిస్తూనే
ఉంటుంది నా కలం
అది కలకలం రేపుతూ రేపు, మాపు, ఆనక అనక కలకాలం సాగుతూనే ఉంటుంది.





క్రమ సంఖ్య : 345 ధారావాహిక సంఖ్య : 9273

అవి హిమాలయాలా? హిమ ఆలయాలా?
పుట్టపర్తిలో ఉన్నవి సుమాలయాలు సుమ సమాలయాలు
అది గంగయా? గాంగేయునికి మాతగా మూర్తీభవించిన మాత గంగామాత
సత్యసాయి సాయిమా సాయముల మా మామా అందరికి మా గా మనుచున్న మా
సాయిమా.

క్రమ సంఖ్య : 346 ధారావాహిక సంఖ్య : 9274

*పగలే రేయి, రేయే పగలుగా ఎన్నడు అవతరిస్తాయి?
పగలు పగలబడితే పగలే రేయికాదా పగలే తగలబడితే ఆ పొగతో చీకటి చిమ్మి
పగలు రేయిగా మారదా? రేయి కూడ సాయి సాయములు, మమతలు చూపువేళ
పగలు రేయి కాదు రేయి పగలై పగలబడినవ్వితే నవరత్నాలు కావా?

క్రమ సంఖ్య : 347 ధారావాహిక సంఖ్య : 9275

సాయిరామం రచనకు విరామంలేదు విధి రామంగా రాసిపెట్టి
రసమయంజేసి సాయిరామం మా ఆరామంగా ఆరాధిస్తాను అది సాధిస్తాను
సాయిరామ రచనకు వచనమే పచనమైతే పచ్చదనం పసిడితనమై అది అభిరామమై
పోతుంది
అందుకే సాయిరామం సాయములరామంగా సాహిత్యరామంగా సాగుతోంది.

క్రమ సంఖ్య : 348 ధారావాహిక సంఖ్య : 9276

*సత్యసాయిని స్వప్నముననైనా నా స్వప్రయోజనానికి వాడుకోను
సత్యమైన నిత్యమైన నిత్యనైమిత్తికమైన మృత్తికగా అదే వృత్తిగా వృత్తంగా
సత్యసాయి కావ్యం చిద్రముకాని భద్రమైన వ్యవస్థగా క్షుద్రముగాని క్షతగాత్రముగాని
క్షేత్రంగా
సత్యసాయి సాహిత్యాన్ని నిర్దిష్టబంధ నిబంధనలమేరకు సర్వబంధాలను త్రెంచుకొని
స్వయంగా స్వహస్తాలతో స్వేచ్ఛావిహంగంగా విహరిస్తూ సాగిస్తున్నా.

క్రమ సంఖ్య : 349 ధారావాహిక సంఖ్య : 9277

పర్తిపతిగూర్చి ప్రతి విడత ఉడుతలా ఉరుకురుకుతూ ఉక్తులే శక్తులుగా
కుయుక్తులేమి లేక కుసంస్కారంతో గాక కురులనాథునికి
ఆధునిక కుమారసంభవ కావ్యంగా సంభవామి యుగే యుగేగా
సత్యసాయియే సర్వసంపదలుగా సర్వ మీమాంసలు ప్రక్కకు నెట్టి
వ్యాకరణం కాదు అంతఃకరణం ధ్యేయంగా అందిస్తున్నా ఈ మహాకావ్యాన్ని
శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయిబాబాకే అంకితభావంతో అంకితమీయగోరుతున్నా.

క్రమ సంఖ్య : 350 ధారావాహిక సంఖ్య : 9278

నా రచనల్లో ద్వంద్వ ప్రక్రియలేదు ఒకే ప్రక్రియ అది పర్తినాథునికి ప్రణయ ప్రక్రియ
సాయి సహచర్యం అన్యం ఆలోచించనీయదు అట అంతా బ్రహ్మచర్యం
బహు భాషావేత్తను కాను ఆంధ్రభాషను మాత్రం గుత్తకు తీసుకొన్నవాణ్ణి
ఆ భాషతోనే, ఆ పదాలతోనే బాబాకు పాదపూజచేసి తరించాలనుకొంటున్న వాణ్ణి.

క్రమ సంఖ్య : 351 ధారావాహిక సంఖ్య : 9279

*ప్రగతికి ప్రణవానికి ప్రస్తుత స్థితిలో స్తుతించవలసిన వారు పర్తి ప్రభువులొక్కరే
ప్రశ్నించ వీలులేనిది ఈ నిజం అందుకు వలదు భేషజం
ప్రతిజ్ఞ ఇది పర్తినాథులు తనకైతాను చేసుకొన్న భీష్మ ప్రతిజ్ఞగా
ప్రగల్భాలు చెపుతూ గబ్బిలాల్లా తలక్రిందులు వాదంజేస్తూ నిదానం ప్రధానంగా
మారుస్తున్నారెందరో.

క్రమ సంఖ్య : 352 ధారావాహిక సంఖ్య : 9280

*సత్యసాయియన్న నాకు ఎనలేని, తిరుగులేని ఇష్టం
అదినాకు అన్ని కోర్కెలకన్నా మిన్న, అదే నా అభీష్టం
సాయి సాగించే సర్వసాయములు సర్వోత్కృష్టం
అవి ఎందరికో ఎన్నోవిధాల ఉపయోగపడి సాయి కీర్తికది ఔతోంది ప్రతిష్ఠం.





క్రమ సంఖ్య : 353 ధారావాహిక సంఖ్య : 9281

*లేఖరినేకాని విలేఖరిని కాదు ఆఖరికి నే రచయితని కూడ
లేఖలు గుప్పించను, నొప్పించనెవరిని సాయిని సైతం ఒప్పించి
లేఖిని నా లేఖినిలోని సిరా షరామామూలుగా సాయిసాహిత్యాన్నైతేనే లిఖిస్తుంది
లేఖిని లేకిగా గాక కాకిగా గాక హంసగా, పరమహంసగా సాయి పాటలనే లిఖిస్తుంది.

క్రమ సంఖ్య : 354 ధారావాహిక సంఖ్య : 9282

వరుస వత్సరాలు వరుణుడు కరుణ కనబరచకున్న
ప్రాణులైనా, రాణులైనా, ఏ శ్రేణులైనా ప్రాణాలు వీడటం అన్నది విదితమే కదా!
పర్తినాథుల దయున్న నీరములకు లోటుండదు బీరములుపలికే చాలా బాబాలకు తప్ప
ప్రేమ, మమత, మహిమలే వర్షబిందువులై హర్షం రేకెత్తిస్తారు సత్యసాయి.

క్రమ సంఖ్య : 355 ధారావాహిక సంఖ్య : 9283

*సత్యసాయి కంఠం ప్రణవాన్ని పలికే పవిత్ర కంఠం
అది సిరులు విరులు పామరులను సైతం ఆకట్టుకొనే కంఠం
ఆ కంఠం ఎంతటి వ్యధను, సుధను ఆకళింపుజేసుకొనే శ్రీ కంఠం
సత్యసాయిది మృదుమధుర కంఠం అదికాదు ఖంగున మ్రోగే కంచుకంఠం
సాయి కంఠం రంగుల నెమలి కంఠం, కాదు కాదు నమిలే కంఠం
సత్యసాయి సాహిత్యసమ్మిళిత సమం సాధువుల సాధనల మఠం
పర్తిపావన వన నవపారిజాత జ్యోతిర్మయి జాతక పీఠం, కాదది బలిపీఠం
అట అవనిలో హవిస్సులు యశస్సులు చిందించే చిద్విలాసపు క్రియలునేర్పు పాఠం
అది ఆధునిక హాలాహలాన్ని ఏ కోలాహలం లేకుండా కంఠంలో ధరించిన నీలకంఠం
అట వైకుంఠుడు కొలువైయున్న వైరుధ్య వాయిద్య వైకుంఠం
నా పసిడి గంటం లిఖిస్తుంది సాయిసాహిత్యం ఎక్కడనుండియోకాదు సాయి కంఠం
నుండి, నేను నిత్యం ఆరాదించే సాయిసమక్షంలో ఆరామం నిర్మించుకొన్న
గ్రామకంఠం.

**క్రమ సంఖ్య : 356 ధారావాహిక సంఖ్య : 9284**

రాముని రామాయణంగా రామరసామృతం సాయిరాముని రామాయణంగా
సాయిసుధా మాధురి ప్రతీకలు
ఈ ద్వి రామాయణాలు ద్వినేత్రాలుగా ఆయా రామాయణాల్లోని
ప్రతీ పదం నాకు క్షేమ క్షేత్రాలుగా, వినిమయ పుణ్యక్షేత్రాలుగా
ఆ ద్వి కావ్యాలు నాకు మది, హృది ఇవి జంటపదాలైనా అర్థం ఒక్కటే.

**క్రమ సంఖ్య : 357 ధారావాహిక సంఖ్య : 9285**

నేడు దేశంలో నదుల అనుసంధానం అవుసరమన్న నినాదం వినిపిస్తోంది
నేడు నదుల అనుసంధానం కన్న మదుల అనుసంధానం అవుసరం అంటున్న
నదుల అనుసంధానం అవుసరమే కాని ముందు మనుషుల మనసులు అనుసంధానం
అవుసరం
రాజకీయపార్టీల అనుసంధానం మరియు సఖ్యం అన్నిటికన్న ముఖ్యం
సత్యసాయి భక్తులు లక్షలమందిది ఒకేమాట, ఒకేబాట, ఒకే ప్రేమ, మమత,
సహాయ సహకారాలు అందుకే అంటున్నా
నదుల అనుసంధానం కన్న మదుల అనుసంధానం ఆ సంవిధానం ప్రథమంగా
కావాలంటున్నా సాయి సందోహ సమూహంలా
నది నది అనుసంధానం కన్న మది మది అనుసంధానం మనుష్యులకు అత్యంతావశ్యం
అనునిత్యం అవుసరం మతం మతం అనుసంధానం అంతకన్నా ముఖ్యం
అందుకే సత్యసాయి ఆరంభంనుండి అన్ని మతాలు ఒక్కటన్నదే ఆయన పథకం
పతాకం అయ్యింది.

**క్రమ సంఖ్య : 358 ధారావాహిక సంఖ్య : 9286**

*పాటలు పదివేలుపైన, పంక్తులు ఏబదివేలుపైన, పదములు లక్షపైన ఉండవచ్చు
పాఠకులెందరో తెలీదు పాఠవాలు ఎందుకో ఎందరికో తెలీదు
పాత కొత్తల కలయికతో సాయిసాహిత్యం సాగించాను ఇంకనూ సాగిస్తున్నా
పాతాళంనుండి పదాలు వెదకి వెదకి పర్తినాధుని సాయిసుధా మాధురిలో గుప్పించాను.





**క్రమ సంఖ్య : 359 ధారావాహిక సంఖ్య : 9287**

బాహ్యానికి బాబా బాబాయిగా అగుపించినా భాషాభేషజాలు, మతాల మతలబులు లేవు
అంతరంలో బాబా బ్రహ్మ బ్రాహ్మణక్షత్రియ గుణాలు పుణికిపుచ్చుకొన్నవాడు
అంతిమంగా ఇంతి గుణాలతో సాయిమాగా సాగుతూ ప్రేమ, మమతలు ప్రేగులనిండా
ఉన్నవారు సాయి
ఎవరేమనుకున్నా అనుకోకున్నా సాయములు చేయుటలో సాయికి సాటిలేరనిపించు
కొంటున్నారు.

**క్రమ సంఖ్య : 360 ధారావాహిక సంఖ్య : 9288**

*విప్లవం విస్తుపోయే విధంగా మస్తుగా ఆధ్యాత్మిక, ఆత్మీయతా విప్లవం
సాగిస్తున్నారు సాయి
విధిగా వీధి వీధికి గాక వినువీధివరకూ సాగించే సాయికి అట విప్లవం వరంగా
వచ్చి చేరింది
విశ్వమంతా విశ్వాసంలోనికి తీసుకొని విశ్వాసంలో ప్రేమను నింపి నింపి
వినాయక పూజ ప్రేమతోజేసి ప్రేమ ప్రేరణకు ప్రేక్షకునిగా గాక దర్శకునిగా
దర్శన మిస్తున్నారు.

**క్రమ సంఖ్య : 361 ధారావాహిక సంఖ్య : 9289**

రక్తచందనం, విరక్తి వందనం, ముక్తిబంధనం, మూఢభక్తికి ఆనంద నందనం
శక్తికి శరసంధానం, రక్తికి రక్షాబంధనం, ప్రేమకు మార్గదర్శనం
లౌకిక శక్తులకు అలౌకిక ఆనందానికి అవధులులేని ప్రకరణం
అది సత్యసాయి నిలయంలో నిర్ణయింపబడే నిమ్నంకాని నిజస్వరూపం అది అపురూపం.

**క్రమ సంఖ్య : 362 ధారావాహిక సంఖ్య : 9290**

తెలుపు, నలుపు, పులుపు నాకిష్టం కలుపుగోలుతనం నాకభిమానం
కాని కలుపుమొక్కలను ఏరివేయటము కనీసం పెరికివేయటము నాకిష్టం
తెలుపు, కాషాయ రంగులు సాయికిష్టం కషాయంలాటి విషయాలనైనా
మిఠాయిలా భావిస్తారు బాబా
మరి నిశి నిశీధి నిశ్శబ్దం సాయిప్రాంగణంలో ఎందురున్నా రాజ్యమేలుతుంది
అదే సాయి శిక్షణ.

**క్రమ సంఖ్య : 363 ధారావాహిక సంఖ్య : 9291**

*పర్తిప్రభువుల గూర్చి లిఖించే పదముల పదపరిచ్ఛేదం నే చేయలేకున్న శిరచ్ఛేదానికైనా సిద్ధం
పర్తినాధుల పరిభాష నా హృదయఘోష దానికిలేదు గోషా, భాషా భేదములు
పర్తిసాయి సాహిత్యం నాకు ఆణిముత్యాల మాలలకన్న విలువైన వజ్రాల మాల
పర్తికి అనువర్తిని అన్నివేళల అదే నా వృత్తి ప్రవృత్తి దానికుండదు ఏ విధ నివృత్తి.

**క్రమ సంఖ్య : 364 ధారావాహిక సంఖ్య : 9292**

పశువుకు పాదములు నాలుగు పశువులా ప్రవర్తించే మనిషిని ద్విపాద పశువంటారు
ధర్మానికి నాలుగు పాదాలు నేడు కలియుగంలో ఒంటిపాదంతో కుంటుతోంది ధర్మం
మంచానికి కోళ్లు నాలుగు, మంచెకు గుంజలు నాలుగు, ముంజెకు కన్నులు మూడు
సాయికి మాత్రం ఎన్నోసాయములు సలుపుటకు బారైన బాహువులు రెండు మాత్రమే.

**క్రమ సంఖ్య : 365 ధారావాహిక సంఖ్య : 9293**

పదివేలు పైచిలుకు పాటలు పదునెనిమిది భాగములుగ రచించగలనన్న కొందరికది
రుచించలేదు ఆలా వచించటం ఈతడేమిటి? అన్ని సత్యసాయినిగూర్చి లిఖించుటేమి?
అది ఉత్తరకుమార ప్రజ్ఞ కాదా! అనుకోవటం జరిగింది
కాని నేను ఉత్తరకుమారుని కాదు, ఉత్తరాకుమారుణ్ణి కాను
కాని నేను సాయిని మనసా! వాచా! కర్మణా! నమ్మిన భక్తుణ్ణి అందుకే ఆయనే నాచే
ఈ బృహత్తర రచనాయాగం పూర్తికావించి నను కృతార్థుని చేయబోతున్నారు.

**క్రమ సంఖ్య : 366 ధారావాహిక సంఖ్య : 9294**

సాకేతరాముని, సాయిరాముని సంగీతాలు సంకేతాలు సాంకేతికంగా జూచినా ఒక్కటే
పునర్వసు నక్షత్రాన పుట్టి పునః పునః పునీతుడు నవనీతుడు అయ్యాడు శ్రీరాముడు
పుట్టపర్తిలోని చిత్రావతీనదీ తీరమున జనించిన ఈశుడు పరమేశుడు అయ్యాడు సత్యసాయి రాముడు
అయోధ్యలోని సరయూనది తీరమున జనించి తరించాడు సీతారాముడు
ఇర్వురు రాములే ఇను వంశజు లొకరైతే రత్నాకర వంశజులు ఇంకొకరు
వంశములేవైనా ప్రజకు మేలుచేయుటలో ఇద్దరికిద్దరే ఎవరికివారు తీసిపోరు అందున పోరులేదు వారికి.





**క్రమ సంఖ్య : 367 ధారావాహిక సంఖ్య : 9295**

జనకుని నగరి మిధిలలో నాడు ధనుర్భంగము కావించె శ్రీరాముడు
నేడు నేను నిద్రాభంగము కావించి సాయిరాముని చరిత్రను లిఖించుటలో చరిత్ర సృష్టిస్తున్నా!
వాగ్దానభంగము చేయలేదు నీరధికి వారధి కట్టకున్న
వ్రతభంగము కావించను ఆపై శృంగభంగము కానీయను ఇది నా ప్రతిజ్ఞ.

**క్రమ సంఖ్య : 368 ధారావాహిక సంఖ్య : 9296**

*అభినయిస్తే అనుభవించిన అనుభవం వస్తుందా?
అభినయం, అనుభవం రెండు ద్వంద్వ పదాల్లా అగుపించినా
అభినయ అనుభవాలు నిర్ద్వందంగా వేరు వేరు భావం భాషలే భేషజంలేదందు
అభినయం అనుభవంలా సాయిపేరు విన్నదానికి ప్రత్యక్షంగా తిలకించినంత భేదం.

**క్రమ సంఖ్య : 369 ధారావాహిక సంఖ్య : 9297**

*కార్మికులు, ధార్మికులు, కర్షకులు, ప్రకర్షకులు, దర్శకులు, ప్రదర్శకులు
కాలంలో ఎందరితోనో ఈత ఎదురీత ఈతి నీతి బాధలు భరించారు బాబా
కాలజ్ఞానం తెలిసియు అజ్ఞానిలా అగుపిస్తారు ఆలాఅని అది ఆజ్ఞాపించరు
కాలక్రమేణా కలమే ఆయుధంగా జేసుకొని సాగించే నా సాహిత్యాన్ని కొనియాడుతారు సాయి.

**క్రమ సంఖ్య : 370 ధారావాహిక సంఖ్య : 9298**

కర్షకుని వార్షికాదాయం ఉన్నత వర్గాలవారికి ఓ దినభత్యం
వర్షమునకు తడవటం తడబడటం ఎండకు ఎండటం ఎండుటాకుగా మారటం
హర్షప్రకర్షల మిళితంగా గొప్పవారుచేయు పనులకు వారి గోత్రాలకు సూత్రాలుగా
శీర్షాసనంవేసి తల్లక్రిందులుగా తపస్సుజేసినా కర్షక కార్యక్రమాలు విక్రమాలు కావు
నా సాయిసాహిత్యం ఎంత సుందర సుమధురంగా అల్లినా ఆ అల్లిక మల్లికగా చెల్లగాని
ఎంతటి పండితుల సైతం ఆ సాహిత్యం సావధానంగానైనా అవధానం చేయలేరు.

క్రమ సంఖ్య : 371 ధారావాహిక సంఖ్య : 9299

*హక్కుల రక్షణ కోరితే కొన్ని చిక్కులు సైతం ఎదుర్కోవలసిరావచ్చు
హక్కు భుక్తముల భోక్తగా నీవు నిరూపించుకోవలసి వస్తే
హక్కులు అడుగక సాయములే జేసేటి సాయిలా ప్రేమ మమతలు చూపే స్వామిలా
హక్కులు మాత్రం గుక్కత్రిప్పుకోకుండా అడిగే నక్కవినయాలవారు ఉన్నంతకాలం
హక్కులు కోరేవారికి చిక్కులు తప్పవు.

క్రమ సంఖ్య : 372 ధారావాహిక సంఖ్య : 9300

సాయి తను చేయు సాయములతో పాటు అత్యంత
ఆధ్యాత్మిక సాయములు చేయుటకూడ తన కర్తవ్యంగా భావించి
దానిలో ఎన్ని అవాంతరాలున్న బాబా వాటిని అధిగమించి
దాన్ని కింకర్తవ్యం అనుకోక అనుసంధానంగా బాబా పూర్తి చేస్తుంటారు.

క్రమ సంఖ్య : 373 ధారావాహిక సంఖ్య : 9301

పవనాలు పలుచబడితే ఋతుపవనాలు వెనక్కువెళ్లినట్టే
కృషీవలుని నట్టేటముంచినట్టే ఆతని తలవంచినట్టే
కాని సాయి పవనాలకు పలుచన లేదు చిక్కదనం లేదు
అవి ఎల్లప్పుడు క్రతువులై క్రతుపవనాలుగా పావనాలుగానే ఉంటున్నాయి.

క్రమ సంఖ్య : 374 ధారావాహిక సంఖ్య : 9302

సాయిని మార్చి మార్చి చూస్తే మూర్ఛ పోగలవు
వారిని తిలకించే విధానంలో మార్పు రారాదు
సభ్యత విడచి ఆ ఆధ్యాత్మిక రారాజు మన సాయిరాజు
సమూల మార్పు అసలే అభ్యంతరం మభ్యత వద్దు లభ్యత అవుసరం
అందుకే ఆయన అసలు రూపం అదేవిధంగా వీక్షించు
మోక్షం సిద్ధించు గీత గతంగా మోక్షయిష్యామి మాశుషఃగా.





క్రమ సంఖ్య : 375 ధారావాహిక సంఖ్య : 9303

*సాయిపై లిఖించే నా రచనలు గేయాలా! అవి వచనలా!
సాయి సాయములకవి నిర్వచనాలు సాయి పద పదార్థాల వచనాలు
సాయి ప్రేమలకు అవి సంగీత సంకేతాలు సాంకేతికంగా పరికించినా
సాయి మమత, మహిమలే మహత్కార్యాలుగా మారుమ్రోగుతున్నాయి.

క్రమ సంఖ్య : 376 ధారావాహిక సంఖ్య : 9304

*జటిల సమస్యలు, జటిలమనసులు, మనుష్యులు అయిన సర్దుకుపోవచ్చు కాని
కుటిల సమస్యలు, కుటిల మనసులు, మనుష్యులతోనే ఉన్న చిక్కంతా
చిటికెలమీద ఏ పనినైనా చేయగలమని డంబాలు పలుకుతారు కొందరు
మెటికలు విరచి ప్రయోజనం లేదు సాయిలా సాయములుచేసి చూపగలవారే
ధన్యులు వదాన్యులు.

క్రమ సంఖ్య : 377 ధారావాహిక సంఖ్య : 9305

*అన్ని అస్త్ర శస్త్ర విద్యలు ఆర్జించినవాడు అర్జునుడు
అన్ని మమతలు మహిమలు మూటగట్టుకొన్నవాడు సాయి
అన్ని ప్రేమలు, సహాయములు అందించేవాడు సత్యసాయి
అన్ని వర్గాల, మతాలవారిని ఆకట్టుకొన్నవాడు భగవాన్ బాబా.

క్రమ సంఖ్య : 378 ధారావాహిక సంఖ్య : 9306

బంగారం బంగారం బంగారం బాబా మాట బంగారం మనసు బంగారం, మమత బంగారం
బంగారపు ఉంగరాలిచ్చి బొంగరంలా త్రిప్పుకొంటారు సాయి తన తపనతో తనకు తాను
బంగారంలాటి మహిమలతో మహిలో తనకు సాటి బంగారం లేరనిపించుకొంటున్నారు
బంగారంలా భారత్‌ను బాగుచేయాలని భావిస్తారు బాబా, బాబా బంగారం కాదా!

**క్రమ సంఖ్య : 379 ధారావాహిక సంఖ్య : 9307**

*ఆణిమాదిసిద్ధులు సిద్ధింప జేసుకొన్నవారిలో అగ్రగణ్యులు సాయి
అది బహిర్గతం చేస్తున్నవాణ్ణి నేను
ఆణిముత్యాలలాటి పదాలతో అలరించ ఆయత్తమైనవాణ్ణి నేను
ఇలలోకాని కలలోకాదు కలం కర్షకునిగా ఆర్ష ప్రయోజనాలు
పరిరక్షిస్తున్నవాణ్ణి నేను
ఈలవేసేంత తన్మయత్వం పాఠకులకు కలిగిస్తున్నవాణ్ణి నేను
ఉలి శిల్పికి ఆయుధం నాకు కలం కరవాలంగా సాయికావ్యాన్ని
పూర్తిచేస్తున్నవాణ్ణి నేను
ఊళ్లు ఊళ్లు ఊరించి పారించి పదాల సేద్యం చేస్తున్నవాణ్ణి నేను.

**క్రమ సంఖ్య : 380 ధారావాహిక సంఖ్య : 9308**

*భామాయణం ప్రేమాయణం లేదు కాని సాయిరామాయణం రచించినవాణ్ణి
భానూదయాత్పూర్వమే ప్రాతఃకాలాన్నే ప్రామాణికాలతో పాటలు లిఖిస్తున్నవాణ్ణి
భారతావని ఉనికిని పుణికిపుచ్చుకొన్న సాయిసాహిత్యాన్ని సాగిస్తున్నవాణ్ణి
భాగ్యం నా భాగ్యం ఏమని పొగుడుకొందును నాకై నేనా కార్యం చేయలేని అశక్తుణ్ణి.

**క్రమ సంఖ్య : 381 ధారావాహిక సంఖ్య : 9309**

పర్తి ప్రభువులగూర్చి పదివేల పాటలకు బాణీలు వోణీలు పరికిణీలు కట్టి అవి కుట్టి
ఆ పాటల పడతిని సింగారించి అవి రంగరించి రచించి రుచించేలా చేయ సంకల్పించి
నే రేయింబవళ్లు శ్రమించి శ్రమించి విశ్రమించుటను విరమించి సాయి కావ్యకన్యను
అనన్యంగా అన్యోన్యంగా అన్యుల బారిపడకుండా శ్రీ సత్యసాయికే సమర్పిస్తున్నా.

**క్రమ సంఖ్య : 382 ధారావాహిక సంఖ్య : 9310**

ప్రజకు దాహంతీర్చని ప్రభుత్వాలు ద్రోహంచేసినట్టే నట్టేటవారిని ముంచినట్టే
గుక్కెడు జలంకు కటకట అకటా కిటికిటలాడిపోతున్నారు జలవనరుల బావుల
వద్ద బాధల బావుటాలెగరేస్తూ పీడిత జనం
సత్యసాయి ఆలాగాక ప్రభుత్వాలుచేయని జలకార్యాన్ని నిస్వార్థంగా సాయి చేస్తున్నారు
నిస్వార్థంతో జేసే ఏ పనియైనా విజయవంతమౌతుందనటానికి సాయియే ప్రత్యక్ష
నిదర్శనం.





**క్రమ సంఖ్య : 383 ధారావాహిక సంఖ్య : 9311**

* నిరుపమానం నిర్వేదం సాయి సర్వసహాయములు అవి గర్వకారణం
నిమ్నంకానివి నిమ్మకు నీరెత్తినటుల చేస్తారు సాయి సాయములు
నిగూఢం అవి ప్రగాఢం పర్తినాథుల సర్వప్రక్రియలు ప్రచండం
నిశ్చల నిర్వికార ఆకారాలు వారి సాయములకు ప్రాకారాలు.

**క్రమ సంఖ్య : 384 ధారావాహిక సంఖ్య : 9312**

*కకలావికలమై కాలిఎముక విరిగినా విముఖత చూపరు సాయి భక్తులకు దర్శన
మీయుటలో
కడలి పొంగినా, ఒడలు కృంగినా లెక్కచేయరు శరీరరుగ్మతను; కాని ఏ రుగ్మతలేదు
వారు దర్శనమీయుటలో
కలకాలం కాలం కలసిరాకున్నా కాయము కదలుటకు, కంఠం పలుకుటకు నిరాకరించినా
కదలీఫలం తోలు తీసి ఇచ్చిన చందంగా, సుమం విచ్చిన చందంగా సాయి అన్ని
అవయవ అవకరాలను అవలీలగ అధిగమిస్తారు.

**క్రమ సంఖ్య : 385 ధారావాహిక సంఖ్య : 9313**

నా నరము వాయునందన వానరమునకు వారసత్వంగా సత్వంగా సత్యంగా
సత్యసాయికి నిత్య నీరాజనముగా రామునికి హనుమలా
సాయిరామునికి నేను నమ్మిన బంటుగా సూదంటుగా ఆయన క్రియలకు అంటుగా
నేను ఎన్నుకొన్న సత్యసాయినే సతతం సత్‌చిత్‌ల ఆధారంగా ఆరాధించగోరుతున్నా!

**క్రమ సంఖ్య : 386 ధారావాహిక సంఖ్య : 9314**

దడి తీసేస్తే సందడి ఎక్కువౌతుంది
మంది ఎక్కువైతే మందిరమైన ఇరుకున పడతాం
వందలు వేలైనా పందిరినైనా పెంచుకోవచ్చు తాత్కాలికంగానైనా
సాయి ప్రాంగణంలో ఎందరున్నా అది పుష్పకం, నిశి నిశ్శబ్దం.

క్రమ సంఖ్య : 387 ధారావాహిక సంఖ్య : 9315

*త్రివిక్రములు సాయి, సాయి ఎందున త్రివిక్రములు?
త్రి విధములు విక్రములు ప్రథమంగా ప్రేమ, ద్వితీయంగా మహిమ,
తృతీయం మమతలు సాయములు
త్రిలోకముల సంచారి అన్న సంచలనం కలిగించవచ్చు బొందితోనే గాక
త్రిముఖమై ఆత్మతో ఆత్మావలోకనంతో త్రిలోకాల్లో సంచారం చేస్తారు సాయి.

క్రమ సంఖ్య : 388 ధారావాహిక సంఖ్య : 8316

దురహంకారం దగ్ధం చేయకున్న నవరస సవినయ కార్యాలకు తప్పదు సంధిగ్ధం
ముగ్ధయైనా, ముదుసలియైనా ముదలగించక మొదలుకే మోసం రానీయక
సాయిలాటివారు సంవిధానంగా, సంశయరహితంగా, హితంగా స్వాగతిస్తున్నారు
మంచిని, ప్రేమను
అగ్రాసనాధిపత్యం అవనికి సాయియే అందిస్తున్నారు అది అమోఘం.

క్రమ సంఖ్య : 389 ధారావాహిక సంఖ్య : 9317

రచించేవాణ్ణి నేను, వచించేవాణ్ణి నేను, నివశించేవాణ్ణి నేను
ఎక్కడ సాయి గుండెల్లో మండే ఎండల్లో కూడ మంచుకొండల్లో ఉన్నట్టు
ఎంచి ఎంచి సముంచిత సాయి సాయములను సాహిత్య రూపంగా దాన్నే రూపకంగా
రూపుదిద్దుతున్న సాహిత్యశిల్పిగా అక్షయ అక్షర చిత్రకారునిగా
సంగీత సంగతులతో నవ నృత్య నిత్య అనునిత్య కృత్య కృత కృత్య పద కృషీవలునిగా
సర్వం సాయి సామ్రాజ్యాధినేతగా సాయిమాకు అనుంగుపుత్రునిగా పరిఢవిల్లుతున్నా.

క్రమ సంఖ్య : 390 ధారావాహిక సంఖ్య : 9318

*పుత్రులు నిమిత్తమాత్రులు రాత్రులు దివారాత్రులు
మిత్రులుగా మహత్తర కార్యకర్తలుగా
శత్రువులుగా గాక సాయిసాహిత్యానికి సూత్రధారులుగా
పౌత్రులుగాను వారి పుత్రులు మిత్రులుగాను సాయపడుతున్నారు.





క్రమ సంఖ్య : 391 ధారావాహిక సంఖ్య : 9319

*మంచి మంచి రచనలు మధ్యే మధ్యే పానీయం సమర్పయామిగా
మంత్రంలో అదో సూత్రంగా ఆత్రంగా అందించే భూసురుని మాటగా
మంత్రించినటుల చిత్రించి చిత్రమైన పాటలు లిఖించటం
మంత్రదండం ఉన్న చందంగా సాయిసాహిత్యాన్ని సాగింపజేస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 392 ధారావాహిక సంఖ్య : 9320

ఏ సందర్భంలోను ఫలానా రోజుకు ఇన్ని పాటలు పూర్తిచేయాలని
అనుకొన్న విధంగా పూర్తిచేయలేకపోవటం ఈ ఆరేడేళ్లలో
ఏ ఒక్క సందర్భంలో జరిగిన దాఖలా దఖలుపడలేదు
అది సాయి దయకు ధర్మానికి నిదర్శనం అది ఆయన ప్రదర్శించుకోని
ప్రత్యామ్నాయం.

క్రమ సంఖ్య : 393 ధారావాహిక సంఖ్య : 9321

నాకు సంపద, సంతాన సంపద మితంగా పరిమితంగా ఉన్నది
కాని సాయిసాహిత్య సంపద అపరిమితం ఈ ఉపరితలంపై
ఎవరికి లేనంత, ఇక ఎన్నడు ఎవరికి రానంత ఉన్నది ఎందువలన?
సాయికి నాపైఉన్న అపార ప్రేమకు నిదర్శనంగా ఇది సాయి నాకు ఒసగిన బిక్ష, రక్ష
ఇదికాదు పరోక్ష పరీక్ష ఇది ప్రత్యక్ష పరీక్ష పరమరక్ష
నాకిది వర రక్ష వరుస రక్ష వన్నైన రక్ష అదేనాకు శ్రీరామరక్ష.

క్రమ సంఖ్య : 394 ధారావాహిక సంఖ్య : 9322

*సాయి ప్రతి పలుకు ప్రతి ప్రతిజ్ఞ అవి విజ్ఞతకు ప్రతిరూపాలు
సాయి ప్రతి పవనం పావనం ప్రతిపదపరిచ్ఛేదం కాదెన్నటికి విచ్ఛేదం
సాయి ప్రతి అభిభాషణ అభినివేశానికి అద్భుత సంకేతం
సాయి ప్రతి సాయము అప్రతిహతం ప్రజాహితం అది ప్రజ్ఞాపారవ పీఠం.

**క్రమ సంఖ్య : 395 ధారావాహిక సంఖ్య : 9323**

*పర్తి పతి ప్రజాపతి, నిజాయితిపతి, ప్రజ్ఞాపతి, పరపతికి పతి
పర్తినాధులు భక్తుల హృదయనాధులు నాధులకే నాధులు
పర్తిప్రభువులు ప్రభల ప్రభువులు ప్రజాప్రభువులు భక్తులందరికి ప్రభువులు
పర్తిసాయి సాయములకు సాయి, ప్రణవనాదములకు సాయి, కాదు సామాన్య సాయి.

**క్రమ సంఖ్య : 396 ధారావాహిక సంఖ్య 9324**

*లోభి ప్రలోభి బొద్దింకలనైనా వద్దింక అనడు, ముద్దింక వద్దింకలే అని అనడు
లోభికి లాభమే ముఖ్యం, ప్రలోభికి ప్రపంచమే శూన్యం
లోభి లోకమంతా రాసిచ్చినా మనసిచ్చి మాటలాడడు మనువునైనా మానుకొంటాడు
లోభ, మద, మాత్సర్యాలు లేని సాయినైనా ఏదోఒక వంకతో నిందిస్తుంటాడు
అందరికవి అందిస్తుంటాడు.

**క్రమ సంఖ్య : 397 ధారావాహిక సంఖ్య : 9325**

*కలలో వరము ఇచ్చి కాగితాన్ని కలాన్ని అనుసంధానంగా జేసి
కలలో ఇచ్చిన వరము ఏ కలవరము రేపక, కలకలము రేపక
కవితలు వెతలేమీ పెట్టక పెట్టనికోటగా సాయి సాకుతుండగ
కలలో ఇడినవరాలకు కలతలు కలవరాలు ఎందుకుంటాయి?

**క్రమ సంఖ్య : 398 ధారావాహిక సంఖ్య : 9326**

*పోతులు దున్నపోతులు, గోతులు గొర్రెపోతులు
కోతులు, బాతులు, నీతులు, రాతులు
మూతులు, చేతులు, మతులు, పతులు, సుతులు
సతులు జ్యోతులు ఎందరున్న ఎన్ని ఉన్న సాయి మతులకు మమతలకు ధీటుకాదు.

**క్రమ సంఖ్య : 399 ధారావాహిక సంఖ్య : 9327**

*గొంతెండుతున్నవారు వారిని కోరుట వారి హక్కు
గొంతెమ్మకోర్కెకాదు కదా! అది, అది ప్రాణమున్న ప్రతిప్రాణి హక్కు
గొందుల్లో సందుల్లో ఉన్న వారికి సాయి కరుణించి నీటిచుక్కలనిచ్చి
కాపాడేటి వారికున్న కరుణ హక్కు అది
గొంపొమ్మ అందుకే సాయిని తిలకించనీయ గొంపొమ్మ ఇది మా హక్కు.





**క్రమ సంఖ్య : 400 ధారావాహిక సంఖ్య : 9328**

*మర్రివిత్తులాటివాడు సాయి ఆ విత్తు చిన్నగ ఉన్న
మర్రి వృక్షం మహావృక్షం కదా! ఆ రీతిలోనే సత్యసాయి వామనుడేయైనా
మర్రిమ్రానుకు ధీటుగా మరి మరో మర్రిమ్రాను లేనట్టు
మర్రివిత్తు చిత్తు సత్తుగా గమ్మత్తుగా కిమ్మత్తుగలదిగా ఉన్నట్టు
మర్రి ఉర్విలో సాయికి ఎదురులేనట్టు ఎదుగుదలకానట్టు ఎదలోనే ఎన్నో
మహిమలతో అలరారుతున్నట్టు
మర్రి మహావృక్షంలాగా ఊడలు వేసి సాయి అవని అంతా ఆక్రమించిన ఆర్యుడైనాడు.

**క్రమ సంఖ్య : 401 ధారావాహిక సంఖ్య : 9329**

*గద్దెనెక్కుటకు గుద్దులాటలేల? అది బుద్బుదం, క్షణ భంగురం
గద్దెనెక్కినా గద్దలా తన్నుకుపోవ పొంచిఉంటారు పరులు పరుగులేల అట్టిదానికి
గద్దె శాశ్వతంకాదు మానవ శరీరంలా ఆ మనుగడ గడబిడ బిడ్డా దొడ్డది కాదది
గద్దెకన్న సుద్దులు చెప్పే సాయి సమక్షం క్షేమం ఇహపరాలకు అదే నిక్షేపం.

**క్రమ సంఖ్య : 402 ధారావాహిక సంఖ్య : 9330**

*విషయాలను విషంగాను, కోరికలను కొరివిదెయ్యాలుగాను భావించి బాబాను
ఆశ్రయించు
వివేకివై సాయి సమక్షం మోక్షగవాక్షం తెరిపిస్తుంది, నీ కనులు తెరిపిస్తుంది, మనసు
తెరిపిస్తుంది
విషయాలను విషమంగా విషంగా జేసుకొక, వినిమయం చేసుకో నీ జీవితం
విశ్వం నీ జీవితంకు కార్యాలయంగా భావించి కార్యాలయంలో ఉదయం నుండి
సాయంకాలం వరకు మాత్రం పనిజేసే స్థలం అని తెలుసుకో
విశ్రమించేది, మనం అన్నపానీయాలు తీసుకొనేది గృహం కదా! అట్టి ఆరామం సాయి
ఆరామంగా ఆరాధించు
వినయం, వివేకం అన్నీ కలగలిపితే పర్తి ఆ పర్తికి అనువర్తివై వర్తించు శుభం కలుగుతుంది.

క్రమ సంఖ్య : 403 ధారావాహిక సంఖ్య : 9331

రాత్రికి రాత్రి సంకురాత్రి రాదు సంకుల సమరం సలిపినా
సంకురాత్రి మరలా వత్సరానికి గాని రాదు కాని సాయిసాహిత్యం
ప్రతి రాత్రి అప్రతిహతంగా వచ్చి మేలుకొలిపి తరువాయి పదాలతో
తరింపజేస్తుంది నను నాలోని సాయిసాహిత్యాన్ని సత్యంగా నిత్యంగా.

క్రమ సంఖ్య : 404 ధారావాహిక సంఖ్య : 9332

*ముముక్షు చక్షువు సాయి సమక్షంలో తెరిస్తే తిలకించేది పులకించేది
ముముక్షమే ముఖ్యంగా అది సాయి ప్రాంగణంలోనే సాధ్యం కాదట ఏది అసాధ్యం
ముముక్షం ముమ్మారులు నాకు ప్రదక్షిణ జేసి పదదక్షిణ ఇస్తుంది
ముముక్ష సమీక్షం సత్వరం సాగించి అది అందుకొనుటకు ఆతృతపడు ఆ సమీకృతం
సవ్యమై తీరుతుంది.

క్రమ సంఖ్య : 405 ధారావాహిక సంఖ్య : 9333

*అలనాడు జరిగే దేవదానవ యుద్ధం అది నాటి ప్రారబ్ధం
నేడు జరుగుతున్నది ధర్మాధర్మయుద్ధం మంచి చెడుల యుద్ధం
సాయి సాగిస్తున్నారు మతాల, మమతల, మహిమల యుద్ధం.
సత్యసాయియు  సామరస్యం, మతసామరస్యములకు అయ్యే సంసిద్ధం.

క్రమ సంఖ్య : 406 ధారావాహిక సంఖ్య : 9334

దెయ్యాల కొంప కయ్యాల కంపు సవ్యపు ఆటల సొంపుకాదు
ఇలలో అవి ఇంపు కాదు కవ్వింపు అది కావ్యపు నవ్వింపు
నరజాతి యావత్ నయాగరా జలపాతంలా నవనవోన్మేషపు సాధింపు చేస్తున్నారు
పరజాతికిది ప్రాయోపవేశపు విదిలింపు అయినా అది వినసొంపు కాదా! సాయికి.

క్రమ సంఖ్య : 407 ధారావాహిక సంఖ్య : 9335

*సూర్యుని ప్రతాపం వెలుగు ముందు నీ ప్రతాపం ఎంత?
సూర్య బింబంకు ప్రతీబింబం కాదు ప్రతిబింబం
సూర్య తేజస్సుకు ఆయుఃక్షీణంలేనటుల
సూర్య సమాన సాయికిన్ని పోల్చదగ్గవారు లేరు మరి ఉండరు ఈ పృథ్విలో.





క్రమ సంఖ్య : 408 ధారావాహిక సంఖ్య : 9336

* అన్న సాయన్న సాయముల అన్న అమ్మనాన్నల ఆవిర్భావం
అమ్మలో ఆరంభ అక్షరం నాన్నలో అంత్యాక్షరం కలిస్తే అన్న అన్నా అన్నన్నా ఆ
అన్న అన్యాయాలను ఆదరించక ఎదతో ఎదిరిస్తాడు అమ్మగా ఆదరిస్తాడు,
అమ్మగా అన్యాయాలను బాధిస్తాడు, మంచిని బోధిస్తాడు బోధిసత్వునిలా.

క్రమ సంఖ్య : 409 ధారావాహిక సంఖ్య : 9337

మనిషి నిద్రించినా మనసు ముద్రిస్తూనే ఉంటుంది
ముదముగా ముముక్షంగా సాయిసాహిత్యాన్ని సాగిస్తూ
మౌనం మనిషికి గాని, లేదు మనసుకు అది సతతం సాయిగా సాగే అక్షర ప్రవంతి
మిన్నగా ఉండాలన్నా మన్నుమీద ఉన్నంతకాలం మిన్ను చేరేవరకు కలం కదలాస్సిందే.

క్రమ సంఖ్య : 410 ధారావాహిక సంఖ్య : 9338

సాయి వస్త్రం చిరగినా దస్త్రం చిరిగినా శరీరం విరిగినా మరిగినా కరిగినా
కడకంట సాయి సాయములు చేయుటలోను భక్తులను ఆదరించుటలోను
దర్శనీయ దర్శనం ఒసగుటలో పొసగుట సాగుతూనే ఉంటుంది సతతం
అది సంక్షిప్తంగాను, నిక్షిప్తంగాను, నిక్షేపంగాను నిరభ్యంతరంగా.

క్రమ సంఖ్య : 411 ధారావాహిక సంఖ్య :  9339

*వయస్సుతో యశస్సు పెరగాలి, తమస్సు తగ్గాలి తపస్సు పెరగాలి పెనుగాలిగా
వనరులు వరలబావిలోని నీరుగా ఊరాలి ఊరూరా అవి పెరగాలి పెనుగాలిగా
వరుసక్రమంగా క్రమక్రమంగా విక్రమంగా విరియాలి పెరగాలి పెనుగాలిగా
వర్తమానమునైనా వ్యర్థముచేయకు కాలం సాయిసాహిత్యం కలకాలం ఆలా
సాగాలి పెనుగాలిగా.

క్రమ సంఖ్య : 412 ధారావాహిక సంఖ్య : 9340

*వేగుచుక్క వెలుగుతుంది వినువీధిలోని తన స్థానంలో ఆ ప్రస్థానంలో అత్యుత్తమంగా
వేకువే నాకు లోకువ నా మదిలో సాయిసాహిత్య వేగుచుక్క చుక్కాని తిప్పుతుందది
తప్పదు
వేరు ఆలోచనలేదు వెరవను ఎవరికి ఆలి సుతులడ్డమున్న ఆర్థిక ఇబ్బందులున్న
వేసవియైనా వేసారక ఈ సారికింకా కానిస్తానంటూ నిద్రించుట మానియైనా
ముద్రించుట మానను.

క్రమ సంఖ్య : 413 ధారావాహిక సంఖ్య : 9341

*వాస్తవాధీనరేఖ దాటితే వాస్తవాలు వాటంతటవే బయటకు వస్తాయి
వాస్తవంగా అపుడు విస్తుపోవటం మనవంతు ఔతుంది వాస్తవాలు వాలుదాటి సవాలు జేస్తాయపుడు
వాస్తవం వస్త్రం విప్పినా కప్పినా కప్పదాటు వేయలేదిది వాస్తవం
వాస్తవం వాస్తవాధీనరేఖ దాటకపోయినా ఏదోదినం వాస్తవం బయల్వెడలక తప్పదు సాయి మహిమల స్థిరత్వంలా.

క్రమ సంఖ్య : 414 ధారావాహిక సంఖ్య : 9342

*అస్థిపంజరానికి అస్థిత్వం ఉండునా? ఉండునన్న ఉట్టిదికాదా!
అస్థిత్వం ఆస్తులున్న వారికి అంతస్తులున్నవారికి ఉండుగాని
హస్తినాపురవాసులకు వాసుదేవులకే అస్థిత్వం మెండు అది వారికే పండు
అస్థిరం వారికి అస్థిత్వం ఉన్నా లేనట్టే సాయి దేవులకు మమతలు మహిమలు లేవన్నవారికి అస్థిత్వం ఉండునా?

క్రమ సంఖ్య : 415 ధారావాహిక సంఖ్య : 9343

అయినవారికి ఆకుల్లో, కానివారికి కంచాల్లో పెట్టడు సాయి
మంచివారికి మంచాల్లో మంచెమీది కాపలాదారుగా ఉంటాడు
అందుకే సాయిభక్తులు ఎటనున్న సాయి వీక్షణం ప్రతిక్షణం వారిని కాపాడి
పాడియైన వారిని పాడు నుండి కాపాడుతాడని పేరొందిన వాడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 416 ధారావాహిక సంఖ్య : 9344

ప్రవరాఖ్యుడు పర్తిప్రభువులు, వరూధినులు వందలు వచ్చినా మారదు సాయి మనసు
వందిమాగధులు ఎందరువచ్చి మాటల విందులు జేసినా ఆ పసందులకు పడడు పర్తి ప్రవరాఖ్యుడు
ప్రవర చెప్పువారున్న వారి చేతల్లో ఉంటారు మన ప్రభువులైన పర్తిప్రభు
వరూధినిలు వరదలా వచ్చినా ప్రేమ మమ మమతలు మహిమలు చూపువారన్న లొంగిపోతాడు లోకేశుడైన సాయి.





క్రమ సంఖ్య : 417 ధారావాహిక సంఖ్య : 9345

*మతిలేనివారు అతిగాఉన్న ఈ రోజుల్లో సుమతి సుందరు లెందరు?
పతిలేని పడతి గతిలేనిదా! కాదని అట్టివారిని ఆదరించి
అతిధిమర్యాదగా ఆధ్యాత్మిక అవరోదాలనన్ని అధిగమింపజేసి పర్తిప్రభువులు వారికి
ప్రతి పర్యాయం ఎనలేని సేవలు శాంతి ప్రేమ మమతలందిస్తూ ఊరడింప జేస్తున్నారు.

క్రమ సంఖ్య : 418 ధారావాహిక సంఖ్య : 9346

మయూరి వయారి మరాళం హంసగమనం అయిన
మయుడు యముడు మగడు తగడని రగడ చేయవద్దు
మునలివారిని కన్నీరు కార్చనీయమని మొసలికన్నీరు కారుస్తున్నారు కొందరు
మనసున్న సాయి ఏమీ చెప్పకనే సాయములుజేస్తూ అయ్యారు ధన్యులు.

క్రమ సంఖ్య : 419 ధారావాహిక సంఖ్య : 9347

వరుణుడు సత్యాగ్రహం చేస్తే ఉర్వికి నిత్యదరిద్రం
సాయి సత్యాగ్రహం చేస్తే మమత, మహిమలు మతిపోయి గతితప్పి పోతాయి
నా కలం సత్యాగ్రహం చేస్తే సాయిసాహిత్యం నీరుగారిపోతుంది
సాయి సాయములు సత్యాగ్రహం చేస్తే బక్కజనం బిక్కసచ్చి పోతారు.

క్రమ సంఖ్య : 420 ధారావాహిక సంఖ్య : 9348

నిర్వేదం నిర్వివాదం నిమ్నం నిశ్చలం నివేశనలదానం నిదానం
సాయి నిశిత దృక్కులవాడు నిర్భీతి కలవాడు నిబిడాంధకారం లేనివాడు
సాయి నిగమాగమ ఆగమనములవాడు నిర్దేశిత లక్ష్యం గలవాడు
సాయి నివేదిత ఆవేదనలవాడు నిన్న, నేడు, రేపు అందరి భక్తుల ఆదుకొనేవాడు.

క్రమ సంఖ్య : 421 ధారావాహిక సంఖ్య : 9349

నాది అక్షయ అక్షరాల ఆట అది సాయిసాహిత్య సయ్యాట
అది క్రీడల ఆట కాదు క్రీనీడల ఆట కాదు
కీర్తికాముక ఆట కాదు కార్తి కార్తికి ఆర్తి ఆర్తిగా అవతరించే అక్షరాల ఆటది
నాలో మూర్తీభవించిన అక్షరాల అక్షరాలమూర్తి ముద్రవేసుకొంటున్న ముముక్ష ఆటది.

క్రమ సంఖ్య : 422 ధారావాహిక సంఖ్య : 9350

*హరిజన, గిరిజన, పురజన మహాజన సర్వజనులకు సాయి స్వజనులే
హరిఓం తత్సత్గా గిరిజాపతి తత్ సతిగా సరస్వతీ పతితో సత్యసాయి
హరి హరాదులకు శరమువంటి వాడు కరమువంటి వాడు సాయి
హరిశ్చంద్రునిలా సత్యమునే పలికేటి సత్సంగ సజ్జనుడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 423 ధారావాహిక సంఖ్య : 9351

*నిజనిర్ధారణ సంఘాలు సంఘటితంగాజేరి సాయికి మహిమలు ఎట్లు సాధ్యమని
నిజంగా నిజనిర్ధారణ చేయలేక ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు
నిజంకాని ఆ సంఘాలు నీరుగారిపోయిన వేళ సాయి వారిని ఆదరించిన సందర్భాలనేకం
నిజ నిర్ధారణ మాటెట్టున్న నిజధారణ సైతం వారు కనుగొనలేక చతికలపడ్డారు.

క్రమ సంఖ్య : 424 ధారావాహిక సంఖ్య : 9352

*విషయాలు విషపూరితాలు కారాదు, మనసులు విషపూరితాలు కారాదు
విషమ విషయాలైనా మమతలు జొప్పించి ఒప్పించవచ్చు తొంబదిశాతం
విషయసేకరణ లేకుండా వినిమయం ఎట్లు సలుపగలవు?
విషమైనా అమృతమైనా నీవు భావించే భావాన్ననుసరించి ఉంటుంది బాబాలా ప్రవర్తిస్తే.

క్రమ సంఖ్య : 425 ధారావాహిక సంఖ్య : 9353

*నా సాయిసాహిత్యానికి ఆద్యులు ఆరాధ్యులు సాయియే
నా ఏ సాహిత్యానికైనా ఆద్యులు ఆరాధ్యురాలు సరస్వతియే
నా రామరసామృతానికి ఆద్యులు ఆరాధ్యులు రాముడే
నా గంగా హిమాలయ శతకానికి ఆద్యులు ఆరాధ్యులు వ్యాసభగవానుడే.

క్రమ సంఖ్య : 426 ధారావాహిక సంఖ్య : 9354

*ముద్దిడుటలోను మద్దెలమోతయే నా మృదంగ మృదుత్వం పాటించరాదా?
ముముక్షం సాయి గవాక్షాలనుండి తిలకించిన కాన్పించు
ముదితలు ముద్దార నేర్పించిన నేర్పగరాని విద్దియ లేదే అన్న చందంగా
ముముక్షానికి ముఖద్వారం పర్తి ప్రవేశం, సత్యసాయి దర్శనమే.





క్రమ సంఖ్య : 427 ధారావాహిక సంఖ్య : 9355

*రసములు నవరసములు సరసములు విరసములు నీరసములు
రసరమ్య రసములు, కృపారసములు, వీరరసములు, శృంగార రసములు
శృంగభంగ రసములు
రసములిలా ఎన్నున్నా సాయిరసములకు సాటిరావు అవి సవ్యరసములు
నవ్యరసములు
రసముల రసాభాసం లేనిది ఒక్క సాయి సమక్షం ప్రశాంతినిలయంలోనే
అది నిశ్శబ్ద రసం ప్రశాంతరసం.

క్రమ సంఖ్య : 428 ధారావాహిక సంఖ్య : 9356

సాయి మనసు నవనీతము, పారిజాతము, చల్లని మనసు, అభిజాతము కలదు
అవుసరమైనవేళ ఆయన అపురూపము ఆ స్వరూపము నిజరూపమునకు
నఖలుగా దఖలపరచవచ్చు అనేకానేక రూపముల రూపకము
అదో రూపముల ద్వీపకల్పము దానికి లేదు వికల్పము అదే ఆయన సంకల్పం.

క్రమ సంఖ్య : 429 ధారావాహిక సంఖ్య : 9357

*ధూపదీప నైవేద్యాలను కోరలేదు సాయికి దక్షణలు ప్రదక్షిణలకు దూరం
ధూర్తుడు కాడు ధార్తరాష్ట్రుడు కాడు మానవరూప మాధవుడు
ధూర్జటి కవియన్న ఆయన కావ్యాలన్నా ఎంతో ఇష్టం
ధూమం లేదు స్వర్గధామమే కాని సంధిగ్దంలేదు సందేహాలు లేవు సందోహాలు
వారి సందేశాల కోసం ఎగబడతారు.

క్రమ సంఖ్య : 430 ధారావాహిక సంఖ్య : 9358

*వాయువేగ మనోవేగాలకన్నా సాయి సాయముల వేగం మిన్న
వాస్తవం ఇది వాయుమనోవేగాలు ఊహలే కాని సాయి సాయములు నిజంగా జరిగేటివి
వాయువ్యం ఈశాన్యం నైరుతి ఆగ్నేయాల దిక్కులు దిక్కులేనివారికి ఆ
దిక్కులెందుకు?
వార్ధక్యంలో సైతం రోజు ఇరువది గంటలు పనిజేసి సాయములను వాస్తవం జేస్తున్నారు
సాయి.

క్రమ సంఖ్య : 431 ధారావాహిక సంఖ్య : 9359

దూర్వాసుణ్ణి దుర్మార్గుణ్ణి దుశ్శాసుణ్ణి కాను, నేను దురితములు చేయకున్న
దుష్టగుణములైన కోపతాపాలు నాకు కొన్ని గలవు అయినా అవన్నీ సాయి మన్నించి
ధూపదీప నైవేద్యాలతో పదాలు బంపి ఆదరిస్తున్న ఆచార్యుడు ఆర్యుడు నాకు సాహిత్య సూర్యుడు
దూరాభారాలైనా బాబా లెక్కించక నా చెంతకు సుంతకూడ వెనుదీయక మాత సరస్వతిని బంపి స్వాగతిస్తుంటారు నను.

క్రమ సంఖ్య : 432 ధారావాహిక సంఖ్య : 9360

అనుకొన్నది జరిగిందా! గోవిందా! ముకుందా! అరవిందా
సాయిసాహిత్య సౌందర్యలహరి హరిగోవిందా! సాయి గోవిందా! సాయి ముకుందా!
అనుకొన్నది ఒక్కటిలా చక్కగ చిక్కగా జరిగింది వేరొక్కటి కాదు మరొక్కటి కాదు
అనుకొన్నది అనుకొన్నట్టుగా వినుకొన్నది వినుకొన్నట్టుగా ఊకొట్టింది సాయిసుధా మాధురి.

క్రమ సంఖ్య : 433 ధారావాహిక సంఖ్య : 9361

*నాకు బాబా బంధాలులేని బంధువు సాహిత్యాన్నిడే సింధువు
నాకు బాబా ఆత్మీయతల ఆత్మబంధువు ప్రేమలుపంచే సింధువు
నాకు బాబా బాధలుబాపే బంధువు బహుమతులిడే సింధువు
నాకు బాబా మమతలు, మహిమలుచూపే బంధువు అన్నగా అందరికి సాయములు జేసే సింధువు.

క్రమ సంఖ్య : 434 ధారావాహిక సంఖ్య : 9362

*వేషధారణ కన్న భాషధారణ బహుముఖ్యం భావధారణ అంతకన్న ముఖ్యం
వేషము ఎవరైనా కట్టవచ్చు భాష వేషము, భాష రోషము బహుదా ప్రశంసనీయము
వేషములు వేయివిధాలు వెర్రి వేయివిధాలుగా భాషకు బేషజములు కావు బీజములు
వేషములకు విషయపరిజ్ఞానమక్కరలేదు విషయాలకీ విషయపరిజ్ఞానం అవుసరం
వేషము నిమేషమునకొకటి మార్చవచ్చు భాష అట్లుచేయవలెనన్న మూర్చవచ్చు
వేషమునకు సాయి సాయమక్కరలేదు భాషకు, భావజాలమునకు బాబా ఎంతైనా అవుసరం.





క్రమ సంఖ్య : 435 ధారావాహిక సంఖ్య : 9363

పతి పత్ని కలిస్తే పుత్రులుద్భవిస్తారు సాయి నేను కలిస్తే జరుగుతుంది సాహిత్యోద్భవం
మనిషి మమత మహిమ కలిస్తే సాయోద్భవం, సయోధ్యోద్భవం, సద్భావోద్భవం
సాయి సాయములు కలిస్తే సవ్య సాయముల శ్రీకారోద్భవం
పర్తినేలు నా వేలుపు నా వలపు కలిస్తే దశసహస్ర కావ్యగీతోద్భవం.

క్రమ సంఖ్య : 436 ధారావాహిక సంఖ్య : 9364

ఖడ్గం నరుకుతుంది మనిషినైనా మ్రానునైనా మానునా తన నైజం
మంటతో వంటజేసుకోవచ్చు గుడిసెలు గడ్డివాములు గుడ్డిగా కాల్చనూ వచ్చు
సాయినుండి మమత, ప్రేమలు మాత్రం పొందుతారు మహిమలు, సాయములు ఆస్వాదించవచ్చు
కాని ఖడ్గంల్లా, మంటల్లా మంచిపనులే కాని చెడుపనులు సాయి నుండి జరగదెన్నడు.

క్రమ సంఖ్య : 437 ధారావాహిక సంఖ్య : 9365

*సాయి సౌభ్రాతృత్వ నేతృత్వానికి కర్తృత్వం వహిస్తున్నారు
సాయి సామరస్య భ్రాతృత్వానికి దాతృత్వానికి క్షేత్రత్వం పర్తీశ్వరత్వంగా
సాయి సాగించే అమరత్వానికి ఆధ్యాత్మికత్వానికి అద్భుతాల ఆస్తికత్వానికి
సాయి సాయములే ఆ పర తత్వానికి ప్రత్యేకత్వానికి ప్రతీకలుగా ప్రసిద్ధిచెందాయి
సాయి నియంతృత్వంలేదు నిబిడీకృతత్వమూ లేదు మాతృత్వం, ప్రేమతత్వం తప్ప
సాయి శ్రీప్రుత్వానికి మానవత్వానికి దేదీప్యత్వానికి దైవత్వానికి మాతృక సాయిమా!

క్రమ సంఖ్య : 438 ధారావాహిక సంఖ్య : 9366

అపహరణ అపరాధం ఉపహరణ ఉపకారం
సంహరణం సవ్యమైనది కాదు వితరణం విశాలమనస్సుకు తార్కాణం
సాయి ప్రేరణంలో రణదృక్కులు మరణంగా మారవలసినదే
సత్యసాయి చరణం పునశ్చరణంగా అవే మనకు కావాలి శరణం.

**క్రమ సంఖ్య : 439 ధారావాహిక సంఖ్య : 9367**

*రణగొణధ్వనులు లేని జాగా ప్రశాంతినిలయం
నిశ్చలనిశ్శబ్దం రాజ్యమేలుతుంది సాయి సామ్రాజ్యంలో
ఆ నిశ్శబ్ద మంటల్లో ఆజ్యంపోసినా పెరగవు శబ్దపు మంటలు అది నిజ నిశీధి నిశ్శబ్దానికి
ఆ పర్తి ప్రతీక ప్రతీక్షణం అది ఆధ్యాత్మిక ప్రగతిగతికోరే వీక్షణం.

**క్రమ సంఖ్య : 440 ధారావాహిక సంఖ్య : 9368**

వేషభాషలతో వేదంరాదు నాదం రావాలంటే సింగినాదం అనుకోకుంటే
సన్నాయి సహకరించకుండా సంశయమే నాదాలాపన కాదని ఔనంటే అది
ప్రేలాపమే ఔతుంది
సాయి లేకుండా ప్రేమ, మమత, మహిమలు చూపవచ్చంటే అది నేలవిడచి
సాముచేయటమే
గాజుఫలకం రాతిఫలకం కాదు రాతిరైనా పగలైనా పగిలేది గాజుఫలకమే
ఆలానే సాయిని అనుమానించేవారే కడకు అవమానాలపాలౌతారు
అందుకే వేషభాషలతో వేదపండితులు కాలేరన్నది నా వాదం నాది కారాదు
ఒట్టి నినాదం.

**క్రమ సంఖ్య : 441 ధారావాహిక సంఖ్య : 9369**

మెక్కుట మిక్కుటమైతే మర్కటానికైనా తిప్పలు తప్పవు తగుమాత్రం భుజించు
బాబాను భజించుటలో అపరిమితం అయితే మంచిది ఏ మాత్రం
ఏమరుపాటు తగదు భజించుటలో బాబా భుజిస్తున్నా లేకున్నా వ్యత్యాసం లేదు
నరుడైనా వానరుడైనా మెక్కుట తగ్గించి మ్రొక్కుటను పెంచుకోవటం శ్రేయస్కరం
మ్రొక్కులు మొక్కుబడిగాను, తీరుబడిగాను గాక ప్రతిఉదయం హృదయంకు
అభ్యంగనం ఆచరించి
అత్యంత జాగరూకతతో ఆద్యంతం మనసున సాయిని సాక్షాత్కరింపజేసుకొని
సాగించాలి
ఆపై ఆయన ఆదరణనను నీవు తప్పక పొందగలవు అపుడే ఆయనను చెందగలవు
అందుకే దినం ఉపాహారంగా ఉపాసించు ఉపాయాలు లేవు దీనికి ఉన్న మనసును
పరిపూర్ణంగా అర్పించుటే ముఖ్యం అదే సఖ్యం సాయికి.





**క్రమ సంఖ్య : 442 ధారావాహిక సంఖ్య : 9370**

*నిద్రాణమైయున్నవి సాయిలో మహిమలు
వారుచూపేవి అందున ఏబదిశాతం కూడ లేదు
తక్కిన మహిమలు మహికెన్ని దక్కునో ఆ దుక్కుకు నే కాగోరుతున్న కృషీవలుణ్ణి
నిర్నిద్రలోను అవి అడుగంటవు ఏదో దినం పర్తిప్రభువులు తప్పక జేస్తారు ప్రత్యక్షం.

**క్రమ సంఖ్య : 443 ధారావాహిక సంఖ్య : 9371**

వెన్నెముక విరిగినా వెన్నలాటి వారి మనసు మారదు భక్తులయెడ
వెన్నుదన్ను సాయికి భక్తులే భజనలే భోజనాలు కావు
మన్ను మిన్ను కన్న ఉత్కృష్టమైనదిగా భావించి బాబా పృథ్వినే కాపురముంటున్నారు
భక్తులబ్రోవ త్రోవ వారికి చూప బాబా సర్వ సర్వేశ్వరులై సంచరిస్తున్నారీ ఇల.

**క్రమ సంఖ్య : 444 ధారావాహిక సంఖ్య : 9372**

*ముద్దిడిటుకు ముహూర్తములక్కర లేదు అవి అక్కరకు రావు
ముముక్ష ఆకాంక్షతో సాయి సందర్శనంకు సందడి అక్కరలేదు
మునుపు వెళ్లి నీవెళ్లకున్నా అట ఎన్నడు ఎద్దడి లేదు, మ్రొక్కుబడులక్కర లేదు
ముత్తైదువులైనా కానివారైనా, పిల్లలైనా పెద్దలైనా, పురుషులైనా పడతులైనా
ముభావం కాదు సాయి స్వభావం స్వగతం, సాయి స్వగతం అది నిశ్శబ్దం
ముదుసలులైనా పసిపాపలైనా వసివాడని అంగనలైనా అంగలార్చనవుసరం లేదు
ముప్పొద్దుల ముముక్షమే అట రాజ్యమేలుతొంది ఇక నీవు పరుగులు తీయటమే
పర్తికి అదే మిగిలిఉన్నది
ముచ్చెమటలు పోస్తున్నా, ముముక్ష ముచ్చటలు ఎక్కడున్నా మానరు సాయి అవి
వారికి ప్రీతిపాత్రములు.

**క్రమ సంఖ్య : 445 ధారావాహిక సంఖ్య : 9373**

సాయిసాహిత్యం ఎంతైనది  సుంతైనది కాదు అది వింతైనది ఎంతోయైనది
అది ఇంతై వటుడంతై భూ భువనాంతరాలంత అల్లకున్న
అల్లంత దూరాన కనబడేంత పర్వతమంత కాకున్నా పద్దెనిమిది పర్వాలతో
పర్వాలేదనేంత పట్టుకలిగి పట్టులా మెత్తని పదాలతో గుట్టుగా సాగుతున్న
సాయిసాహిత్యమిది.

**క్రమ సంఖ్య : 446 ధారావాహిక సంఖ్య : 9374**

ఆర్థిక అంతస్తు, అధికార అంతస్తు, ఆరామ అంతస్తులు కాదు కావలసినది మనిషికి
ఆధ్యాత్మిక అంతస్తు అది తథాస్తుగా తథాగతుడై సదా సంప్రదాయాలను ఆదరించే సాయి
అంతస్తు ఎవరికున్నది? నాకున్న ఆరామ అంతస్తులు వంద రెండొందలు వరకు ఉండవచ్చు
అంతకు మించి నిర్మించలేవు కదా! కాని సాయి ఆధ్యాత్మిక అంతస్తు అంతుచిక్కనిది దానికి సంఖ్య లేదు సఖ్యమే కాని.

**క్రమ సంఖ్య : 447 ధారావాహిక సంఖ్య : 9375**

*మోక్షగవాక్షం సాయిమ్రోల మోకరిల్లినగాని నాకు కానుపించదు
మోక్షయిష్వామి మాశుషఃగా సాయి, సాయిమంత్రం పఠించిన గాని నాకు దక్కదు
మోక్షం సూక్ష్మం కాదు కాని సాయి దయదలిస్తే మోక్షమైనా మనవద్దకు తరలివచ్చి తరింపజేస్తుంది
మోక్షం ప్రత్యక్షంగాను పరోక్షంగాను ప్రసాదిస్తారు సాయి తన్ను మనసా! నమ్మిన భక్తులకు.

**క్రమ సంఖ్య : 448 ధారావాహిక సంఖ్య : 9376**

*శ్రీరస్తు, శుభమస్తు, కల్యాణమస్తుగా నా సాయిసుధా మాధురి కావ్యకన్యకు
శ్రీరస్తు, శుభమస్తు కల్యాణమస్తుగా సాయి సాంగత్యంలో నా కన్య కల్యాణం
శ్రీరస్తు, శుభకరమస్తులతోపాటు కల్యాణమస్తుగా సాయికి
శ్రీరస్తు ఆ శ్రీరస్తు సహస్రచంద్రోదయోత్సవంకు ఎనుబదొక్క వత్సరములు వచ్చినా
శ్రీరస్తుగా శ్రీకారం నా సాయిసుధా మాధురికి పద్దెనిమిది వత్సరాల వయస్సు యశస్సు గల ఆ కన్య పద్దెనిమిది భాగాల విభాగంతో
శ్రీరస్తుతో పాటు శభమస్తు ఎనుబదొక్క వత్సరాలు తిరుగబడితే పద్దెనిమిది వత్సరాల వరుడై సాయి కల్యాణమస్తు గావలెనన్నదే నా ఆకాంక్ష.

**క్రమ సంఖ్య : 449 ధారావాహిక సంఖ్య : 9377**

*సాయి తీరు తారుమారు కాదెన్నటికి అది వేలుపుల తేరు తీరు
సాయి తీరు తేరులోని లోకేశుని తీరు ఆ తీరు తీర్థం ప్రసాదం పంచే తీరు
సాయి తీర్థం అనగా అనంతలాటి మరిన్ని జిల్లాలకు నీరందించటం
సాయి తీర్థంతో పాటు పదార్థం పంచటం ఇది యథార్థం.





**క్రమ సంఖ్య : 450 ధారావాహిక సంఖ్య : 9378**

నేను నేలవిడచి సాము చేయుటలేదు సాయిని విడచి సాము చేయుటలేదు
సాయి సాయముతోనే సాహిత్యం సాగిస్తున్న, కాని సత్యంగా సాయిని విడచి సాముకాదు
ముఖ్యాంశాలు ఈ అంశాల్లో సాయి సాహిత్యాంశాలే సందర్భం పదబిందువులే కాని
పాదారవిందాల విందులతో పాటు పల్లవుల విందులు విరియింపజేస్తారు సాయి.

**క్రమ సంఖ్య : 451 ధారావాహిక సంఖ్య : 9379**

*అధికారాంతమున చూడవలె అయ్యగారి అవతారం
అధికంగా అద్భుతంగా ఆధ్యాత్మికాన్ని ఆరాధిస్తున్న సాయికి
అధికారాంతం ఉండదు ఆది, అంతం అన్నీ ఆయనకు సమానం
అధిపతి అవనికి సాయి అట్టి ఆ పతి సత్యానికి స్థపతి అసత్యాన్ని రూపుమాపే నృపతి
అధిక వ్యయప్రయాసలకోర్చి భారీ కార్యక్రమాలు జేసే శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా
అధికులమనరాదు అన్న ఆర్యోక్తిగా ఆయన ఎన్ని మంచి కార్యాలు జేస్తున్నా మౌనంగానే ఉంటుంటారు.

**క్రమ సంఖ్య : 452 ధారావాహిక సంఖ్య : 9380**

*పుట్టపర్తి విరాట్ ఎవరు? ఇంకెవరు? సత్యసాయి "భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి"
పుట్టపర్తికి ఆయన మామూలు విరాట్ కాదు విరాట్‌లకే విరాట్
పుట్టపర్తికి ఆయనే మూలవిరాట్‌స్వరూపుడు ఇది స్వగతం కాదు స్వాగతం కాదు
పుట్టపర్తికే కాదు పుడమికంతకు సాయియే మూలవిరాట్ అన్నది నేడు అవనికంతకు అవగతం అయినది.

**క్రమ సంఖ్య : 453 ధారావాహిక సంఖ్య : 9381**

*విశ్వామిత్ర సృష్టికాదు సాయిది
విశ్వాసం మిత్రత్వానికి మిశ్రమ స్పందనగా గాక
విశ్వాసం పరిపూర్తిగా పాదుకొల్పిన పవిత్ర క్రియకు
విశ్వమంతా విశ్వసించే విచిత్ర క్రియకు తార్కాణం సాయి.

క్రమ సంఖ్య : 454 ధారావాహిక సంఖ్య : 9382

*పక్వం అయినవారు పుడమిపై నేడు పర్తిప్రభువులొక్కరే
పక్వం పరిపక్వం పాకమునకు వచ్చిన పావన చరితుడు సత్యసాయి ఒక్కరే
పక్వంను నిక్కముగా చక్కగా చవిచూసినవాడు సాయి ఒక్కరే
పక్వంను పక్కదారులు పట్టించనివాడు అది గిట్టనివాడు సత్యసాయి ఒక్కరే.

క్రమ సంఖ్య : 455 ధారావాహిక సంఖ్య : 9383

*లోకమాన్యులు, త్రైలోకమాన్యులు, సప్తలోకమాన్యులు సాయి
లోపములేవి లేనివారు పాపములేవీ చేయనివారు సాయి
లోకేశులు ప్రపంచ ప్రసిద్ధులు పర్తి ప్రభువు సాయి
లోష్టములోనే నివశించే పాపభూయిష్టము కాని పలుకులనే ప్రవచించే వారు సాయి.

క్రమ సంఖ్య : 456 ధారావాహిక సంఖ్య : 9384

సైన్యం మోహరింపు ఇంపుకాదు సొంపుకాదు అది కవ్వింపే ఔతుంది
సత్యం, ధర్మం మోహరింపు మోహనం గాని మోసం, మోహం కారాదు
సత్యమేవ జయతేతో జనించిన వారు సత్యసాయి ఆయన నిత్యసాయి
ససైన్యం సస్యశ్యామలంను అడుగంటింపజేస్తుంది అడ్డగిస్తుంది శాంతిప్రక్రియను.

క్రమ సంఖ్య : 457 ధారావాహిక సంఖ్య : 9385

ఊరించే ఊర్వశి కన్నా, ప్రేమించే ప్రేయశి కన్నా
సాయములు చేసేటి సాయి ముందు వారంతా సున్నా
అవతారపురుషునిగా పేరెన్నికగన్న పర్తినాధునిలో
ఆధ్యాత్మిక అవధూత నవ దేవదూతగా విధాత సృష్టించె.

క్రమ సంఖ్య : 458 ధారావాహిక సంఖ్య : 9386

*పదివేల పాటలు పదిలం పర్తినాధునికి మరి పది పదుల పాటలైతే
పదిహేడవ భాగం పూర్తియై ఆ కీర్తిని సంపాదించేస్తుంది
పది సహస్రాలు పదిలమే ఇవి పదాల వ్యూహమేకాని పద్మవ్యూహంకాదు
పదివేల ఊహలతో ఊహాతీతంగా ఊరూరా పఠించుకొనేలాగున పూర్తిచేయగోరుతున్నా.





క్రమ సంఖ్య : 459 ధారావాహిక సంఖ్య : 9387

ఋతువుల మార్పుకు ఋజువులు కావలెనా?
వర్షిస్తే వర్షాకాలం, శీతలం వస్తే శీతాకాలం, వేడివస్తే వేసవికాలం
కాని సాయి సాయములకు ఋతువులు క్రతువులు అవుసరం లేదు
సాయి తలపే అన్ని ఋతువులు క్రతువులై క్రమ్మివేస్తాయి కష్టాలనన్నిటిని.

క్రమ సంఖ్య : 460 ధారావాహిక సంఖ్య :9388

సాయి ఒక ప్రేమ పారావారము, ప్రేమ పర్వతము, ప్రేమధామము
సాయి ప్రేమ ప్రేరణకు పేదలపై దయ కారణమా? భక్తులందరికి
ప్రేమను పంచు హృదయం కారణమా?
సాయిది ప్రేమావతారం ఆ అవతారపు రహస్యమే ప్రేమ ప్రేమ
సాయి జన్మ అందరికి క్షేమం పంచి క్షామం వంచే వసరైన జన్మ.

క్రమ సంఖ్య : 461 ధారావాహిక సంఖ్య : 9389

*జనం ప్రయోజనంకే సాయి ప్రభంజనం ఆ పరిజన బంధంకు నీరాజనం
అంజనం వేసి వెదికినా సాయిలాటివారు మనకు లభించరు
రంజనం సాయి జనంయెడ చూపుతారు ప్రేమ, సాయికి లేనిది గోరోజనం
సుజనం సుందర భావజాలం సాయినుండి జలం పొందినవారు అనంతగ్రామాలజనం.

క్రమ సంఖ్య : 462 ధారావాహిక సంఖ్య : 9390

కులముగూర్చి వ్యాకులము ఎందులకు?
జలమున్నగాని హలముకు పనిలేదు గాని జనులకు ఆపై బలమురాదు
గోకులములో సంకులసమరం సమసిపోయింది
దూలము ఇంటికి, దుకూలము ఒంటికి బలం, కులరహితం మతరహితం
సాయికి బలము అదే వారి కరవాలము.

**క్రమ సంఖ్య : 463 ధారావాహిక సంఖ్య : 9391**

*పుడమిపుత్రుడు, రైతుమిత్రుడు, పుట్టపర్తికి పాత్రుడు, అయిన సాయి
పుడమిపుత్రికగా మైధిలి పురుటినొప్పులు ఏవీ పడకుండానే జనించినది
పుడమిలో పురుషునిగా జనించి స్వగ్రామంలోనేయుండి మాతృదేవి కోరికతీర్చెను సాయి
పుడమిపుత్రి ఆనాడు అయోధ్యారాముని అర్ధాంగి ఆమె, నేడు పుడమి పుత్రపుత్రిక లందరికి సాయి జనకుడాయెను.

**క్రమ సంఖ్య : 464 ధారావాహిక సంఖ్య : 9392**

*మయూరి మేఘాలు పట్టినవేళ ఉత్సాహంతో నాట్యం జేస్తుంది విప్పిపురి
రైతు వత్సరాంతందాకా ఆహారధాన్యాలు నిలువఉంచుకొనే కొట్టం పేరు పురి
దుర్మార్గాలు, అన్యాయాలు జేసినవారు మరణానంతరం వెళ్లేది యమపురి
సాయి సాయములు అందినవారు అనుభవించి ఆనందించగ అపుడౌతుంది పర్తి వారి దృష్టిలో అలకాపురి
పేనుటపరిపక్వం అయితే ముప్పేటతాడుగ ప్రేమ, మమత, మహిమ సాయికి ఎక్కేదిపురి
చిన్ననాటినుండి మహిమలు చూపి అయ్యెను మాధవునిగా పర్తిపురి ద్వారకా పురి.

**క్రమ సంఖ్య : 465 ధారావాహిక సంఖ్య : 9393**

*కలం నా కలం హలమై సాహిత్యపొలం సేద్యంజేస్తుంది కుల కలకలం నాకు లేదు కలం కలకలం మాత్రమున్నది
కలకాలం కలకలం తప్పదు నా కలంకు, తప్పిది కాదు, తప్పేది కాదది నాకు
కలము నా కలము సాయిసాహిత్యాన్ని మండించే వాలమై ఖండించే కరవాలమై
కలము సాయికి కాంచన కావ్యమై అందరికది ఆలవాలమై అలరారుతోంది.

**క్రమ సంఖ్య : 466 ధారావాహిక సంఖ్య : 9394**

*మన మహాత్ముడు సాయి, మమతల మమకారం పంచే అధికారం ఆయనకున్నది
మనసున మంచి మమకారం మాత్రం అదే సూత్రంగా ఆ ప్రాకారం నిర్మించబడింది
మన మనసున్న మహనీయుడు మాన్యుడు, మానవాతీత మాధవునిగా ఆ ప్రకారంగానే
మన మాననీయ మహర్షి, రాజర్షిగా బ్రహ్మర్షిగా దేవర్షిగాను దైవకార్యాలు కావాలనే భక్తులకు పంచే శరపరంపరగా గల శరీరాకారం సాయిది.





**క్రమ సంఖ్య : 467 ధారావాహిక సంఖ్య : 9395**

*సాయి ప్రతిష్ఠకు కనిష్టమని, గరిష్టని లేదు
సాయి నిష్టకు సమిష్టి సంప్రదాయమే సంతుష్టి
సాయి నిర్ధిష్ట నిగమాగమనానికి అరిష్టం లేదు
సాయి అదృష్టం పరాకాష్టకుచేరి అరువదేడులైనా అదింకనూ పెరుగుతూనే ఉంది.

**క్రమ సంఖ్య : 468 ధారావాహిక సంఖ్య : 9396**

*మోక్షం సూక్ష్మం అంటారు కాని కాదది మోక్షం సూక్ష్మంతో రాదు మోక్షం
మోక్షం మోసుకువచ్చే వస్తువుకాదు మోక్షం, ముముక్షం అది ఎవరి సమక్షంలోను ఉండదు
మోక్షం మోక్షానికి  రావాలంటే సాయిలాటివారి ఆశీర్వాదంతో తక్షణం రావచ్చు
మోక్షం తక్కినవారికి అసాధ్యం సుసాధ్యాల సాయికే మోక్షం సాధ్యం అవుతుంది.

**క్రమ సంఖ్య : 469 ధారావాహిక సంఖ్య : 9397**

*ఉరికంబంకు గొంపోవు వానివద్దకు
ఉరికురికి వెళ్లి ఊరడించటం మాని ఉడికించటం మంచిది కాదు
ఉరి ఊరివానికని తెలిసి నరికినా పర్వాలేదని నవ్వటం సరికాదు
ఉరిశిక్షపడ్డవారినైనా దొడ్డవానిగ ప్రేమిస్తారు సాయి.

**క్రమ సంఖ్య : 470 ధారావాహిక సంఖ్య : 9398**

నా వ్యాపారానికి మూలధనం మామూలు జనం కాదు
మాన్యులైన ఉత్తములైన ఉర్విపుత్రులైన నా పుత్రులు ఇకనుండి పౌత్రులు
సాయి సామ్రాజ్యానికి సాయములకు మూలధనం ప్రేమ
సాయి సాధించిన సంపాదించిన సర్వసంపదల వెనుక దాగియున్నది
మమ మమకార మమత మహిమల మహోన్నత ధ్యేయం ఆ అధ్యాయమే ఆయన
ఆధ్యాత్మికంతో మేళవింపుజేసి సమపాళ్లలో  రంగరించిన రమ్యతే  ఆయన మూలనిధి.

క్రమ సంఖ్య : 471 ధారావాహిక సంఖ్య : 9399

ధరిత్రి చరిత్ర ధరిత్రికే ఎరుక తక్కిన వారికది చురక మరక అది కారాదు అరమరిక
సాయి చరిత్ర సాయికే ఎరుక మిగిలిన వారికెట్లు ఎరుక? ఎరుకకాదు అది ఏమరక
చెప్పినమాట అగు
నా చరిత్ర సాయికే ఎరుక, నా సాహిత్య చరిత్ర సాయికొక్కరికే ఎరుక,
సాయి సాయముల చరిత్ర ప్రజకెరుక, సాయి చేయబోవు సాయముల చరిత్ర
ఎవరికెరుక?

క్రమ సంఖ్య : 472 ధారావాహిక సంఖ్య : 9400

*వినుము వినుము విమల చరుతుని కమనీయగాథ వీనుల విందుగ
వినుము కనుము కనులకు పసందుగ పరసందులేవీ లేక పర్తినాధుని చరితం
వినుము త్వరితంగా ఆలశించిన ఆశాభంగం ఆపై శృంగభగం
వినుము విన్నవెంటనే కనుము పుట్టపర్తికి వెడలి సత్యసాయిని, కలుగు నీకు
సర్వ శుభాలపుడు.

క్రమ సంఖ్య : 473 ధారావాహిక సంఖ్య : 9401

*సాయి ఘనుడు కాని సోమరికాడు, వినుడు వీరుడు కాని వీగిపోయేవాడు కాదు
సాయి ధీరుడు, సుధీరుడు కాని సాధారణుడు కాదు
సాయి నాగరికుడు కాని అనాగరికుడు, అనామకుడు కాదు ఆయన ఆర్యసుతుడు
సాయి సర్వసంగ పరిత్యాగి త్యాగములే ఆయనకు పల్లవి నా పాటలకు సాయియేపల్లవి.

క్రమ సంఖ్య : 474 ధారావాహిక సంఖ్య : 9402

నరుడా? నారాయణుడా? మానవుడా? మాధవుడా? మీమాంసలు వాదోపవాదాలతో
కాలం వెళ్లబుచ్చవద్దు
నరుడే నారాయణుడుజేయు కార్యాలుజేస్తుంటే కాడా ఆతడు నారాయణుడు
మానవుడైనా మాన్యమైన మాధవ క్రియలు సలుపువేళ ఆతడే మాధవుడు
సాయి సాయములు చేయుటలో, ప్రేమలు పంచుటలో, మమతలు మహిమలు
చూపుటలో వేల్పులకన్న తీసికట్టు కాడు
అందుకే సత్యసాయి నర నారాయణ మానవ మాధవ చర్చనీయాంశం కాక
కార్యాలుసలిపే అంశమే అంకుశమైతే అదే పరిగణనలోకి తీసుకో!





క్రమ సంఖ్య : 475 ధారావాహిక సంఖ్య : 9403

నీవు వసించే నివసించే ఆరామంకు తగురీతిలో వెలుతురు లేకున్న వెతలపాలౌతావు
నీ గృహానికి కిటికీలు, గుమ్మాలకు ఉండవలసిన కొలతల్లో అవి లేకున్నా
అది చీకటి కొట్టంలా చీటికి మాటికి మార్పుచేయ సాధ్యంకాదు
అందుకే అందలమైనా అన్నివిధాల తగురీతిలో లేకున్న తగులబడిపోతుంది గాన
సాయిలా అన్నివిధాల వితరణ జేయువానికి వివరణలక్కర లేదు
కాని మనలాటి సామాన్యులకు అన్ని వాతావరణాలకు తట్టుకొనే ఆరామం అవుసరం.

క్రమ సంఖ్య : 476 ధారావాహిక సంఖ్య : 9404

ముదితకు ముద్దార ముద్దిడినగాని ముద్దు ముద్దు మాటలు పదాలు పల్లవులు రావు
పల్లవపాణి నా రాణి రాగరంజిత మోమును ఆ దరహాసమును ఆదరంతో అందినగాని
అచ్చమైన అక్షరాలు జవరాలు సరసకు వచ్చినగాని రావు పదాలు అందురు కొందరు
కాని నాకు సాయి తలపులు, భావములతోనే అన్ని అక్కరకువచ్చి అక్కున ఠక్కున
వచ్చి వ్రాలిపోతాయి.

క్రమ సంఖ్య : 477 ధారావాహిక సంఖ్య : 9405

శంభో శంకర శివశంభో శంకర అభయంకర
అరిభయంకర కాకున్నా ఉభయ కుశలోపరిగా పర్తి ప్రభువులు
పరిపరి విధాల పరవశంగా, విష్ణువుగా అవతారమెత్తి సాయి కాగా
బ్రహ్మాండంగా బ్రహ్మగా, బాబాగా బాహ్య ప్రపంచానికి
బాధలుబాపే బాబాగా ప్రసిద్ధిపొందుతున్నారు.

క్రమ సంఖ్య : 478 ధారావాహిక సంఖ్య : 9406

*మేధోమధనంగా సాయి సదనంలో సతతం సాయిసాహిత్యం సాగిస్తోంది నా కలం
మేధస్సు యశస్సుగా అదే శ్రేయస్సుగా సదస్సులో సరస్సులోని జలంగా నిశ్చలంగా
నిల్వ ఉంటున్నాయి
మేధస్సే మేతగా అదే రీతిగా రాయిగా పరాయిగా గాక పరువపు రాయిగా చకుముకి
రాయి మంటగా ఏ తంటా లేకుండా
మేధ, బుద్ధి జంటకవులుగా ఉన్న ఒంటిగానే నేనే నేస్తున్నా సాయిసాహిత్య వస్త్రాన్ని.

క్రమ సంఖ్య : 479 ధారావాహిక సంఖ్య : 9407

*ఉక్తులు ఉత్తమోత్తమ ఉక్తులు ఉచ్ఛరించేవాడు ఉర్విపై ఉన్న ఉదారి సత్యసాయి
ఉక్తులు ఉత్తి ఉక్తులు కావవి ఉత్తమ ఉక్తులు ఉగ్గుపాలతో ఉగ్గడించిన వాడు సత్యసాయి
ఉక్తులు ఉదారస్వభావానికి ఊడలువేసే ఉత్తమ ఉక్తులే ఉచ్వాస నిశ్వాసములు
విశ్వాసములు గల ఉక్తులవాడు సత్యసాయి
ఉక్తులు ఊసరవెల్లిలా రంగులుమార్చే ఉక్తులు కావవి, ఉర్వికే గర్వకారణం ఉన్నత
ఉక్తులు ప్రవహింపజేసేవాడు ప్రవచించేవాడు శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి
ఉక్తులు సాయి ఉక్తులు ఊదావర్ణం కాదు సాదాసీదా వర్ణంకాదు స్వేతవర్ణం
శాశ్వతవర్ణం కల్పించినవాడు సత్యసాయి
ఉక్తులు ఊదే ఉక్తులుకావు ఉదాహరణలుగా తీసుకోవలసిన ఉక్తులు అవి అతీతశక్తుల
సారాంశపు ఉక్తులుగా ఉంటంకించినవాడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 480 ధారావాహిక సంఖ్య : 9408

*దృష్టి నా దృష్టి సాయిసాహిత్యం నుండి మరల్చలేని అదృష్ట దృష్టి అదృశ్య దృష్టికూడ
దృష్టి సాయిసాహిత్య సువృష్టి కురుపించే సుమధుర సుందర దృష్టి, ఇది అందరి
దృష్టి అలరించిన శబ్దాలంకార దృష్టి
దృష్టి ఈ దృష్టికి దిష్టి తగులకుండా సాయియే తన దృష్టి ప్రసరింపజేసి రక్షిస్తుంటారు
దృష్టిమాంధ్యం నాకు రాకుండా ఏ ఇతర ద్రష్టల దృష్టులు సోకకుండా సాకుతుంటారు
సాయి.

క్రమ సంఖ్య : 481 ధారావాహిక సంఖ్య : 9409

*కార్తులు మూర్తీభవిస్తేనే అవని సస్యశ్యామలంగా ఉంటుంది.
కార్తులు కాలదన్నితే కాలుని కార్యాల కదలికలు ఎక్కువౌతాయి
కార్తులు కారిపోతే మనం నీరుగారి పోవలసి వస్తుంది
కార్తులెట్లున్న సాయి ప్రాంగణం మాత్రం పరవశంగా పచ్చగా
ఏ లోటులేకుండా నడయాడుతూనే ఉంటుంది.





క్రమ సంఖ్య : 482 ధారావాహిక సంఖ్య : 9410

నాణెంకు నాణ్యం అక్కరలేదు అది ఎగురవేస్తే పడేవైపే ప్రాణం
బొమ్మ పడితే అదృష్టం బొరుసు పడితే దురదృష్టంగా భావిస్తారు
బాబాగారికి బొమ్మైనా, బొరుసైనా ఇరుసులాటిదే వారికి ఏదైనా సమమే
దమ్ముగలవారు దుమ్మునైనా దమ్మజేసి తమ్ముతాము నిరూపించుకొంటారు.

క్రమ సంఖ్య : 483 ధారావాహిక సంఖ్య : 9411

*మనిషికి తీరుబాటు చేటు, చేతినిండా పనిలేకున్న అది నగుబాటు
మనిషికి విశ్రాంతి అవుసరమే కాని మించిన విశ్రాంతి అవుసరం లేదు
మనిషి ఆకారంలో ఉన్న సత్యసాయి దినం ఎన్నిగంటలు కష్టపడతారో తెలిస్తే ఆశ్చర్యం
కలుగుతుంది
మనిషి కాని, మాధువుడైనా కాని, దేవుడైనా కాని పనిలేకున్న దెయ్యాలతో సమం.

క్రమ సంఖ్య : 484 ధారావాహిక సంఖ్య : 9412

*కులకాంతకు వెలకాంతకు ఉన్నంత వ్యత్యాసం సత్యసాయిబాబాకు తక్కినబాబాలకు
ఉన్నది
కులము ఏ కులమన్నది కాదు నా వ్యాకులము, కలకలము
కులము కులీన కులము కావలె అదే రావలె రాకేందునిలా చల్లని కులము కావలె
కులము నాది సాయిసాహిత్యం నెరపే కలముకులము పొలము హలముకులము నాది.

క్రమ సంఖ్య : 485 ధారావాహిక సంఖ్య : 9413

*కృషితో నాస్తిదుర్భిక్షం, కృషి ఋషి నాకు కృప
కృషి ఉన్న ఋషి అక్కరలేదు కృషి శేముషి నాకు
కృషికి కట్టుబడతాను కృషి కులదైవం నాకు
కృషికి మించిన దైవం లేదు నాకు, కృషి కన్నా ఏ విశేషం సున్నా నాకు
కృషి కురుక్షేత్రం కాదు నాకు, కృషి కృషీవలం నాకు
కృషి సాయిసాహిత్య కృషి చేజేతుల సాగించే కృషి నాకు.

**క్రమ సంఖ్య : 486 ధారావాహిక సంఖ్య : 9414**

ఎక్కువ తినకు, ఎక్కడ ఎక్కువ వినకు, కనకు
కనుక సాయినే కనుము, సత్యసాయి చెప్పేదే వినుము
వినదగు నెవ్వరు చెప్పిన అన్నారు అందు సాయి చేప్పేదికూడ విని
నీవే నిర్ణయించుకో మంచిని సాయి చెప్పేది చేస్తారు చేసేదే చెపుతారు
చెప్పకనే కూడ మంచిపనులు చేస్తుంటారు చేస్తామని చెప్పి చేయనివారి కన్నా
ఎన్నోరెట్లధికం సాయి సేవలు ఆ సేవనాలు వాయనాలు.

**క్రమ సంఖ్య : 487 ధారావాహిక సంఖ్య : 9415**

గున్నమావి వద్దకు వెళితే గుండ్రని మామిడిఫలాలు లభించవచ్చు
ఎండమావి వద్దకు వెళ్లి ఎన్నాళ్లు వేచి చూచినా అట అమృతం దొరకదు
అమాయకుడా!
అందుకే గున్నమామిడి వంటి సత్యసాయి వద్దకువెళ్లు గాని
ఎండమావిలాటి తక్కిన బాబాలవద్దకు పోయి మోసపోకు.

**క్రమ సంఖ్య : 488 ధారావాహిక సంఖ్య : 9416**

*వాలికి వరమున్నది వైరివారు ఎదురుబడి సమరం చేయునప్పుడు
వారి బలంలో సగబలం తనకు సంక్రమింపవలెనన్నది వాలి వరం
వాలికీ వివరములకన్న ఆ వరమే ముఖ్యం ఆయనకదే ప్రాముఖ్యం వాలికి వాలమే
బలము
వాస్తవం సత్యసాయికి, అపనమ్మకం గల భక్తులు అర్ధ అపనమ్మకంకన్న సాయికి
సాయములే బలము
వారి వారి పూర్తి అపనమ్మకం అదృశ్యమైపోతుంది ఆ దృశ్యం అంతటి అపురూపమైనది
వామనుడేయైనా సాయి మనం మనం కావటం ఖాయం కాదిది అసత్యం.

**క్రమ సంఖ్య : 489 ధారావాహిక సంఖ్య : 9417**

అత్యంత విలువైనది వివాహం ఆలుమగలుకు వివాహంతో ప్రారంభమౌతుంది
వైవాహిక జీవితం సతీపతులుగ జీవిత సమరం సాగించే సుదినం
ఆ దినం సతీసఖులది పావన పారిజాత జాతకములు కావలెగాని పారిపోయే
జాతకము కారాదు
అందుకే సత్యసాయి సాంగత్యం పారిజాత జాతకముకాని పారిపోయే జాతకము కాదు.





**క్రమ సంఖ్య : 490 ధారావాహిక సంఖ్య : 9418**

స్వర్గానికి నిచ్చెన వేయవద్దని జరుగని పనులగూర్చి పలికేటపుడు చెబుతారు
అచ్చుటకు నిచ్చెన అందుతుందా నిచ్చెనవేసి స్వర్గాన్ని అందుకోవటం అవివేకం కాదా!
ఆలానే సాయి నిను సాకగవలెనంటే ఆయన్ని మనసా! వాచా! వాంఛించు
ఆపై ఆయనే ఏ నిచ్చెన అక్కరలేకుండా దిగివచ్చి నిన్నాదుకొంటాడు.

**క్రమ సంఖ్య : 491 ధారావాహిక సంఖ్య : 9419**

నే లిఖించే సాయిసుధా మాధురి గీతాలు అవి అనంతగీతాలు అక్షయగీతాలు
ఆ గీతాలలో సాయిగీత గోచరిస్తుంది పరికించంగ పరికించంగ
అవి సాయికే అన్వయం తక్కినవారికి అనన్యంకాదు అన్యోన్యము కాదు
అనిర్వచనీయము కాదు
అందున్నది సాయి అంతరంగం ఆత్మరంగం ఆప్యాయతల రణరంగం ప్రేమ
మమతల మహిమల శ్రీరంగం.

**క్రమ సంఖ్య : 492 ధారావాహిక సంఖ్య : 9420**

కట్టుకున్న కాంత చెట్టుకున్న కాయ పదిలం అవి వదలం అంటాయి
ఆకట్టుకున్న కాంత అత్యంత ప్రమాదం, ఆ చెట్టుకున్న కాయను క్రిందకుదింపితే
ప్రమోదం
ఒట్టుపెట్టి బొట్టుపెట్టి పిలిస్తే రారు బాబా ఆర్ద్రతనిండిన మదితో, హృదితో పిలిస్తే
వద్దన్నా వచ్చివ్రాలతారు నీమ్రోల ఏ వేళనైనా ఎన్నడైనా ఎక్కడైనా సత్యసాయి.

**క్రమ సంఖ్య : 493 ధారావాహిక సంఖ్య : 9421**

*విశాలమైనది విశ్వం, విశ్వసించదగ్గది విశ్వం
విశ్వసించదగనివిన్ని కొన్ని ఉంటున్నాయి విశ్వంలో
విశృంఖలంగ ఎదిగిన కొన్ని వృక్షములు కాయలీయవు అది తెగులు
విమల చరితుడైన సాయి అందుబాటుననున్న దర్శనంకు వెళ్లని
వానిది బద్ధకమే కాదు బద్ధవిరోధి అని కూడ అనుకోవచ్చు.

**క్రమ సంఖ్య : 494 ధారావాహిక సంఖ్య : 9422**

*బాబాతో బాంధవ్యం భార్యాభర్తల బాంధవ్యం కాకున్నా
బాబాతో బాధ్యతల బాంధవ్యంగానే ఆ బాంధవ్యం సాహిత్య బాంధవ్యంగా సాగుతోంది
బాబాతో భారత, భాగవత, రామాయణ, సాయిరామాయణ బాంధవ్యంగా
పరిఢవిల్లుతోంది
బాబాతో బాదరబందీలేవీ బాహ్యానికి లేకున్న అంతరంలో నిరంతరం నను బంధించిన
బాంధవ్యం కొనకంటే సాగుతూనే ఉంటుంది.

**క్రమ సంఖ్య : 495 ధారావాహిక సంఖ్య : 9423**

*గుర్రుపెట్టి నిద్దురపోదు నా బుర్ర, పోయినా ఓవేళ నా హృది మది
గుర్రుగా జూచి బుర్రను బ్రద్దలుగొట్టి మరీ లేపుతుంది
గుర్రుపెట్టి నిద్దురపోయే హక్కు నీకు లేదు సాయినిగూర్చి నిర్దుష్ట పదివేల
పద్దియములు పూర్తి అయ్యేవరకు అంటుంది
కర్రుగా నాగలికి పదాలు హలముకు అంటుకు పోయి సాయిపాదాల మ్రోల
వ్రాలేవరకు నా బుర్రకు విశ్రాంతిలేదు రాదు.

**క్రమ సంఖ్య : 496 ధారావాహిక సంఖ్య : 9424**

సాయి చేయు సర్వ సహాయకార్యక్రమాలకు ఆయనే పూర్తిస్థాయి కర్తృత్వం నేతృత్వం
వహిస్తారు
అందున ఆదమరుపు ఉండదు ఎందున మరుపులేని మహామనీషి సత్యసాయి
చిన్న విషయాలనుండి సన్నగా చిన్నగా గాక మిన్నగా మన్ను మిన్ను వరకు
గ్రహించుకొని ఆగ్రహాన్ని ఆవలకునెట్టి అందరిని ఆదుకొంటారు సాయి.

**క్రమ సంఖ్య : 497 ధారావాహిక సంఖ్య : 9425**

ఏమి ఈవింత సాయిసాహిత్య సంతలో సుంత కూడ వెనుకాడవద్దు ఆ సంతలో
పసరములతో పాటు పదాలు లభిస్తాయి కాంచన కావ్యపు కాయగూరలతో పాటు
పాలు పెరుగులాటి మురిపాల పల్లవులు ముసురుగొన్న ముముక్షపు మాటలు
మూటలు మూటలు లభ్యమౌతాయి సభ్యతల సభాప్రాంగణపు సౌలభ్య సౌరభ సుర
అక్షరాలు అనేకం అందుకోవచ్చు.





**క్రమ సంఖ్య : 498 ధారావాహిక సంఖ్య : 9426**

ఎవరైనా ధీరులు, శూరులు కావలెగాని క్రూరులు కారాదు
కూరగాయలువారు కారాదు కురుచబుద్దులువారు కారాదు
ఖర్మసిద్ధాంతం నమ్మితే ధర్మసిద్ధాంతం సైతం నమ్మాలి
మర్మసిద్ధాంతం మంటల్లో కలపాలి
సత్యసాయి ధీరులే కాదు, ఖర్మ ధర్మ సిద్ధాంతాలనే కాక,
సాయములతోనే స్వర్గమనేమాటను మరువని వారు.

**క్రమ సంఖ్య : 499 ధారావాహిక సంఖ్య : 9427**

*ముఖ్యమంత్రి ముఖ్య కార్యక్రమం రైతులను, రైతుకూలీలను, నిరుద్యోగులను,
విద్యార్థులను, మహిళలను, దళితులను ఆదుకోవటం
ముఖ్యమైన మన సత్యసాయి ముఖ్యకార్యక్రమం జనులకు జలార్తులకు సాయములు
చేయటం, సందర్భానుసారం ఆధ్యాత్మిక సమరం సాగించటం
ముఖ్యంగా మహిమలు, మమతలు మహికి ప్రసాదించటం ఉదయసంధ్యలు భజనలు
చేయటం
ముఖ్యంగా ప్రవచించేది ప్రేమ ప్రేమ ప్రేమపారాయణం అదే సాయిరామాయణం.

**క్రమ సంఖ్య : 500 ధారావాహిక సంఖ్య : 9428**

ఎద్దుకన్నంత కన్నుండవచ్చు, ఏడడుగుల ఎత్తుండవచ్చు
ఐరావతమైనా హైరానపడరాదంటే ఒంటరివాడైన సాయిలా సాయములెవరితరం?
ఔను అంతటంతటి కన్నులున్నవారు ఎత్తున్నవారు ఎత్తులు వేయవచ్చుగాక
అందరికి సాయిలా మంచి పనులుజేయ సమకట్టగలరా! వారు? ఆః ఎవరేమనుకున్నా!
చేస్తామన్నా! సాయిలా చేయలేరన్నది చేదు నిజం.

**క్రమ సంఖ్య : 501 ధారావాహిక సంఖ్య : 9429**

*కలకంటి కంట, కర్షకుల కంట కన్నీరొలకరాదు పన్నీరేకాని
కలకలం రేపితే కలకాలం ప్రభుత్వాలు మనలేవు
కలనైనా ఇలనైనా సాయిని నమ్మినవారి కంట కన్నీరొలకదు
కలమును నమ్మిన నేనున్ను ఎన్నడు సాయిసాహిత్యంలో ఓటమి చవిచూడలేదు.

క్రమ సంఖ్య : 502 ధారావాహిక సంఖ్య : 9430

*ద్రవ్యం, కావ్యం ఏదికావలెనన్న కావ్యమే నాకు అధిక ప్రాధాన్యం
ద్రవించే మనసున్నవారు ధనం కన్న కావ్యంను ఆరాధిస్తారు
ద్రష్టలైనా నికృష్టులైనా ధనాన్ని ఆశిస్తారు పోషిస్తారు నే మాత్రం కావ్యాన్నే అభిలషిస్తాను
"ద్ర"ముద్రలే సాయిసాహిత్యంలో నాకు ముముక్ష ముద్రలై ముద్రపడిపోయాయి
ద్రవ్యోల్బణం అట ఎన్నడు లేదు రాదు అది ద్రవ్యారామం ద్రాక్షారామం
"ద్ర" నిద్ర నిర్నిద్ర క్షుద్ర భద్ర భాద్రపద మాసమైనా అట వర్షాలు తగుమాత్రం
భక్తికిలేదు పరిమితి అది భక్తిమిత్ర.

క్రమ సంఖ్య : 503 ధారావాహిక సంఖ్య : 9431

*పూర్వం అపూర్వం సర్వం స్వర్ణమయం సముంచితం
పూర్వం గర్వం తక్కువ నిగర్వం ఎక్కువ నియంతలు తక్కువ
పూర్వం పూర్ణకుంభంతో దైవసన్నిధినే పెన్నిధిగా భావించేవారు భక్తులు
పూర్వం కన్నా నేడు ఒక్క పుట్టపర్తియే సర్వాభరణ శోభితమై ఆధ్యాత్మికంతో
అలరారుతోంది.

క్రమ సంఖ్య : 504 ధారావాహిక సంఖ్య : 9432

అలమేలుమంగ అలిగితే ఏడుకొండలు మునుగంగకుండునా, శివగంగ
శివమెత్తితే మంచుకొండలు విరగంగకుండునా
చూడంగ చూడంగ తిరుగంగ పరువపు గంగగ గలగల పారంగ
వేగంగ సాయిగంగ అనంతలో అనంతంగ మ్రోగంగ అది తిరుగులేని గంగగ
సాయి సాయముల ప్రక్షాళనజేసే పాయస గంగగ అందు మునుగంగ అది
మునిగంగ.

క్రమ సంఖ్య : 505 ధారావాహిక సంఖ్య : 9433

సాయి స్వపక్షమైతే విద్రోహి విపక్షమై నన్ను ద్రోహియన్న నే దేహియనను
ద్రోహివౌతావు స్వపరభేదములు లేకపోతే పక్షపాత రహిత ద్రోహివౌతావు
తారతమ్యములు లేని ద్రోహివై తాదాప్యమే పొందిపోతావు అందున అందుకే
సత్యమైన నిత్యమైన సాయి సమక్షం జేరిపో ద్రోహాలన్ని దహించుకు పోతాయి.





క్రమ సంఖ్య : 506 ధారావాహిక సంఖ్య : 9434

నాలో నిద్రాణమైయున్న సాహిత్యశక్తిని మేలుగొలిపి మేలుజేశారు సాయి
పరిమితిలేని అపరిమిత సంఖ్యలోను సఖ్యతలోను ముఖ్యతలోను ముముక్షంలోను
రాశి వాశిలోను వాశికెక్కులాగున అనుగ్రహించి అనుంగుభక్తుని జేశారు నను సాయి
దానితో నాకు ఎనలేని కీర్తి ప్రతికార్తిలోను కారిపోయేలా వాత్సల్యంతో ఒసగి నను
దీవిస్తున్నారు సాయి.

క్రమ సంఖ్య : 507 ధారావాహిక సంఖ్య : 9435

వగలాడి పగలపడినవ్వితే పల్లేరుకాయలు గ్రుచ్చినట్టుంటుంది
పతివ్రత పరిహసించినా పావన ప్రసూనాలు ప్రసవించినట్టు, ప్రవచించినట్టు ఉంటుంది
పర్తినాథులు తిట్టినా కొట్టినా కొడిగట్టిన దీపం కూడ దివ్యంగా వెలిగినట్టుంటుంది
సాయి సహచర్యం దైవంతో సహపంక్తి భోజనం చేసినట్టుంటుంది, సత్య ప్రేమలతో
సహజీవనం నెరపినట్టుంటుంది.

క్రమ సంఖ్య : 508 ధారావాహిక సంఖ్య : 9436

సందు సందుల విందులు విందారగిస్తే మందగిస్తుంది ఆకలి
అవి పసందులైన విందులుగా, వియ్యాలవారి విందులుగా కావలెగాని
కయ్యాలవారి విందులు కారాదు కనువిందు వీనులవిందుగా కావలె ఎన్నటికి
సాయి ఇడే విందు ఆధ్యాత్మికవిందు ప్రేమవిందు, మమత, మహిమవిందు కడకది
"గోవిందు".

క్రమ సంఖ్య : 509 ధారావాహిక సంఖ్య : 9437

*వ్రతి ప్రసవం ప్రహసనం కాదు కారాదు, పరిహాసమూ కారాదు
ప్రపంచంలో ప్రతి పరిమళం గరళం కారాదు మరాళమై నవ వైదిక నృత్యం చేయవలె
ప్రగల్భాలు వద్దు గబ్బిలాలులా తలక్రిందుల వ్యవహారము వద్దు అది కాదు ముద్దు
ఏ ప్రొద్దు
ప్రచండంగ సాయములు చేయుము సాయిలా ఆపై అదే నిను రక్షించు నీకదే
శ్రీరామరక్ష.

క్రమ సంఖ్య : 510 ధారావాహిక సంఖ్య : 9438

*రాక్షస సంహారంజేసే అలనాడు అయోధ్యారాముడు
రాక్షస గుణ సంహారం జేస్తున్నాడు నేడు సాయిరాముడు
రాక్షస ప్రవృత్తులవారిని వారి నా వృత్తులనుండి వృత్తమునుండి
తరలించ సమాయత్త మౌతున్నాడు సాయి
రాక్షసం ముద్రారాక్షసం లేకుండా నా సాయిసుధా మాధురిలో
చేయమని సాయిని అర్థిస్తున్నా.

క్రమ సంఖ్య : 511 ధారావాహిక సంఖ్య : 9439

సాయి సాంగత్యం సాపత్యంలేని సాహిత్యంగా ఉన్నది కాని
సాయి ప్రాంగణం ఏ సమర రహస్యంలేని నిశ్చల సచ్చీల ఉచ్చల జలజాతం
సాయి ప్రశాంతి నిలయం ప్రగల్భాల ప్రాంగణం కాదు అది ప్రచ్ఛన్న పరోక్షాల
పుణ్యక్షేత్రం
సాయి సారస్వతం మతసారస్వతంగా మిత మమతలుగాక అమిత మమతల,
మహిమల మహిగా వన్నెకెక్కినది.

క్రమ సంఖ్య : 512 ధారావాహిక సంఖ్య : 9440

ఓ పూవుపూసింది, తొలి వాన చినుకుతో పుడమి పులకించింది, ఓ విత్తు మొలకెత్తింది
ఇవి ప్రకృతి చర్యలు
ప్రతి దినం పుట్టపర్తిలో మాత్రం సాయి దర్శనం, ఉదయసంధ్యల్లో భజనలు
భక్తులకు మహిమలు, మమతలు, విబూది, పసిడి వస్తువులు సృష్టి,
ప్రేమసువృష్టి ఇవి అరువదేడుల నుండి పర్తిలో మారని దినచర్యలు.

క్రమ సంఖ్య : 513 ధారావాహిక సంఖ్య : 9441

*సౌశీల్య సౌలభ్యాల సంపద సాయి సంపద
సౌమనస్సుల ఆశీస్సుల యశస్సుల యశోధరుడు
సౌగంధ సునందనల సత్యసాయి నందనుడు
సౌభాగ్య సంవిధానాల సంతుష్టాంతరంగుడు మన సత్యసాయి.





క్రమ సంఖ్య : 514 ధారావాహిక సంఖ్య : 9442

*దేవుళ్లకు ద్వంద్వ ప్రమాణాలుండవు, ప్రణామాలు ఉండవు, ప్రయాణాలు ఉండవు,
ప్రణయాలు ఉండవు
దేవుళ్లుగా రాముళ్లుగా సాయిరాముళ్లుగా వేలుపులుగా ఉన్నవారు వేసారటం ఉండదు
దేవుళ్ల దేవుళ్లే, దెయ్యాలు దెయ్యాలే కయ్యాలే వాటికి ఆహారం, దినచర్య
దేవుడైన సాయి డెబ్బదేడులవాడు ఎన్నడు ఏమరపాటులేక ఉలికిపాటు లేక
భక్తులకొరకు పాటుపడుటే ఆయన ధ్యేయం.

క్రమ సంఖ్య : 515 ధారావాహిక సంఖ్య : 9443

కొన్ని ప్రభుత్వాలు పల్లెటూళ్ల ప్రజాప్రతినిధులకు నిధులు విధులు విదల్చటం లేదన్న
వాదు అపవాదు ఉన్నది
కాని సాయి కార్యకర్తలకు విధులు నిధులు లోటు లేదు అక్కడ అందరు అందులో
రాటుతేలిన వారే
వారు నిర్దుష్ట నిశ్చల, నిర్మల, నిర్మమతల, నిగమాగమన ఆగమనంతో అడుగులు
వేస్తుంటారు
అట్టివారికి విధులు నిధులు లోటులేదు పాటు సాపాటులతో పాటు పడుతుంటారు.

క్రమ సంఖ్య : 516 ధారావాహిక సంఖ్య : 9444

*ప్రణుతి ప్రణుతి ప్రణుతి, పరిణితిగల ప్రణుతి, పర్తిప్రభువులకు ప్రణుతి
ప్రత్యేక పదాల ప్రణుతి, ప్రత్యేక పల్లవుల ప్రణుతి, ప్రభవించే పరిపరివిధాల ప్రణుతి
ప్రభవ, విభవ విభూతుల ప్రణుతి ప్రశ్నించ వీలుకాని ఆ వాలులేని ప్రణుతి
ప్రభువు అసలు నాకు పర్తి ప్రభువే, ఆ ప్రభువుకే ప్రణుతి ఆప్రణుతి వినుతికెక్కిన
ప్రణుతి.

క్రమ సంఖ్య : 517 ధారావాహిక సంఖ్య : 9445

*సంగరము సాగిస్తున్నారు సాయి ఉంగరములిడి తన చుట్టూ త్రిప్పుకొంటున్నారు
సంగరము సాహిత్యసంగరము ఆధ్యాత్మిక సంగరము బంగారము
సంగరము సస్యశ్యామల విమలతత్తుల్య సంగరము అది గురుతర బాధ్యతల సంగరము
సంగరము సంగీత సాహిత్యాల సంగరమునకు శ్రీకారంచుట్టిన ఆ సంగరము ఆనంద
సంగరము.

క్రమ సంఖ్య : 518 ధారావాహిక సంఖ్య : 9446

శంఖ చక్రములకు వంకరలేల పెట్టెదవు వందలుగా, మందలుగా
శంఖ చక్ర గదాధరుడు గరుడవాహనుడు వామనుడైన విష్ణువును సైతం
సందేహించ బూనటం బూటక క్రియకు బాటలేయుట కాదా!
సత్యసాయిని విమర్శించేవారు తమ్ముతాము విమర్శించుకొన్నట్టే.

క్రమ సంఖ్య : 519 ధారావాహిక సంఖ్య : 9447

*సాయిసాహిత్య గంగ సాగు గంగగా సాగంగ
సానబట్టిన సోనబెట్టిన పద పల్లవుల సాహిత్యగంగ
సామవేద సాగర సంగమంగా సాగించే సాయిసాహిత్య గంగ
"సా"పదనిస పద పదములే పరమపద పదములుగా సాగే గంగ నా గంగ.

క్రమ సంఖ్య : 520 ధారావాహిక సంఖ్య : 9448

*భూమికి భూమిక ఏమిటి ఎక్కడ? అది భూలోకంలో సర్వంచూపుటే భూమి భూమిక
బాబా భూమిక ఏమిటి? బాబా బాబాయి బాబోయి అనని బోయిగా భక్తులమోయు భూమిక
సాయి భూమికకు భూమిక ఏమిక అనుకొంటున్నావు లేమికి లేతకిరణమై, శ్వేత కిరణమై, శాశ్వతలేమిని లేదనంగచేయుట భూమిక
సత్యసాయి సత్యధర్మ ఋజువర్తనాల వర్తనంలో వలయాకారం సాగించే వజ్రభూయిష్ట నిర్దుష్ట భూమిక.

క్రమ సంఖ్య : 521 ధారావాహిక సంఖ్య : 9449

*ప్రత్తికి ప్రతిపత్తి వస్త్రం, ప్రత్తిసేద్యంకు ప్రతిపర్తి సేద్యకారుడు
ప్రత్తిచేను చీడలబారిన పడితే రైతుకు నష్టంవచ్చి నశించి కృశించిపోతున్నాడు
ప్రత్తిరైతు జడివాన జాడకోసం కన్నులు కాయలు కాసేలా ఎదురుతెన్నులు జూస్తున్నాడు
ప్రత్తిమాట నాకు తెలీదు కాని పర్తిని నమ్మిన వారికి మాత్రం ఏ లోటుపాటు లేక పాటుపడనక్కరలేకనే సాపాటు సాగిపోతోంది.





క్రమ సంఖ్య : 522 ధారావాహిక సంఖ్య : 9450

*పర్తిప్రభు ప్రబంధమే పరిజన బంధం పురజన ప్రాభవము నాకు
పర్తికి అనువర్తిని అనుంగుమూర్తిని అపురూప ఆర్తిని కలికితురాయి కీర్తిని
పర్తిలో పావన పవనం పదాలతో వీచింపజేసే వీచికనే కాని కాను మరీచికను
పర్తి పరమ ప్రదీప పరవశ పరమపద ప్రదేశానికి మాట బాట బావుటాలెగురవేసే పూదోట ప్రతిపూట.

క్రమ సంఖ్య : 523 ధారావాహిక సంఖ్య : 9451

*నేడు తెలుగు తేజం ఎవరు? ఇంకెవరు వారు పర్తిలోని సత్యసాయి
నేడు తెలుగు బీజం ఎవరు? ఇంకెవరు వారు ఏ భేషజం లేని సత్యసాయి
నేడు తెలుగు వెలుగు ఎవరు? వారు పర్తిలోని సత్యసాయి
నేడు తెలుగు ఆధ్యాత్మిక వీరుడెవరు? వారు పర్తిలోని సత్యసాయి.

క్రమ సంఖ్య : 524 ధారావాహిక సంఖ్య : 9452

*వృద్ధాప్యం వృద్ధిలో ఉన్నా తాదాప్యంలో తరుగుదల లేదు సాయిలో
వృద్ధుడువే కావచ్చు ఆధ్యాత్మిక వృద్ధుడవే కావచ్చు కాని ఉత్సాహంలో బాబా బాలుడు
వృద్ధత్వం సత్యంగా సత్యసాయిని ఏమీచేయలేక చతికిల బడుతోంది
వృద్ధ గౌతమిలా వృద్ధ పర్తిపతికి చితికి చేరేవేళకైనా చితికిపోని చిత్రపుమనీషి సాయి.

క్రమ సంఖ్య : 525 ధారావాహిక సంఖ్య : 9453

*నా భాషాజాలము, భావజాలము బాబా జాలముతో ముడిపడేయున్నది ముముక్షానికి చేరువ కాబోతున్నది
నా భాషకు గోషా లేదు ఘోష లేదు అది శిరీషకుసుమంలా మృధుత్వంతో అలరారేదే కాని ఏ అలజడి లేనిది రానిది
నా భాషకు ఏ భేషజము లేదు దానికి బీజము తేజము పర్తి విత్తనమే ప్రవర్తనము అదే ఋజువర్తనము
నా భాషా భాగ్యం బాబా బాబాయి ఒసగి పొసగింపజేసిన సౌలభ్య అభ్యాగత అభ్యుదయ కావ్యకేతనం అదే నాకు జయకేతనం.

క్రమ సంఖ్య : 526 ధారావాహిక సంఖ్య : 9454

*సర్వులకు ఎంతో క్షేమం అన్ని వేళల సాయి సమక్షం
సర్వకాలాలు చేస్తారు సాయి భక్తులందరికి సుభిక్షం
సర్వ సర్వత్రా అందరు ఆశించేది వారి చెంత ముముక్షం
సర్వసాధారణంగా వారి వద్ద ఉండదు ఏ విధ ప్రతిపక్షం
సర్వకాల సర్వావస్థల్లోను రాణించేది అట ఆత్మీయ స్వపక్షం
సర్వస్వం సాయికి బాలబాలికలే వారికోసం తెరచి ఉంటుంది వారి హృదయ గవాక్షం.

క్రమ సంఖ్య : 527 ధారావాహిక సంఖ్య : 9455

నెమలి-ఈక అందం ఆస్వాదించను నేనని అంటాడు ఓ అర్భకుడు
నమలితే నమలాలిగాని కోడిపీక నెమలి-ఈక కాదని నీళ్లు నములుతాడు
మేఘావృతం అయిన ఆకాశాన్ని వీక్షించి పురివిప్పి నాట్యంజేసే మయూరి అందం
కళ్లుండి అంధుడైన ఆ అర్భకునికి అర్చనలు అక్కరలేదు ఆహారం ఆరగించుటే ముఖ్యం
సాయి సత్యసాయి సత్యంగా అనునిత్యం ఉభయ సంధ్యలు చేయించే భజనలేల అనే అనామకులకు సమాధానం ఎవరు చెపుతారు?
అందుకే మాంసాహారం మరిగినవాడు మరులుగొన్న వానికి నెమలి అందాలు అందుకోడు పరుగుపందాలే వాని ధ్యేయం.

క్రమ సంఖ్య : 528 ధారావాహిక సంఖ్య : 9456

నా పూర్వపుణ్యం ఫలితంగా పుట్టపర్తిలో పూవునై పూచాను
ఆ పూవు పుప్పొడిగా, కాయగా మారిందిగాని పండుగా పండలేదు
ఆ పండు పండురోజు పండగ నాకు అంతవరకు నా జన్మ దండగగా భావిస్తాను
ఆ భూమికి పదాల ఎరువువేసి పల్లవుల ఫలాలు పండిస్తాను
నాకై నేను ఎరువు అరువు తీసుకోను ఎవరివద్ద అవి నా సొంతపదాలు భావాలవి అని
ఆ భావాలు బాబావారికి మాత్రం సొంతం అని మాత్రం చెప్పగోరుతున్నా.





క్రమ సంఖ్య : 529 ధారావాహిక సంఖ్య : 9457

మగువ మగనితో మనుగడ సాగించటమంటే మొగసాల కొడిమలయందలి యానక దుందుభి నిస్వనముల
భయానక మ్రోతలా ఉంటుంది కొందరికి కాని మరికొందరికి బాబా
భక్తి భజనల భాగ్యంగా అగుపిస్తుంది వినిపిస్తుంది విస్తుపోవటం అపుడు మన వంతు
అందుకే ఏదైనా నీవు అన్వయించుకొనే విధానంలోనే ఉంటుందన్నది ఉవాచ.

క్రమ సంఖ్య : 530 ధారావాహిక సంఖ్య : 9458

పర్తిలోని సాయిని త్రిలోకపూజితుణ్ణిగా జేసినశక్తి అది ప్రేమ
అది తిలకించి పరాజితుణ్ణి చేయ పదుగురు ప్రయత్నిస్తున్నా
వారి ఆటలు ఆ పాటలు పారవు వారి కెన్నటికది నెరవేరదు
నేను మాత్రం అట్టివారికి బుద్ధివచ్చేలాగున నీ మహిమలు
పాటల రూపంలో పదివేలు రచించి రుచించేలా వారికి కను విప్పుకలిగేలా
"శ్రీ సాయిసుధా మాధురి" కావ్యం లిఖించి ఈ పృథ్వికి పంచుతున్న
అన్నమాట నిలబెట్టుకొనే వాణ్ణి కాని కడలికెరటంలా వచ్చి వెనక్కు వెళ్లే అలవాటు లేనివాణ్ణి
సంధించిన రామబాణంలా ముందుకు పోవటమే ఎరిగినవాణ్ణి సాయి సొంతవాణ్ణి.

క్రమ సంఖ్య : 531 ధారావాహిక సంఖ్య : 9459

*సాయి సాహిత్యమందిరానికి నేను మామూలు స్తంభం సాయి మూలస్తంభం
సాయిసుధా మాధురికి నేను విరాట్‌ను కాకున్న సాయి మాత్రం మూలవిరాట్
సాయి సాహిత్య సంపదకు సరస్వతి విరాట్ స్వరూపిణి
సాయి సాయములకు సాయియే మూలవిరాట్ అన్ని విరాట్ స్వరూపాలు సాయియే.

క్రమ సంఖ్య : 532 ధారావాహిక సంఖ్య : 9460

*ఆధ్యాత్మిక ఆదిత్యుడు సత్యసాయి
ఆదర్శాల ఆర్యుడు మన సత్యసాయి
ఆదరణల ఆమని మన ముని సత్యసాయి
ఆప్యాయతల్లో ఆకాశమంతటివాడు సత్యసాయి
ఆరుగాలం ఆరాటపడే కృషీవలుడు సత్యసాయి
ఆరునూరైనా ఆయన అనుకొన్నది సాధించేవాడు సత్యసాయి.

క్రమ సంఖ్య : 533 ధారావాహిక సంఖ్య : 9461

*నాకు స్ఫూర్తి సాయి "శ్రీసాయిసుధా మాధురి" రచనకు
నాకు ఆర్తి సాయి నా ఈ ఆరాటానికి పోరాటానికి పర్తినాధులే
నాకు మూర్తీభవించిన మూర్తిగా మనసున ఉన్న మూర్తి సాయి
నాకు కీర్తి సాయి రచనలే, అదే నా కీర్తికి కలికితురాయి.

క్రమ సంఖ్య : 534 ధారావాహిక సంఖ్య : 9462

*ప్రేమికులు ఏ కులంవారైనా తాపంతీర్చ జాబిల్లి జాలిచూపదు
ప్రేమ పంచుటలో పర్తిప్రభువులకు ఏ కులంవారైనా వ్యత్యాసం లేదు
ప్రేమ ప్రేమ పర్తిప్రభువుల తారకమంత్రం ప్రేమ ప్రేమే చరమగీతం సాయికి
ప్రేమ ప్రేరణే ప్రేరేపణ కాగా అది ప్రేలాపన అన్నవారి ప్రేగులు తెగుగాక!

క్రమ సంఖ్య : 535 ధారావాహిక సంఖ్య : 9463

*మందలు మందలుగ ఆలమందలు అలనాడు ద్వారకలోయున్నట్టు
మందమైన మందలు మందలుగ అక్షరాల మందలు అక్షయ మందలుగ
మందగమనముతో గాక విందుల విసురుగ ఏ సందుల పదాలతో
మందపు మంచి మంచి పల్లవులు సాయి ఉల్లమున ఉంచి చర్వితచరణం జేస్తున్నా.

క్రమ సంఖ్య : 536 ధారావాహిక సంఖ్య : 9464

నాణ్యతలోపిస్తే నారికేళమైనా నశించిపోతుంది, కృశించిపోతుంది, కుళ్లిపోతుంది
బాబాలైనా భామలైనా పవిత్రత లోపిస్తే పతితలై పోతారు పరమనీచులై పోతారు
సత్యసాయిలాగాక సాములైనా ఆసాములైనా ఏ స్వాములైనా ఏమరుపాటున ఉంటే ఎదుగుదల లోపిస్తుంది
నాయకులు ప్రజలనాడిఎరిగి నడవకున్న నావికుడు చుక్కాని చక్కగ పట్టకున్న పతనమై పోతారు.

క్రమ సంఖ్య : 537 ధారావాహిక సంఖ్య : 9465

*బంతి కొట్టవచ్చు, ముట్టవచ్చు, పట్టవచ్చు కాని
బాబాను సత్యసాయి బాబాను కొట్టగలవారు ముట్టగలవారు పట్టగలవారున్నారా?
బంతిని ఎగురవేయవచ్చుకాని, రంతి దేవుని విమర్శించగలవారున్నారా?
బాబా బాబాయిని బాధపెట్టగలవారు లేరు బాబా బోధనలు విని బాగుపడుటే తక్షణ కర్తవ్యం.





క్రమ సంఖ్య : 538 ధారావాహిక సంఖ్య : 9466

మగువ మీనా మేనాలో వచ్చి విడిదిజేసి వివాహం జేసుకొన్నది ఆపై మీనా అమీనగా
అవతారం ఎత్తి ఎత్తిచూపింది అనాగరికాన్ని సత్యం అనే బాలుడు బాబాగా అవతారం ఎత్తి
నేటికి భక్తులకు బాబాయిగానే ప్రశంశలందు కొంటున్నారు తదుపరి సత్యసాయిగా
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబాగా మారి మాన్యులై మాధవులైనారు.

క్రమ సంఖ్య : 539 ధారావాహిక సంఖ్య : 9467

పగతురు నను పడగొట్టాలని పన్నాగాలు పన్నినా తొడగొట్టను, వారిని విడగొట్టను
ఆ దురదృష్టానికి నాకై నే రోదిస్తాను గాని విరోధించను వారితో
ఇది సాయి నాకు నేర్పిన విద్య ఆపై వారే నష్టపోతారుకాని నే నష్టపడను
ఇది ఇష్టపడి నే అలవరచుకొన్న జీవితం ఇది సత్యం, అంతా సాయి పుణ్యం.

క్రమ సంఖ్య : 540 ధారావాహిక సంఖ్య : 9468

నా సాయిసాహిత్యం సందర్భపరంగా సందోహాలకు సందేహాలే నివృత్తిచేస్తూ సందేశాలు అందించిందని
అది సమర్థతగా సమ్మతిగా సాగిన సాయిసుధా మాధురికి జోహార్లు పద్దెనిమిది సార్లు జేస్తున్నా అన్నారో మిత్రులు
వారికి నా జోహార్లు ఎందుకంటే ఈ రోజుల్లో సాహిత్యాన్ని విని ఆనందించేవారు అరుదుగా ఉన్నారు కాబట్టి
ఏది ఏమైనా ఈ కావ్య కథానాయకులైన సాయి ఎంతో మెచ్చుకొన్నారు నాకదే పదివేల వరాలు, వరహాలు ఇచ్చినంత ఆనందిస్తున్నా!

క్రమ సంఖ్య : 541 ధారావాహిక సంఖ్య : 9469

*సాయి రక్షకుడే గాని బిక్షకుడు కాడు ఆధ్యాత్మిక సంరక్షకుడు
సాయి సాహిత్య సంగీతాభిలాషి తక్కిన అన్నిట ఋషి అదే ఆయన కృషి
సాయికి సాయములు సంప్రదాయములన్న మక్కువ ఎక్కువ
సాయి అందున ఎక్కుబెట్టిన బాణము వంటివాడు అదే ఆయనకు ప్రాణము.

క్రమ సంఖ్య : 542 ధారావాహిక సంఖ్య : 9470

*సాయి వత్సునునికి వాత్సల్యం అధికం వత్సరమంతా భక్తులపై కురిపిస్తాడు వాత్సల్యం
సాయి వరాలకు వర్షాధారం, వసుధకు సుధాధారం సత్యసాయికి సత్యమే ఆధారం
సాయికి సాయములే ఆనందం భక్తి భజనలే పరమానందం పరులకు దీవెనలే మహానందం
సాయికి బాలురన్న బాలికలన్న అపరిమిత ప్రేమ, భక్తులన్న మరింత ప్రేమ,
ప్రేమయన్న అన్నిటికన్నా ఎక్కువ ప్రేమ.

క్రమ సంఖ్య : 543 ధారావాహిక సంఖ్య : 9471

*సాయికి సరిపడు విధంగా సాయము చేయుటే ఆనందం
సాయి పూలహారము ప్రహారము రెంటిని మోదముగానే నమోదు చేసుకొంటారు
సాయికి మసీదు మందిరము రెండూ సుందరమే శిలువన్నా విలువ ఎక్కువే
సాయికి మతమౌఢ్యం లేదు ఆయనది మమతల కుడ్యం అదే ఆయనకు బలాఢ్యం.

క్రమ సంఖ్య : 544 ధారావాహిక సంఖ్య : 9472

మోద ఖేదములను ఒకే గదిలో ఖైదు జేయగలవాడు సాయి
కేయూరం మయూరం, కేదారం, ఔదార్యం ఆర్యం ఆయన కార్యం
సురచిర మందారం ముకుందం అవి అరకొర కావు సాయికి
అభియోగా లెరుగనివాడు యోగాలకు ప్రయోగాలకు విలువనిచ్చేవాడు సాయి.

క్రమ సంఖ్య : 545 ధారావాహిక సంఖ్య : 9473

*సాయికి దక్షిణలు అవుసరం లేదు కాని ప్రదక్షణలే సాయి కోరే గురుదక్షిణ
తన ఎడ గౌరవం ఉంచటమే తనకు గురుదక్షిణ
సాయికి నే సమర్పించే గురుదక్షిణ "శ్రీ సాయిసుధా మాధురి" పదునెనిమిది భాగాలు గురుదక్షిణ
సాయి ఎనుబదేడుల నాటికి పరిపూర్ణ పౌర్ణమిగా సచిత్రంగా ముద్రించి సమర్పించుటే అసలు గురుదక్షిణ
అందున లేదే విచక్షణ చూపటం అది సలక్షణ కావ్య కన్యకు వరదక్షిణ
ఆ సాహిత్య వరమిడిన సాయికిదే నా అసలు గురుదక్షిణ.





క్రమ సంఖ్య : 546 ధారావాహిక సంఖ్య : 9474

*మధురం మధురం మందాకిని జలం మధురం
మధురం మధురం సాయి మమతలు, మహిమలు మధురం
మధురం మధురం సాయి మందహాసాలు మధురం
మధురం మధురం సాయి మోము, మనసు, మాటలు మరీ మధురం.

క్రమ సంఖ్య : 547 ధారావాహిక సంఖ్య : 9475

దిద్దుల దిద్దుబాటు కాదు కావలసినది దద్దమ్మల దిద్దుబాటు కావలె ఆ ఎడబాటు సహించరు సాయి
ఆ సద్దు సద్దుమణిగిన మణిహారంగా పూబోణులకు పూలహారం కావలె
ఆ సుద్దులే సాయికి సిద్దులుగా హద్దులుగా సరిహద్దులుగా
బాబాకు మంచి బుద్ధులే కాని బద్దకపు బుద్దులు లేవు అవి రావు.

క్రమ సంఖ్య : 548 ధారావాహిక సంఖ్య : 9476

*సాయికి సంసార సంరక్షణ లేదు సంగీతసాహిత్యాల సంరక్షణే కాని
సాయికి నా సంరక్షణ నా సాహిత్య సంరక్షణ విచక్షణ లేని విలక్షణ సంరక్షణది
సాయికి నా సంరక్షణలో సింహభాగం ఆయనే జేస్తారు తక్కినది లక్ష్మీసరస్వతులు జేస్తారు
సాయి విష్ణువే కావచ్చు, మరోదైవం కావచ్చు నాకు మాత్రం సాహిత్య దైవం సత్యమైన దైవం.

క్రమ సంఖ్య : 549 ధారావాహిక సంఖ్య : 9477

నా గుండు గుండ్రాయిలాటి ఘనీభవించిన శిల ఆ గుండులో నిండుగ పదాలుండును అవి పదిలం
ఆ గుండుకు దిగువున గుండె కలదు ఆ గుండెలో ఆ పదాలకు కావలసిన పదార్థం పలుచగ ప్రవహిస్తుంటుంది
అది మది ఆజ్ఞకు బద్ధమై శుద్ధమై పర్తినాధుని ప్రజ్ఞతో ప్రభవించి పల్లవులై ఆపై
పాటలై ఆ మస్తకం నుండి పుస్తకంలోనికి ఉరకంగ దాన్ని కలం బంధించి కట్టివేస్తుంది
ఇది ఈ యావత్ విధి విధాన క్రమం ఆ క్రమం ఆ కార్యక్రమం సక్రమంగా
సాహిత్య కావ్యరూపం దాల్చిన విధం అదో మహత్తర కాంచన కార్యమై కలకాలం ఉండిపోతుంది.

క్రమ సంఖ్య : 550 ధారావాహిక సంఖ్య : 9478

*బాబా భజనకూటమి ముందు మరే కూటమియైనా ఓటమి చవిచూడవలసినదే
బాబా దేహమే భారతదేశము భారతీయ సందేశము సంశయము లేదు
బాబా బాహ్య భాగ్యంలోను అంతర ఆధ్యాత్మిక భాగ్యంలోను తాదాప్యం పొందినారు
బాబా భోజనం మితం భజన అమితం బాబా మమత అమితం మహిమ అమితం ప్రేమ అమితం.

క్రమ సంఖ్య : 551 ధారావాహిక సంఖ్య : 9479

మంచు గడ్డను కడవలో వేసి పొయ్యిమీద పెట్టి కరిగిపోయిందని విచారిస్తే లాభం ఉంటుందా?
ఆలానే అక్కరకు రాని బాబాలను ఆశ్రయించి ఆశీర్వాదం లభించలేదు ఆశ తీరలేదంటే ఏంలాభం
అదే మంచుగడ్డపై నిప్పులు ఎన్నివేసినా మంచుగడ్డ వేడెక్కగపోగా నిప్పులు చల్లారిపోతాయి
ఆలానే ఆశ్రయించవీలులేని బాల బాబాలను భలే బాబాలను ఆశ్రయించి మనం మంచిని పొందటం మాటెట్లున్న
చెడుమార్గాన పడకున్నా అంతేచాలు ఈ వింత తెలిసియు తెరువరులు తెగించక పోవటం అది బరితెగించటమే కాని
అన్య బాబాలను వారి మాయలను నమ్మితే నీవు మూసుకుపోతావు.

క్రమ సంఖ్య : 552 ధారావాహిక సంఖ్య : 9480

ఖురాను కొరకరాని కొయ్యకాదు కొరకొర చూడవద్దు
బైబిలు బాలురు బాలికలు భామలు బాబాయిలు అందరు అందుకోవచ్చు
భగవద్గీత గీత బాగున్నవారంతా పఠిస్తారు లేనివారు అది మరుస్తారు
మత మతలబులు మాన్పించి కన్పించని కనికరాన్ని కల్పించినవాడు మన సత్యసాయి
మతాబు వెలుగులుగా మతానికి కితాబులిచ్చి సమతా మతవాదాన్ని మన్నించి
నిన్నెంచుకొన్న వారికి నీవే ఆ ఆప్యాయత, ప్రేమ, మమతలు అందించి ఆదుకోవయా సాయీశా!



శ్రీసాయి సుధా మాధురి

క్రమ సంఖ్య : 553 ధారావాహిక సంఖ్య : 9481

జానకి, జాహ్నవి, జాబిలి, జాలిగలవారు పవిత్రమైనవారు
బాబా, సాయిబాబా, సత్యసాయిబాబా, శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా
పలకరింపుల పిలుపు, పులకరింపుల సొంపుల పిలుపు సాయిరామ్
ఇవన్ని సాయి నిర్మాణాత్మకతకు ప్రగతిసోపానాలే ఆధ్యాత్మికానికి అవరోధాలు కావు నిరోధాలు విరోధాలు అంతకన్నా కావు.

క్రమ సంఖ్య : 554 ధారావాహిక సంఖ్య : 9482

నమ్మినవారికి ద్రోహం చేయటం అలవాటుపడ్డవాడు మానలేడు అదే ద్రోహం పదే పదే చేయటాన్ని
మండు వేసవిలో మండువాలో ఉన్నా ఎంతనీరు త్రాగినా దాహం తీరని చందాన నీరు దారి నీరుదే దాహం దారి దాహందే
ద్రోహచింతన ఉన్నవానికి ఎన్ని ఉపకారాలు జేసినా ఫలితం ఉండదు ఆ దారి మార్చుకోడు
సాయి సాయములు పొందియూ పొందికగా అవి అందియు ఇంకను ఏవేవో చేయలేదని వెర్రివెంగళప్పలు వెంటాడుతూనే ఉంటున్నారు.

క్రమ సంఖ్య : 555 ధారావాహిక సంఖ్య : 9483

*ఉగ్రవాదం ఉన్మత్తం సమగ్రవాదం ఉన్నతం
ఉగ్రవాదం ఉలియైతే సమగ్రవాదం చెలి
ఉగ్రవాదం ఉరియైతే సమగ్రవాదం గిరి
ఉగ్రవాదం ఉర్వియైతే సమగ్రవాదం స్వర్గం
ఉగ్రవాదం ఉదారమైతే సమగ్రవాదం సదాచారం
ఉగ్రవాదం ఉత్తర ధ్రువదేశమైతే సమగ్రవాదం దక్షిణధ్రువం
ఉగ్రవాదం ఉపరితలంయైతే సమగ్రవాదం భూతలం
ఉగ్రవాదం ఉప్పెనయైతే సాయి సమగ్రవాదం తియ్యని జలం సుజలాం సుఫలాం.

క్రమ సంఖ్య : 556 ధారావాహిక సంఖ్య : 9484

*సత్యసాయి సోమయాజి, సాయి శివాజి, సాయములయాజి, స్వజనలయాజి భజనలయాజి
సత్యసాయి సుర రారాజు సుమంతు అయ్యాజికి ఆయాచిత వరజాజి, విరజాజి
సత్యసాయికి సత్యము, ధర్మము, ప్రేమ, మమత, సమత, సాయములు తోడు
సత్యసాయి ప్రతి ఏడు సాగించే అన్ని ఆనవాయితీ కార్యక్రమాల విరాజితుడే కాని పరాజితుడు కాడు.

క్రమ సంఖ్య : 557 ధారావాహిక సంఖ్య : 9485

తెలుగు సమాజమునకు తేజము, బీజము, ఏ భేషజము లేని వారెవరు?
ఒకరు నడయాడే దేవుడు సత్యసాయి, ఇంకొకరు నడువకున్న వరాలు కురిపించే వేలుపు వేంకటేశుడు
ఇర్వురు తెలుగుతల్లి ముద్దుబిడ్డలు, తెలుగుగడ్డకు అనుంగు బిడ్డలు, అపురూప బిడ్డలు
దొడ్డబిడ్డలు, దొరబిడ్డలు, ఆధ్యాత్మికానికి తారసపడ్డ తెలుగు తేజపు బిడ్డలు సీమ రాచబిడ్డలు
రాయలసీమకు రతనాలు, రాయలసీమకు ఋతుపవనాలు, రాయలసీమకు వెలలేని వజ్రాలు, రాజ్యకాంక్షలేని రాజులు
ఒకరికి ఇర్వురు దేవేరులు, మరొకరికి ప్రేమ, దాన, సత్య, మమత, మహిమలనే దేవేరులు
అయినా కాదు వారి దారులు వేరువేరు అని చెప్పగోరుతున్నా మరోమారు
అది అవని ఆంధ్రదేశానికి ఇడిన పుణ్యవరాల ఒరవడి ఒరులకు లేనిదీ ఒరవడి
సీమకు చిక్కిన చక్కని దేవుళ్ల ఆంధ్రుల ఆరళ్ల ఆర్పే అధినాయకులు
సీమకు వారిర్వురు రెండు కళ్ల ఆ కనుదోయి ఎవరిదోయి తెలుగింటనున్న తెరువరులదది
సాయిరామసీమ రాయలసీమ, శ్రీనివాససీమ సిరుల సీమ రాయలసీమ
ఏదోనాటికి తిరిగి రాయలసీమ వైభవం ఈ ఇర్వురి దయతో అది అందుకు పాత్రమౌతుంది
అది అపాత్రదానం కాకుండా అవనీసుతులు ఆంధ్రదేశీయులు భారతదేశీయులు ముఖ్యంగా సీమవాసులు
కాపాడిన అది వారికి వీరికి గౌరవం, గౌరవం తప్పితే ఆ గురి ఆ సిరి ఆవిరియై పోతుంది.





క్రమ సంఖ్య : 558 ధారావాహిక సంఖ్య : 9486

సాయిగూర్చి చలనంలేని సంచలన సాహిత్యాన్ని అందించ ఆయత్తమైతి
అది నేటికి పదిహేడు భాగములు పూర్తియై ఆఖరిది పద్దెనిమిదవ భాగంలోకి
అడుగిడుటకు అన్ని హంగులతో ఫిరంగు గుండులా ప్రేల్చుటకు ప్రామాణికంగాను పారమార్థికంగాను
అందుకే అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆనందిస్తున్నా.